

'ప్రజాసేవలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా చిరునవ్వుతో ఎదుర్కొంటా'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹5.00

సంపుటి: 10
సంచిక: 134

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

శుక్రవారం 4-8-2017



గురువారం నంద్యాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో టీడీపీ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరిన శిల్పా చక్రపాణిరెడ్డిని అభినందిస్తూ ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్. చిత్రంలో శిల్పా మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు

2019 కురుక్షేత్రయుద్ధానికి

నంద్యాలే నాంది

ప్రజలకు ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు

- ఇది చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు, కుట్రపూరిత రాజకీయాలు, అవినీతి అసమర్థ పాలనపై మీరిచ్చే తీర్పు
- బాబుకు ఏ శిక్ష విధిస్తారో మీరే నిర్ణయించండి
- మూడేళ్ల పరిపాలనలో ఒక్క పనైనా చేశారా?
- నంద్యాలకు ప్రకటించిన ప్రతి పథకంలోనూ లంచాలే
- తప్పు చేస్తున్నావ్ చంద్రబాబూ
- మేమొచ్చాక ప్రతి పార్లమెంటు స్థానాన్నీ జిల్లా చేస్తాం
- 2018 ఎమ్మెల్సీ స్థానాన్ని నంద్యాల ముస్లింలకు ఇస్తాం
- ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం
- విలువలతో కూడిన రాజకీయాల కోసమే చక్రపాణి రాజీనామా కోరా

2 లో



బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

ప్రణబ్ దా, మీరు నాకు

పితృ సమానులు

- మీ మార్గదర్శకత్వం నాలో స్ఫూర్తి నింపింది
- ప్రణబ్‌కు ప్రధాని ఉద్వేగభరిత లేఖ
- మోదీ లేఖ హృదయాన్ని తాకింది: ప్రణబ్

- 13లో

గ్రీన్‌కార్డుకు ప్రతిభే

గీటురాయి

పాయింట్ల ఆధారంగా కార్డులు.. లాటరీ విధానానికి స్వస్తి

- కొత్త వలస విధానంతో తెచ్చిన 'రైజ్' బిల్లుకు ట్రంప్ ఆమోదం
- ఆంగ్లంపై పట్టు, ఉన్నత విద్య, అధిక వేతనం ఆధారంగా పాయింట్లు
- భారతీయులకు వరంగా బిల్లులోని అంశాలు

- 5లో

ఉద్యోగులకు

ఒక బకాయి డీఏ

- వారి ఆగ్రహాన్ని చల్లార్చేందుకు ప్రభుత్వం కంటితుడుపు
- ఉద్యోగ వ్యతిరేక ముసాయిదా జీఓలను 'సాక్షి' బయటపెట్టడంతో హడావుడి నిర్ణయం

- 5లో

నేటి విచారణలో కేసును ఉపసంహరించుకోబోం

- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కేసులో హైకోర్టుకు సర్కార్ హామీ
- మీరు ఉపసంహరించుకుంటే.. ఏం చేయాలో మాకు తెలుసు
- ధర్మాసనం ఘాటు వ్యాఖ్య.. తదుపరి విచారణ 7కి వాయిదా

సాక్షి, హైదరాబాద్: ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిపై గిద్దలూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ కేసు స్థానిక కోర్టులో శుక్రవారం విచారణకు రానున్న నేపథ్యంలో ఆ కేసును ఉపసంహరించబోమని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉమ్మడి హైకోర్టుకు హామీ ఇచ్చింది. దీనికి స్పందించిన హైకోర్టు, ఒకవేళ ఈ హామీకి విరుద్ధంగా కేసును ఉపసంహరించుకుంటే తమకు ఏం చేయాలో బాగా తెలుసునని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు జీపు దహనం, విధి నిర్వహణకు ఆటంకం కలిగించినందుకు అశోక్‌రెడ్డిపై 2014లో గిద్దలూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును ఉపసంహరించుకునే నిమిత్తం ఈ ఏడాది మేలో ప్రభుత్వం జారీ చేసిన జీవో 379ని కొట్టేయాలని కోరుతూ మాజీ సైనిక ఉద్యోగి షేక్ మస్తాన్ వలీ ఉమ్మడి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మరోసారి విచారణ జరిపింది. తాము ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నిర్ణయించామంది. శుక్రవారం అశోక్‌రెడ్డిపై నమోదైన కేసు కింది కోర్టులో విచారణకు రానున్న నేపథ్యంలో ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేసింది. తాము అశోక్‌రెడ్డిపై నమోదైన కేసును ఉపసంహరించుకోబోమని కృష్ణప్రకాశ్ హామీ ఇచ్చారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ... ఒకవేళ కేసును ఉపసంహరించుకున్నా తమకు ఏం చేయాలో స్పష్టంగా తెలుసునంటూ విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

ఢిల్లీలో రెండో రోజూ మత్స్యకారుల ధర్నా

ఎస్టీ జాబితాలో చేర్చుతామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో ఏపీలోని 13 జిల్లాల మత్స్యకారులు ఢిల్లీలో చేపట్టిన ధర్నా రెండో రోజు కూడా కొనసాగింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తి అయినా తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో మెకనైజ్డ్ ఫిషింగ్‌ను నిలిపివేయాలని, ఎలాంటి పరిశ్రమల నిర్మాణాన్ని చేపట్టారాదని డిమాండ్ చేశారు. వేటలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించాలని, సముద్రంలో కొట్టుకుపోయిన వారి మృతదేహాలు లభించకపోయినా బీమా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో ఏఎల్ మల్లయ్య, గౌరీశ్వరీ, కర్రి పద్మశ్రీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెడికల్ కౌన్సెలింగ్

రెండో విడత ఆప్షన్లకు నోటిఫికేషన్!

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): ఏపీలో కాంపిటెంట్ అథారిటీ(కన్వీనర్ కోటా) సీట్ల అడ్మిషన్లకు రెండో విడత వెబ్ ఆప్షన్లు పెట్టుకునేందుకు శుక్రవారం నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్ అనంతరం సీట్లు పొంది కళాశాలలలో చేరని అభ్యర్థులు ఎంబీబీఎస్‌లో 264 మంది, బీడీఎస్‌లో 473 మంది ఉన్నారని, ఈ సీట్లను రెండో విడత వెబ్ ఆప్షన్లకు కోసం అందుబాటులో ఉంచుతామన్నారు. తెలంగాణలో మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన కారణంగా పై సీట్లు ఖాళీ అయినట్లు అభిప్రాయపడ్డారు.

125 మంది రైతులకు ధనుష్ సాయం


రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ధనుష్

పెరంబూరు (చెన్నై): ప్రముఖ సినీ నటుడు ధనుష్ తమిళనాడులోని 125 మంది రైతులకు తలా రూ.50 వేలను సాయంగా అందించారు. తమిళనాడులో వర్షాభావం, కరువు కాటకాలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతుల్లో తమిళనాడుకు చెందిన వారు ఎక్కువని నమోదైంది. గురువారం శంకరపురంలోని తమ కుల దైవాన్ని దర్శించుకోవడానికి కుటుంబ సమేతంగా వచ్చిన ధనుష్ అక్కడ రాష్ట్ర వ్యాప్తంగా 125 మంది రైతులకు తలా రూ.50 వేలను సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి పుట్టిన ఈ గడ్డపై రైతులకు సాయం చేయడం గర్వంగా ఉందన్నారు. ఇకపై కూడా రైతులకు తన సాయం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే ఫోరం

డిస్కం సీఎండీ హెచ్‌వై దొర

తిరుపతి అర్బన్: సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో కోటిమంది విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే కన్జ్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెసల్ ఫోరంను పునర్వ్యవస్థీకరించినట్టు డిస్కం సీఎండీ హెచ్‌వై దొర తెలిపారు. ఫోరం సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు హాల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం తిరుపతిలోని డిస్కం కార్పొరేట్ కార్యాలయంలో హెచ్‌వై దొర విలేకర్లతో మాట్లాడారు. ఏపీఈఆర్సీ నిబంధనల ప్రకారం విద్యుత్ పంపిణీ వ్యవస్థలో లోపాలను నేరుగా ఫోరంకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చన్నారు. ఫోరం చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ జడ్జితో పాటు ముగ్గురు సభ్యులు పనిచేస్తారని చెప్పారు.

కాపుల ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్ర

- చంద్రబాబుపై ధ్వజమెత్తిన ఎంపీ హనుమంతరావు
- ముద్రగడ పాదయాత్రకు అనుమతించాలి: గద్దర్

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో కాపు ఉద్యమాన్ని నీరు గార్చేందుకు సీఎం చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీహెచ్ హనుమంతరావు ధ్వజమెత్తారు. తుని ఘటన వెనుక చంద్రబాబు కుట్ర ఉందని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వ నిరంకుశ పాలనను నిరసిస్తూ కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి, పాద యాత్రకు సంఘీభావంగా గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణా–ఆంధ్రప్రదేశ్ కాపునాడు ఆధ్వర్యంలో సంఘీభావ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరంకుశ పాలన కొనసాగుతుందని ధ్వజమెత్తారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడిగితే పోలీసులతో అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాగా, ముద్రగడ పాదయాత్రకు తప్పనిసరిగా అనుమతించాలని ప్రజాగాయకుడు గద్దర్ డిమాండ్ చేశారు.

నంద్యాలే నాంది

భారీ బహిరంగ సభలో ప్రతిపక్షనేత వైఎస్ జగన్ పిలుపు




నంద్యాలలోని ఎస్పీజీ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన జనసందోహం

సభా ప్రాంగణం కిక్కిరిసిపోవడంతో బయటకు విస్తరించిన జనం →



సాక్షి ప్రతినిధి, కర్నూలు

2019లో జరగబోయే కురుక్షేత్ర మహా సంగ్రామానికి నంద్యాలే నాంది కావాలని...నంద్యాల ప్రజలు జడ్జిపాత్ర పోషించి, ఈవీఎం అనే విష్ణుచక్రాన్ని వదిలి చంద్రబాబుకు ఏ శిక్ష విధించాలో నిర్ణయించాలని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మూడున్నరేళ్లుగా చంద్రబాబు చేస్తున్న మోసపు వాగ్దానాలు, అవినీతి పాలన, కుట్ర రాజకీయాలు, అసమర్థపాలన మీద ప్రజలిచ్చే తీర్పుగా నంద్యాల ఎన్నికలు జరగబోతున్నాయని నంద్యాలలో నిర్వహించిన భారీ బహిరంగసభలో ఆయన అభివర్ణించారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లల్లో ఒక్క వాగ్దానాన్ని అమలు చేయని వ్యక్తిని ముఖ్యమంత్రి అంటామా? ముఖ్యకంత్రీ అంటామా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబట్టే నంద్యాల రోడ్లపై ముఖ్యమంత్రి, మంత్రులు తిరుగుతున్నారని పేర్కొన్నారు. కేశవరెడ్డి బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని జగన్ హామీనిచ్చారు. నంద్యాలను సహా

> ➥ 2019లో జరగబోయే కురుక్షేత్ర మహాసంగ్రామానికి నాంది నంద్యాలే. ఈ ఎన్నికల్లో ప్రజలది శ్రీకృష్ణుడి పాత్ర
> ➥ మూడున్నర సంవత్సరాలుగా చంద్రబాబు చేసిన మోసపూరిత వాగ్దానాల మీద, కుట్ర పూరిత రాజకీయాల మీద, అవినీతి పాలన మీద, అసమర్థ పాలన మీద ఇవాళ ప్రజలిచ్చే తీర్పుగా ఈ నంద్యాల ఎన్నికలు జరగబోతున్నాయి

ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లా చేస్తామని... రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలను 25 జిల్లాలుగా పెంచుతామని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నవరత్నాల అమలుకు నంద్యాలే నాంది కావాలన్నారు. 2018లో పార్టీకి వచ్చే ఏకైక ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా నంద్యాలకు చెందిన ముస్లింలకే కేటాయిస్తామని హామీనిచ్చారు. ధర్మానికి–అధర్మానికి, న్యాయానికి–అన్యాయానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు ధర్మం, న్యాయం వైపు నిలిచి చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో, పర్సంటేజీలతో పనులు చేస్తున్న ఇటువంటి వ్యక్తిని ఏమని పిలవాలో చెప్పాలని ప్రజలను కోరారు. ఈ నెల 9వ తేదీ నుంచి 21వ తేదీ వరకూ నంద్యాలలోనే ఉంటానని.... పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిని

> ➥ 2018లో వైఎస్సార్‌సీపీకి వచ్చే ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని నంద్యాలకు చెందిన ముస్లింకే ఇస్తాం.
> ➥ ఈ నెల 9వ తేదీ నుంచి 21 వరకూ నేను నంద్యాలలోనే ఉంటా.

గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. నంద్యాలలోని ఎస్పీజీ గ్రౌండులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

తప్పు చేస్తున్నావ్ చంద్రబాబూ!

''నంద్యాలకు చంద్రబాబు వచ్చినపుడు అడగండి. మూడేళ్లుగా మాకేం చేశావని అడగండి. చంద్రబాబుకు కూడా తెలుసు. తానేమీ చేయలేదని, ప్రజల దగ్గరికి పోతే కొడతారని ఆయనకు తెలుసు. అందుకే కళ్లు పెద్దవి చేసి ప్రజలపై పిచ్చి కోపం చూపిస్తాడు. నా పెన్షన్లు తింటున్నారు. నేనిచ్చే రేషన్ తింటున్నారు. నేను వేసిన రోడ్లపై నడుస్తున్నారు. నేను వేసిన దీపాల కింద కూర్చుంటున్నారు. నాకు ఓటు వేయకపోతే ఎలా? లేదంటే పెన్షన్లు, రేషన్ తీసుకోవద్దు. నాకు వ్యతిరేకంగా ఉన్న గ్రామాలను పక్కన పెట్టాల్సి వస్తుందని ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు బెదిరిస్తున్నారు. తప్పుచేస్తున్నావ్ చంద్రబాబూ అని చెబుతున్నా. నువ్వు చెబుతున్న అవే రోడ్లపై నిలబడి నిన్ను ప్రశ్నిస్తాం. అవే వీధి దీపాల కింద కూర్చుని నిన్ను నిలదీస్తాం. నువ్వు ఇచ్చేది నీ అత్తగారి సొత్తా చంద్రబాబూ?

మహా సంగ్రామంలో ఇది తొలిమెట్టు..

మీ అందరి ఆశీస్సులు, దేవుడి దయతో సంవత్సరంన్నరలోనే మళ్లీ ఎన్నికల కురుక్షేత్రం జరగబోతోంది. నంద్యాలలో మీరు వేసే ఓటు ఆ కురుక్షేత్ర మహా సంగ్రామానికి తొలిమెట్టు కాబోతోంది. రేపు జరగబోయే మార్పుకు నంద్యాల నాంది పలకబోతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాలను అభివృద్ధి చేసే బాధ్యత నాకొదిలేయండి అని భరోసా ఇస్తున్నా. విత్తనానికి, వ్యవసాయానికి నంద్యాలను కేంద్ర బిందువుగా చేస్తాం. ఇక్కడే వ్యవసాయ యూనివర్సిటీ పెడతాం. కుందూ నది వల్ల నంద్యాల ఎంత బాధపడుతోందో తెలుసు. అక్కడ పనులు చూసా. కానీ జనాన్ని మభ్యపెట్టడానికి చంద్రబాబు అక్కడ పెట్టిన నాలుగు పొక్లెయిన్ల వల్ల జరిగేది కాదది. ఆ పనులు పూర్తిచేసే మంచితనం చంద్రబాబుకు లేదు. నాకు వదిలేయండి ఆ పనులు నేను చూసుకుంటా. నంద్యాలను మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేస్తాం. ఎందుకు ఇంత గట్టిగా చెబుతున్నానంటే ఓ కారణముంది. ప్లీనరీలో నవరత్నాల పథకాలను ప్రకటించాం. ఆ నవరత్నాలు రేపు రాష్ట్ర చరిత్రను మార్చబోతున్నాయి. కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఆ నవరత్నాలను అందించబోతున్నాం.

అందరికీ న్యాయం చేస్తాం.. మోసగాళ్లకు బుద్ధి చెబుతాం

ఇల్లులేని పేదలందరికీ ఉచితంగా ఇళ్లు కట్టిస్తాం. చంద్రబాబు లంచాలు తీసుకున్న డబ్బును మీరు అప్పుగా బ్యాంకులకు కంతులు కట్టాల్సిన పనిలేదు. ప్రతిపేద వాడికి ఉచితంగా ఇల్లు కట్టిస్తానని చెబుతున్నా. ఇల్లు కట్టివ్వడమే కాదు. రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను కూడా వారి చేతికిస్తాం. నంద్యాలలో రోడ్డు విస్తరణ పేరుతో ఏ సంప్రదింపులు లేకుండా సరైన పరిహారం దక్కకుండా అన్యాయానికి గురైనవారందరికీ పూర్తిగా న్యాయం చేస్తాం. చంద్రబాబును ఎన్నిమార్లు అడిగినా ఆర్యవైశ్య కార్పొరేషన్ పెట్టడం లేదని ఆర్యవైశ్య సోదరులు బాధపడుతున్నారు. ఆ సోదరులు ఇక ఎవరిదగ్గరికీ పోవలసిన పనిలేదు. అధికారంలోకి మనమే వస్తాం. ఆర్యవైశ్య కార్పొరేషన్ స్థాపిస్తాం. మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మైనారిటీ సోదరులు అడుగుతున్నారు. 2019లో కురుక్షేత్ర యుద్ధం. దానికన్నా ముందు 2018లో వైఎస్సార్‌సీపీకి ఒక ఎమ్మెల్సీ సీటు రానుంది. ఆ వచ్చే ఒక్క ఎమ్మెల్సీ సీటును నంద్యాలకు చెందిన ముస్లిం సోదరుడికే ఇస్తానని మాట ఇస్తున్నా. కేశవరెడ్డి

> ➥ ప్రతి పార్లమెంటు స్థానాన్ని జిల్లాగా చేస్తాం. ఇప్పుడున్న 13 జిల్లాలను 25 చేస్తాం.
> ➥ ఆర్యవైశ్య సోదరులు ప్రత్యేక కార్పొరేషన్ కోసం ఎవరివద్దకూ పోవాల్సిన అవసరం లేదు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం.

బాధితులకు పూర్తిగా న్యాయం చేస్తామని మాట ఇస్తున్నా. చంద్రబాబు చొక్కాను, ఆదినారాయణరెడ్డి నిక్కరును ఊడదీస్తాం. కేశవరెడ్డి బాధితులకు పూర్తి న్యాయం చేస్తాం. కేసులన్నీ తిరగదోడతాం. అగ్రిగోల్డ్ బాధితులకు కూడా గతంలో హామీ ఇచ్చా. అగ్రిగోల్డ్ బాధితులైనా, కేశవరెడ్డి బాధితులైనా మనం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వారికి ఇవ్వాల్సిన వన్నీ పూర్తిగా ఇచ్చేస్తాం. ఆ తర్వాత మోసం చేసిన వాళ్ల దగ్గర నుంచి డబ్బులు ఎలా రాబట్టాలో, వాళ్ల చొక్కాలు, నిక్కర్లు ఎలా ఇప్పించాలో ప్రభుత్వం చూసుకుంటుంది. నంద్యాలలో మీరు ఇచ్చే ఆశీస్సులు రేపటి మన విజయానికి పునాది కావాలి.

ఈ వ్యవస్థలో మార్పు తీసుకొద్దాం..

ఇవాళ చంద్రబాబు దగ్గరుండి డబ్బులు, పదవి ఆశచూపించి కొనుగోలు చేస్తున్నాడు. ఇటువంటి కలియుగ రాక్షసుడిని హతమార్చేందుకు మీరంతా సవ్యసాచులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నా. చెడిపోయిన ఈ రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలి. ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి నంద్యాల ప్రజలు నడుం బిగించాలి. ఇవాళ వంచనకు విశ్వసనీయతకు పోరాటం జరుగుతోంది. మన అభ్యర్థి శిల్పా మోహనరెడ్డిని తిరుగులేని మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రతి అక్క చెల్లెమ్మకు, ప్రతి అవ్వాతాతకు, ప్రతి సోదరుడికి స్నేహితుడికి విజ్ఞప్తి చేస్తున్నా. తోడుగా నిలబడాలని కోరుతున్నా. మన గుర్తు ఫ్యాన్. 9వ తారీఖు నుంచి 21 వరకు నేను నంద్యాలలోనే ఉంటా. ప్రతి వీధికీ వస్తా. ప్రతి ఊరుకూ వస్తా. చెడిపోయిన ఈ రాజకీయ వ్యవస్థలో న్యాయం ఎవరికీ జరగదు. రాజగోపాల్ అన్నకు మనం అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తాం. చక్రపాణి అన్నకు ఎమ్మెల్యే స్థానం ఇచ్చి న్యాయం చేస్తాం. మీ అందరి ఆశీస్సులు, మీ అందరి దీవెనలు ఆశిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నా'' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

25 జిల్లాలను చేస్తాం..

ప్రతికుటుంబానికీ ఆ నవరత్నాలు అందాలంటే ఇపుడున్న వ్యవస్థ మారాలి. ఇది ఇంకా బలపడాలి. ఈ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా, నవరత్నాలను ప్రతి కుటుంబానికీ చేర్చే దిశగా ఇపుడున్న జిల్లాలను మార్చబోతున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పార్లమెంటు స్థానాన్ని ఒక జిల్లా చేయబోతున్నాం. ఇపుడున్న జిల్లాలను 25 జిల్లాలు చేయబోతున్నాం. నంద్యాల జిల్లా హెడ్‌క్వార్టర్‌గా నంద్యాలే ఉంటుంది. ఒకసారి నంద్యాల జిల్లా అయిపోతే ఇక్కడే మీ కళ్ల ముందే కలెక్టరేట్, ఎస్పీకార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా కేంద్రంలో ఉండాల్సిన ప్రతి ప్రభుత్వ కార్యాలయం వస్తుంది. జిల్లా కేంద్రంగా నంద్యాల అత్యంత వేగంగా, అత్యంత అభివృద్ధి చెందుతుందని వేరే చెప్పనక్కరలేదు. నవరత్నాల అమలుకు నంద్యాలే నాంది కావాలని కోరుతున్నా. నంద్యాల అభివృద్ధి బాధ్యత పూర్తిగా నాకొదిలేయండి.

స్పీకర్ ఫార్మాట్‌లో చక్రపాణి రాజీనామా

వైఎస్సార్‌సీపీకి ఓటు వేసినా జగన్ ఇప్పుడే సీఎం కాడు కదా అని టీడీపీవారు ప్రచారం చేస్తున్నారట. ధర్మానికీ, న్యాయానికీ ఓటు వేద్దామా? లేక అధర్మానికీ, మోసానికీ ఓటు వేద్దామా అన్న దానిపైనే ఇవాళ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలతో బహుశా జగన్ వెంటనే ముఖ్యమంత్రి కాకపోవచ్చు. కానీ మీరిచ్చే ఆశీస్సులతో సంవత్సరంన్నర తర్వాత జరగబోయే కురుక్షేత్రానికి ఇది నాంది పలుకుతుంది. ఈ ఎన్నికలు న్యాయానికి అన్యాయానికి, ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు. ఆ వ్యత్యాసాన్ని నేను చూపుతున్నా. టీడీపీ ఎమ్మెల్సీ గా గెలిచిన శిల్పా చక్రపాణిరెడ్డి నా దగ్గరకు వచ్చారు. నేను ఒకటే మాట చెప్పాను. చంద్రబాబు మాదిరిగా నేను రాజకీయాలు చేయలేను. న్యాయం, ధర్మం అనే రెండు కాళ్లపై మనం నిలబడాలి. చంద్రబాబు ద్వారా వచ్చిన ఆ పదవికి రాజీనామా చేసి చంద్రబాబు మోహాన కొట్టు అన్నా అని అడిగా. అలా కొడితేనే ప్రజలు మనలను దీవిస్తారని చెప్పాను. చక్రపాణిరెడ్డి ఒక మంచి మనిషిగా బైటకొచ్చాడు. ఇదిగో.. స్పీకర్ ఫార్మాట్‌లో కౌన్సిల్ చైర్మన్‌కు రాజీనామా లేఖ రాసిస్తున్నాను మీరే పంపించండి అని అన్నాడు. పులి అంటారో సింహం అంటారో మీయిష్టం.. అని వైఎస్ జగన్ అన్నారు.

నంద్యాలకు... లంచాల పథకాలు -6లో
విశ్వసనీయతకు వంచనకు మధ్య యుద్ధం -7లో

ఏ చట్టం ప్రకారం నిలువరిస్తున్నారు?

- చంద్రబాబుపై తీవ్రస్థాయిలో మండిపడ్డ ముద్రగడ పద్మనాభం
- ముద్రగడ పాదయాత్రను మళ్లీ అడ్డుకున్న పోలీసులు
- సుప్రీంకోర్టు ఉత్తర్వుల పేరుతో అభ్యంతరం
- ఎన్ని రోజులు అడ్డుకున్నా యాత్ర ఆగదని, ఉద్యమం వదిలి పెట్టనని స్పష్టీకరణ


పాదయాత్రను అడ్డుకోవడంపై ఓఎస్డీ రవిశంకర్‌ను నిలదీస్తున్న ముద్రగడ. చిత్రంలో న్యాయవాదులు, కాపు నేతలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ''రాష్ట్రంలో అనేకమంది పాదయాత్రలు చేశారు. రోడ్లు తవ్వేసి మెత్తని తివాచీ వేయించుకొని చంద్రబాబు కూడా పాదయాత్రను చేపట్టారు. ఇవన్నీ 2009 తరువాత జరిగినవి కాదా? అప్పుడు ఏ రీతిన కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆ రూలు, నమూనా ఇస్తే నేనూ అదే దారిలో నడుస్తాను. అస్తమానూ మాకే రూల్స్ చెబుతారు... అంటే చట్టాలు, కోర్టులు వారికే చుట్టాలా? మాకు కాదా? అసలు ఏ రూలు ప్రకారం ఆపారు?'' అని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. ముద్రగడ చేపట్టిన చావోరేవో చలో అమరావతి పాదయాత్రను పోలీసులు మరోసారి అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడం ఇది మూడోసారి. గత నెల 26వ తేదీన అమలు చేసిన గృహ నిర్బంధం ఉత్తర్వులు బుధవారంతో ముగియడంతో గురు వారం ఉదయం 9.30 గంటల సమయంలో కిర్లంపూడిలోని తన నివాసం నుంచి జేఏసీ నాయకులు, అభిమానులతో కలిసి పాదయాత్రను ప్రారంభించారు. ఇంటి నుంచి బయట గేటు వద్దకు నడుచుకుంటూ వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ చూపించి, పాద యాత్రకు అనుమతి లేదని అభ్యంతరం తెలిపారు. చంద్రబాబు పాదయాత్రకు సంబంధించి 2014లో గైడ్‌లైన్స్ చూపించాలని, ఆయనకు అనుమతి ఇచ్చినవారు తనకెందుకు ఇవ్వరని ముద్రగడ మండిపడ్డారు. ఓఎస్డీ రవిశంకర్‌రెడ్డి, పోలీసు అధికారులతో ముద్రగడతో సహా కాపు జేఏసీ నాయకులు వాగ్వాదానికి దిగారు. రాజమహేంద్రవరంలోని పుష్కరాల్లో చంద్రబాబు 30 మందిని చంపేశారు... లా అండ్ ఆర్డర్ సమస్య మాకేనా ఆయనకు లేదా? అని నిలదీశారు. పాదయాత్రకు అనుమతి లేదని పోలీసులు పట్టుబట్టడంతో ముద్రగడ తప్పని పరిస్థితుల్లో వెనక్కి వెళ్లిపోక తప్పలేదు.

చంద్రబాబు కాళ్లు కడగాలా?

పోలీసులు మూడోసారి కూడా పాదయాత్రను అడ్డుకోవడంతో ముద్రగడ తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. పాదయాత్రకని వచ్చి వెనుతిరిగిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రికి రెండు నెలల ముందే లేఖ రాశాను. చావోరేవో పాదయాత్ర చేస్తున్నానని రూట్ మ్యాప్ కూడా పంపించాను. ఇంకా ఏమీ చేస్తాం.. రూట్‌మ్యాప్‌ను ఆయన కాళ్ల వద్ద పెట్టాలా? పాదయాత్ర కోసం కాళ్లు కడగాలా?' అని ధ్వజమెత్తారు. పోలీసు అధికారులు దిగజారిపోయి సీఎం తొత్తుల్లా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు యాత్ర చేయడానికి వస్తానని... ఎప్పుడు అనుమతినిస్తే అప్పుడే నిరవధిక పాదయాత్ర చేస్తానని స్పష్టంచేశారు.

జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ముద్రగడ పాదయాత్రను మూడోసారి అడ్డుకోవడంతో కాపులు భగ్గుమన్నారు. ఎక్కడికక్కడ రోడ్డెక్కారు. కిర్లంపూడిలోని ఏనుగు వీధి జంక్షన్‌లో ధర్నా చేశారు. సింహాద్రిపురంలో భార్య, పిల్లలతో కలిసి గ్రామస్తులు ఆందోళన చేశారు. కొత్తపేట మండలం అవిడిలో ర్యాలీ చేశారు. కొత్తపల్లిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

సుప్రీంకోర్టు సూచన మేరకే అడ్డుకున్నాం

అనుమతి తీసుకోనందుకు పాదయాత్రకు అభ్యంతరం చెబుతున్నామని ఎస్పీ విశాల్ గున్నీ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు అనుమతి తీసుకోవాలని, ఆ ఉత్తర్వులు ముద్రగడకు అందించామని చెప్పారు. – ఎస్పీ విశాల్ గున్నీ

సుప్రీం గైడ్‌లైన్స్‌తో సంబంధం లేదు

జగ్గంపేట: సుప్రీం కోర్టులో క్రిమినల్ కేసు రిట్ 77/2007పై రెండేళ్లపాటు వాదనలు తరువాత 2009లో కొన్ని మార్గద ర్శకాలు ఇచ్చింది. పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులను నష్టపరిచేలా హర్తాళ్, బంద్, ఊరేగింపులు జరిగేటప్పుడు ముందస్తుగా అడ్డుకునేందుకు కొన్ని సూచనలు ఇచ్చింది. దీంతో ముద్రగడ పాదయాత్రకు సంబంధం లేదు.
– ఆరేటి ప్రకాష్, న్యాయవాది, కాపు జేఏసీ నాయకుడు

తెలుగు వర్సిటీలో ప్రవేశ పరీక్ష లీక్..!

ఎంఫిల్, పీహెచ్‌డీ పేపర్– 1 పరీక్ష రద్దు

హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఫిల్, పీహెచ్‌డీ పేపర్– 1 కామన్ ప్రవేశ పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయనే వదంతులు రావడంతో విద్యార్థులు పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కారు. దీంతో పరీక్షను రద్దు చేసినట్లు వర్సిటీ అధికారులు ప్రకటించారు. కాగా, పశ్నపత్రం లీక్‌కాలేదని విచారణలో తెలిసింది.


అస్తమానం... హైద్రాబాద్‌కి అది చేశా ఇది చేశా అంటున్నారు.. అమరావతికి ఏం చేశారో ఒకటి చెప్పమంటున్నాడు!!

మెరుగుపడని ఎస్టీల జీవన ప్రమాణాలు

- అంతరించిపోతున్న చెంచుల జాతి
- ఏపీ శాసనసభ ఎస్టీ కమిటీ ఆందోళన

సాక్షి, విశాఖపట్నం/సింహాచలం(పెందుర్తి): ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఎస్టీల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగుపడటం లేదని ఏపీ శాసనసభ ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జీవన ప్రమాణాలు మెరుగుపడకపోగా, వారి ఆయుఃప్రమాణాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీల్లోని చెంచులు వంటి కొన్ని తెగలైతే అంతరించిపోయే స్థితికి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజుల పర్యటన కోసం జిల్లాకు వచ్చిన శాసనసభ ఎస్టీ కమిటీ గురువారం విశాఖలో పర్యటించింది. కమిటీ సభ్యులు తొలుత సింహాచలంలో స్వామివారిని దర్శించుకుని అక్కడ దేవదాయ, ధర్మాదాయ శాఖాధికారులతో సమీక్షించారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహంలో గిరిజనులు, వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించి అనంతరం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్రలో ఉన్నతస్థాయి అధికారుల సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గిడ్డి ఈశ్వరి, వంతల రాజేశ్వరి, వి.బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నల్లమల అటవీ ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉంటున్న చెంచు జాతి దాదాపు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం ఆందోళన వ్యక్తం చేశారు. శాఖల మధ్య సమన్వయ లోపమే ఎస్టీల పాలిట శాపంగా మారిందన్నారు. ఏజెన్సీల్లో రక్తహీనత, చికిలెన్ మలేరియా, ఆంత్రాక్స్ వంటి భయంకర వ్యాధుల బారినపడి ఏటా వందలాది మంది మృత్యువాత పడుతున్నారని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఆ మరణాలను ఆపలేకపోతున్నాయని ఎమ్మెల్యే ఈశ్వరి తెలిపారు. విశాఖ ఏజెన్సీల్లో బోగస్ ఎస్టీ సర్టిఫికెట్లు పెద్ద ఎత్తున జారీ చేస్తున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పడకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.అప్పలనాయుడు, జి.వీరాంజనేయులు, టి.రత్నాభాయి, కిడారి సర్వేశ్వరరావు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు వి.సుబ్రహ్మణ్యం, చిత్రంలో ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, వంతల రాజేశ్వరి

దేవస్థానంలో గిరిజనులకు అన్యాయం: గిడ్డి ఈశ్వరి

సింహాచలం దేవస్థానంలో గిరిజనులకు అన్యాయం జరుగుతోందని పాడేరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింహగిరిపై ఉన్న కాటేజీలో దేవస్థానంలో గిరిజన ఉద్యోగులకు సంబంధించిన నియామకాలు, పదోన్నతులపై ఎస్టీ కమిటీ చైర్మన్ సహా సభ్యులు ఈవో కె.రామచంద్రమోహన్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ.. దేవస్థానంలో అవుట్ సోర్సింగ్‌లో గిరిజనులను ఎక్కువగా తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారని, కానీ వారంతా శానిటేషన్, హౌస్‌కీపింగ్‌లోనే ఉన్నారని తెలిపారు. ఉన్నతస్థానంలో ఎస్టీ ఉద్యోగులను ఎవరినీ నియమించకపోవడం ఏంటని ప్రశ్నించారు.

డోక్లామ్ వద్ద చైనా బలగాలు వెనక్కి తగ్గాలి

- లేదంటే గుణపాఠం తప్పదు
- కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే హెచ్చరిక



సాక్షి, విశాఖపట్నం: డోక్లామ్ వద్ద చైనా బలగాలు వెనక్కి వెళ్లకపోతే తగిన గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే హెచ్చరించారు. భారత్-చైనాల మధ్య మంచి వ్యాపార సంబంధాలున్నాయని, ఈ నేపథ్యంలో దుందుడుకు చర్యలు మంచిది కాదని హితవు పలికారు. గురువారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా చిన్న రాష్ట్రాలకు అనుకూలమని, రాష్ట్ర విభజనకు తమ పార్టీ ఓటేసిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆర్‌పీఐ డిమాండ్ చేస్తోందని చెప్పారు. దీనివల్ల అగ్రవర్ణాల్లోని నిరుపేదలకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

జోక్యం చేసుకోండి!

- గోదావరి ప్రాజెక్టులపై కేంద్ర జలవనరులశాఖకు బోర్డు మొర
- తెలుగు రాష్ట్రాలు డీపీఆర్‌లు ఇవ్వడం లేదని ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: గోదావరి జలాలను వినియోగించుకుంటున్న కొత్త, పాత ప్రాజెక్టుల సమగ్ర నివేదిక(డీపీఆర్)లు తమకు సమర్పించాలని పదేపదే కోరుతున్నా.. తెలుగు రాష్ట్రాల నుంచి స్పందన కొరవడిందని గోదావరి బోర్డు కేంద్ర జలవనరులశాఖకు ఫిర్యాదు చేసింది. రాష్ట్ర విభజనకు ముందు, విభజన తర్వాత చేపట్టిన ప్రాజెక్టుల నీటి వినియోగ వివరాలు చెబితేనే నీటి ప్రణాళిక ఖరారు సులువవుతుందని స్పష్టం చేస్తున్నా పట్టించుకోవడం లేదని పేర్కొంది. ఈ మేరకు కేంద్రం జోక్యం చేసుకోవాలని బుధవారం రాత్రి గోదావరి బోర్డు చైర్మన్ హెచ్‌కే సాహూ కేంద్ర జలవనరులశాఖ కార్యదర్శికి లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల సహా సీతారామ, తుపాకులగూడెం, ప్రాణహితతో పాటు ఇప్పటికే చేపట్టిన దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్-2, వరద కాల్వ తదితర ప్రాజెక్టుల వివరాలు కోరింది. ఇక ఏపీ చేపట్టిన పురుషోత్తపట్నం, తాడిపూడి, పుష్కర, వెంకటనగరం, పట్టిసీమ, భూపతిపాలెం, ముసురుమల్లితో పాటు సీలేరు, శబరిపై చేపట్టిన హైడ్రో ప్రాజెక్టుల వివరాలు అందించాలని కోరింది. దీనిపై ఇరు రాష్ట్రాలు ఇంతవరకు స్పందించలేదు. రాష్ట్రం తరపున కాళేశ్వరం ఎత్తిపోతలపై ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బోర్డుకు వివరణ పంపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొత్తది కాదని, ఉమ్మడి ఏపీలో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టునే రెండుగా విభజించి కాళేశ్వరం, ప్రాణహిత చేపట్టామని అందులో స్పష్టం చేశారు. కేవలం కొత్త ప్రాజెక్టులు ఏవైనా చేపడితేనే బోర్డుల నుంచి సాంకేతిక అనుమతులు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్‌పీఏలను కట్టడి చేయండి

బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణ బిల్లుపై చర్చలో ఎంపీ వెలగపల్లి



సాక్షి, న్యూఢిల్లీ: బ్యాంకింగ్ రంగంలో పెరిగిపోతున్న నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ)ను కట్టడి చేయాలని వైఎస్సార్ సీపీ ఎంపీ వెలగపల్లి వరప్రసాదరావు కేంద్రాన్ని కోరారు. గురువారం లోక్‌సభలో బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణ బిల్లుపై చర్చలో ఆయన పాల్గొన్నారు. 'దేశంలో ఎన్‌పీఏలు ఇప్పుడు రూ.15 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అత్యధిక మొత్తంలో ఎన్‌పీఏలు చూపెడుతున్న బ్యాంకులపై చర్యలు తీసుకునే అధికారాన్ని ఆర్‌బీఐకి కల్పించాల్సిన అవసరం ఉంది. 2012లో స్థూల ఎన్‌పీఏలు 3.4 శాతం ఉండగా, 2016కు 13 శాతానికి చేరుకున్నాయి. పదేళ్ల క్రితం ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సంఖ్య 1600 ఉండగా.. ఇప్పుడు 8 వేలకు చేరుకుంది. అందువల్ల ఎన్‌పీఏలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు.

నాబార్డు ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు రుణాలివ్వాలి

పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఆర్థిక అసమానతలను అరికట్టేందుకు గ్రామీణ రంగాన్ని అభివృద్ధి చేయాలని, ఇందుకు నాబార్డు ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేలా చూడాలని ఎంపీ కోరారు. లోక్‌సభలో నాబార్డు(సవరణ) బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడారు. వ్యవసాయ రంగం బలోపేతమైతే ఉపాధి సమస్య తగ్గుతుందన్నారు. ఉద్యానవన, పౌల్ట్రీ, ఆక్వా తదితర రంగాలకు నాబార్డు రుణాలను విస్తృతంగా ఇవ్వాలని కోరారు.

'రిజర్వేషన్లను సమీక్షించి రాజ్యాంగ సవరణ చేయండి'

అనంతపురం న్యూటౌన్: దేశవ్యాప్తంగా అమలవుతున్న విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను సమీక్షించి రాజ్యాంగ సవరణ చేయాలని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకరరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అనంతపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కరుణాకరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్థిక అసమానతలు రూపుమాపనందు వల్లే రిజర్వేషన్ల ఉద్యమాలు పెరుగుతున్నాయని చెప్పారు.

ఏపీలో ఫ్లోరైడ్ ప్రాంతాలకు రూ. 21.26 కోట్లు

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఫ్లోరైడ్, ఆర్సెనిక్ ప్రాంతాల్లో తలసరి 8 నుంచి 10 లీటర్ల రక్షిత మంచినీరు అందించేందుకు 2016 మార్చిలో కేంద్రం రూ.800 కోట్లు విడుదల చేసిందని తాగునీటి శాఖ సహాయ మంత్రి రమేశ్ చందప్ప జిగజినాగి తెలిపారు. నీతి ఆయోగ్ సిఫారసు మేరకు ఏపీకి రూ.21.26 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన రాతపూర్వక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఏపీలో 394 ఆవాస ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉందని, 325 ఆవాస ప్రాంతాల్లో సామాజిక నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేశారని తెలిపారు.

చిత్తూరు-శ్రీకాకుళం రహదారి నిర్మాణానికి సాయం

చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు జాతీయ రహదారి నిర్మాణానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇస్తానని హామీ ఇచ్చిందని, భూసేకరణ పూర్తయితే రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. గురువారం లోక్‌సభలో ఎంపీ కింజారపు రామ్మోహన్ అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

తెలంగాణలో 50 శాతం అధికంగా పత్తి సాగు

తెలంగాణలో గతేడాది జూలై 20 నాటికి 10.32 లక్షల హెక్టార్లలో పత్తిని సాగు చేయగా.. ఈ ఏడాది ఇదే సమయానికి 15 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి అజయ్ టమ్టా తెలిపారు. ఎంపీ కొత్తపల్లి గీత అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

2018 మే 31 నాటికి పోలవరం పునరావాస కాలనీలు

పోలవరం నిర్వాసితులకు పునరావాస కాలనీలను 2018 మే 31 నాటికి నిర్మించనున్నట్టు కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి సంజీవ్ కుమార్ బల్యాన్ తెలిపారు. టీడీపీ ఎంపీ రవీంద్ర బాబు అడిగిన రాతపూర్వక ప్రశ్నలకు మంత్రి గురువారం లోక్‌సభలో సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన సమాచారం మేరకు పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం మండలంలో ఈ ప్రాజెక్టు కింద 30 ఆవాస ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని చెప్పారు. తొలి విడతలో 8, రెండో విడతలో 22 ఆవాస ప్రాంతాల్లో పునరావాస పనులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి విడతలో భూమికి బదులుగా భూమి ఇచ్చేందుకు 3,341.67 ఎకరాలను సేకరించి 2,305 కుటుంబాలకు ఇచ్చినట్టు తెలిపారు. అలాగే 2,584 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్రయోజనాల కింద రూ.124.20 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభావంపై సమాచారం అడిగాం

తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు నిపుణుల కమిటీ సిఫారసు మేరకు పర్యావరణ శాఖ అనుమతులు ఇచ్చిందని, తద్వారా నిర్మాణానికి ముందు చేపట్టే పనులను నిర్వహించుకునేందుకు అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి డాక్టర్ సంజీవ్ కుమార్ బల్యాన్ తెలిపారు. టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అడిగిన రాతపూర్వక ప్రశ్నలకు మంత్రి గురువారం సమాధానమిచ్చారు.

బీఎస్సీ నర్సింగ్ ఫలితాలు విడుదల

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జూన్, జూలైలో నిర్వహించిన బీఎస్సీ నర్సింగ్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను http://ntruhs.ap.nic.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు. విద్యార్థులు మార్కుల రీ-టోటలింగ్, జవాబు పత్రాల పరిశీలనకు ఈనెల 11లోగా సబ్జెక్టుకు రూ. 500 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.విజయకుమార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఎస్వీయూ విద్యార్థులు 29న, ఏయూ విద్యార్థులు 30న, ఓయూ విద్యార్థులు 31న కళాశాల గుర్తింపు కార్డు, హాల్‌టికెట్‌తో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో హాజరుకావాలని సూచించారు.

సాక్షి
శుక్రవారం, ఆగస్టు, 4

సరైన మార్గం

స్వచ్ఛమైన రాజకీయాలు నడపడంలో, నైతిక విలువలను పాటించడంలో తన కెవరూ సాటిలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి నిరూపించారు. కర్నూలు జిల్లా నంద్యాలలో జరగబోతున్న ఉప ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం నుంచి తప్పుకుని తమతో చేయి కలిపేందుకు వచ్చిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డితో ఆ పదవికి రాజీనామా చేయించి తన విశిష్టతను చాటారు. నంద్యాల ఉప ఎన్నికకే ఒక ప్రాముఖ్యతను తీసుకొచ్చారు. అధికారమే పరమావధిగా, డబ్బే సర్వస్వంగా భావించే నేతలు అధికంగా కనబడుతున్న వర్తమానంలో... తనది విభిన్న మార్గమని నిరూపించారు. నంద్యాలలో తాము మూడేళ్లక్రితం గెలిపించిన నాయకుడు అర్థాంతరంగా ఎందుకు మరణించారో, ఆ దురదృష్టకర ఉదంతానికి బాధ్యులెవరో, ఉప ఎన్నిక అవసరం ఎందుకొచ్చిందో ఆ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. రాజకీయాల్లో అనేక దుస్సంప్రదాయాలకు ఆద్యుడిగా, క్షీణ విలువలకు ప్రతీకగా ఉన్న చంద్రబాబు నాయుడు తనకలవాటైన ఎత్తుగడలను, టక్కుటమార విద్యలను ఈ ఉప ఎన్నికలో కూడా ప్రయోగిస్తూ అక్కడి ప్రజానీకానికి ఏవగింపు కలిగిస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు ఆ ప్రాంతంలో పర్యటించి ఆయన చేసిందల్లా ఏమంటే... నా పెన్షన్ తీసుకుంటున్నారు, నా రేషన్ తింటున్నారు, నేనేసిన రోడ్లపై నడుస్తున్నారు నాకెందుకు ఓటేయరని బెదిరించడం. ప్రశ్నించినవారిపై విరుచుకుపడి, వారిని భీతావహుల్ని చేసే ప్రయత్నం చేయడం. మనిషి అమరావతిలోనే ఉన్నా నంద్యాల ఏం కొంప ముంచుతుందోనని ఆయన అనుక్షణం హడలెత్తుతున్నారు. ఆ నియోజకవర్గంలో మంత్రివర్గాన్నంతటినీ మోహరించడం మాత్రమే కాదు... దాదాపు 70 మంది ఎమ్మెల్యేలను, మరికొందరు ఎమ్మెల్సీలను అక్కడికి తరలించారు. నంద్యాల పట్టణంలో వార్డుకో ఎమ్మెల్యేనూ... కొన్ని వార్డులకు కలిపి మంత్రిని బాధ్యులుగా పెట్టి అమరావతినుంచే సమీక్షిస్తున్నారు. ఊరూరా జల్లెడపడు తున్నారు. నంద్యాల నుంచి ఎప్పటికప్పుడు కబురందే ఏర్పాట్లు చేసుకుని అక్కడ చీమ చిటుక్కుమంటే ఉగ్రరూపం దాల్చి మంత్రుల్ని, ఎమ్మెల్యేలనూ ఉరకలెత్తిస్తున్నారు. వెరసి ఎడాపెడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఈ ఉప ఎన్నికను చంద్రబాబు ఎందుకంత జీవన్మరణ సమస్యగా భావిస్తున్నారో ఈపాటికే అందరికీ అర్థమైంది. మూడేళ్లనాటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేక ఎప్పటికప్పుడు మాయమాటలతో కాలక్షేపం చేస్తున్న బాబుకు ఈ ఉప ఎన్నిక అగ్ని పరీక్షగా మారింది. మూడేళ్లలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 35,000 ఇళ్ల నిర్మాణంతో సరిపెట్టిన బాబు ఇప్పుడు ఒక్క నంద్యాల నియోజకవర్గంలోనే 13,000 ఇళ్లు మంజూరు చేశారు. రోడ్ల వెడల్పు పేరు చెప్పి ఇళ్ల యజమానులకు ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా కూలుస్తూ ఆదరాబాదరాగా పనులు జరిపిస్తున్నారు. కుట్టుమిషన్లు, సబ్సిడీకి ట్రాక్టర్లు, పసుపు–కుంకుమ పథకం ఒకటేమిటి... ఇప్పుడు నంద్యాల ప్రజానీకాన్ని 'అభివృద్ధి' భ్రమలో ముంచెత్తి వారి ఓట్లు కొల్లగొట్టాలని నానా తిప్పలూ పడుతున్నారు. డబ్బు, మద్యం సైతం పారిస్తున్నారు.

విలువల రాజకీయాలను జగన్‌మోహన్ రెడ్డి నంద్యాల ఉప ఎన్నికతోనే మొదలుపెట్టలేదు. కాంగ్రెస్ అధిష్టానం కుటిల ఎత్తుగడలకు నిరసనగా జగన్ మోహన్ రెడ్డి, ఆయన తల్లి విజయమ్మ ఆ పార్టీకి 2010లో రాజీనామా చేసినప్పుడు ఆ పార్టీ ద్వారా లభించిన ఎంపీ, ఎమ్మెల్యే పదవులను వదులుకున్నారు. వారిద్దరూ మళ్లీ ప్రజాక్షేత్రంలో నిలబడి అధికారంలో ఉన్నవారు ఎన్ని కుయుక్తులు పన్నినా, కుతంత్రాలు అల్లినా ఘన విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత తమ పార్టీలో చేరడానికి వివిధ పార్టీల నుంచి వచ్చిన వారితో రాజీనామాలు చేయించి వారిలో అత్యధికులను ఉప ఎన్నికల్లో గెలిపించుకుని జాతీయ స్థాయిలో ఔరా అనిపించుకున్నారు. దివంగత నాయకుడు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని పెట్టిన కొత్తలో కాంగ్రెస్ నుంచి తమ పార్టీలో చేరడానికి వచ్చినవారు రాజీనామా చేయాలన్న షరతు విధించారు. అందుకు సిద్ధపడని వారిని పార్టీ నుంచి వెలివేశారు. ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుని రాజకీయాల్లో చలామణి అవుతున్న చంద్రబాబు మాత్రం 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 21మంది శాసనసభ్యులను ప్రలోభాలు పెట్టి, కేసులతో బెదిరించి తన పార్టీలోకి ఫిరాయించేలా చేసుకున్నారు. వారిలో ఒక్కరంటే ఒక్కరితో రాజీనామా చేయించలేదు సరిగదా... కొందరికి నిస్సిగ్గుగా మంత్రి పదవులు కూడా కట్టబెట్టి దిగ్భ్రమపరిచారు. తెలంగాణలో తమ పార్టీ నుంచి ఫిరాయించిన తలసాని శ్రీనివాసయాదవ్‌కు మంత్రి పదవినిచ్చినప్పుడు ఉగ్రరూపం దాల్చిన చంద్రబాబు స్వల్పకాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో తానే అలాంటి ఫిరాయింపులను ప్రోత్సహించారు.

ఇలాంటి విష పోకడలకు ప్రజా న్యాయస్థానంలో సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందన్న భీతితోనే నంద్యాల ఉప ఎన్నికను ఎలాగైనా తప్పించుకోవాలని బాబు తాపత్రయపడ్డారు. సంప్రదాయాన్ని గుర్తు చేసి, సెంటిమెంటును ఎర చూపి ఎన్నిక బెడదను నివారించుకోవాలని చూశారు. చనిపోయిన ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెల్చినప్పుడూ, సాంకేతికంగా చివరివరకూ అదే పార్టీలో కొనసాగినప్పుడూ ఖాళీ అయిన స్థానం ఆ పార్టీదే అవుతుంది తప్ప మరో పార్టీది ఎలా అవుతుందని ప్రశ్నిస్తే ఏం చెప్పాలో తెలియక టీడీపీ తికమకపడింది. ఇక ఎన్నికలు తప్పనిసరని నిర్ధారణయ్యాక వికృత చేష్టలకు తెరలేపింది. మూడేళ్ల చంద్రబాబు పాలనపైనా, ఆయన వంచనాత్మక విన్యాసాలపైనా తీర్పునివ్వబోయే మహత్తరమైన అవకాశం నంద్యాల ఓటర్లకొచ్చింది. వారి నిర్ణయం చంద్రబాబుకు మాత్రమే కాదు... ఆ బాపతు రాజకీయాలు చేసే వారందరికీ చెంపపెట్టు అవుతుందని, రాజకీయ ప్రక్షాళనకూ, నూతన పథానికీ నాంది పలుకుతుందని ప్రజాస్వామ్యప్రియులందరూ ఆశిస్తున్నారు.



మీ విలువలతో ఎన్నటికీ రాజీపడవద్దు. చివరివరకూ కూడా మీతో వచ్చేవీ, మీతో నిల్చి ఉండేవీ అవే మరి.

– స్టీవ్ మరబోలి
అమెరికన్ రచయిత, వక్త

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి శు.ద్వాదశి సా.6.24 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం మూల రా.9.40 వరకు, తదుపరి పూర్వాషాఢ, వర్జ్యం రా.7.53 నుంచి 9.40 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు, తదుపరి ప.12.31 నుంచి 1.22 వరకు, అమృతఘడియలు ప.2.31 నుంచి 4.20 వరకు, వరలక్ష్మీ వ్రతం.

సూర్యోదయం : 5.42
సూర్యాస్తమయం : 6.30
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు

నమాజ్ వేళలు



ఫజర్	4.39	మగ్రీబ్	6.48
జొహర్	12.22	ఇషా	8.05
అసర్	4.50		

రాజకీయాలకు 'నితీశ్' కుదుపు

విశ్లేషణ



పెంటపాటి పుల్లారావు

నితీశ్ నిష్క్రమణతో బీజేపీ వ్యతిరేక ప్రతిపక్షాలన్నిటి మహాకూటమి అనే తర్కం ఇక పని చేయదు. 2019లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడక తప్పదని అనుకున్నాక, ఏ ప్రాంతీయ పార్టీ అయినా ఓడిపోయే పక్షంలో ఉండాలని ఎందుకు కోరుకుంటుంది? వచ్చే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మోదీ, షాలు రాజకీయంగా సాధ్యమైన ప్రతిదాన్నీ సాధించారు. కాకపోతే రైతు సమస్యలు, నిరుద్యోగం కలసి 2018 నాటికి ఒక్కసారిగా జాతీయస్థాయిలో బద్దలు కాకుండటానికి హామీని కల్పించాలి. ముఖ్యంగా సుపరిపాలనపై దృష్టిని కేంద్రీకరించాలి.

చైనా యుద్ధ నిపుణుడు సున్ జూ 2,500 ఏళ్ల క్రితం ''శత్రువును మభ్యపెట్టు, తప్పుదారి పట్టించు, ఆశ్చర్యపరచు'' అని బోధించాడు. నరేంద్ర మోదీ, అమిత్ షాలు సున్ జూ, చాణక్యుల రచనలు చదివారో లేదో తెలియదు. కానీ, వారు సున్ జూ ఎత్తుగడలను కచ్చితంగా అమలు చేస్తున్నట్టు అనిపిస్తోంది. అనూహ్యమైన రీతిలో నితీశ్ కుమార్, బీజేపీల కూటమిని ఏర్పాటు చేసి అమిత్ షా హఠాత్తుగా భారత రాజకీయ చిత్రాన్నే మార్చి పారేశారు. బీజేపీ వ్యతిరేక పార్టీలన్నిటినీ మహాఘట్‌బంధన్‌గా ఏకతాటిపైకి తేవాలని కాంగ్రెస్ పార్టీ గత ఏడాది కాలంగా పథకాలు వేస్తోంది. ఆ మహా కూటమి ఇప్పుడు అదృశ్యమైపోయింది. అమిత్ షా, సున్ జూ రాసిన 'యుద్ధ కళ'లోని ఎత్తుగడను తు. చ. తప్పక అనుసరిస్తుండగా, కాంగ్రెస్, రాహుల్ గాంధీ అందుకు సరిగ్గా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ''నితీశ్ కుమార్ పారిపోతాడని నాకు నాలుగు నెలల క్రితమే తెలుసు'' అని రాహుల్ అన్నారు. మరి దాన్ని ఆపడానికి నాలుగు నెలలుగా ఏం చేశావు? అని అంతా అడుగుతున్నారు.

నీరు గారిన మహా కూటమి ఆశలు

ఉత్తర భారతంలో నేడు కాంగ్రెస్ ఉనికిలోనే లేదు. కానీ ప్రాంతీయ నేతలైన ములాయం సింగ్, లాలూ ప్రసాద్‌యాదవ్, నితీశ్ కుమార్ వంటి వారికి గొప్ప ప్రజా పునాది ఉంది. సాధారణంగా అలాంటి ప్రాంతీయ నేతలకు ఒకరంటే ఒకరికి పడదు. కాబట్టి కాంగ్రెస్ అలాంటి నేతలందరినీ ఒక చోటికి చేర్చగలిగితే గొప్ప శక్తి ఆవిర్భవిస్తుంది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో గత 25 ఏళ్లుగా ములాయం, మాయావతి ప్రత్యర్థులుగా ఉన్నారు. అలాగే బిహార్‌లో నితీశ్, లాలూ కూడా 25 ఏళ్ల పాటూ ఒకరితో ఒకరు తలపడి, ఒకటయ్యారు. కాంగ్రెస్ కూడా కర్ణాటకలో దేవెగౌడతో, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌తో, బెంగాల్‌లో మమతా బెనర్జీ, సీపీఎంతో కలిస్తే మహా కూటమి సిద్ధమవుతుంది. 2015లో బిహార్‌లో నితీశ్, లాలూ చేయి కలపడం బీజేపీని రాజకీయంగా కుదిపేసింది. ఈ మహా కూటమి పథకంలో నితీశ్ ఒక ముఖ్య కీలక వ్యక్తి. నితీశ్ అందులో లేకపోతే 2019లో బీజేపీ బిహార్‌లో సులువుగా గెలుస్తుంది. నితీశ్ కాంగ్రెస్, మహా కూటమితో లేకపోవడంతో, ఇక ఎలాగూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. కాబట్టి ఆ కూటమిలో చేరడంలో అర్థమేముంటుంది? అని ప్రాంతీయ నేతలంతా ఆలోచిస్తారు.. యూపీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ గెలిచాక జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా... 2019 సంగతి పక్కనబెట్టి, 2024 ఎన్నికలకు ప్రణాళికలను రచించడం ఉత్తమమని చెప్పారు కూడా.

2014 పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పునరావృతం చేయలేమని బీజేపీకి బాగా తెలుసు. అందుకే అది 2019 ఎన్నికలపైనే దృష్టిని కేంద్రీకరించింది. ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్న 80 పార్లమెంటు స్థానాల్లో 72ను అది తిరిగి గెలుచుకోలేదు. బీజేపీ ఎక్కువ సీట్లను సాధించిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హరియాణా, రాజస్థాన్‌లలో బలమైన అధికారపార్టీ వ్యతిరేకత ఉంది. ఆ రాష్ట్రాల్లో వాటిల్లే నష్టాన్ని బీజేపీ కొత్త ప్రాంతాల నుంచి భర్తీ చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. కానీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్‌లో అది ఒక పెద్ద శక్తిగా ఆవిర్భవించడానికి మరో ఏడేళ్లు పడుతుంది. శాసనసభ విజయాల సంగతి ఎలా ఉన్నా, 2004లో అటల్ బిహారీ వాజ్‌పేయి బీజేపీకి 300 స్థానాలు వస్తాయనుకుని ఓటమి పాలైన విషయాన్ని అది ఎన్నటికీ మరిచిపోలేదు. రాజకీయాలలో రెండేళ్లంటే చాలా ఎక్కువ కాలమని మోదీ, షాలకు బాగా తెలుసు. వారు నిరంతరం ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూనే ఉండాల్సి ఉంటుంది. ఏపీ, తమిళనాడు, కేరళ, తెలంగాణ,



బెంగాల్, ఒడిశాలలో బీజేపీ ఓట్ల శాతం పెరిగినా ఎంపీ సీట్లు మాత్రం దక్కవని కూడా వారికి తెలుసు. ఇక తెలుగుదేశం, శివసేన, ఏఐఏడీఎంకే, టీఆర్‌ఎస్ వంటి మిత్రపక్షాలు గాలివాటం బాపతని వారికి బాగా తెలుసు. బీజేపీకి ఆధిక్యత లభించకపోతే ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి గెంతేస్తారు. ప్రాంతీయ నేతలు చాలా తెలివిగా వ్యవహరిస్తారని, వారి ప్రేమ తాత్కాలికం, విడాకులు విద్వేషపూరితం అని కూడా వారికి తెలుసు.

మహారాష్ట్ర, హరియాణా జార్ఖండ్, అస్సాం వంటి పలు రాష్ట్రాల్లో బీజేపీ తొలిసారిగా గెలిచింది. కాబట్టి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది బీజేపీనే కాబట్టి, ఆ రాష్ట్రాల్లో రెట్టింపు అధికార పార్టీ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని మోదీ, షాలకు తెలుసు. బీజేపీ వ్యతిరేక ప్రతిపక్షాలన్నీ ఐక్యమైతే ఆ రాష్ట్రాల్లో బీజేపీ పని ఏటికి ఎదురీతే అవుతుంది.

నితీశ్ విశిష్ట స్థానం

నితీశ్ బిహార్‌లోని ఓ చిన్న పార్టీకి నేత. కానీ బిహార్ మహాఘట్‌బంధన్‌లో ఆయనకు స్థానం ఉండటం వల్లనే లాలూ, కాంగ్రెస్‌లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సాధ్యమైంది. నితీశ్, లాలూ విడిగా పోటీ చేసి ఉంటే సునాయసంగానే తాము అక్కడ గెలిచి ఉండేవారమని బీజేపీ భావిస్తోంది. బిహార్ కూటమి ప్రాతిపదికపై బీజేపీ వ్యతిరేక పార్టీలు ఉత్తరప్రదేశ్‌లో మహాఘట్ బంధన్‌ను ఏర్పాటుచేయాలని అనుకుంటున్నాయి. బద్ధ శత్రువులైన మాయావతి బీఎస్‌పీ, అఖిలేశ్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు 2019లో కలసి పోటీచేస్తాయి. కానీ ఇప్పుడు నితీశ్ బీజేపీతో కలవడం.. అలాంటి కూటమిని నిరుపయోగంగా మార్చేసింది. ప్రతి రాష్ట్రంలోనూ అలాంటి కూటములను ఏర్పాటు చేయాలనేది కాంగ్రెస్ తదితర బీజేపీ వ్యతిరేక పార్టీల పథకం. బెంగాల్‌లో మమతా బెనర్జీ, కాంగ్రెస్ కలుస్తాయి. కర్ణాటకలో కాంగ్రెస్, దేవెగౌడకు చేయి చాస్తున్నది. ఒడిశాలో నవీన్ పట్నాయక్‌తో కలిసింది. కానీ నితీశ్ నిష్క్రమణతో ఆ తర్కం పని చేయదు. బిహార్‌లో మహాఘట్‌బంధన్ లేకపోతే 2019లో బీజేపీ సునాయాసంగా ఆధిక్యతను సాధిస్తుంది.

నితీశ్, కాంగ్రెస్ కూటమిని వీడిన వెంటనే బీజేపీ ప్రచారపరంగా గొప్ప విజయాన్ని సాధించింది. నితీశ్ తమ కూటమిలో లేనిదే కాంగ్రెస్ బిహార్‌లో మంచి ఫలితాలను సాధించలేదు. 2019లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడక తప్పదని అనుకున్నాక ఏ ప్రాంతీయ పార్టీ అయినా ఓడిపోయే పక్షంలో ఉండాలని ఎందుకు అనుకుంటుంది? భారత రాజకీయాల్లో నితీశ్ ఒక విశిష్ట స్థానాన్ని సాధించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు లేని పార్టీ, నితీశ్ పార్టీ లేని నాయకుడు అని సుప్రసిద్ధ చరిత్రకారులు రామచంద్ర గుహ ఇటీవల అన్నారు. కాబట్టి నితీశ్‌ను కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి చేసి, రాహుల్ స్థానంలో ఆయనను ప్రధాని అభ్యర్థిగా నిలపాలని సూచించారు. గుహ పరిహాసంగానే అన్నా, దేశవ్యాప్తంగా ఆ మాటలను నిజమైనవిగానే తీసుకోవడంతో నితీశ్ ప్రతిష్ట మరింత పెరిగింది.

భావి పర్యవసానాలు

1. నితీశ్ నిష్క్రమణ వల్ల ఎక్కువగా నష్టపోయినది కాంగ్రెస్, రాహుల్ గాంధీలే. ఇక వారు అధికారంలోకి రాలేనట్టే అనిపిస్తోంది. ప్రాంతీయ పార్టీలు దానితో కలవడానికి జంకుతాయి. పెద్ద కూటమికి నేతృత్వం వహించి, పెద్ద నేతగా కనిపించాలని రాహుల్ కలలుగంటున్నారు. ఇప్పుడిక ఏం చేయాలో ఆయనకు తెలియదు.

2. లాలూ, బిహార్‌లో తన నియంత్రణలో ఉన్న ప్రభుత్వాన్ని కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఇక ఆయన చెప్పు చేతల్లో ఉండదు. పైగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ కూడా లాలూ కుటుంబ ఆస్తులపై విచారణలను మొదలెడుతుంది. ఆయన కుటుంబ సంపదపై ఇప్పటికే సీబీఐ జరుపుతున్న విచారణ ఇక ముమ్మరమవుతుంది. ఎన్‌ఫోర్స్ శాఖ ఆయన కుటుంబ బినామీ ఆస్తులన్నిటినీ స్వాధీనం చేసుకుంటుంది.

3. నితీశ్, బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీకి సన్నిహితులుగా ఉండేవారు. కాబట్టి ఆమె కూడా నష్టపోతారు. బీజేపీ అక్కడ బలపడటమే కాదు, పొరుగున ఉన్న బిహార్‌లో అధికారంలోకి వస్తుంది. 2019లో బీజేపీ ఓడిపోతుందని మమతా బెనర్జీ చెబుతూ వస్తున్నారు. కానీ నితీశ్ నిష్క్రమణతో అది అసాధ్యంలా అనిపిస్తోంది.

4. మహాఘట్‌బంధన్ ద్వారా వామపక్ష పార్టీలు ఎంతో కొంత లబ్ధి పొందాలని ఆశిస్తున్నాయి. కేవలం 20 మంది ఎంపీలే ఉన్న వామపక్షాలు ఒక బలమైన కూటమిలో భాగమై 2019లో బీజేపీని ఓడించాలని చూస్తున్నాయి. ఇక అది కష్టమనే అనిపిస్తోంది.

5. ఉత్తరప్రదేశ్‌లో మహాఘట్‌బంధన్‌ను ఏర్పాటు చేయాలని అఖిలేష్ యాదవ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడిక ఆయన తండ్రి ములాయం... ఇక ఒంటరి పోరే మెరుగంటూ, కాంగ్రెస్‌తోగానీ, మాయావతితోగానీ సమాజ్‌వాదీ పార్టీ కలవరాదని అంటారు. కాబట్టి యూపీలో అఖిలేష్ తీవ్ర ఇబ్బందుల్లో పడతారు.

6. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పాత రోజులు తిరిగి రానున్నాయని సంబరపడుతోంది. నితీశ్ నిష్క్రమణతో 2019లో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువని ఏఐడీఎంకే, తదితరులు భావిస్తున్నారు. తీవ్ర అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న డీఎంకేకు ఇది దుర్వార్తే. బీజేపీ బలహీనపడితే ఏఐడీఎంకే క్రమంగా అంతర్ధానమైపోతుందని స్టాలిన్ ఆశిస్తున్నారు. కానీ దానికి సరిగ్గా వ్యతిరేకంగా జరుగుతోంది.

7. నితీష్ రాకతో బీజేపీ మిత్రపక్షాలైన తెలుగుదేశం, శివసేన, అకాలీదళ్ వంటి పార్టీల బేరసారాలాడే శక్తి తగ్గిపోతుంది.

8. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు నితీశ్ పెద్ద మద్దతుదారు. కాబట్టి ఆయన కూడా నష్టపోతారు.

ఈ పరిణామాల వల్ల ఎక్కువగా లబ్ధిని పొందేది బీజేపీనే. మోదీ, షాల ఖ్యాతి తారస్థాయికి చేరుతుంది. మరీ ముఖ్యంగా అవసరమైతే వారు ఎవరితోనైనా రాజీ పడటానికి సిద్ధమేనని రుజువవుతుంది. రాజకీయాలలో ఇది గొప్ప సుగుణం. నితీశ్ కూడా బాగానే లబ్ధిపొందుతారు. మహా తెలివైన లాలూ యాదవ్‌తో కంటే 15 ఏళ్లు కలసి ఉన్న బీజేపీతో పని చేయడం ఆయనకు సులువు అవుతుంది. పైగా కేంద్రంలో మిత్ర ప్రభుత్వం ఉండటమనే సానుకూలత కలుగుతుంది.

2019 పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మోదీ, షాలు రాజకీయంగా సాధ్యమైన ప్రతిదాన్నీ సాధించారు. ఒకే ఒక్కటి మిగిలిపోయింది. మోదీ ప్రభుత్వం మంచి పరిపాలనను అందించి, రైతు సమస్యలు, నిరుద్యోగం కలసి 2018 నాటికి జాతీయస్థాయిలో ఒక్కసారిగా బద్దలు కాకుండటానికి హామీని కల్పించాలి. అదే జరిగితే వారి మొత్తం పథకమంతా చెడిపోతుంది. మోదీ, షాలు ఆ పరిస్థితికి తగ్గ పథకాన్ని ఇంకా రూపొందించాల్సి ఉంది. అంతకు మించి సుపరిపాలనపై దృష్టిని కేంద్రీకరించాలి.

వ్యాసకర్త రాజకీయ విశ్లేషకులు। ఈ–మెయిల్: ppr193@gmail.com

సమూహామే మతమైపోతే...

ఏం చేసినా గుంపులో కొట్టుకుపోతుంది కనుకనే గుంపుకి తెగింపు ఎక్కువ. తాము చేసిన ఏ చర్యకీ సొంత బాధ్యత ఉండదన్న ధీమా. సమూహం కూడా ప్రశ్నించ వీలు లేని ఒక మతంగా స్థిరపడుతున్నపుడు దానిని తప్పక ప్రశ్నించడానికి పూనుకోవాలి.

సందర్భం



డా. కేఎన్. మల్లీశ్వరి

'మనిషికో రుచి అంటే మాటలా! ఎక్కువమందికి ఏది నచ్చితే మిగతావాళ్లూ అదే తినాలి.' ఇళ్లలో వండి వడ్డించేవారు తరచుగా అనేమాట ఇది. ఒక మనిషి ఇష్టాయిష్టాలని అందరి ప్రయోజనంలోనుంచి చూడటమనేది ఒక విలువగా కుటుంబం నుంచే మొదలవుతుంది. అక్కడ నుంచి అది విస్తరించని చోటు లేదు. వ్యక్తులుగా సాధించలేని అనేక విషయాలను మనుషులు గుమిగూడి సాధించారు. మానవ చరిత్ర పొడవునా ఈ విజయాలకు అత్యున్నత గౌరవం ఉంది. సమస్యలు ఎదురైనపుడు అందరొక్కటై చేసిన తిరుగుబాట్లు, విప్లవాలు, తోవ తెలియని చోట్ల చేయి చేయి కలిపి సాగించిన అన్వేషణలు, అనేక ఆలోచనలను కలిపి కుట్టి నిర్మించిన ఆవిష్కరణలు ఒకటా రెండా.. వేలఏళ్లుగా నాగరికతా ప్రస్థానంలో సమూహానిదే పై చేయి.

అమెరికన్ రిపబ్లిక్ పతనమై కార్మికోద్యమం బలపడుతుందన్న ఆశతో కాల్పనిక నగరాలను వాస్తవిక పునాది మీద అల్లిన నవల 'ఉక్కుపాదం'. తిరుగుబాటు చివరి దశలో–చింకిపాతలతో ముళ్ళవలే రేగిన జుత్తుతో లోతుకు పోయిన పొట్టలతో పగిలి కాయలు కట్టిన కాళ్ళూచేతులతో నడిచే అస్థి పంజరాలని నింపుకున్న ఒక బీదరికపు అల.. వీధుల్ని ముంచెత్తివేస్తూ రావడాన్ని జాక్ లండన్ ఎలా వర్ణించాడు! తమ కోసమే జీవితాలను త్యాగం చేసిన విప్లవ నాయకులను తోసుకుంటూ తమ కాళ్ళకింద పడిన వారిని కసబిస తొక్కుకుంటూ ప్రాణభీతితో పరుగులు తీసినవారి నిస్సహాయ సమయాలను చదివినపుడు, పీడితుల్ని మానవీయంగా ఉండనివ్వని ఆ స్థితి పట్ల క్రోధం ఎంత ఉన్నా వారందరినీ గుండెలకి హత్తుకున్నాం.

అయితే సమూహానికి ఎల్లప్పుడూ పీడిత ముఖమే ఉండదని చరిత్ర చెప్పింది. వర్తమానమూ చెపుతోంది. ఆధిపత్య కులపు స్త్రీలని ప్రేమించిన పాపానికి పునాది కులాల పురుషులని చిత్రవధ చేసి మరీ ప్రాణాలు తీసేది, సినీనాయికలో, డ్యాన్సర్లో నలుగురిలోకీ వచ్చినపుడు వారిని చాటుగా తడిమీ పామీ గిచ్చీ సంతోషపడేది, తమ ఆహారపు అలవాట్లని కొనసాగించేవారి పెడరెక్కలు విరిచికట్టి వారి నోట మట్టి గొట్టేది, తక్కువ బట్టలు కట్టుకున్న స్త్రీకి బుద్ధి చెప్పడానికి, బట్టలన్నీ ఒలిచి నగ్నంగా ఊరేగిస్తూ సంస్కృతిని పరిరక్షించేది, ఈ సమూహపు మరో ముఖమే.

సమూహపు అసలుముఖంపై నీలినీడలు కమ్ముకుని మరోముఖం భయపెడుతున్న దుర్మార్గపు రోజులివి. మూక విజ్ఞత ఏకరూపంలో ఉండదు. అనేక స్వభావాల మనుషుల వలన అడ్డుకట్ట లేని ప్రవాహంలా విశృంఖలంగా పారుతుంటుంది. ఆయా వ్యక్తుల విజ్ఞతని ప్రయోజనకరంగా మలిచి వారందరినీ ఏక తాటిమీదకి తెచ్చే బలమైన కామన్ అంశం ఏదో ఉండాలి. అందరి దృష్టి దానివైపు మళ్ళించి ముందుకు నడిపే శక్తులు బలంగా ఉండాలి. అటువంటి ఉదాత్తత ఏమీ లేని సందర్భాలు కూడా చాలా ఉంటాయి. ఆధిపత్యాన్ని స్థాపించుకోవడానికి, తమకి భిన్నంగా కనిపించేదాన్ని తమకి నచ్చనిదాన్ని అణిచి వేయడానికి ఒక ఎజెండా నిర్మించుకునే సమూహాలు ఉంటాయి. ఈ ఎజెండాకి సహకరించడానికి వాలుకు కొట్టుకుపోయే మనుషులు, మాబ్ మెంటాలిటీ ఉన్న వ్యక్తులు సిద్ధంగా ఉంటారు. కడుపునిండా తిని కట్టుగుంజకి ఆనుకుని బద్ధకంగా నెమరువేసుకునే ఆవులా, మిగతా సమాజం ఈ ఆటని చూసీచూడనట్లు ఓరకంటితో వీక్షిస్తూ ఉంటుంది. సమూహం ఎప్పుడూ వైబ్రెంట్‌గానే ఉంటుంది. మంచికి మంచి చేయడానికీ చెడుకి మంచి చేయడానికి కూడా.



ఏం చేసినా గుంపులో కొట్టుకుపోతుంది కనుకనే గుంపుకి తెగింపు ఎక్కువ. తాము చేసిన ఏ చర్యకీ సొంత బాధ్యత ఉండదన్న ధీమా. బాధ్యత పడాల్సి వచ్చినా తప్పుని నలుగురితో కలిసి పంచుకుంటామన్న ధైర్యం. రక్షణ వ్యవస్థల అలసత్వం, అవసరమైతే ఈ శక్తులకి కొమ్ముకాయడం లాంటి వాటి వల్ల స్త్రీలూ, దళితులు, మైనార్టీ మతాలవారు సమాజంలో స్వేచ్ఛగా ఇప్పటికీ సంచరించలేని స్థితి ఉంది. ఇటువంటి పరిస్థితిలో పుండు మీద కారం జల్లుతూ మతవాద శక్తులు వేగంగా ఏకీకృతం కావడం కొత్త బెదురుని సృష్టిస్తోంది. ఈ స్థితిని అదుపు చేసి సమూహాలకి బాధ్యత గుర్తుచేసే పనిని ఎవరు స్వీకరించాలి?

తరగతి గదులు పిల్లలందరినీ కలిపి గుచ్చిన పూల మాలల్లాంటివి. వారు వ్యక్తులుగా వికాసం చెందుతూనే సమూహజీవులుగా ఎట్లా మెలగాలో ఉపాధ్యాయులు తాము తెలుసుకుని పిల్లలకి చెప్పాలి. ఇళ్ళు, ప్రయాణాలు, వినోద స్థలాలు, సంతలు, తిరునాళ్ళు, మాల్స్, సభలు సమావేశ మందిరాలు, ఎక్కడెక్కడ మనుషులు కూడుతారో అక్కడల్లా ఎవరి ప్రవర్తనకి వారు బాధ్యత పడాల్సిందేనని, సొంత విజ్ఞత ఉండాల్సిందేనని మనసు పదే పదే గుర్తు చేసేలా శిక్షణ సాగాలి. సమూహం కూడా చివరికి ప్రశ్నించ వీలులేని ఒక మతంగా స్థిరపడుతున్నపుడు దానిని తప్పక ప్రశ్నించడానికి పూనుకోవాలి. మెజారిటీ ఓటరు దేవుళ్ళ సమూహం నిర్ణయించిన నాయకులను నెత్తిన పెట్టుకోలేక నిరంతర ప్రతిపక్షంగా మారడం ఒక తిరుగుబాటు. అనేక ప్రేక్షక మహాశయుల అభిరుచి మేరకి తీసే వ్యాపార సినిమాలను చూడలేక, పుంజీడుమంది కూడా లేని స్లో మూవీ హాల్లో చప్పట్లు కొట్టడం ఒక సూటి ప్రశ్న. ఎక్కువమంది పాఠకదేవుళ్ళ మెచ్చుకోళ్ళకి రోసి, నచ్చిన అక్షరాన్ని గుండెనుంచి పెకలించడమొక ఖలేజా. సంస్కృతీ పరిరక్షకులు. దేశభక్తులు, గుంపులో గోవిందమ్మలూ గోవిందయ్యలూ పాడే సామూహిక గీతాల ప్రకంపనలకు చెవులు మూసుకుని మైనారిటీ స్వరాన్ని అట్టడుగు నుంచి తెరవడం ఒక బాధ్యత. మన బాధ్యత.

వ్యాసకర్త కార్యదర్శి, ప్రరవే (ఏపీ)
ఈ–మెయిల్ : malleswari.kn2008@gmail.com

ఆ ఆదాయంపై కోడలి హక్కు

వేతనం వలే పింఛను వివరాలు కూడా ఎవ్వరడిగినా ఇవ్వవలసినవే అని సమాచార హక్కు చట్టం నిర్దేశిస్తున్నది. పింఛను మూడో వ్యక్తి సమాచారం అని అనుకుంటే ఆయన అభ్యంతరం ఏమీ లేనపుడు వెల్లడించాల్సిందే.

విశ్లేషణ




మాడభూషి శ్రీధర్

పెళ్ళిళ్ల ధోరణులు, తగాదాల అంశంపైన ఈ మధ్య సైబరాబాద్ పోలీసులు హైదరాబాద్‌లో ఒక సమావేశం నిర్వహించారు. ప్రేమ పెళ్లికి ముందు ఇద్దరి మధ్య పూర్తి వివరాలు ఒకరికొకరు చెప్పకపోవడంవల్ల వచ్చే సమస్యలు ఎంత తీవ్రంగా ఉంటాయో వక్తలు తెలియజేశారు. ఈ సమావేశంలో కోర్టుకు వెళ్లకుండా సమస్యలను పరిష్కరించే అంశాల గురించి కూడా చర్చించారు. ఇరువురి మధ్య పూర్తి వివరాల మార్పిడి జరిగితే సమస్యలు రావు. పూర్తి రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని బీమా సంస్థకు వివరాలు ఇస్తే తప్ప బీమా పాలసీ ఇవ్వరు. కానీ జీవిత భాగస్వామి విషయంలో ఆరోగ్య వివరాలు చెప్పడానికి నిరాకరిస్తారు. లోపాలుంటే దాస్తారు. నపుంసకుడనే విషయమైతే అసలే చెప్పరు. భర్త, అత్తమామ, ఆడపడుచు వధువును వేధిస్తూ ఉంటారు. తమ లోపాన్ని దాచడానికి క్రూరంగా వ్యవహరిస్తారు. పైకి మంచి వారిలా నటిస్తుంటారు. నాలుగ్గోడలమధ్య నపుంసకత్వం లేదా అర్ధనపుంసకత్వానికి రుజువులు ఉండవు. ఈ విషయం బయటపెడితే, కోడలి శీలం పైన అభాండాలు వేసి తప్పుడు సాక్ష్యాలు తయారు చేస్తుంటారు. ఇవన్నీ నిరోధించాలంటే పెళ్లికిముందే పూర్తి ఆరోగ్య సమాచారాన్ని తెలియజేయడం తప్పనిసరిచేసే స్పష్టమైన చట్టాలు ఉండాలి. వివాదాలు రాగానే కోడలిని ఇంటినుంచి వెళ్లగొడతారు లేదా భర్త విడిగా ఎక్కడో ఉంటాడు. జీవించడం కష్టమవుతుంది. వివాహం చేసుకుని వదిలేసిన భర్తలనుంచి జీవనభృతి (మెయింటెనెన్స్) కోరే అధికారం భార్యలకు ఉంది. ఈ కేసుల విచారణలో భార్యాభర్తలు తమ ఆర్థిక స్తోమత గురించి పూర్తి వివరాలు ఇవ్వకపోతే ఎంత జీవనభృతి ఇవ్వడం న్యాయమో చెప్పడం సాధ్యం కాదు. ఆర్టీఐ ఈ సందర్భాలలో విడిగా జీవించే భార్యాభర్తలకు ఉపయోగపడే పరికరంగా మారిపోయింది.

మామగారి పెన్షన్ డబ్బు ఎంత, వారి బకాయిల మొత్తం ఎంత తెలియజేయాలని ఒక కోడలు ఆర్టీఐ చట్టం కింద పోస్టల్ శాఖను కోరారు. ఆయన కోడలు హోదాలో తాను సమాచారం కోరుతున్నానని ఆమె వివరించారు. యథాప్రకారం అది మూడో పార్టీ సమాచారమనీ, ఆయన వ్యక్తిగత సమాచారమనీ అంటూ పీఐఓ గారు తిరస్కరించారు. మొదటి అప్పీలులో అధికారి కనీసం ఎందుకు అడుగుతున్నారు, ఇవ్వడం న్యాయమా కాదా అని చూడకుండా తిరస్కరించారు. తానెవరో తన సంబంధం ఏమిటో రుజువు చేసే సాక్ష్యాలు ఇవ్వలేదు కనుక సమాచారం ఇవ్వలేమని అధికారి వివరించారు.

మరణించిన వ్యక్తి ఆస్తిపాస్తులను కూతుళ్లు, కొడుకులు సమానంగా స్వీకరించవలసి ఉంటుంది.



తరువాత కొడుకు మరణిస్తే, ఆ కొడుక్కు రావలసిన వాటాను ఆ కొడుకు కుటుంబానికి ఇవ్వాల్సి ఉంటుంది. అంటే ఈ కేసులో కోడలు తన వంతు వాటా కోరే హక్కు కలిగి ఉంది. కనుక మామగారి ఆస్తిపాస్తుల వివరాలు తెలుసుకోవచ్చు. పెన్షన్ నిజానికి మామగారి సొంత ఆస్తి, కోడలు సమాచార హక్కు దరఖాస్తు ద్వారా పెన్షన్లో వాటా అడగడానికి వీలుండదు. కేవలం సమాచారం అడుగుతున్నారామె. కనుక ఆ సమాచారం ఇవ్వాల్సిందే.

ఆర్టీఐ చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వాధికారి వేతనం రహస్య వ్యక్తిగత సమాచారం కాదు. పింఛను కూడా వేతనం వంటిదే. ఉద్యోగి సేవలకుగాను విరమణ తరువాత ఇచ్చే ప్రతిఫలం కనుక అదికూడా వ్యక్తిగత సమాచారం కాదు. కనుక ఆ సమాచారం ఇవ్వడం బాధ్యత. (కృష్ణశర్మ వర్సెస్ పోస్టాఫీస్ CIC/POSTS/A-/2017/312187 కేసులో 27.7. 2017న ఇచ్చిన తీర్పు ఆధారంగా)

మరొక కేసులో నిషాబెన్ తన మామగారికి నెల నెలా వచ్చే పెన్షన్ ఎంతో వివరించాలని ఒక ఆర్టీఐ దరఖాస్తు ద్వారా కోరింది. తనకు భర్తకు మధ్యవిభేదాలు వచ్చి విడిగా ఉంటున్నామని, తనకు తన మైనర్ కూతురికి జీవనభృతికోసం కోర్టులో పిటిషన్ వేశానని ఆమె వివరించారు. తన తండ్రి తనపై పూర్తిగా ఆధారపడి ఉన్నారని, కనుక భార్య కోరినంత జీవనభృతి ఇవ్వలేనని భర్త తన జవాబు దావాలో పేర్కొన్నారు. తండ్రికి పింఛను వస్తుందని ఆయన కొడుకుపైన ఆధారపడి లేరని కోడలు వాదిస్తున్నది. అందుకు రుజువుగా మామగారి పింఛను వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద ఆమె కోరుతున్నది. తన కోడలికి తన పింఛను వివరాలు ఇవ్వవచ్చునని మామ తన అంగీకారం తెలిపిన తరువాత కూడా అధికారులు సమాచారం ఇవ్వడం లేదని రెండో అప్పీలులో పేర్కొన్నారు. పింఛను మూడో వ్యక్తి సమాచారం అని అనుకుంటే ఆయన అభ్యంతరం ఏమీ లేనపుడు వెల్లడించాల్సింది. అది వ్యక్తిగత సమాచారం అనుకున్నా, ఒక న్యాయ వివాద పరిష్కారానికి ఉపయోగపడే సమాచారం కనుక ప్రజాప్రయోజనం దృష్ట్యా నైనా ఇవ్వాల్సింది. కోడలికి ఆ సమాచారం ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. (నిషాబెన్ వివేక్ భాయ్ భట్ వర్సెస్ పోస్టాఫీస్, CIC/POSTS /A-/2017/180150 కేసులో ఆగస్టు 1, 2017 నాడు ఇచ్చిన తీర్పు ఆధారంగా).

వ్యాసకర్త కేంద్ర సమాచార కమిషనర్
professorsridhar@gmail.com

గ్రీన్‌కార్డుకు ప్రతిభే గీటురాయి

పాయింట్ల ఆధారంగా కార్డులు.. లాటరీ విధానానికి స్వస్తి
కొత్త వలస విధానంతో తెచ్చిన 'రైజ్' బిల్లుకు ట్రంప్ ఆమోదం
ఆంగ్లంపై పట్టు, ఉన్నత విద్య, అధిక వేతనం, వయసు ఆధారంగా పాయింట్లు
భారతీయులకు వరంగా బిల్లులోని అంశాలు
30 పాయింట్లను సులభంగా సాధించే అవకాశం
ఇది కీలక సంస్కరణ: ట్రంప్
వలస వ్యతిరేక చట్టం: డెమోక్రాట్లు

వాషింగ్టన్

అమెరికాలో శాశ్వత నివాస హోదా(గ్రీన్‌కార్డు) కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భారతీయులకు శుభవార్త! ఇన్నాళ్లూ గ్రీన్‌కార్డుల జారీకి అనుసరించిన లాటరీ విధానానికి ట్రంప్ సర్కారు స్వస్తి పలకనుంది. ఆంగ్ల భాష నైపుణ్యం, ఉన్నత విద్య, అధిక వేతనం, వయసు ప్రాతిపదికగా కార్డులు జారీ చేయనున్నారు. ఇవన్నీ భారతీయులకు వరంగా మారనున్నాయి. గ్రీన్‌కార్డుల సంఖ్యను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో 'రైజ్'(రిఫార్మింగ్ అమెరికన్ ఇమ్మిగ్రేషన్ ఫర్ స్ట్రాంగ్ ఎంప్లాయిమెంట్) బిల్లును రూపొందించారు. ప్రతిభ ప్రాతిపదికన గ్రీన్‌కార్డులు జారీ చేయాలంటూ సెనెటర్లు టామ్ కాటన్, డేవిడ్ పెర్డ్యూ రూపొందించిన ఈ బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఆమోదం తెలిపారు. వాస్తవానికి వలసల్ని తగ్గించడమే బిల్లు ఉద్దేశమైనా భారత్ వంటి దేశాల నుంచి వచ్చే ఉన్నత విద్యావంతులు, ఐటీ ఉద్యోగులకు ఈ బిల్లు మేలు చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. బిల్లులోని ప్రతిపాదించిన అంశాల ప్రకారం చూస్తే మనవాళ్లే ముందుంటారని, దీంతో సులువుగా గ్రీన్‌కార్డులు దక్కుతాయని విశ్లేషిస్తున్నారు. ప్రతిపాదిత బిల్లు ఉభయసభల్లో గట్టెక్కి చట్టం అమల్లోకి వస్తే లాటరీకి స్వస్తి పలికి ప్రతిభ ఆధారంగా గ్రీన్‌కార్డులు జారీ చేస్తారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ, 26–30 ఏళ్ల మధ్య వయసు, ఆంగ్లంలో మంచి ప్రావీణ్యం, మంచి వేతనం ఉంటే గ్రీన్‌కార్డులు పొందడం తేలిక కానుంది. ప్రస్తుతం అమెరికా ఏడాదికి 10 లక్షల గ్రీన్ కార్డులు జారీ చేస్తుండగా.. పదేళ్లలో సగానికి తగ్గించేలా ఈ బిల్లును రూపొందించారు.

నైపుణ్యం ఉన్నవారికి ప్రయోజనకరం: వైట్‌హౌస్

నైపుణ్యం ఉన్న విదేశీ ఉద్యోగులకు ఈ చట్టంతో మేలు కలుగుతుందని ట్రంప్ సీనియర్ సలహాదారు జాసన్ మిలర్ పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ విధానం ఇప్పటికే కెనడా, ఆస్ట్రేలియాల్లో అమలవుతోందని, పాయింట్ల ఆధారంగా కొత్త విధానం అమలు చేయడం చరిత్రాత్మకమని మిల్లర్ అభిప్రాయపడ్డారు. పాయింట్ల ఆధారంగా గ్రీన్‌కార్డుల జారీ విధానాన్ని ఈ ఏడాది ఆరంభంలో స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగంలో ట్రంప్ ప్రస్తావించారని చెప్పారు. జీవిత భాగస్వాములు, మైనర్లకు గ్రీన్‌కార్డుల జారీ తగ్గించాలని కూడా ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అమెరికన్ ఉద్యోగులను పరిరక్షించేలా ప్రతిభ ఆధారిత వలస చట్టాన్ని అమలు చేస్తామన్న ప్రధాన ఎన్నికల వాగ్దానాన్ని ఈ చట్టంతో ట్రంప్ నెరవేర్చారని మిల్లర్ చెప్పారు.

వలసదారులే దేశానికి కొత్త శక్తి: డెమోక్రాట్లు

రైజ్ చట్టం వలస ప్రజలకు వ్యతిరేకమని డెమోక్రటిక్ సభ్యులు పేర్కొన్నారు. వలసదారులు ఎప్పటికప్పుడు దేశానికి కొత్త శక్తిని అందిస్తున్నారని.. అమెరికాకు వచ్చే ప్రతి కొత్త తరం ఈ దేశాన్ని మరింత ఉన్నతంగా మారుస్తుందని డెమోక్రటిక్ నేత నాన్సీ పెలోసీ అన్నారు. మొదట్నుంచీ ట్రంప్ వలస వ్యతిరేక అజెండాను అమలు చేస్తున్నారని.. వలస ప్రజల్లో భయాన్ని నింపడం వల్ల దేశం బలహీన పడుతుందని హెచ్చరించారు.

భారతీయ టెకీలకు లాభమే!

రైజ్ బిల్లు చట్టరూపం దాలిస్తే భారతీయులకు లాభమే. ప్రస్తుతం 3 నుంచి 3.5 లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు హెచ్–1బీ వీసాపై అమెరికాలో ఉన్నారు. 2016లో మొత్తం 1,26,692 మంది భారతీయులు హెచ్–1బీ పొందడమో, పొడిగించుకోవడమో చేశారని అమెరికా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది అమెరికా జారీ చేసిన హెచ్–1బీ వీసాల్లో భారతీయులకే ఏకంగా 72 శాతం దక్కాయి. వీరిలో అత్యధికులు అమెరికాలో స్థిరపడాలనే కోరుకుంటారు. గ్రీన్‌కార్డులకు దరఖాస్తు చేస్తే రైజ్ విధానంలో భారతీయులకు పాయింట్లు అధికంగా వచ్చే అవకాశాలుంటాయి.

- భారతీయుల్లో అత్యధికులు అమెరికా వర్సిటీల్లో మాస్టర్స్ (పీజీ) పూర్తిచేసిన వారే ఉంటారు. విద్యార్హత పరంగా వీరికి 8 పాయింట్లు లభిస్తాయి.
- గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే నాటికి మనోళ్ల వయసు 25 ఉంటుంది. 26 నుంచి 30 ఏళ్ల కేటగిరీలో ఉంటారు కాబట్టి.. 10 పాయింట్లు లభిస్తాయి.
- ఆదాయపరంగానూ, ఆంగ్ల భాషలో ప్రావీణ్యంలో కూడా మనోళ్లకు మంచి మార్కులే పడతాయి. కాబట్టి గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవడానికి 30 పాయింట్ల అర్హతను భారతీయుల్లో అత్యధికులు సులభంగా సాధిస్తారు.
- గ్రీన్‌కార్డుల్లో ప్రతి దేశానికి ఒక ఏడాదికి ఇంత శాతం మించకూడదనే నిబంధన కారణంగా ప్రస్తుతం గరిష్టంగా 2 శాతం లెక్కన 9,600 డిపెండెంట్ గ్రీన్ కార్డులు, గరిష్టంగా 7 శాతం లెక్కన 9,800 ఉద్యోగస్తుల గ్రీన్‌కార్డులు ఏటా భారత్‌కు లభిస్తున్నాయి. ఈ కోటాపై పరిమితుల్లో మార్పులు, చేర్పులు చేస్తారా? అన్న అంశంపై ఇంకా స్పష్టత లేదు. ఒకవేళ పరిమితి ఎత్తివేస్తే మాత్రం గ్రీన్‌కార్డుల్లో భారతీయులు భారీగా లబ్ధి పొందుతారు.
- హెచ్–1బీ వీసాల జోలికి ప్రస్తుతం వెళ్లలేదు. అయితే వీటి దుర్వినియోగం జరుగుతోందని ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ, ఎన్నికయ్యాక పలుమార్లు చెప్పారు. ఈ వీసాలకు కనిష్ట వేతనాన్ని 1,30,000 డాలర్లకు పెంచుతూ బిల్లు కూడా పెట్టారు.
- భవిష్యత్తులో హెచ్–1బీ వీసాలకు కూడా ప్రతిభ ఆధారిత విధానాన్ని తెస్తే.. ఉన్నత విద్యార్హతలు, ఆంగ్లంపై పట్టు, మంచి వేతనాలు ఉంటాయి కాబట్టి భారతీయ టెకీలకు నష్టమేమీ ఉండదు. ప్రస్తుతం అమెరికా ఏటా ఇచ్చే 65,000 హెచ్–1బీ వీసాల కోసం కంపెనీలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు దాఖలు చేస్తున్నాయి. తద్వారా లాటరీలో వాటికి వీసాలు వచ్చే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ఈ విధానం దుర్వినియోగం అవుతోందని, బడా కంపెనీలు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసి ఇతరుల అవకాశాలను దెబ్బతీస్తున్నాయని ట్రంప్ వాదన. అందువల్ల హెచ్–1బీ వీసాల మంజూరు విధానంలోనూ మార్పులు రావొచ్చు.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్



అమెరికన్ల వేతనాలు పెరుగుతాయి: ట్రంప్



'రైజ్ చట్టం వల్ల అమెరికాలో పేదరికం తగ్గడమే గాక, జీతాలు పెరుగుతాయి. బిలియన్ డాలర్ల పన్నులు ఆదా అవుతాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. బిల్లుకు మద్దతుగా వైట్‌హౌస్‌లో ఆయన మాట్లాడుతూ.. గత 50 ఏళ్ల అమెరికా వలస విధాన ప్రక్రియలో ఇది కీలకమైన సంస్కరణగా నిలిచిపోతుందన్నారు. ''గ్రీన్‌కార్డుల జారీలో తక్కువ నైపుణ్యమున్న వారికి అవకాశం కల్పిస్తున్న ప్రస్తుత విధానానికి రైజ్ చట్టం మంచి ప్రత్యామ్నాయం. అమెరికన్ ఉద్యోగులు చెదిరిపోకుండా ఈ బిల్లు రక్షణ కల్పిస్తుంది. నైపుణ్యం లేని వలస ఉద్యోగులు తగ్గడం ద్వారా అమెరికన్ల వేతనాలు పెరుగుతాయి. ప్రస్తుత వలస విధానం అమెరికన్ ప్రజలు, ఉద్యోగులకు అనుకూలంగా లేదు. కొత్త చట్టంతో 21వ శతాబ్దంలో అమెరికా పోటీతత్వాన్ని, అమెరికాతో దేశ పౌరులకు ఉన్న దృఢమైన బంధాన్ని పునరుద్ధరిస్తుంది. ప్రతీ ఏడాది 10 లక్షల మందికి గ్రీన్‌కార్డుల్ని జారీచేస్తున్నాం. అమెరికాలోని మోంటానా రాష్ట్ర జనాభాతో అది సమానం. అయితే దురదృష్టవశాత్తూ ఇప్పటిదాకా ఆంగ్లంపై పట్టు, ఉద్యోగ నైపుణ్యం, మంచి వేతనం ప్రాతిపదికగా గ్రీన్‌కార్డుల కేటాయింపు జరగడం లేదు. ఇకపై అలా ఉండదు'' అని ట్రంప్ పేర్కొన్నారు.

అర్హత లేనివారికి అందలమా?

- బాపట్ల వ్యవసాయ విద్యార్థుల ధర్నా
- జీవో నంబర్ 64ను ఉపసంహరించుకోవాలని డిమాండ్



గురువారం వ్యవసాయ కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

బాపట్ల టౌన్: విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినవారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం ధర్నా చేశారు. వర్సిటీ పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలల నుంచి ఏడాదికి సుమారు వెయ్యి మంది విద్యార్థులు బయటకు వస్తున్నారని, ఏళ్ల తరబడి చదివినప్పటికీ ఉద్యోగాలు లభించక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐసీఏఆర్ గుర్తింపు లేని కళాశాలల్లో విద్యనభ్యసించి నకిలీ సర్టిఫికెట్లతో వచ్చిన వారిని ఏఈవో, ఏవో, ఏడీఏ, డీడీఏ, జేడీఏలుగా నియమించడమేమిటని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే ఐసీఏఆర్ గుర్తింపు లేని కళాశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు కూడా వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు చేసేందుకు అర్హులేనంటూ జీవో నంబర్ 64ను విడుదల చేశారని విద్యార్థులు ధ్వజమెత్తారు.

క్రికెట్ బెట్టింగ్‌పై కొరడా

నెల్లూరు జిల్లాలో 115 మంది బుకీలు, పంటర్ల అరెస్ట్

నెల్లూరు సిటీ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టిస్తున్న క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి గురువారం తెరపడింది. జిల్లావ్యాప్తంగా 115 మంది బుకీలు, సబ్‌బుకీలు, పంటర్లు, బుకీలకు ఫైనాన్షియర్లు, అసిస్టెంట్లను అరెస్ట్ చేశారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ విలేకరుల సమావేశంలో 22 మంది ప్రధాన బుకీలు, సబ్‌బుకీలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా దాడులు చేసి బుధవారం రాత్రి 115 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. జిల్లాలోని 21 ప్రాంతాల్లో వీరిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. వీరిలో బుకీలు, సబ్‌బుకీలు 27 మందిని కోర్టులో హాజరుపర్చామని తెలిపారు. వీరిలో తొమ్మిది మంది వద్ద గంజాయి పట్టుబడిందని, వారిపై గంజాయి కేసులు పెట్టామని చెప్పారు. వీరి నుంచి రూ.44.24 లక్షల నగదు, 27.5 సవర్ల బంగారు వస్తువులు, 96 సెల్‌ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు, మూడు కమ్యూనికేటర్లు, రెండు టీవీలు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిలో ప్రధాన బుకీ కృష్ణసింగ్‌కు చెన్నై, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బుకీలతో సంబంధాలు ఉన్నాయని చెప్పారు. పరారీలో ఉన్న మరికొందరు బుకీలు, సబ్‌బుకీలు, పంటర్ల కోసం ఇప్పటికే ప్రత్యేక బృందాలతో అన్వేషిస్తున్నామని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను వీఆర్‌కు పంపించామని, పూర్తిగా విచారించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ శరత్‌బాబు, అడిషనల్ ఏఆర్ ఎస్పీ విఠలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల విక్రయం ద్వారా రూ.5.93 కోట్ల ఆదాయం

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన తలనీలాలను గురువారం ఈ– వేలం ద్వారా విక్రయించగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)కి రూ.5.93 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రతి నెలా మొదటి గురువారం తలనీలాల ఈ–వేలం కార్యక్రమాన్ని తిరుమల జేఈవో శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నిర్వహించిన వేలంలో మొత్తం 7,100 కిలోల తలనీలాలు అమ్ముడుపోయాయని అధికారులు పేర్కొన్నారు. మొదటి రకం కిలో రూ.23,071 చొప్పున 200 కిలోలకు రూ.46.17 లక్షలు, రెండో రకం కిలో రూ.17,223 చొప్పున 2,800 కిలోలకు రూ.4.82 కోట్లు, మూడో రకం కిలో రూ.2,833 చొప్పున 1,500 కిలోలకు రూ.42.58 లక్షలు, నాల్గో రకం కిలో రూ.1,194 చొప్పున 300 కిలోలకు రూ.3.60 లక్షలు, ఐదో రకం కిలో రూ.33 చొప్పున 2,000 కిలోలకు రూ.66 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. తెల్ల వెంట్రుకలు కిలో రూ.6,052 చొప్పున 300 కిలోలకు రూ.18.16 లక్షలకు విక్రయించినట్లు వివరించారు.

కాచిగూడ-కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాచిగూడ–కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎం.ఉమాశంకర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడ–కాకినాడ (07452/07453) ప్రత్యేక రైలు ఈ నెల 10, 12, 14 తేదీల్లో సాయంత్రం 6.45కు కాచిగూడ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.40కి కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 11, 13, 15 తేదీల్లో సాయంత్రం 6.10కి కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.


స్కిల్ శిక్షణలో జీఎస్టీ అకౌంట్స్ కోర్సు

సాక్షి, హైదరాబాద్: నైపుణ్యాభివృద్ధి శిక్షణ కింద జీఎస్టీ అకౌంట్స్ అసిస్టెంట్, యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సులను ప్రవేశ పెట్టినట్లు నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ వెల్లడించారు. గురువారం రాజ్యసభలో వైఎస్సార్ సీపీ ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) కింద జూలై 15 నుంచి ఈ కోర్సులను లాంఛనంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ జీఎస్టీ అకౌంట్స్ అసిస్టెంట్ అనే కొత్త ఉద్యోగం దానికి కావాల్సిన శిక్షణ, అర్హతలకు రూపకల్పన చేసినట్లు మంత్రి వివరించారు. 18 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో గల 91 శిక్షణా కేంద్రాల ద్వారా ఈ కోర్సుకు శిక్షణ ప్రారంభించినట్లుగా ఆయన చెప్పారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సు శిక్షణను కూడా జూలై 15 నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 514 ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాలను మంజూరు చేయగా ఏపీలోని 13 జిల్లాలకు 19 కేంద్రాలను మంజూరు చేసినట్లు తెలిపారు.

హెచ్–1బీ వీసాలపై ఆంక్షలు ఆందోళనకరం

- రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి
- కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ: భారతీయ సాంకేతిక నిపుణులకు ఇచ్చే హెచ్–1బీ వీసాపై అమెరికా ఆంక్షలపై వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వి.విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భారతీయ విద్యార్థులకు, కంపెనీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాజ్యసభలో గురువారం 'భారత విదేశీ విధానం, భాగస్వాములతో ఒడంబడిక' అన్న అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. అమెరికా ఇచ్చే హెచ్–1బీ వీసాల్లో 66 శాతం భారతీయులకే దక్కుతున్నాయని, ఇప్పుడు వాటిపై ఆంక్షలు విధించడం వారిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. భారతీయ ఐటీ సంస్థలు దాదాపు నాలుగు లక్షల మందికి అమెరికాలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు కల్పిస్తున్నాయని, ఏడాదికి ఐదు బిలియన్ డాలర్ల పన్నులు చెల్లిస్తున్నాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన 'బై అమెరికన్, హైర్ అమెరికన్' విధానాన్ని ఖండించారు. కనీస వేతనం 60,000–1,30,000 డాలర్లు ఉండాలనడం భారత కంపెనీలపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీసాలపై ఆంక్షలు విధించడం అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టదాయకమని గుర్తించాలని కోరారు.



విజయసాయిరెడ్డి

ఆ ఛానెళ్లు అభ్యంతరకర విషయాలను ప్రసారం చేస్తున్నాయి

కశ్మీర్ వ్యాలీ నుంచి 30, జైసల్మేర్ సరిహద్దు నుంచి 40 భారత వ్యతిరేక టీవీ చానెళ్లు అభ్యంతరకర అంశాలను ప్రసారం చేస్తూ భారత ప్రభుత్వానికి భద్రతాపరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నాయని విజయసాయిరెడ్డి కేంద్రం దృష్టికి తెచ్చారు. వీటిని అడ్డుకునేందుకు కేంద్రం ఏ చర్యలు తీసుకుంటుందో చెప్పాలని ఆయన గురువారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగారు. దీనిపై తాము ఎప్పటికప్పుడు రాష్ట్ర, జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ బదులిచ్చారు. స్థానిక కేబుల్ ప్రసారాలను పర్యవేక్షించే జిల్లాస్థాయి యంత్రాంగాలు కనీసం నెలలో ఒకసారైనా జిల్లాస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నట్టు చెప్పారు. ఏవైనా విదేశీ ఛానెళ్లు అలాంటి ప్రసారాలు చేస్తే జిల్లా యంత్రాంగం తక్షణం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

రామకృష్ణ మఠానికి రూ.కోటి ఆస్తి అప్పగింత

తెనాలి: రామకృష్ణ మఠానికి తన ఆస్తిని విరాళంగా ఇవ్వాలనుకున్న తెనాలి నాజరుపేటకు చెందిన చిలుకూరి బాలాత్రిపురసుందరి కన్న కలలను ఆమె ఆత్మీయులు నిజం చేశారు. అనారోగ్యంతో మరణానికి చేరువవున్న తరుణంలో తన ఆస్తిని, పెద్ద మొత్తంలో నగదును రామకృష్ణ మఠానికి చెందాలని బాలాత్రిపురసుందరి విల్లు రాశారు. ఆస్తి మఠానికే చెందేలా చూడాల్సిన బాధ్యతను ఆత్మీయులైన నలుగురికి అప్పగించారు. ఈ నేపథ్యంలో 'ఆమె ఆశయానికి జీవం' శీర్షికన గురువారం 'సాక్షి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. రామకృష్ణ మఠం అనుబంధ సంస్థ అయిన చెన్నై మైలాపూర్‌లోని స్టూడెంట్స్ హోమ్ కార్యదర్శి స్వామి సత్యజ్ఞానానంద, సిబ్బంది గుంటూరు జిల్లా తెనాలి విచ్చేశారు. స్థానిక నాజరుపేట అబ్బరాజువారివీధిలోని బాలాత్రిపురసుందరి విరాళంగా ఇచ్చిన ఇంట్లో గురువారం ఆస్తి పర్యవేక్షకులైన సంకా వెంకటేశ్వర్లు, చింతలపాటి రామకృష్ణ, మద్ది రామకృష్ణ చేతులమీదుగా ఇంటికి సంబంధించిన దస్తావేజులను స్వామి సత్యజ్ఞానానందకు అప్పగించారు. అలాగే దాత కోరిక ప్రకారం రూ.12.58 లక్షలను ఉదయమే బ్యాంకు ద్వారా రామకృష్ణ మఠం ఖాతాకు బదిలీ చేసినట్టు ప్రకటించారు.

ఉద్దానం సమస్యకు

శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- సాక్షి ఈడీ కె.రామచంద్రమూర్తి
- పరీక్షల కోసం నీటి నమూనాలు జీఎస్ఐకి..



ఉద్దానం ప్రాంతంలోని నీటి నమూనాలను జీఎస్ఐ ఏడీజీకి అందజేస్తున్న రామచంద్రమూర్తి, చిత్రంలో మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు

నాగోలు (హైదరాబాద్): శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత గ్రామాలలో మంచినీరు కలుషితమై స్థానికులు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని, ఇప్పటికే వేలాది మంది మృత్యువాత పడ్డారని 'సాక్షి' ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ఆయా ప్రాంతాల నీటి నమూనాలను పరీక్షల కోసం జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ)కు అందజేశామన్నారు. రామచంద్రమూర్తితో పాటు సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం శ్రీకాకుళం కార్యదర్శి వంకాల మాధవరావులు గురువారం బండ్లగూడలో జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) ఎం. శ్రీధర్‌ను కలిసి ఉద్దానం ప్రాంతంలోని ఏడు మండలాల్లో ఇటీవల సేకరించిన నీటితో కూడిన 12 సీసాలను అందజేశారు. ఈ నీటిని పరీక్షించి, కిడ్నీ వ్యాధులకు మూలాలు కనుక్కోవాలని విజ్ఞప్తి చేశారు.

మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలి..

ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల బారిన పడినవారు ప్రతిరోజూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఉందని రామచంద్రమూర్తి చెప్పారు. ఈ జబ్బులు ప్రాణాలు హరిస్తున్నా ఎవరూ స్పందించక పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీకి చెక్‌పోస్టుల నిర్మాణ పనుల అప్పగింత

సాక్షి, అమరావతి: తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో 5 చెక్‌పోస్టుల నిర్మాణ పనులను ఏపీఎస్ ఆర్టీసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ సరిహద్దులో కృష్ణా జిల్లా గరికపాడు, గుంటూరు జిల్లా పరిధిలో దాచేపల్లి, పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో జీలుగుమిల్లి, కర్నూలు జిల్లా పరిధిలో కర్నూలు, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో పలమనేరు వద్ద చెక్‌పోస్టుల ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలకు రూ.2.25 కోట్లు మంజూరు చేసింది.

ఉద్యోగులకు ఒక బకాయి డీఏ

- ఉద్యోగ వ్యతిరేక ముసాయిదా జీఓలను 'సాక్షి' బయటపెట్టడంతో నిర్ణయం
- బకాయి పడిన రెండు డీఏల్లో ఒకటి మాత్రమే ఇచ్చేందుకు ఆమోదం
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

సాక్షి, అమరావతి: ఉద్యోగులకు వ్యతిరేకంగా రూపొందించిన ముసాయిదా జీఓలపై వెల్లువెత్తిన నిరసనను చల్లార్చేందుకు ప్రభుత్వం వారికి బకాయి డీఏల్లో ఒకటి చెల్లించాలని నిర్ణయించింది. సర్వీసు నిబంధనల్లో మార్పులు చేయడం ద్వారా రిటైర్‌మెంట్ వయసు తగ్గించడంతో పాటు ఉద్యోగులకు వ్యతిరేకంగా రూపొందించిన ముసాయిదా జీఓలను 'సాక్షి' బయటపెట్టిన విషయం తెలిసిందే. దీనిపై ఉద్యోగుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండటంతో దాన్నుంచి తప్పించుకునేందుకు తక్షణం బకాయి పడిన రెండు డీఏల్లో ఒకటి మాత్రమే చెల్లించాలని నిర్ణయించారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీంతోపాటు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలను మంత్రులు కళా వెంకట్రావు, ప్రత్తిపాటి పుల్లారావు మీడియాకు వెల్లడించారు. వివరాలు..

- ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటివరకూ ఐదు డీఏలు ఇవ్వగా మరో రెండు డీఏలు బకాయి పడ్డాయి. వాటిలో ఒకదాన్ని చెల్లించేందుకు ఆమోదం. 2016 జనవరి ఒకటి నుంచి 2017 ఆగస్టు 31వ తేదీ వరకూ బకాయి పడిన 20 నెలల డీఏను ఉద్యోగుల జీపీఎఫ్ అకౌంట్‌లో వేసేందుకు అనుమతి. సెప్టెంబర్ నుంచి ఉద్యోగుల జీతాలతోపాటు ఈ డీఏ చెల్లించేందుకు ఆమోదం. ఇందుకు నెలకు రూ.100 కోట్లు ఖర్చవుతుంది.
- అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని నిర్ణయం. ఒకటి నుంచి 100 చదరపు గజాల వరకూ బీపీఎల్ కుటుంబాలకు ఉచితంగా క్రమబద్ధీకరణ. ఏపీఎల్ కుటుంబాలకు 1–100 చదరపు గజాల వరకు 7.5 శాతం, 101–250 చదరపు గజాల వరకు 15%, 500 చదరపు గజాల వరకూ 30 శాతం ఫీజు వసూలు. 500 గజాలు దాటిన ఆక్రమణలు తొలగించాలని నిర్ణయం. 2013 సంవత్సరంలోని బేసిక్ రేట్ ఆధారంగా టెలిస్కోపిక్ విధానంలో క్రమబద్ధీకరణ అమలు.
- తేలికపాటి భూముల్లో పత్తికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులకు రూ.53.5 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చేందుకు ఆమోదం.
- బెరైటీస్‌కు సంబంధించి ఏపీఎండీసీ రూపొందించిన సమగ్ర విక్రయ విధానానికి ఆమోదం.
- 2014లో జరిగిన మొదటి విడత వేలంలో పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ సంస్థ కొనుగోలు చేసిన ఎర్రచందనాన్ని తీసుకెళ్లేందుకు సమయం పొడిగించడంతోపాటు పెనాల్టీ నుంచి మినహాయింపు. భూమి అద్దె వసూలుకు ఆమోదం.
- తిరుపతిలోని ఏపీ హెచ్‌ఆర్‌డీఐ రీజనల్ సెంటర్ పరిధిలోని శ్రీకాళహస్తి ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ కోసం కొత్తగా ఆరు పోస్టులు మంజూరు.
- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మత్స్యకారుల కుటుంబాల్లోని పిల్లల కోసం కొత్తగా ఏర్పాటుచేసిన బీసీ గురుకుల పాఠశాలల్లో 13 టీచింగ్ పోస్టులు మంజూరు.
- కొత్తగా ఏర్పాటైన పది రెవిన్యూ డివిజన్లలోని సబ్ ట్రెజరీ ఆఫీసులను అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం.
- విశాఖ, తిరుపతి, విజయవాడలోని భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ అథారిటీ ప్రిసైడింగ్ అధికారుల కార్యాలయాల్లో ఒక్కో యూనిట్‌లో 13 పోస్టుల చొప్పున మొత్తం 39 పోస్టుల మంజూరుకు అనుమతి.
- గుంతకల్లు మునిసిపాలిటీ చేపట్టిన 3800 ఎంఎల్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి భారీగా ఇసుక అవసరమై ఖర్చు పెరగడంతో ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) సంస్థకు 2007–08 ఎస్ఎస్ఆర్ రేటుకు బదులు 2008–09 ఎస్ఎస్ఆర్ రేటును అనుమతి.
- కేంద్రం భాగస్వామ్యంతో తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న సైన్స్ మ్యూజియం కోసం టీటీడీకి చెందిన సర్వే నెంబర్ 589లోని 19.15 ఎకరాలు, సర్వే నెంబర్ 588/అ లోని 50.96 ఎకరాల భూమిని టీటీడీ నిబంధనలు, షరతుల ప్రకారం లీజుకు ఇచ్చేందుకు అనుమతి.
- శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరం ఐడీఏలోని అనూస్ లేబరేటరీ లిమిటెడ్‌ను కొనుగోలు చేసిన హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన ఆంధ్ర ఆర్గానిక్స్ లిమిటెడ్‌కు రూ.1.22 కోట్ల స్టాంప్ డ్యూటీ బకాయికి మినహాయింపు.
- విశాఖలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ముందుకొచ్చిన విజయవాడ మౌంట్ డియోస్ ఎడ్యుకేషనల్ సొసైటీకి, సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంతో జరిగే లీజు డీడ్ నిమిత్తం రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు.
- ఫార్మర్స్ మేనేజ్మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ (ఏపీఎఫ్ఎంఐఎస్) చట్టం, 1997కు తెచ్చిన అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్, 2017 స్థానంలో బిల్లు ప్రవేశపెట్టేందుకు ఆమోదం.

భూ కేటాయింపులు...

- విశాఖ జిల్లా రాంబిల్లి మండలం పూడిలో 21.89 ఎకరాలు, పద్మనాభం మండలం పెంట గ్రామంలో 200 ఎకరాలు, కృష్ణా జిల్లా వత్సవాయి మండలం భీమవరంలో పది ఎకరాలు, చందర్లపాడు మండలం గుడిమెట్లలో 50 ఎకరాలు, చిత్తూరు జిల్లా చిత్తూరు మండలం వెంకటాపురం గ్రామం 98.37 ఎకరాల భూమి ఏపీఐఐసీకి కేటాయింపు. మచిలీపట్నం టౌన్‌లో 41 సెంట్ల భూమి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ భవన నిర్మాణానికి ఉచితంగా కేటాయింపు. జి.కొండూరు మండలం జి. కొండూరు గ్రామంలో 43.50 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి షరతులతో ఉచితంగా కేటాయింపు.
- ప్రకాశం జిల్లా సీఎస్ పురం మండలం కోవిలంపాడులో ఐదెకరాలను సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి ఉచితంగా బదలాయింపు. ఒంగోలు మండలం పెళ్లూరు గ్రామంలో గిరిజన భవన్, ఏటీడబ్ల్యూఓ ఆఫీసు/గోదాము నిర్మాణానికి 50 సెంట్ల భూమి ముందస్తు స్వాధీనం చేసుకునేందుకు కలెక్టరుకు అనుమతి. దర్శి మండలం దర్శి గ్రామంలో 1.03 ఎకరాలను సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయింపు. ఒంగోలు మండలం మామిడిపాలెం గ్రామంలో ఏసీబీ కార్యాలయ భవన నిర్మాణానికి 14 సెంట్ల భూమి కేటాయింపు.
- నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం ఎల్.ఎ సాగరంలో కంప్యూటర్ ట్రెయినింగ్ సెంటర్ ఏర్పాటుకు నెలవల రాజేష్ అనే యువకునికి 15 సెంట్ల భూమి కేటాయింపు. చ.గజానికి రూ.1000 చొప్పున ఈ భూమి కేటాయింపు.

విలీనానికి ఆస్కారమే లేదు: పన్నీరు సెల్వం



సాక్షి, చెన్నై: అన్నాడీఎంకే అమ్మ శిబిరంతో విలీనానికి ఆస్కారం లేదని పురట్చి తలైవి శిబిరం నేత, మాజీ సీఎం పన్నీరు సెల్వం స్పష్టం చేశారు. జయలలిత మరణంతో అన్నాడీఎంకే అమ్మ, పురట్చి తలైవి వర్గాలుగా ఆ పార్టీ చీలిన విషయం తెలిసిందే. సీఎం పళనిస్వామి సారథ్యంలోని అమ్మ శిబిరం, మాజీ సీఎం పన్నీరు సెల్వం నేతృత్వంలోని పురట్చి తలైవి శిబిరాన్ని ఏకం చేయడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. గత నెల ఇరు శిబిరాల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో వేర్వేరుగా భేటీ అయ్యారు. దీంతో విలీనం చర్చ ఊపందుకుంది. ఈ చర్చకు ముగింపు పలుకుతూ పన్నీరు సెల్వం గురువారం స్పష్టతనిచ్చారు. విలీన చర్చల గురించి ప్రశ్నించగా, ఆ శిబిరం నుంచి తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. విలీనానికి ఆస్కారం ఉందా..? అని ప్రశ్నించగా విలీనానికి అవకాశమే లేదని సమాధానమిచ్చారు.

జాతీయ ప్రాధాన్యత కేంద్రంగా కర్నూలు ఐఐఐటీడీఎం

పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ: కర్నూల్లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)ను జాతీయ ప్రాధాన్యత కేంద్రంగా ప్రకటించేందుకు ఉద్దేశించిన ఓ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఐఐఐటీ (సవరణ) బిల్లు–2017ను రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ బిల్లుకు జూలై 26న లోక్‌సభ ఆమోదం తెలిపింది. తాజాగా రాజ్యసభ సైతం ఆమోదించడంతో ప్రధాన చట్టం (2014)లో కర్నూలు ఐఐఐటీడీఎంను చేర్చేందుకు అవకాశం ఏర్పడింది. విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసేందుకు తగిన అధికారంతో ఈ సంస్థను జాతీయ ప్రాధాన్యత కేంద్రంగా ప్రకటిస్తారు. ఈ చట్టానికి ఫిబ్రవరిలో కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూల్లో ఐఐఐటీడీఎం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా చట్టంతో కేంద్రం నిధులు సమకూర్చే ఐఐఐటీల్లో కర్నూలు సంస్థ ఐదవది కానుంది.

గురువారం నంద్యాల సభలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్. చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, సీఈసీ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, అంజాద్‌బాషా, మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నదీం అహ్మద్ తదితరులు



నంద్యాలకు... లంచాల పథకాలు

పేదల ఇళ్లలో సగం కైంకర్యం.. ● పసుపు కుంకుమ మొత్తం మోసం..

- ట్రాక్టర్ల పథకంలో రైతులకు రవ్వంతే..
- కేశవరెడ్డిని రక్షిస్తున్నది బాబే..

సాక్షి ప్రతినిధి, కర్నూలు

''నంద్యాల ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన ప్రతి పథకంలోనూ ఒక లెక్క ఉంది. ప్రతి పథకంలోనూ లంచాలున్నాయి.'' అని ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. నంద్యాలకు ప్రకటించిన పథకాలలో దాగి ఉన్న అవినీతిని ఆయన తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఏ పథకంలో ఏం కుంభకోణం జరుగుతుందో వివరించారు. ఒక్కొక్క పథకం గురించి ఆయనేమన్నారంటే....

ఇళ్ల పథకం లోకేష్ స్కెచ్

''చంద్రబాబు నంద్యాలకొచ్చి ఇళ్ల పథకమన్నాడు. 13 వేల మందికి ఇళ్లుకట్టిస్తామన్నాడు. మూడున్నరేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగాకట్టింది 35 వేల ఇళ్లు. ఈ 13 వేల ఇళ్లు పేద ప్రజల పైన ఉన్న ప్రేమ కాదు. నంద్యాలపైన ఉన్న ప్రేమ కాదు. తన కొడుకు నారా లోకేష్ స్కెచ్ గీశాడు. ఆ స్కెచ్‌లో నుంచి ఒక స్కామ్ బైటకు తీశారు. అందులోంచి ఈ ఇళ్ల పథకం పుట్టింది.ఒక్కసారి ఇళ్ల పథకం చూడండి. మామూలుగా ఎవరికైనా కూడా



ఫ్లాట్లు కట్టడానికి ఎంతవుతుంది అని అడిగితే చదరపు అడుగుకు వెయ్యి రూపాయలు అని చెబుతారు. లిఫ్టు, మార్బుల్ ఫ్లోరింగ్ వేస్తే రూ.1,200 కావచ్చేమో. లేకపోతే వెయ్యి మించదు. చంద్రబాబు మాత్రం తన బినామీ కాంట్రాక్టర్లను తీసుకొచ్చి చదరపు అడుగుకు రూ.2,078 చెల్లిస్తున్నాడు. ప్రతిపేదవాడికి 300 అడుగుల ఫ్లాట్ ఇస్తాడట. ఈ ఫ్లాట్ కట్టడానికి అయ్యేది రూ. 3లక్షలు, కానీ చంద్రబాబు పేదవాడికి రూ.6 లక్షలకిస్తున్నాడు. లక్షన్నర కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ, లక్షన్నర రాష్ట్రప్రభుత్వ సబ్సిడీ. మిగిలిన మూడు లక్షలను చంద్రబాబు లంచాలుగా తీసుకుంటాడు. ఆ మూడు లక్షలను పేదవాడికి అప్పుగా రాస్తారట. ఆ పేదవాడు 20 ఏళ్లపాటు నెలనెలా రూ.3వేలు కడుతూనే ఉండాలట. చంద్రబాబు లంచాలు తీసుకున్నదానికి పేదవాళ్లు కట్టాలట. ఇదీ చంద్రబాబు ఇళ్ల పథకం.

పసుపు కుంకుమ కాదు ఉప్పూకారం..

చంద్రబాబు పసుపు కుంకుమ పేరుతో మరో పథకం పెట్టాడు. ఆహా డ్వాక్రా అక్కచెల్లెమ్మలపైన ఎంత ప్రేమ? చంద్రబాబు మాదిరిగా వెన్నుపోటు పొడిచే వ్యక్తి ఇంక దేశంలో, ప్రపంచంలో ఎవడూ ఉండడు. రూ.500 కోట్లతో చంద్రబాబు పసుపుకుంకుమ పథకం పెడుతున్నాడని నంద్యాల అంతా హోర్డింగులు పెట్టారు. ఇప్పటికే రూ.409 కోట్లు ఇచ్చేశాడట. ఈ పథకం ఎంత మోసం అంటే... ఎన్నికలకు ముందు చంద్రబాబు పొదుపు సంఘాల రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానన్నాడు. మాఫీ మాట దేవుడెరుగు. అంతవరకూ డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీకే రుణాలందేవి. ఆ సున్నా వడ్డీ రుణాలకు సంబంధించిన వడ్డీని ప్రభుత్వం బ్యాంకులకు కట్టేది. ప్రభుత్వం ఆ వడ్డీని బ్యాంకులకు కడితే బ్యాంకులు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీకే రుణాలిచ్చేవి. రుణాలు మాఫీ చేయకపోగా, బ్యాంకులకు సున్నా వడ్డీ కింద కట్టాల్సినది కట్టకపోగా ఆ పథకానికే చంద్రబాబు పేరుమార్చాడు. దానికి పసుపుకుంకుమ అని పేరుపెట్టాడు. బ్యాంకులకు ఆ డబ్బు చెల్లిస్తాడట. బ్యాంకులు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అధికవడ్డీకి అప్పులివ్వాలట. ఆ అప్పులను బ్యాంకులు రాబట్టాలట. ఇదీ చంద్రబాబు పసుపుకుంకుమ స్కీమ్. మరి మీరే చెప్పండి. ఈ స్కీమును పసుపు కుంకుమ స్కీమ్ అంటారా లేక ఉప్పుకారం స్కీమ్ అంటారా? ఎడమ చేత్తో మన జేబులోని సొత్తు కాజేస్తాడు. కుడిచేత్తో అదే సొత్తును మనకు అప్పుగా ఇచ్చి మనకు మేలుచేస్తున్నట్లు పోజు పెడతాడు. ఇదీ నంద్యాల హోర్డింగులలో కనిపిస్తున్న పసుపు కుంకుమ స్కీమ్.

> దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చనిపోయేనాటికి నంద్యాలలో 20,856 పెన్షన్లు ఉండగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ మూడేళ్లలో ఆ పెన్షన్లు తగ్గిపోయి 15,605కు వచ్చాయి. నంద్యాలలో ఉప ఎన్నికలు వచ్చేసరికి పెన్షన్లను 15 వేల నుంచి 22 వేలకు పెంచారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇవి ఏ స్థాయికి పడిపోతాయో తెలియదు.

ట్రాక్టర్ల స్కీమ్‌లో రైతులకు రవ్వంతే..

ట్రాక్టర్ల స్కీమ్ అని మరొకటి పెట్టాడు. అదేం ఖర్మమో కానీ కొన్ని రకాల కంపెనీల ట్రాక్టర్లే కొనుగోలు చేయాలట. స్వరాజ్ మజ్దా, జాండియర్ మాత్రమే కొనాలట. కారణమేమిటంటే. ఆ కంపెనీల డీలర్లు చంద్రబాబుతో క్యాష్ మాట్లాడుకున్నారు. లక్షలన్నర సబ్సిడీ. డీలర్లు ఏంచేస్తున్నారంటే ట్రాక్టర్ల రేట్లు పెంచేస్తున్నారు. ఆ లక్షన్నర సబ్సిడీలో డీలర్లు కొంత, బాబు కొంత తీసుకుంటున్నారు. రైతులకు రవ్వంత ఇస్తున్నారు.

షాపులు కూలగొట్టి అరకొర విదిలిస్తారా?

రోడ్ల విషయం చెప్పనక్కర్లేదు. ఏ రోడ్డు వేస్తున్నా దాని కాంట్రాక్టరు మీ మంత్రి అఖిలప్రియే. పెద్ద రోడ్లు కావాలని ఎవరైనా అనుకుంటారు. బాధ ఎక్కడొస్తున్నదంటే పెద్ద రోడ్లు చేస్తున్నపుడు అక్కడ నష్టపోయేవారిని పిలవాలి. చర్చించాలి. మార్కెట్ రేటు ఇస్తాం సహకరించండి అని వారికి విజ్ఞప్తి చేయాలి. కానీ చంద్రబాబు మూడున్నర సంవత్సరాలు పట్టించుకోడు. కానీ ఉప ఎన్నికలు వచ్చేసరికి తాను ఏదో చేస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టడానికి ఎవరితోనూ చర్చించకుండా రాత్రికి రాత్రి బుల్‌డోజర్లు పెట్టి షాపులను ధ్వంసం చేసేశాడు. చంద్రబాబు ఆ షాపులకు గజానికి రూ.18 వేలు ఇస్తానన్నాడట. నంద్యాలలో ఆ షాపులు ఉన్న చోట సెంటు యాభైలక్షలు పలుకుతోంది. అంటే గజం లక్షా ఇరవైవేలు పలుకుతోంది. అటువంటి చోట చంద్రబాబు ముష్టేసినట్లు 18వేలు ఇస్తానంటున్నాడు. ఇదేం అన్యాయమని ఆ షాపుల వాళ్లు అడిగితే పోలీసులను చూశారు కదా తాట వలుస్తారు అని చంద్రబాబు భయపెడుతున్నాడట.

కేశవరెడ్డి స్కామ్ వెనుక బాబు బినామీ..

నంద్యాల నగరంలో, నియోజకవర్గంలో అందరికీ తెలిసిన పెద్ద స్కామ్ కేశవరెడ్డి పెట్టిన టోపీ. పిల్లల తల్లిదండ్రుల నుంచి లక్ష మొదలు మూడు లక్షల వరకు వసూలు చేశారు. అవి మొత్తం రూ.850 కోట్లు. అవి వెనక్కు ఇప్పించాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా ఆ కేశవరెడ్డి వియ్యంకుడు ఆదినారాయణరెడ్డిని తన బినామీగా కేబినెట్‌లో పెట్టుకుని కేశవరెడ్డి ఆస్తుల నుంచి దాదాపు రూ.250 కోట్ల మేర ఆస్తులను పక్కకు తప్పించారు. ఒకవైపున డిపాజిట్‌దారులకు టోపీ పెడుతున్నారు. మరోవైపున సీఐడీ చేత చార్జిషీట్ ఫైల్ చేయిస్తారు. రూ.850 కోట్లు పోయి కేవలం రూ.280 కోట్లు మాత్రమే డిపాజిట్లు అని చూపిస్తారు. వీళ్ల అన్యాయం అంతటితో ఆగదు. కేశవరెడ్డి స్కూళ్లను నారాయణ చైతన్య యాజమాన్యాలకు అప్పగించేశారు. ఇదీ కేశవరెడ్డిరూపంలో చంద్రబాబు చేస్తున్న మోసం.'' అని జగన్ వివరించారు.

భూమా వల్ల అనాథలైన వారి పరిస్థితేంటి?

- నంద్యాల బహిరంగ సభలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి
- నంద్యాలకు రూ.కోట్ల నిధులు... ఉప ఎన్నిక గిమ్మిక్కే
- మీకు వ్యతిరేకంగా వార్తలు వస్తే టీవీ చానళ్లను ఆపేస్తారా?
- వైఎస్ కుటుంబానికి తోడూ నీడగా ఉంటాం

నంద్యాల: ''భూమా నాగిరెడ్డిని ఎవరూ చంపలేదు. కానీ, వారి పిల్లలు మేం అనాథలమయ్యామంటూ ఈ రోజు నంద్యాలలో భూమా ఫొటోలు పెట్టుకుని తిరుగుతున్నారు. అదే భూమా నాగిరెడ్డి హత్యా రాజకీయాల వల్ల నాశనమైన



కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. మరి వాళ్ల పిల్లల పరిస్థితి ఏమిటి?'' అని నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం కర్నూలు జిల్లా నంద్యాలలో పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తాము టీడీపీలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబును దీబగుంట్లకు పిలిపించి, నంద్యాలలో అభివృద్ధి పనుల కోసం నిధులు అడిగితే ఎక్కడున్నాయని ప్రశ్నించారని గుర్తుచేశారు. ఉన్న నిధులన్నీ రాజధాని అమరావతికే సరిపోతున్నాయని చెప్పారన్నారు. నేడు అదే చంద్రబాబు కేవలం నంద్యాల నియోజకవర్గానికి రూ.వందల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు జీఓలు జారీ చేస్తున్నారని, ఇదంతా ఉప ఎన్నిక గిమ్మిక్కు అని విమర్శించారు.

ముస్లింలకు క్షమాపణ చెబుతున్నా: చంద్రబాబు, భూమా కుటుంబాలకు వ్యతిరేకంగా వార్తలు వస్తే నంద్యాలలో టీవీ ప్రసారాలను నిలిపివేస్తారా? అని శిల్పా మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో టీవీ9 ప్రసారాలను ఏడాదిపాటు నిలిపివేశారని, నేడు సాక్షి టీవీ ప్రసారాలను నిలిపి చేయించారని ఆరోపించారు. మీకు ఏది ఇష్టం లేకపోతే అది బంద్ చేయిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో ముస్లింలు, దళితుల మధ్య చిచ్చు పెట్టి కేసులు నమోదు చేయించానంటూ తనపై మాజీ మంత్రి ఫరూఖ్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. ఆ రోజు ఘర్షణ జరిగినప్పుడు ఫరూఖ్, ఎంపీ ఎస్పీవై రెడ్డి పట్టణంలో ఉండి ముస్లింల తరపున మాట్లాడేందుకు గానీ, పరామర్శించేందుకు గానీ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఆ రోజు తాను ఊళ్లో లేకపోయినా వచ్చిన తర్వాత వారి సమస్యను తెలుసుకుని వారి మధ్య మంచి వాతావరణం నెలకొనేలా చూశానన్నారు. తాను ఏ ఒక్క ముస్లిం సోదరుడిని ఇంత వరకు ఒక్కమాట కూడా అనలేదని, ఏమైనా వారికి బాధ కలిగి ఉంటే బహిరంగ సభ ద్వారా క్షమాపణ చెబుతున్నానని తెలిపారు. కులాలను, మతాలను అడ్డం పెట్టుకుని ఫరూఖ్ రాజకీయం చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. అన్నదమ్ములం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్ కుటుంబానికి తోడూ నీడగా, అండగా ఉంటామన్నారు. ఆ కుటుంబమే తమకు రాజకీయ భిక్ష పెట్టిందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే నంద్యాలను జిల్లా చేయాలని బహిరంగ సభ ద్వారా ప్రజల సమక్షంలో వైఎస్ జగన్‌ను శిల్పా మోహన్‌రెడ్డి కోరారు.

ఇక్కడి నుంచి వెళ్లకపోతే మంత్రికి చెబుతాం

- ఎన్నికల అధికారికి 'తమ్ముళ్ల' బెదిరింపు
- కోడ్ ఉల్లంఘించి కుట్టుమిషన్ల పంపిణీ

సాక్షి, నంద్యాల: నంద్యాలలో అధికార పార్టీ నేతలు, కార్యకర్తల బెదిరింపుల పర్వం తారాస్థాయికి చేరింది. ఎన్నికల అధికారులను సైతం బెదిరిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కుట్టుమిషన్ల పంపిణీ చేపట్టరాదని చెప్పిన ఎన్నికల అధికారిని మంత్రి భూమా అఖిలప్రియ పేరు చెప్పి తెలుగు తమ్ముళ్లు బెదిరించారు. ఉప ఎన్నిక నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్నప్పటికీ నంద్యాలలోని హరిజన పేటలో గురువారం భూమా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ చేపట్టారు. ఆ విషయం తెలుసుకున్న ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ బ్రహ్మయ్య అక్కడికి చేరుకున్నారు. కోడ్ అమలులో ఉన్నందున కుట్టుమిషన్ల పంపిణీ ప్రక్రియ వెంటనే ఆపేయాలని ఆదేశించారు. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన కొందరు ముఖ్య నాయకులు హరిజనపేటకు చేరుకుని బ్రహ్మయ్యకు వార్నింగ్ ఇచ్చారు. 'ఈ ఎన్నికను మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎవ్వరూ అడ్డురావద్దు. మేం చెప్పినట్లు వినాలి. కోడ్.. గీడ్ జాంతానై. నువ్వు ఇక్కడి నుండి వెళ్లకపోతే మంత్రి అఖిల ప్రియకు చెబుతాం' అంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతటితో ఆగకుండా దాదాపు 200 మంది మహిళలను బ్రహ్మయ్యపైకి ఉసిగొల్పారు. అలాగే ఎమ్మెల్యే స్థాయి నాయకులు 30 మందికిపైగా ఫోన్‌లు చేసి కోడ్‌ను పట్టించుకోబోమని అన్నట్లు తెలుస్తోంది.

జగన్ పర్యటనను అడ్డుకోవాలనుకోడం దుర్మార్గం

- టీడీపీ సర్కారుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత భూమన ధ్వజం
- ప్రజల్ని, ఓటర్లను బెదిరించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్నంతటినీ వాడుకుంటున్నారు
- 70 మంది ఎమ్మెల్యేల్ని దించి ఎలాగైనా ఉప ఎన్నికలో గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారు

నంద్యాల విద్య: నంద్యాలలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను అడ్డుకోవాలని టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గపు చర్య అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గత మూడేళ్లలో టీడీపీ ప్రజలకు చేసిన వాగ్దానాలు, మోసాల్ని జగన్ నంద్యాల సభలో బయటపెడతారని తెలిసి ఎలాగైనా అడ్డుకోవాలనే తలంపుతోనే చంద్రబాబు దౌర్జన్యానికి, దుర్మార్గానికి ఒడిగట్టారని మండిపడ్డారు. గూండాల్ని, రౌడీల్ని ఏర్పాటు చేసి అడ్డుకోవాలనుకోవడం అప్రజాస్వామిక చర్య అని దుయ్యబట్టారు. ఇది చంద్రబాబు దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఉప ఎన్నిక విజయం ద్వారా నంద్యాల నుంచి వైఎస్సార్‌సీపీ జైత్రయాత్ర మొదలవుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆశయాల్ని నెరవేర్చడానికి జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. గురువారం నంద్యాలలోని పార్టీ కార్యాలయంలో భూమన



మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబుకు ప్రజాస్వామ్య విలువల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా జరిపించాలని భూమన సూచించారు. నంద్యాల నుంచి యంత్రాంగాన్ని నడుపుతున్న మంత్రులు అఘోరాలకంటే అధ్వానంగా తయారయ్యారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల ఆశయాల్ని, ఆశల్ని చిదిమేయడానికి చేతబడి చేసేటువంటి మంత్రగాళ్లలా తయారయ్యారన్నారు. ప్రజల్ని, ఓటర్లను బెదిరించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్నంతటినీ వాడుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నంద్యాలలోనే 70 మంది ఎమ్మెల్యేల్ని ఉంచి.. ఎలాగైనా గెలుపొందాలని ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు. రూ.వందలకోట్ల అవినీతి సొమ్మును పంచుతూ ఓటర్లను ప్రలోభపెడుతున్నారన్నారు. ''మీరు నిజంగా అభివృద్ధి చేసుంటే ఏ ఒక్క మంత్రీ నంద్యాలకు రావాల్సిన అవసరముండేది కాదు కదా! మొత్తం సచివాలయాన్ని వదిలేసి నంద్యాలకు మకాం మార్చారు'' అని విమర్శించారు.

అధికారాన్ని సొంతానికి వాడుకోవడం బాబుకు అలవాటే

అధికారాన్ని సొంతానికి వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఈ మూడేళ్లలో రూ.మూడున్నర లక్షల కోట్లు దోచుకోవడమేతప్ప ఏ రకంగానూ ప్రజలకు ఉపయోగపడలేదన్నారు. ముద్రగడ పద్మనాభం చేస్తున్న ప్రజాస్వామ్యయుత పోరాటాన్ని నిలిపివేయించడానికి సీఎం విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. అభివృద్ధి నిరోధకులు దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబేనన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్, వంచన, కుట్ర, కుతంత్రం, కుళ్లులాంటి వాటికి మారుపేరు బాబేనన్నారు. ఇసుకనుంచి తైలమైనా తీయొచ్చుగానీ చంద్రబాబు పాలన నుంచి ప్రజారంజకమైన విధానాల్ని తీసుకురాలేమన్నారు. మూడేళ్లుగా టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అప్రజాస్వామిక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. చంద్రబాబు మూడేళ్ల పాలనపై తీర్పిచ్చే మొట్టమొదటి మహత్తర అవసరం నంద్యాల ప్రజలకే దక్కిందని, ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ప్రజల్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో న్యాయమే గెలుస్తుందని, దుర్మార్గపు, దుష్ట, దుశ్చర్యల్ని ప్రజలు ఓడిస్తారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య, నాయకులు ఇషాక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వల్లే భూమాకు గుండెపోటు

- నంద్యాల బహిరంగ సభలో ఎమ్మెల్యే రోజా ధ్వజం
- మంత్రి పదవి ఇవ్వకుండా మానసిక క్షోభకు గురిచేశారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలు.. చక్రపాణిరెడ్డిని చూసి సిగ్గు తెచ్చుకోవాలి



నంద్యాల: భూమా నాగిరెడ్డికి మంత్రి పదవి ఇస్తానని మాయమాటలు చెప్పి, టీడీపీలో చేర్చుకొని చివరకు ఇవ్వకుండా మానసిక క్షోభకు గురిచేసి ఆయనకు గుండెపోటు తెప్పించింది సీఎం చంద్రబాబేనని ఎమ్మెల్యే ఆర్‌కే రోజా ఆరోపించారు. గురువారం నంద్యాల బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. నల్లకాల్వ వద్ద ప్రజలకు ఇచ్చిన మాట కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కష్టాలు ఎదురైనా ఓదార్పు యాత్ర చేపట్టారని గుర్తుచేశారు. జగనన్న రాయలసీమ ముద్దుబిడ్డ, రాజశేఖరరెడ్డి రక్తం, మాట ఇస్తే మడమ తిప్పరని అన్నారు. చంద్రబాబు 21 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి, వారితో రాజీనామా చేయించకుండా సిగ్గులేకుండా మంత్రి పదవులు కూడా ఇచ్చి రాజ్యాంగాన్ని ఖూనీ చేశారని రోజా దుయ్యబట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు, చేర్చుకున్న చంద్రబాబు.. శిల్పా చక్రపాణిరెడ్డిని చూసి సిగ్గు తెచ్చుకోవాలన్నారు. నంద్యాలతో వైఎస్ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించి నంద్యాల గడ్డ వైఎస్సార్ అడ్డా అని ఓటర్లు నిరూపిస్తారని పేర్కొన్నారు. మీరు వేసే ప్రతి ఓటూ 2019లో జగన్ సీఎం కావడానికి దోహదపడుతుందని ఓటర్లకు పిలుపునిచ్చారు. చంద్రబాబుకు ఓటు వేస్తే అవినీతికి వేసినట్లేనన్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేసి, ఎన్నికల్లో గెలవాలని ఆమె సవాల్ విసిరారు. ఈ ఉప ఎన్నికలో నంద్యాల ప్రజలు ఎన్ని అడ్డంకులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ''చంద్రబాబు అంటే అవినీతికి ఆధార్ కార్డు, అబద్ధాలకు రేషన్ కార్డు, అరాచకాలకు పాన్ కార్డు, వెన్నుపోటుకు ట్రంప్ కార్డు.. ఈ కార్డులన్నీ చించి పారేసేందుకు నంద్యాల ప్రజల దగ్గరుండే ఆయుధం ఓటర్ కార్డు'' అని రోజా అన్నారు. మహిష్మతి సామ్రాజ్యం ఎప్పుడూ బాహుబలిదేనని, నంద్యాల గడ్డ ఎప్పుడూ వైఎస్సార్‌దేనని ఆమె అభివర్ణించారు.

నా తండ్రిని హత్య చేయించింది తెలుగుదేశం ప్రభుత్వమే

నంద్యాల బహిరంగ సభలో వంగవీటి రాధాకృష్ణ



సాక్షి బృందం, నంద్యాల: తన తండ్రి వంగవీటి మోహనరంగా 1988లో విజయవాడలో నిరాహార దీక్ష చేస్తుండగా దారుణంగా హత్య చేయించింది టీడీపీ ప్రభుత్వమేనని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ఆరోపించారు. ఆయన గురువారం నంద్యాలలో వైఎస్సార్‌సీపీ బహిరంగ సభలో మాట్లాడారు. విజయవాడలో మాయ చేస్తున్నట్లే నంద్యాలలో కూడా రోడ్ల విస్తరణ అంటూ ప్రజలను సీఎం చంద్రబాబు మభ్యపెడుతున్నారని విమర్శించారు. నంద్యాల ప్రజలు తెలివితక్కువ వారు కాదని, చంద్రబాబు మాయను తిప్పికొడతారని అన్నారు. కాపులను బీసీల్లో చేర్చుతామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గురించి మూడేళ్లయినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆ హామీ అమలు చేయాలన్న డిమాండ్‌తో ముద్రగడ పద్మనాభం పోరాటం చేస్తుంటే చంద్రబాబు ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని రాధాకృష్ణ ప్రశ్నించారు. కాపులకు బీసీ రిజర్వేషన్ ఇస్తే ఇస్తామని చెప్పాలి, లేదంటే లేదని చెప్పాలి, అంతేతప్ప మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబు పతనం నంద్యాల నుంచే మొదలవుతుందని స్పష్టం చేశారు.

మంత్రి అఖిలప్రియకు ఎంసీఎంసీ నోటీసు

నంద్యాలలోని నాలుగు కేబుల్ నెట్‌వర్క్‌లకు కూడా నోటీసులు

కర్నూలు (అగ్రికల్చర్): రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ గురువారం నోటీసు ఇచ్చారు. ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రికకు మంత్రి ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాట్లాడారు. దీన్ని గమనించిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) చైర్మన్ అయిన కలెక్టర్.. ఇంటర్వ్యూను ఎందుకు పెయిడ్ న్యూస్‌గా పరిగణించరాదో చెప్పాలని నోటీసులో పేర్కొన్నారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలోని లోకల్ కేబుల్ టీవీ నెట్‌వర్క్‌లకు కూడా నోటీసులు జారీ చేశారు. ఎంసీఎంసీ అనుమతి తీసుకోకుండా, ఒక పార్టీకి అనుకూలంగా కథనాలు ప్రసారం చేస్తుండటంపై స్పందించింది. అనుమతి లేకుండా ఒక పార్టీ కోసం పనిచేస్తున్నందున మీపై ఎందుకు(సీజ్ చేసేందుకు) చర్యలు తీసుకోరాదో తెలపాలని నోటీసుల్లో పేర్కొంది. నంద్యాలకు చెందిన నందికేబుల్, నంద్యాల సిటీ కేబుల్ నెట్‌వర్క్, ప్రజా కేబుల్ నెట్‌వర్క్, శిల్పా కేబుల్ నెట్ వర్క్‌లకు నోటీసులను కలెక్టర్ సత్యనారాయణ జారీ చేశారు. ప్రసారం చేస్తున్న కథనాలను పెయిడ్ న్యూస్‌గా ఎందుకు పరిగణించరాదో వివరణ ఇవ్వాలని కూడా నోటీసుల్లో ఆదేశించారు.

రెఫరెండంగా నంద్యాల ఉప ఎన్నిక

- ఇక్కడి నుంచే టీడీపీ పతనం మొదలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికను చంద్రబాబు ప్రభుత్వానికి రెఫరెండంగానే భావిస్తున్నారని, ఇక్కడి నుంచే టీడీపీ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన




అయ్యలూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

కర్నూలు జిల్లా నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో శిల్పా మోహన్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పునిచ్చేందుకు నంద్యాల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలపై బాబుకు ఏ మాత్రం గౌరవం లేదని, అడ్డదారుల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నంద్యాల ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా తమ విలువైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి రాజన్న రాజ్య స్థాపనకు పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఆదిమూలం, అయ్యలూరు గ్రామ నాయకులు బసవేశ్వరరెడ్డి, రవికుమార్‌రెడ్డి, షఫీ, రామిరెడ్డి, అట్ల శివరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రషీద్, ధనుంజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని వీడను

బనగానపల్లె నియోజకవర్గ సమన్వయకర్త కాటసాని రామిరెడ్డి



కల్లూరు: తాను వైఎస్సార్‌సీపీని వీడే ప్రసక్తే లేదని ఆ పార్టీ బనగానపల్లె నియోజకవర్గ సమన్వయకర్త కాటసాని రామిరెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల బహిరంగ సభకు వెళ్తున్న ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి గురువారం కర్నూలు సమీపంలోని అలంపూరు టోల్ ప్లాజా వద్ద కాటసాని రామిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం కర్నూలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి తనకు అల్లుడేనని, దాన్ని బంధుత్వంగానే పరిగణిస్తున్నామని తెలిపారు. తాను టీడీపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనలను ఖండించారు. నంద్యాల ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీ తరపున ఎలాంటి బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, పోచా శీలారెడ్డి, గుండం సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నంద్యాలలో బహిరంగ సభకు హాజరైన జన సందోహంలో ఓ భాగం, అభివాదం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



విశ్వసనీయతకు వంచనకు మధ్య యుద్ధం

- నంద్యాల ఉప ఎన్నికపై వైఎస్ జగన్
- ఈవీఎం అనే విష్ణుచక్రం తిప్పాలని పిలుపు
- కౌరవసామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించండి.
- మనం పోటీ పెట్టబట్టే రోడ్లపైకి వచ్చిన కేబినెట్
- ఇది బాబు అవినీతి, అసమర్థ పాలనపై తీర్పు
- చంద్రబాబు కనిపిస్తే నిలదీయండి..

సాక్షి ప్రతినిధి, కర్నూలు

''ఇవాళ నంద్యాలలో జరుగుతోన్నది ధర్మానికి, అధర్మానికి మధ్య, న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధం. విశ్వసనీయ రాజకీయాలకు, వంచనతో కూడిన రాజకీయాలకు జరుగుతున్న యుద్ధమిది.'' అని ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ''మూడున్నర సంవత్సరాలుగా చంద్రబాబు చేసిన మోసపూరిత వాగ్దానాల మీద, కుట్ర పూరిత రాజకీయాల మీద, అవినీతి పాలన మీద, అసమర్థ పాలన మీద ప్రజలిచ్చే తీర్పుగా ఈ నంద్యాల ఎన్నికలు జరగబోతున్నాయి'' అని అభిప్రాయపడ్డారు. నంద్యాలలో వైఎస్సార్‌సీపీ పోటీపెట్టబట్టే చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, మొత్తం కేబినెట్ అంతా రోడ్లపైకి వచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఈవీఎం అనే విష్ణుచక్రాన్ని తిప్పి చంద్రబాబు కౌరవసామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలని జగన్ పిలుపునిచ్చారు. ఇంకా ఆయనేమన్నారంటే..

ఏకగ్రీవం అని ఉంటే ఒక్కరూపాయన్నా విదిల్చేవాడా?

''ఈ మధ్యకాలంలో నంద్యాల పట్టణంలో, నియోజకవర్గంలో ఇంత హడావుడి ఎప్పుడూ కనిపించలేదు. చంద్రబాబు కేబినెట్ అంతా నంద్యాల నడి రోడ్డుమీదనే కనిపిస్తోంది. ఎంపీలు, పెద్ద పెద్ద నాయకులు అంతా ఇక్కడే తిష్టవేశారు. చివరకు చంద్రబాబు, ఆయన కొడుకు కూడా నంద్యాల రోడ్ల మీదనే తిరుగుతున్నారు. ఇద్దరూ అబద్ధాలు చెబుతూ, మోసపూరిత జీవోలు ఇస్తూ మళ్లీ నంద్యాల ఎన్నికల్లో అబద్ధపు వాగ్దానాలు చేయడం కూడా మొదలుపెట్టారు. ఈ ఎన్నికల్లో మనం పోటీ పెట్టాం కాబట్టే. కుట్రలు, కుయుక్తులు ఎక్కువయ్యాయి. మైకులు కట్ చేసే వరకూ కుయుక్తులు పోయాయి. మనం పోటీ పెట్టాం కాబట్టే...ఇవాళ చంద్రబాబు, మొత్తం కేబినెట్, ఆయన కొడుకు నడిరోడ్డు మీద కనబడుతున్నారు. నంద్యాల ఎన్నిక ఏకగ్రీవం అని ఉంటే... చంద్రబాబు కనీసం నంద్యాలకు ఒక్కరూపాయైనా విదిల్చేవాడా అని అడుగుతున్నా. నంద్యాలకు ఒక్క పథకాన్నైనా ప్రకటించి ఉండేవారా? ఇదే మనం నంద్యాల ఏకగ్రీవం

> తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కాపు సోదరులు కంచాలు మోగిస్తే కేసులు పెడుతున్నారు. అదే చంద్రబాబు లంచాలు మింగి, ఆడియో, వీడియో టెపుల్లో దొరికిపోయినా కేసులు ఉండవు.

అని ఉంటే..ఇంత మంది మంత్రులు నంద్యాల నడిరోడ్డు మీద కనిపించి ఉండేవారా అని అడుగుతున్నా? ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయనేది నంద్యాల ప్రజలకే కాదు పక్క నియోజకవర్గ ప్రజలకూ తెలుసు. ఎవరైతే చంద్రబాబుకు అమ్ముడుపోయారో... ఆ నియోజకవర్గ ప్రజలకు కూడా తెలుసు. ఎవరైనా ఎమ్మెల్యే పోతేనే ఉప ఎన్నికలు వస్తేనే.. ఆ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీ పెడితేనే చంద్రబాబు నిద్ర లేస్తారనే సంగతి అందరికీ తెలుసు.

ఈవీఎం అనే విష్ణుచక్రాన్ని తిప్పండి...!

దోచుకున్న మూడున్నర లక్షల కోట్ల డబ్బులో నుంచి కొంత డబ్బు వెదజల్లి.. పోలీసులను, అధికారాన్ని నమ్ముకుని, ఆ అధికారం దుర్వినియోగం చేస్తూ, మనుషులను కొనుగోలు చేస్తూ చంద్రబాబు ఈ ఎన్నికలు జరుపుతున్నారు. దుర్మార్గపు పాలన మీద యుద్ధం ఈ నంద్యాల ఎన్నికలు. 2019లో జరగబోయే కురుక్షేత్ర మహాసంగ్రామానికి నాంది నంద్యాలే. ఈ ఎన్నికల్లో ప్రజలది శ్రీకృష్ణుడి పాత్ర. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆయుధం పట్టనక్కరలేదు.. యుద్ధం చేయనక్కరలేదు. ఈ ఎన్నికల్లో ప్రజలు వారి చూపుడు వేలుతో ఈవీఎం అనే విష్ణుచక్రాన్ని తిప్పుతూ చంద్రబాబు కౌరవ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకలించివేయడమే. ఏ మతాన్ని చూసుకున్నా కూడా భగవద్గీత, బైబిల్, ఖురాన్ ఏది చదివినా..ధర్మం, న్యాయం గొప్పది అని అన్నీ చెబుతాయి. ఖురాన్ గురించి ఒక విషయం చెబుతాను.

సీఎం అంటామా? దొంగ అంటామా?

సీతమ్మవారిని దొంగతనంగా ఎత్తుకుపోయిన రావణుడిని రాక్షసుడంటాం. మన పొలంలో పండిన పంటను, మన ఇంట్లో బంగారాన్ని, డబ్బును ఎత్తుపోయిన వారిని దొంగ అంటాం. మన పిల్లలను ఎత్తుకుపోయి వారిని బిచ్చగాళ్లగా మారిస్తే వారిని బూచాడంటాం. మరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి అమ్ముడుపోయిన వారిని ఏమంటాం? వారిని ఎత్తుకుపోయిన చంద్రబాబును దొంగ అంటామా? సీఎం అంటామా? ఇప్పుడు

> మూడేళ్లయ్యింది...ఒక్కటంటే ఒక్కటైనా చేశారా? ఇలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి అంటామా? ముఖ్యకంత్రీ అంటామా?

జరుగుతోన్నది దొంగల పాలనా? ప్రజాపాలనా అని అడుగుతున్నాను. సొంత పార్టీనే చీల్చి, సొంత మామకే వెన్నుపోటు పొడిచి, ఆయన ముఖ్యమంత్రి పదవి, ఆయన కష్టం, ఆయన పార్టీ గుర్తు ఇలా అన్నీ లాగేసుకున్న వ్యక్తిని ఏమంటారు? మిగతా పార్టీల్లో చిచ్చుపెట్టే ఈ వ్యక్తిని ఏమంటారు? ఎన్నికల్లో వాడుకుని ఆ తర్వాత వెన్నుపోటు పొడిచే ఇలాంటి వ్యక్తిని ఏమంటారు? ఇలాంటివి చంద్రబాబు గురించి అప్పట్లో ఆ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక కథ చెప్పేవారు. ఆ కథ ఏమంటే... అనగనగా ఒక ముద్దాయి ఉండేవాడు. ఆ ముద్దాయిని కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జిగారు వచ్చి కూర్చోగానే... బోనులోని ముద్దాయి భోరున ఏడ్వటం మొదలుపెట్టాడట. ఆ ముద్దాయి అన్నాడు సార్... తల్లీ, తండ్రి లేని అనాథను సార్. నన్ను వదిలేయండి....మానవత్వం చూపండి అని మరింత బిగ్గరగా ఏడ్వటం మొదలుపెట్టాడట. జడ్జిగారి మనస్సుకు బాధ కలిగింది. లాయర్ల వైపునకు తిరిగి చూసి...అనాథను అంటున్నాడు..ఏమీ తప్పుచేశాడని అడిగారంట. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏమన్నారో తెలుసా.... తల్లీ, తండ్రిని చంపి ఈ ముద్దాయి బోనులో నిలబడ్డాడు సార్ అని చెప్పారు. ఇదీ చంద్రబాబు నైజం. సొంత మామకు వెన్నుపోటు పొడిచి చంపేశారు. మళ్లీ ఎన్నికల సమయంలో అదే మామ ఫోటోను బయటకు తీసి దండ వేస్తారు.

నంద్యాల ప్రజలది జడ్జి స్థానం..!

పొదుపు సంఘాల రుణాలు, రైతుల రుణాలను మాఫీ చేయకుండా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు. మూడున్నరేళ్లుగా కాపు కులస్తులకు వెన్నుపోటు పొడుస్తున్నారు. నంద్యాల ఎన్నికలు వచ్చేసరికి పవన్‌కళ్యాణ్‌ను పిలిపించుకుంటారు. పిల్లలను, నిరుద్యోగులను సైతం వదిలిపెట్టకుండా వెన్నుపోటు పొడిచారు. ఇదిగో భృతి అంటాడు... అదిగో ఉద్యోగం అంటాడు. ఇసుక నుంచి రాజధాని భూముల దాకా చేయని అవినీతి ఉండదు. కానీ ఎన్నికలు వచ్చేసరికి నా అంత నిప్పు ఎవ్వరూ ఉండరని ఫోజులు కొడతారు. బియ్యం కూడా సరిగ్గా ఇవ్వరు. మూడున్నరేళ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని అంటాడు. క్రమబద్ధీకరించడు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచి, చివరకు 50 ఏళ్లకే రిటైరయ్యేట్టుగా జీవోలు తెస్తున్నాడు. ఎన్నికలు వచ్చేసరికి అబ్బెబ్బే...అదేమీ లేదు అని అబద్ధాలు ఆడతారు. తల్లీ,తండ్రిని చంపేసి.... ఇక్కడ నంద్యాల ఎన్నికల్లో కూడా సానుభూతి కోసం చంద్రబాబు కుయుక్తులు సాగిస్తున్నారు. నంద్యాల ప్రజలంతా ఆ జడ్జి స్థానంలో ఉన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తికి ఏ శిక్ష విధిస్తారో మీరే నిర్ణయించండని అడుగుతున్నా.

ముఖ్యమంత్రా..ముఖ్యకంత్రా?

బాబును చూస్తే ఇంకో కథ, సామెత గుర్తుకొస్తుంది. కన్నతల్లికి అన్నం పెట్టనీకి మనసు రాదంట... కానీ చిన్నమ్మకేమో బంగారు గాజులు కొనిస్తా అన్నడంట. తన సొంత నియోజకవర్గం కుప్పంకు ఏమీ చేయని వ్యక్తి... ఉప ఎన్నిక వచ్చేసరికి నంద్యాలకు మాత్రం అది చేస్తా....ఇది చేస్తా అని చెబుతున్నారు. జీవితంలో ఒక్క అబద్ధం కూడా చెప్పనివాడిని సత్యహరిశ్చంద్రుడు అంటాం. ఒక్క నిజం కూడా చెప్పనివాడిని నారా చంద్రబాబు నాయుడు అని అంటాం. ఇదే చంద్రబాబు కర్నూలులో 2014 ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా సీఎం హోదాలో జాతీయ జెండా సాక్షిగా, మహాత్మగాంధీ సాక్షిగా, కర్నూలు ప్రజల సాక్షిగా హామీలిచ్చారు. ఏ ఒక్కటైనా చేశారా అని అడుగుతున్నా. కర్నూలుకు కొత్త విమానాశ్రయం, స్మార్ట్ సిటీగా కర్నూలు, ఉర్దూ యూనివర్శిటీ, పారిశ్రామిక వాడ, బెంగళూరు పారిశ్రామిక కారిడార్...ఆదోని, ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ క్లస్టర్లు, అప్పారల్ పార్కులు, కోవెలకుంట్లలో సిమెంటు పరిశ్రమల హబ్, ఐఐటీ, స్విమ్స్ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, రైల్వే వ్యాగన్ల మరమ్మత్తు ఫ్యాక్టరీ, మైనింగ్ యూనివర్శిటీ.... అని వాగ్దానాలు చేశారు. మూడేళ్లయ్యింది...ఒక్కటంటే ఒక్కటైనా చేశారా? ఇలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి అంటామా? ముఖ్యకంత్రీ అంటామా?

చంద్రబాబు కనిపిస్తే నిలదీయండి..

నంద్యాల రోడ్లపై చంద్రబాబు కనిపిస్తే నిలదీయండి. 2014 ఎన్నికల ముందు ఏం చెప్పావు? మానిఫెస్టోలో ఏం చెప్పావు అని అడగండి. రాష్ట్రం మొత్తానికి ఇచ్చిన వాగ్దానాలకే దిక్కులేదు ఇవాళ. మొదటి సంతకం పేరుతో ప్రవేశపెట్టిన పథకాలకే దిక్కులేదు. ముఖ్యమంత్రిగా ఉండి, కర్నూలులో ఇచ్చిన వాగ్దానాలకే దిక్కులేదు. అలాంటిది ఉప ఎన్నికల సందర్భంగా నంద్యాలకు ఏమేమో చేస్తాం అంటే నమ్మేవారున్నారా? తెలుగుదేశం గెలిచిన నియోజకవర్గాలలో గానీ, చంద్రబాబు గెలిచిన కుప్పంలో గానీ, బీజేపీ గెలిచిన నియోజకవర్గాలలో గానీ లేదా కొనుగోలు చేసిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో గానీ ఈ మూడేళ్లలో ఏం అభివృద్ధి చేశావని చంద్రబాబును అడగండి. 'అందుకే గదా నంద్యాలలో అబద్ధాల బ్యాచ్‌లను దింపేశాం.. అందుకే కదా ప్రతి సెంటర్‌లోనూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నాం' అని చంద్రబాబు అంటారు. అందుకే గదా ఎస్ మోహనరెడ్డి పేరుతో పది నామినేషన్లు వేయించాం అంటాడు. అదీ చంద్రబాబు చరిత్ర. తమ ఎమ్మెల్యేలు ఎప్పుడు పైకి పోతారా అని నంద్యాల చుట్టుపక్కల ప్రజలు ఎదురుచూస్తున్నారని భూమా నాగిరెడ్డిగారి బావమరిది అంటున్నారు. వాళ్లు పైకి పోయి ఎన్నికలు వచ్చి వైఎస్సార్‌సీపీ పోటీ పెడితేనైనా అక్కడ అభివృద్ధి జరుగుతుందంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అంటున్నారు. అదీ పరిస్థితి'' అని జగన్ వివరించారు.



రాజీనామా పత్రాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందజేస్తున్న శిల్పాచక్రపాణిరెడ్డి

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నా..

నంద్యాల బహిరంగ సభలో శిల్పా చక్రపాణిరెడ్డి స్పష్టీకరణ

రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు పంపాలని జగనన్నను కోరుతున్నా

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను నంద్యాలలో తిరగనివ్వొద్దు

49 వేలకు ఒక్క ఓటైనా తగ్గకుండా శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపిస్తాం..

నంద్యాల: ''తెలుగుదేశం పార్టీకి నిన్ననే రాజీనామా చేశాను. ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నా. రాజీనామా లేఖను నేడు ఈ బహిరంగ సభ ద్వారా జగనన్నకు ఇస్తున్నా. మండలి చైర్మన్‌కు పంపమని కోరుతున్నా'' అని శిల్పా చక్రపాణిరెడ్డి చెప్పారు. వైఎస్సార్‌సీపీ టికెట్‌పై గెలిచి అధికార టీడీపీలో చేరిన ఎమ్మెల్యేలను నంద్యాలలో తిరగనివ్వొద్దని సూచించారు. గురువారం నంద్యాల బహిరంగ సభలో చక్రపాణిరెడ్డి మాట్లాడారు. నైతిక విలువలు ఉన్న పార్టీ వైఎస్సార్‌సీపీ అని స్పష్టం చేశారు. 2004లో 49,000 మెజార్టీతో గెలిచామని, 2009లో ముక్కోణపు పోటీలో 32,000 ఓట్ల మెజార్టీతో శిల్పా మోహన్‌రెడ్డి గెలిచారని, ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నికలో 49,000లకు ఒక్క ఓటు కూడా తగ్గకుండా శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపిస్తామని పేర్కొన్నారు.

ఆళ్లగడ్డలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి

మంత్రి అఖిలప్రియ నంద్యాలను అభివృద్ధి చేస్తున్నామంటూ రోజూ చెబుతున్నారని, మీ సొంత నియోజకవర్గమైన ఆళ్లగడ్డలో ఎంతవరకు అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని చక్రపాణిరెడ్డి డిమాండ్ చేశారు. ''డబ్బు సంచుల కోసం పార్టీలు మారి, అభివృద్ధి కోసమే మారామని చెప్పడం నాయకులకు ఫ్యాషనైపోయింది. వైశ్యులు చాలా తెలివైనవారు. భూమా కుటుంబాన్ని ఆళ్లగడ్డకు ఎలా పంపాలో వారికి తెలుసు. చీమకు కూడా హాని చేయని మనస్తత్వం శిల్పా మోహన్‌రెడ్డిది. ఆయన ముస్లింలకు అన్యాయం చేశారని ఫరూఖ్ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఫరూఖ్ ఎంపీగా పోటీ చేశారు. ఫరూఖ్ నివసించే వార్డులో మాకు మెజార్టీ వచ్చిందా, ఆయనకు మెజార్టీ వచ్చిందా.. తెలుసుకొని మాట్లాడాలి. మొన్నటి దాకా ఫరూఖ్‌కు చంద్రబాబు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. నంద్యాలలో ఫరూఖ్ మత సామరస్యాన్ని మంట కలుపుతున్నారు'' అని చక్రపాణిరెడ్డి ఆరోపించారు.

నాకు ఆశే లేదు... అత్యాశ ఎక్కడిది?

''సీఎం చంద్రబాబు ఓటుకు రూ.5 వేల చొప్పున ఇస్తాడు... తీసుకోండి. అదేమి ఆయన శనగలు, ధనియాలు అమ్మి సంపాదించిన సొమ్ము కాదు. చంద్రబాబు దగ్గర డబ్బులు తీసుకోండి, ఓటు మాత్రం ఫ్యాన్ గుర్తుకే వేయండి. ఎన్నికల్లో డబ్బులు పంచాల్సిన అవసరం శిల్పా మోహన్‌రెడ్డికి లేదు. ఆయన మంచితనమే ఆయనను గెలిపిస్తుంది. వైఎస్ కుటుంబంపై ప్రేమతో నంద్యాల ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తారు. నేనేదో అత్యాశతో పార్టీ మారుతున్నానని మంత్రి నారా లోకేశ్ చెబుతున్నాడు. నాకు ఆశే లేదు, ఇక అత్యాశ ఎక్కడిది? జగన్‌కు నాపై ఎంతో ప్రేమ ఉంది. నేను వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పుడు నన్ను కడప జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు. మాట తప్పని నాయకుడు జగన్. ఆయన నాయకత్వంలో పనిచేస్తాం. పార్టీని బలోపేతం చేస్తాం. కుట్రలకు, కుతంత్రాలకు భయపడకుండా ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలి'' అని ప్రజలకు శిల్పా చక్రపాణిరెడ్డి పిలుపునిచ్చారు.

జగన్ ముఖ్యమంత్రి అయితేనే ముస్లింలకు న్యాయం

నంద్యాల బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ రెహమాన్



సాక్షి బృందం, నంద్యాల: ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చి.. విద్యా, ఉద్యోగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిదేనని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నేత, మాజీ ఎమ్మెల్సీ రెహమాన్ అన్నారు. గురువారం నంద్యాల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలో చంద్రబాబు సైకిల్‌కు పంక్చర్ చేసి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ సోదరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, ఈ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీకి గుణపాఠంఖాయమని తేల్చిచెప్పారు. చంద్రబాబుకు కేవలం ఎన్నికల సమయంలోనే ముస్లింలు గుర్తుకొస్తారా? అని ప్రశ్నించారు. కాబోయే ముఖ్యమంత్రి జగన్ అని, ఆయన సీఎం అయితేనే ముస్లింలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందని రెహమాన్ స్పష్టం చేశారు.

నైతిక విలువలకు పట్టం

- పదవులకు రాజీనామా చేస్తేనే వైఎస్సార్‌సీపీలోకి ప్రవేశం
- పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టీకరణ
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన శిల్పా చక్రపాణిరెడ్డి
- 21 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకున్న చంద్రబాబు
- నలుగురికి మంత్రి పదవులు సైతం కట్టబెట్టిన వైనం
- రాజీనామా చేయించకుండా నీచ రాజకీయాలు



సాక్షి, అమరావతి: నైతిక విలువలు, నీతిమంతమైన రాజకీయాలకు అద్దంపట్టే అరుదైన సంఘటన నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ఆవిష్కృతమైంది. డబ్బు సంచులు, పదవులు, కాంట్రాక్టులను ఎరవేసి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడమే కాకుండా మంత్రి పదవులు సైతం కట్టబెడుతున్న తెలుగుదేశం పార్టీ నీచ రాజకీయాలు రోత పుట్టిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సంఘటన రాష్ట్ర, దేశ ప్రజలందరినీ ఆలోచింపజేస్తోంది. తమ పార్టీలోకి ఇతర పార్టీల వారెవరైనా రావాలనుకుంటే ఆ పార్టీ ద్వారా సంక్రమించిన పదవులన్నింటినీ వదులుకొని రావాల్సిందేనని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఈ మేరకు టీడీపీ గుర్తుపై తాను సాధించిన శాసనమండలి (కర్నూలు జిల్లా స్థానిక సంస్థల కోటా స్థానం) సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శిల్పా చక్రపాణిరెడ్డి ప్రకటించారు. ఆ మేరకు శాసన మండలి చైర్మన్‌ను ఉద్దేశిస్తూ నిబంధనల మేరకు స్పీకర్ ఫార్మాట్‌లో రూపొందించిన రాజీనామా లేఖపై సంతకం చేసి, బహిరంగ సభ వేదికపై, ప్రజల సమక్షంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందించారు. రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు అందజేయాలని కోరారు. ఇతర పార్టీల గుర్తులపై గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలను డబ్బులు, పదవులు ఆశచూపి చంద్రబాబు టీడీపీలో చేర్చుకొంటున్నారని, అలాంటి నీచ రాజకీయాలకు వైఎస్సార్‌సీపీ ఏనాడూ పాల్పడదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చే వారు అక్కడి పదవులను వదులుకొంటేనే తమ పార్టీలోకి ప్రవేశం కల్పిస్తామని పేర్కొన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం బహిరంగ సభలో ప్రజలందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది.

ఇరువురి మధ్య ఎంత తేడానో...

చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ టికెట్‌పై గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను అనైతికంగా టీడీపీలో చేర్చుకోవడమే కాకుండా అందులో నలుగురు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు సైతం కట్టబెట్టారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తేనే వైఎస్సార్‌సీపీలో చేర్చుకుంటామని శిల్పా చక్రపాణిరెడ్డికి వైఎస్ జగన్ తేల్చిచెప్పారు. చంద్రబాబు, జగన్‌కు మధ్య నక్కకు, నాకలోకానికి ఉన్నంత తేడా ఉందంటూ జనంలో చర్చ జరుగుతోంది. టీడీపీలో చేర్చుకున్న వారితో రాజీనామా చేయించి, ఎన్నికలకు సిద్ధపడాలని ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా చంద్రబాబు లెక్కచేయలేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.

ఎన్నికలొస్తేనే ముస్లింలు గుర్తొస్తారా?

- చంద్రబాబు తీరుపై జగన్ ధ్వజం
- ముస్లింలేని మంత్రివర్గం దేశంలో బాబుదే...
- లాల్‌జాన్ బాష కుటుంబానికేం చేశారు?
- అబ్దుల్ గనికి అపాయింట్‌మెంట్ అన్నా ఇచ్చారా?
- ఎన్నటికైనా సత్యానిదే గెలుపు.. ఖురాన్ సందేశమదే..

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

ముస్లిం మైనారిటీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్నదల్లా కపట ప్రేమేనని, ఆయనకు వారి పట్ల ఎలాంటి ఆదరాభిమానాలు లేవని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నంద్యాలలో గురువారం జరిగిన ఉప ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మైనారిటీలపై ప్రదర్శిస్తున్న కపట ప్రేమలోని డొల్లతనాన్ని ఎండగట్టారు. 'నంద్యాలకు ఉప ఎన్నికలొచ్చేటప్పటికి చంద్రబాబుకు ముస్లింలు గుర్తుకు వస్తున్నారు. గత మూడున్నరేళ్లుగా ఆయన మంత్రివర్గంలో ఒక్కరంటే ఒక్క ముస్లిం మంత్రి లేరు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో కూడా ఒక ముస్లిం ఉన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో లేనే లేరు. రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేక పోవడం అనేది రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేదు. అది ఒక్క చంద్రబాబు హయాంలో మాత్రమే జరుగుతోంది' అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..

లోకేష్‌ను తీసుకున్నారే!

''చంద్రబాబు తన కుమారుడు లోకేష్‌ను ఎమ్మెల్సీని చేసి మూడో రోజే మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కానీ ఒక ముస్లింను ఎమ్మెల్సీని చేసి, మంత్రివర్గంలోకి తీసుకుందామన్న ఆలోచనే చేయలేదు. చంద్రబాబుకు ముస్లింలపై ఉన్న ప్రేమ ఎలాంటిందంటే 2014 ఎన్నికల్లో వారికి పీలేరులో ఒకే ఒక్క సీటును టీడీపీ తరపున ఇచ్చారు. అది కూడా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తమ్ముడిని గెలిపించడం కోసం, అక్కడ మైనారిటీ ఓట్లలో చీలిక తేవడం కోసం దుర్బుద్ధితో ఇచ్చిందే తప్ప



బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ జగన్

వారిపై ప్రేమతో కానే కాదు. అక్కడ ముస్లిం ఓట్లను చీల్చడం కోసం ముస్లిం సోదరుడికి చంద్రబాబు టికెట్ ఇచ్చి బలి పశువును చేశారు. హిందూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని నుంచి అక్కడి టికెట్‌ను లాగేసుకుని తన సొంత బావమరది నందమూరి బాలకృష్ణకు టికెట్ ఇచ్చారు. ఆ తరువాత కనీసం గనికి ఏమీ చేయలేదు సరికదా... తనను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కూడా చంద్రబాబు ఇవ్వలేదు. గుంటూరుకు చెందిన లాల్‌జాన్ బాష కుటుంబానికి ఏమీ చేయలేదు. బాషా కుటుంబం చంద్రబాబుకు జీవితకాలం చాకిరీ చేసింది. అలాంటి కుటుంబానికి ఎంత గొప్పగా న్యాయం చేశారో మనమంతా చూశాం.

ఫరూఖ్‌ను అడిగితే తెలుస్తుంది

నిజంగా చంద్రబాబుకు మైనారిటీలపై ఎంత ప్రేమ ఉందో ఫరూఖ్ గారిని అడిగితే తెలుస్తుంది. నంద్యాల ఉప ఎన్నికలు వచ్చే దాకా , వైఎస్సార్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసే దాకా, ఫరూఖ్ గారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా చంద్రబాబు ఇవ్వలేదు. ఇవాళ ఇక్కడ ఉప ఎన్నికలు వచ్చేసరికి, అది కూడా మనం పోటీ చేసే సరికి చంద్రబాబుకు ఫరూఖ్ గారు గుర్తుకు వచ్చారు. ఇదీ చంద్రబాబుకు ముస్లింలపైనా, ఫరూఖ్‌పైనా ఉన్న ప్రేమ. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ముస్లింల కోసం వైఎస్ తపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మా నాన్న 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం వల్ల వేలాది మంది ముస్లిం యువకులు ఇంజినీర్లు, డాక్టర్లు, కలెక్టర్ చదువులు చదువుకున్నారు. ఎక్కడ వైఎస్సార్ గారి పాలన, ఎక్కడ ఈ దిక్కుమాలిన చంద్రబాబు పాలన?

ధర్మం ముందు తల వంచక తప్పదు.. అదే ఖురాన్ సందేశం

ఏ మత గ్రంథం తీసుకున్నా ధర్మం, న్యాయం గొప్పదని చెబుతాయి. ఇవాళ నేను ఖురాన్ నుంచి మీకు ఒక విషయం చెబుతాను. ఈ లోకానికి సత్య సందేశాన్ని ఇస్తున్న మహ్మద్ ప్రవక్త అంటే గిట్టని వారు ఆయనను హత్య చేయాలని కుట్ర పన్నుతారు. 'దారుల్ నదువా'లో కుట్రదారులు, అన్యాయస్థులు అందరూ సమావేశమై ఆయన్ను ఎలా చంపాలనే దానిపై చర్చిస్తారు. అక్కడ ఉన్న తెగలన్నింటిలోనూ ఒక్కొక్క గొప్ప పేరున్న కుటుంబం నుంచి ఒక్కొక్క యువకుడిని ఎంపిక చేసి ప్రవక్తపై ఒక్కసారిగా దాడి చేసి చంపాలని అబూ జహల్ అనే కుట్రదారుడు ప్రతిపాదిస్తాడు. అలా ఎంపిక చేసిన కుటుంబాల నుంచి వచ్చిన యువకులందరూ ఒక్కసారిగా దాడి చేస్తే అపుడు ప్రవక్తను చంపిన నేరం అందరిపైనా పడుతుంది కాబట్టి, అబ్దుల్ మునాఫ్ తెగ (ప్రవక్త తెగ) అన్ని తెగలతో పోరాటం చేయలేదు కాబట్టి ఈ పథకం పన్నారు. ప్రవక్తను హత్య చేశాక మహా అయితే పరిహారం ఇస్తే సరిపోతుందని భావించారు. తనను హత్య చేసేందుకు కుట్ర జరిగిందనే విషయం దైవదూత జిబ్రాయిల్ ద్వారా ప్రవక్త తెలుసుకుంటారు. ప్రవక్త ఏ మాత్రం వెరవకుండా చిరునవ్వుతో ఓ గుప్పెడు ఇసుక తీసుకుని తనను హత్య చేయాలనుకున్న కుట్రదారులందరి తలలపైనా చల్లుకుంటూ నడుస్తూ వెళ్లి పోతారు. హత్య చేయాలని వచ్చిన వారు ఏమీ చేయలేక వెళ్లి పోతారు. కారణమేమంటే దొంగ దెబ్బ తీసేవాడు, వెన్ను పోటు పొడిచే వాడు, ధర్మం ముందు తలవంచక తప్పదని ఈ ఉదంతం చెబుతుంది. సత్యం ముందు అసత్యం, ధర్మం ముందు అధర్మం అణిగి పోవాల్సిందేనని ఖురాన్ చెబుతుంది. అభాండాలు వేయడం మాయోపాయాలు పన్నడం, పరువు ప్రతిష్టలు దెబ్బ తీయడం వంటి చౌకబారు రాజకీయాలన్నీ తాత్కాలికంగా విజయం సాధించవచ్చు కానీ చివరకు సత్యవంతులదే విజయం అవుతుందని ఖురాన్ చెబుతుంది. ఇస్లాం చెబుతుంది. ఏ మతమైనా, గ్రంథమైనా ఇదే చెబుతుంది. దొంగను దొంగే అంటుంది. మోసాన్ని మోసమే అంటుంది.

సాక్షి భవిత
శుక్రవారం 4-8-2017
స్పర్ధయా వర్ధతే విద్య

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: జీకే అండ్ కరెంట్ అఫైర్స్
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

దరఖాస్తు చేశారా?
- విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో టెక్నీషియన్, కుక్, స్టెనోగ్రాఫర్ తదితర 42 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 7
- ఇస్రోలో టెక్నీషియన్, టెక్నికల్ అసిస్టెంట్ తదితర 21 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 7
- హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో 4 సైంటిస్ట్ పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 7



అంతరిక్ష కార్యక్రమం



గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

1. ఇన్‌శాట్-3డీఆర్ ఉపగ్రహ ప్రయోగం, లక్ష్యాల గురించి రాయండి?

జ. ఇన్‌శాట్-3డీఆర్ అనే అత్యాధునిక మిటియొరొలాజికల్ ఉపగ్రహాన్ని ఇస్రో 2016, సెప్టెంబర్ 8న శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్5 వాహక నౌక ద్వారా విజయవంతంగా ప్రయోగించింది.

- జీఎస్ఎల్‌వీ-ఎఫ్5లో దేశీయ క్రయోజనిక్ ఇంజన్‌ను ఉపయోగించారు. ఫలితంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన క్రయోజనిక్ ఇంజన్‌ను భారత్ 4వ సారి విజయవంతంగా పరీక్షించింది. జీఎస్ఎల్‌వీ మార్క్-2 నౌకను జీఎస్ఎల్‌వీ-ఎఫ్5గా ప్రయోగించారు.

ఇన్‌శాట్-3డీఆర్: ఇది అత్యాధునిక వాతావరణ ఉపగ్రహం. దీని బరువు 2,211 కిలోలు. ఇందులో మొత్తం నాలుగు పేలోడ్‌లు ఉన్నాయి. అవి..

1. **మల్టీ స్పెక్ట్రల్ ఇమేజర్:** ఇది భూ స్థిర కక్ష్య నుంచి ప్రతి 26 నిమిషాలకు ఒకసారి కీలక ఛాయాచిత్రాలను భూమికి పంపిస్తుంది.
2. **సౌండర్:** ఇది 19 ఛానళ్ల సౌండర్.
3. **డేటా రిలే ట్రాన్స్‌పాండర్:** మానవ రహిత ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాల నుంచి సమాచారాన్ని సేకరించడం దీని లక్ష్యం.
4. **సెర్చ్, రెస్క్యూ ట్రాన్స్‌పాండర్:** ఓడలు, విమానాలు ప్రమాదాలకు గురైనప్పుడు వాటి నుంచి వెలువడే సంకేతాలను గ్రహించి తక్షణ సహాయం అందించడానికి ఉపయోగపడుతుంది.

ఇన్‌శాట్-3డీఆర్ ఉపయోగాలు:

1. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, పర్వతాలపై మంచు, మేఘాల కదలికలు, గాలుల వేగం మొదలైన వాటి గురించి కీలక సమాచారం అందిస్తుంది.
2. ఓజోన్ పొరపై నిరంతర అధ్యయనం చేస్తూ దాని క్షీణతపై కీలక సమాచారం అందిస్తుంది.
3. ఈ ఉపగ్రహ సేవలతో ఇండియన్ కోస్ట్ గార్డ్, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, రక్షణ దళాలు, జాలర్లకు ఎక్కువ ఉపయోగం.
4. ఇది అందించే వాతావరణ సమాచారాన్ని భారత వాతావరణ విభాగం వద్ద ఏర్పాటు చేసిన ఇన్‌శాట్ మిటియొరొలాజికల్ డేటా ప్రాసెసింగ్ సిస్టమ్ (ఐఎండీపీఎస్) అంచనా వేసి, విశ్లేషిస్తుంది.
5. ఇన్‌శాట్-3డీఆర్ తన సెర్చ్, రెస్క్యూ సేవలను హిందూ మహా సముద్ర ప్రాంతంతో పాటు భూటాన్, బంగ్లాదేశ్, మాల్దీవులు, నేపాల్, సీషెల్స్, శ్రీలంక, టాంజానియా వంటి దేశాలకు అందిస్తుంది.

2. ఐఆర్ఎస్ వ్యవస్థ అంటే ఏమిటి? దాని అనువర్తనాలేవి?

జ. భూ ఉపరితలం నుంచి పరావర్తనం చెందిన సౌర వికిరణం/రాడార్‌ను ఉపయోగించి భూమి ఉపరితలాన్ని కక్ష్యలోని ఉపగ్రహాలు చిత్రీకరించడాన్ని రిమోట్ సెన్సింగ్ అంటారు. ఇలాంటి అనేక రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల సముదాయాన్ని ఐఆర్ఎస్ (ఇండియన్ రిమోట్ సెన్సింగ్) వ్యవస్థ అంటారు.

- ఐఆర్ఎస్ వ్యవస్థను భారత్ తొలిసారిగా 1988లో ఐఆర్ఎస్-1ఏ ప్రయోగంతో ప్రారంభించింది. ఐఆర్ఎస్ ఉపగ్రహాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ ప్రణాళిక, సహజ వనరుల (జల, జీవ, ఖనిజ, అటవీ, నేల) పరిశీలన, సమాచార సేకరణ, అభివృద్ధి, విపత్తు నిర్వహణ, దేశ భద్రత మొదలైన రంగాల్లో అనేక రకాల సేవలు అందిస్తున్నాయి.
- **ఫసల్ (FASAL):** ఇది కోతకు ముందే పంట దిగుబడిని అంచనా వేసే కార్యక్రమం. ఫసల్‌కు విస్తరణ రూపం.. ఫోర్‌కాస్టింగ్ అగ్రికల్చరల్ ఔట్‌పుట్ యూజింగ్ స్పేస్, ఆగ్రో మిటియొరొలాజికల్ అండ్ ల్యాండ్ బేస్డ్ అబ్జర్వేషన్స్ (Forecasting Agricultural Output Using Space, Agro Meteorological And Land Based Observations). రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నాయి.
- వరి, గోధుమ, పత్తి, జొన్న, చెరకు, బంగాళాదుంప వంటి పంటల దిగుబడిని జిల్లా, మండల స్థాయిలో అంచనా వేస్తారు. ఫలితంగా కోతకు ముందే దిగుబడిపై సమాచారం లభిస్తుంది. వ్యవసాయ, గ్రామీణాభావృద్ధి, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ఈ సమాచారాన్ని ఉపయోగించుకుంటాయి.
- **కరువు అంచనా, పరిశీలన:** జిల్లా, మండల స్థాయిలో కరువు తీవ్రత, విస్తరణ వంటి వాటిపై రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు అందించే సమాచారాన్ని బట్టి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుంది.
- భూగర్భ జల వనరులను గుర్తించడానికి ఇస్రో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా విభాగం సౌజన్యంతో భూగర్భ జల వనరులు ఉన్న ప్రాంతాలను గుర్తించి, బావుల తవ్వకం చేపడుతున్నారు. ఇప్పటివరకు 14 రాష్ట్రాల్లో 2.75 లక్షల బావులు నిర్మించారు.
- చేపల సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత సమాచారాన్ని జాలర్లకు అందించే కార్యక్రమాన్ని ఇస్రో నిర్వహిస్తోంది. ఓషన్‌శాట్-2లోని ఓషన్ కలర్ మానిటర్ (ఓసీఎం) పరికరం ద్వారా చేపల సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాలను హైదరాబాద్‌లోని INCOIS (Indian National Centre For Ocean Information Services) గుర్తిస్తుంది. ఈ కేంద్రం నుంచి 436 ఉపగ్రహాల ద్వారా 5,700 మత్స్య సహకార సంఘాలకు ఈ సమాచారం అందుతుంది. దేశవ్యాప్తంగా 40 వేలకు పైగా జాలర్లు దీని ద్వారా లబ్ధి పొందుతున్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణ:

- జీవ వైవిధ్య పరిరక్షణకు ఇస్రో దేశ వ్యాప్తంగా రిసోర్స్‌శాట్ సహకారంతో 125 వృక్షజాల పటాలను రూపొందించింది. వీటి ఆధారంగా దేశ భౌగోళిక ప్రాంతాన్ని అత్యధిక, అధిక ప్రమాదం ఎదుర్కొంటున్న జీవ వైవిధ్య ప్రాంతాలుగా విభజించారు. అధిక స్థానీయ జీవ వైవిధ్యం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. బయోటెక్నాలజీ విభాగంతో పాటు 52 విశ్వవిద్యాలయాలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి.
- **WRIS:** దేశవ్యాప్తంగా జల వనరుల సంరక్షణకు సమగ్ర జల వనరుల సమాచార వ్యవస్థ ఏర్పాటు ప్రాధాన్యతను గుర్తించి వాటర్ రిసోర్సెస్ ఇన్ఫర్మేషన్ సిస్టం (Water Resources Information System) అనే జల సమాచార వ్యవస్థను కేంద్ర జల సంఘం ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు కార్టోశాట్, రిసోర్స్‌శాట్ ఉపగ్రహాల నుంచి సమాచారం సేకరిస్తున్నారు.
- **IFFRAS:** మానవ చర్యల ద్వారా అడవుల్లో చెలరేగే మంటలను నియంత్రించి, నివారించడానికి ఇస్రో సహకారంతో ఇండియన్ ఫారెస్ట్ ఫైర్ రెస్పాన్స్ అండ్ అసెస్‌మెంట్ కార్యక్రమాన్ని అటవీ శాఖ 2005 నుంచి నిర్వహిస్తోంది.
- **సుస్థిరాభివృద్ధి:** ఉపగ్రహాల సమాచారం ఆధారంగా కేంద్రం దేశవ్యాప్తంగా 175 జిల్లాల్లోని 84 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యంతో ఐఎంఎస్‌డీ (ఇంటిగ్రేటెడ్ మిషన్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్) కార్యక్రమాన్ని నిర్వహించింది.

3. పీఎస్ఎల్‌వీ-సీ37 ప్రయోగ విశేషాలు, ప్రాధాన్యతలను చర్చించండి?

జ. అంతరిక్ష పరిశోధన రంగంలో ఇస్రో సరికొత్త రికార్డు సృష్టించింది. ఒకేసారి 104 ఉపగ్రహాలను నింగిలోకి పంపి ప్రపంచాన్ని నివ్వెర పరచింది. 2017, ఫిబ్రవరి 15న పీఎస్ఎల్‌వీ-సీ37 ప్రయోగాన్ని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా నిర్వహించింది.

- పీఎస్ఎల్‌వీ-సీ37ను ఇస్రో పీఎస్ఎల్‌వీ-ఎక్స్ఎల్ రూపంలో ప్రయోగించింది. పీఎస్ఎల్‌వీ-సీ37 లిఫ్ట్ ఆఫ్ అయిన కొద్దిసేపటికి (ఒక నిమిషం 32 సెకన్లకు) మొదటి దశ చుట్టూ ఉన్న 6 స్ట్రాప్‌ఆన్ మోటర్లు పూర్తిగా మండాయి.
- లిఫ్ట్ ఆఫ్ అయిన 17 నిమిషాల తర్వాత కార్టోశాట్-2డీ ఉపగ్రహాన్ని 510 కి.మీ.ల సూర్యానువర్తిత ధ్రువ కక్ష్యలోకి పీఎస్ఎల్‌వీ-సీ37 ప్రయోగించింది. ఆ తర్వాత 10-11 సెకన్ల మధ్య కాలంలో ఐఎన్ఎస్-1ఏ, ఐఎన్ఎస్-1బీ ఉపగ్రహాలూ నౌక నుంచి విడిపోయాయి.
- ఆ తర్వాత సుమారు 10 సెకన్లకు విదేశీ ఉపగ్రహాలన్నీ వేరుపడటం మొదలై చివరికి లిఫ్ట్ ఆఫ్ అయిన 28 నిమిషాల 43 సెకన్లకు నానో ఉపగ్రహాలన్నీ నౌక నుంచి విడిపోయాయి.
- మొత్తం 1,380 కిలోల బరువున్న 104 ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ-సీ37 విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రయోగించింది.
- పీఎస్ఎల్‌వీ-సీ37 ద్వారా ఇస్రో ప్రయోగించిన 104 ఉపగ్రహాల్లో 3 దేశీయ ఉపగ్రహాలున్నాయి. అవి..
  1. కార్టోశాట్-2డీ
  2. ఐఎన్ఎస్-1ఏ
  3. ఐఎన్ఎస్-1బీ
- మిగతా 101 ఉపగ్రహాలూ విదేశాలవే.

కార్టోశాట్-2డీ:
పీఎస్ఎల్‌వీ-సీ37 ప్రయోగించిన 104 ఉపగ్రహాల్లో కార్టోశాట్-2డీ ప్రధానమైంది. దీని బరువు 714 కిలోలు. జీవిత కాలం ఐదేళ్లు. ఇస్రో ప్రయోగించిన కార్టోగ్రఫీ ఉపగ్రహాల్లో ఇది ఆరోది. కార్టోశాట్-2డీకి ముందు ప్రయోగించిన ఇతర కార్టోగ్రఫిక్ ఉపగ్రహాలు.. కార్టోశాట్-1, కార్టోశాట్-2, కార్టోశాట్-2ఏ, కార్టోశాట్-2బీ, కార్టోశాట్-2సీ.

- భూఉపరితల చిత్రీకరణ విజ్ఞానమే కార్టోగ్రఫీ. దీనివల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నేల వినియోగం-నియంత్రణ, రోడ్డు రవాణా వ్యవస్థ ఏర్పాటు- పర్యవేక్షణ, నేల వినియోగ పటాల తయారీ, నీటి విస్తరణ అధ్యయనం లాంటి అనేక అంశాల్లో కార్టోశాట్-2డీ సేవలు అందిస్తుంది.
- కార్టోశాట్-2డీ ఉపగ్రహంలో రెండు ప్రధాన పేలోడ్‌లు ఉన్నాయి. అవి..
  1. పాన్ క్రొమాటిక్ కెమెరా
  2. మల్టీ స్పెక్ట్రల్ ఇమేజర్

నానో శాటిలైట్లు (ఐఎన్ఎస్):

- **ఐఎన్ఎస్-1ఏ:** ఒకటి నుంచి పది కిలోల బరువున్న ఉపగ్రహాలను నానో ఉపగ్రహాలు అంటారు. ఉపగ్రహాల్లోని పరికరాలను నేరుగా కక్ష్యలోకి ప్రవేశపెట్టే లక్ష్యంతో ఇస్రో నానో శాటిలైట్ (ఐఎన్ఎస్) వ్యవస్థను ప్రారంభించింది. ఇందులో భాగంగా INS-IA, INS-IB అనే రెండు ఉపగ్రహాలను ప్రయోగించింది. ఐఎన్ఎస్-1ఏ బరువు 8.4 కిలోలు. ఐఎన్ఎస్-1బీ బరువు 9.7 కిలోలు.
- ప్రతి నానో శాటిలైట్‌లో రెండు పేలోడ్‌లు ఉంటాయి. వీటి జీవితకాలం 6 నెలలు మాత్రమే. రోదసీ వాతావరణంలో అధిక శక్తి వికిరణ ప్రభావాలను ఐఎన్ఎస్-1ఏ, ఆల్ఫా కిరణాల ప్రభావాన్ని ఐఎన్ఎస్-1బీ అధ్యయనం చేస్తుంది.
- **విదేశీ ఉపగ్రహాలు:** పీఎస్ఎల్‌వీ-సీ37 ద్వారా ఇస్రో 101 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించింది. వీటిలో 96 అమెరికావి. ఇందులో 88 డోవ్ ఉపగ్రహాలు. ఇవి రిమోట్ సెన్సింగ్ నానో ఉపగ్రహాలు. మిగతావి లేముర్ ఉపగ్రహాలు. ఇవి వాతావరణ సమాచార సేకరణకు, నౌకల దిశానిర్దేశానికి ఉపకరిస్తాయి. అమెరికాకు చెందిన 96 ఉపగ్రహాలకు అదనంగా ఐదు దేశాలకు చెందిన ఒక్కో ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించింది. అవి..
  నెదర్లాండ్స్- పీఈఏఎస్ఎస్ఎస్
  ఇజ్రాయెల్ -బిజియు శాట్
  కజకిస్తాన్-అల్‌ఫరాబి-1
  యూఏఈ-నయాఫ్1
  స్విట్జర్లాండ్-డిడో2.





సి.హరికృష్ణ,
డైరెక్టర్,
విన్-విన్ ఐఏఎస్ అకాడమీ



CIVILS MAINS- GENERAL STUDIES

UPSC

Privacy Conundrum

(General Studies Paper-II: Indian Constitution-historical underpinnings, evolution features, amendments, significant provisions and basic structure)

- The Executive's move to make AADHAR mandatory for all the residents has triggered a debate around the Right to Privacy. Privacy is a subset of Right to Personal Liberty as pronounced by the apex court in Maneka Gandhi case (1978) and the subsequent cases, of which Rajagopal case (1994) is very important. Right to Privacy otherwise is nowhere explicit in the Constitution. Based on case-by-case analysis, it has been adjudicated by the legal authorities that it may evolve even from the Right to Freedom as well.
- The current turf between the Judiciary and the Executive is to decide whether

1. The right to privacy is a fundamental right
2. If it is a fundamental right, can it be absolute? Or can it have a reasonable restriction?

- The Attorney General argues that it is a fundamental right but with necessary restrictions quoting the Govind Vs State of Madhya Pradesh Case (1975), where the judiciary stated that the right to privacy can be curtailed subject to the public interest. According to the Judiciary, compulsory AADHAR is a breach of privacy as it contains very sensitive information including the biometrics. The court argues that any leak in this information will directly result in the security threat of the nation. AG has an argument which provides support to the protection of information of AADHAR under UIDAI legislation along with the consequences clearly mentioned in case of violation of the law.
- In the era of highly technological advancement, the world has seen wiki leaks, Snowden snoop, Sony data theft and many others. In this context, the Supreme Court expresses its deep concern to protect the privacy but the argument on the other side is that the data of AADHAR is to be used for poverty alleviation/ elimination in providing target-based delivery of services in order to secure Right to Equality of the poor. The JAM trinity of the Government firmly asserts that there is every step taken to up bring the quality of service delivery through technological usage. Information Technology Act-2000 has various provisions of protecting the privacy involving technology. Curtailing every move of the Government citing the privacy as an absolute right will result in anomaly in the functioning of the constitutional machinery. The basic doctrine of Constitutionalism is that no right is sacrosanct; every right comes with a necessary restriction. Right to life of millions of poor cannot be put to stake for the right to privacy with respect to right to personal liberty of a few elites.
- An end to this privacy row can be put off with the following medication.

a. Enacting a separate comprehensive statute for the protection of data, technology and private/personal information.
b. Accepting Privacy as a Fundamental Right that comes with specific alterations based on the case, hence the judiciary needs to fall in the line of judgement provided in upholding the validity of Section 139AA of Income Tax Act-1961, which mandatorily links the AADHAR and PAN to eliminate the ghost PAN cards. In a similar manner, to eliminate the ghost beneficiaries of public services, the AADHAR made mandatory is a step progressive.
c. Democratic argument puts forward that out of 130 crore population, 115 crore already possess an AADHAR card. Hence going by the majority principle, it is fair enough to mandate the 15 crore towards obtaining an identity to avail the benefits.
d. It is no matter of worry to have an AADHAR database with a robust protection mechanism when the country is moving ahead for DNA Profiling Bill to carry very sensitive information.

Health Gamut

(General Studies Paper-II: Issues relating to development and management of social sector /services relating to health, education and human resources)

- The National Health Policy (NHP)-2017 prioritises strengthening of public health systems as a key approach, following which NITI Ayog has unveiled a grand plan to effectively privatize district hospitals in Tier-I and Tier-II towns. A public private partnership (PPP) is prescribed for three non-communicable diseases (NCDs)- cardiac disease, pulmonary disease and cancer care, especially in tier-2 and tier-3 cities.
- Is privatization in health sector prospective?

1. Tertiary health service delivery comes easy due to the heavy investment in the medical equipment by the pluralistic market forces.
2. High level treatment or surgeries become less expensive as the availability comes handy in all the erstwhile non-existent health care regions of the country.
3. Individualised care is easier in private than in the public sector.
4. India's less than 1% GDP contribution towards the health sector is grossly inadequarte for any promotion in the field.
5. Reduces the burden on medical educational institutions for the treatment of thousands of patients a day.

- Besides, privatizing is harmful as well, for the following reasons..

1. Although quality service is offered by the private machinery, it is most often very expensive to the reach of general public.
2. Hike in health expenses will have a cascading effect on medical consultation, tests, drugs, etc..
3. There will be steep rise in fissiparous activities of the private doctors to dupe the Government beneficiaries under RSBY and other such programmes.
4. Information irregularities occur among the patients, doctors and the regulatory organs due to lobbying tendencies.
5. The viability gap funding being provided will only secure the selective population and hence increases the out-of-pocket expenditure of the common man.

- Following can be the better means of adopting the best health practices in India..

a. Follow the socialist success model of countries such as Cuba, Mexico, etc. They are one among the top countries in their medical services in the world as they focused on true human development sectors of health and education through the 'state' machinery.
b. Introduce the Indian Health Service at the district levels as an All India Service recruited through an exam conducted by UPSC.
c. Provide subsidies for the private treatment to the middle-class i.e., by setting an income threshold in a judicial manner.
d. Health is a state subject and the spirit among the states to compete among themselves to improve their health services need to be the primary focus.
e. To cut down the monitoring and regulating costs, specific treatment guidelines have to be framed by the Indian Medical Association in detail mentioning every minor infection to disease description. Violations need to be a criminal case. It acts as a fool proof mechanism to reduce the dupe cases under RSBY and exploitation of the general public as well.
f. On the lines of Right to Education, Right to Health has to be incorporated as Article 21B of the Indian Constitution so as to achieve the sustainable development goal of Universal Health Coverage.

- India is moving towards a robust health mechanism as it declared to achieve the goal of spending 2.5% of GDP by 2025 on the Health Sector.

Questions

1. "The debate on right to privacy should result in consensus on data protection and not opposition to the data usage for greater public good."- *Discuss.*
2. "Is there a need for direct election of Chief Minister?"- *Explain in the context of present crisis circumstances in most of the Indian States.*
3. "Government cannot remain oblivious to the present needs even while building capacity of the public health system." - *Justify.*

Krishna pradeep
Director,
21st Century IAS, Hyd.



కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీపరీక్షలకు సంబంధించి జనరల్ సైన్స్/సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలకు ఎలా సిద్ధమవాలి?
- ఎన్.రాము, హైదరాబాద్.



టీఎస్‌పీఎస్సీ, ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2 తదితర పరీక్షల జనరల్‌స్టడీస్ పేపర్‌కు సంబంధించి జనరల్ సైన్స్, టెక్నాలజీ అంశాలు కీలకమైనవిగా చెప్పొచ్చు. జనరల్ సైన్స్‌లో భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం తదితర విభాగాలుంటాయి. వీటికి అదనంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ కాలుష్యం, జీవ వైవిధ్యం వంటి అంశాలపైనా దృష్టిసారించాలి. మొదట అభ్యర్థులు చేయాల్సింది జనరల్ సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం అంశాలకు సంబంధించిన పరిధిని అర్థం చేసుకోవాలి. దీనికోసం గత జనరల్ స్టడీస్ ప్రశ్నపత్రాలను క్షుణ్నంగా పరిశీలించాలి.

- సైన్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు 6-10 తరగతుల పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవాలి. ఇలాంటి అవగాహన వల్ల సమకాలీన అంశాలను తేలిగ్గా అర్థం చేసుకొని, ప్రిపరేషన్ కొనసాగించడానికి వీలవుతుంది. పరమాణు నిర్మాణం, ఎలక్ట్రాన్ విన్యాసం వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన ఏర్పడితేనే కాంపోజిట్స్, పాలిమర్స్, అణుశక్తి తదితర అంశాలు బాగా అర్థమవుతాయి. ఇలాంటి అవగాహన గ్రూప్-1 అభ్యర్థులకు మరీ ముఖ్యం.
- టెక్నాలజీ రంగంలో అంతరిక్ష రంగం- ఇటీవలి ప్రయోగాల వివరాలు; రక్షణ రంగం- ప్రధానంగా క్షిపణుల సమాచారం తదితర అంశాలను చదవాలి.
- భౌతికశాస్త్రంలో మెకానిక్స్, విద్యుత్, ధ్వని, ఉష్ణశక్తి; రసాయనశాస్త్రంలో అనువర్తిత అంశాలకు ప్రాధాన్యమివ్వాలి.
- జీవశాస్త్రంలో ప్రధానంగా మానవ శరీర ధర్మ శాస్త్రం, వ్యాధులు, పోషణ, ముఖ్యమైన జంతువులు, మొక్కల శాస్త్రీయ నామాలు; ఉపయోగకర జంతువులు, మొక్కలు అంశాలను అధ్యయనం చేయాలి.

గమనిక: 'విత్త వ్యవస్థ' శీర్షికతో జూలై 30న ప్రచురితమైన ఆర్టికల్‌లో రెపోరేటుకు బదులు రివర్స్‌రెపో రేటు అని, రివర్స్‌రెపో రేటుకు బదులు రెపో రేటు అని చదువుకోగలరు.

ఫారెన్ ఎడ్యుకేషన్

దీవ్ప దేశంలో విద్యా దీవెన



విదేశీ చదువుకు వినూత్న గమ్యం..న్యూజిలాండ్

విదేశాల్లో విద్య అంటే మొన్నటివరకు మనకు అమెరికానే పెద్ద దిక్కు. మధ్యలో యూకే (యునైటెడ్ కింగ్‌డమ్) వైపు కూడా మొగ్గుచూపాం. కానీ.. ఈ రెండు దేశాల్లో విద్యాభ్యాసం, తదనంతరం ఉద్యోగార్జనకు సంబంధించి రోజుకో కొత్త నిబంధన తెస్తున్నారు. మరోవైపు.. విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించాలని కోరుకునే మన విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. పరిస్థితుల రీత్యా వీరంతా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో మెరుగైన వేదికగా నిలుస్తోంది న్యూజిలాండ్. ఇక్కడ ఏటా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అంటే.. దరఖాస్తుకు ఇదే సరైన సమయం. వినూత్న అవకాశాలకు గమ్యంగా మారుతున్న ఈ దీవ్ప దేశంలో కోర్సులు, ఫీజులు, ప్రవేశాల విధివిధానాల గురించి తెలుసుకుందాం..

పెరుగుతున్న ఆదరణ

ఉన్నత విద్యపరంగా స్టడీ అబ్రాడ్ ఔత్సాహికులను ఇటీవలి కాలంలో న్యూజిలాండ్ ఆకర్షిస్తోంది. పోస్ట్ స్టడీ వర్క్ అవకాశాలపరంగానూ సరళీకృత నిబంధనలు అమలు చేస్తోంది. తద్వారా ఉద్యోగావకాశాలు సైతం అందిస్తున్న దేశంగా విదేశీ విద్యార్థుల ఆదరణ పొందుతోంది. న్యూజిలాండ్‌లోని పలు విశ్వవిద్యాలయాలు క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో టాప్– 200 జాబితాలో నిలుస్తున్నాయి. అయిదేళ్లుగా భారత్ నుంచి ఇక్కడకు వెళ్లే విద్యార్థులు క్రమేణా పెరుగుతున్నారు. ప్రపంచంలోని పలు దేశాల నుంచి న్యూజిలాండ్ వచ్చే వారి సంఖ్య కూడా అయిదేళ్లుగా ఏటా 20 నుంచి 30 శాతం మేర వృద్ధి చెందుతోంది.

విభిన్న కోర్సులు

న్యూజిలాండ్‌లోని పలు విశ్వవిద్యాలయాలకు ప్రపంచంలోనే టాప్ యూనివర్సిటీలుగా మంచి పేరుంది. ఇవి విభిన్న కోర్సులు అందించడంలోనూ ముందుంటున్నాయి. స్టడీ అబ్రాడ్ ఔత్సాహికులు కోరుకునే ఎంఎస్, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్‌తో పాటు కామర్స్, హ్యుమానిటీస్, మెడిసిన్, ఐటీ, ప్యూర్ సైన్సెస్ వంటి విభాగాల్లో అండర్ గ్రాడ్యుయేషన్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు పలు కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

పాపులర్ ఇవే

- ఎంబీఏ (వ్యవధి : 14 నెలల నుంచి 24 నెలలు)
- ఇంజనీరింగ్ (వ్యవధి : రెండేళ్లు)
- ప్రొఫెషనల్ అకౌంటింగ్ (12 నెలల నుంచి 18 నెలలు)
- పీజీ డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ సైన్స్ (12 నెలల నుంచి 16 నెలలు)
- మాస్టర్ ఆఫ్ టూరిజం (18 నెలల నుంచి 24 నెలలు)

14 నెలల నుంచి 24 నెలల వరకు

న్యూజిలాండ్‌లో కోర్సుల వ్యవధి అభ్యర్థి ఎంపిక చేసుకున్న ప్రోగ్రామ్, యూనివర్సిటీ నిబంధనలను బట్టి 14 నెలల నుంచి 24 నెలల వరకు ఉంటుంది. ఈ వ్యవధిలో యూనివర్సిటీ–ఇండస్ట్రీ ఎక్స్ఛేంజ్ కొలాబరేషన్స్ ఆధారంగా సంబంధిత పరిశ్రమలో రియల్ టైం ఎక్స్‌పోజర్ లభించేలా ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఉంది.

నాణ్యతపై ప్రత్యేక దృష్టి

న్యూజిలాండ్ ప్రభుత్వం కోర్సుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు తప్పనిసరి న్యూజిలాండ్ క్వాలిఫికేషన్ అథారిటీ గుర్తింపు పొందాల్సిందే. ఆ గుర్తింపు ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లకు మాత్రమే కోర్సులు/ప్రోగ్రామ్‌లు అందించడానికి అనుమతి లభిస్తుంది.

స్టాండర్డ్ టెస్ట్ స్కోర్స్

పీజీ కోర్సుల్లో ప్రవేశానికి స్టాండర్ టెస్ట్ స్కోర్లు తప్పనిసరి. యూఎస్, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాలతో పోల్చుకుంటే న్యూజిలాండ్ వర్సిటీలు నిర్దేశించే స్కోర్లు కొంత తక్కువగా ఉండటం కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు.

- మేనేజ్‌మెంట్ పీజీకి జీమ్యాట్ 600 స్కోర్‌తో ప్రవేశం లభించే వీలుంది.
- ఇంజనీరింగ్, సైన్స్ కోర్సులకు 250 నుంచి 300 స్కోర్‌తో అడ్మిషన్ పొందే అవకాశముంది.
- కొన్ని యూనివర్సిటీలు ఈ స్థాయి స్కోర్లు లేకున్నా.. అకడమిక్ ట్రాక్ రికార్డ్ ఆధారంగానూ ప్రవేశం కల్పిస్తున్నాయి.

లాంగ్వేజ్ టెస్ట్‌లు

న్యూజిలాండ్ వర్సిటీల్లో చేరాలనుకునే విద్యార్థులు ఇంగ్లిష్ స్టాండర్డ్ టెస్టు (టోఫెల్ లేదా ఐఈఎల్‌టీఎస్ లేదా పీటీఈ)లలో మంచి స్కోర్లు సొంతం చేసుకోవడం తప్పనిసరి. ఐఈఎల్‌టీఎస్‌లో కనీసం 6 బ్యాండ్స్, టోఫెల్‌లో 90 పాయింట్లు, పియర్‌సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్‌లో 50 పాయింట్లు పొందాలి.

ఊతమిస్తున్న ఎన్‌జెడ్‌క్యూఎఫ్

విదేశీ విద్యార్థులను తమ దేశంలోని యూనివర్సిటీల వైపు ఆకర్షితులను చేసేందుకు అక్కడి ప్రభుత్వం.. న్యూజిలాండ్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ పేరుతో ఇమిగ్రేషన్ నిబంధనల్లో వెసులుబాట్లు కల్పిస్తోంది.

స్టూడెంట్ వీసా

- విదేశీ విద్యపరంగా విద్యార్థులు అత్యంత క్లిష్టంగా భావించే అంశం స్టూడెంట్ వీసా.
- ఈ విషయంలో న్యూజిలాండ్ ఇమిగ్రేషన్ విభాగం సరళీకృత నిబంధనలు అమలు చేస్తోంది.
- గరిష్టంగా మూడు నెలల వ్యవధి ఉండే కోర్సుల్లో చేరిన విద్యార్థులకు స్టూడెంట్ వీసా దరఖాస్తు నుంచి మినహాయింపు విధానం అమల్లో ఉంది. విజిటర్ వీసా ద్వారా ఈ షార్ట్‌టర్మ్ కోర్సులలో ప్రవేశించొచ్చు. ఇలాంటి కోర్సులకు న్యూజిలాండ్ క్వాలిఫికేషన్స్ అథారిటీ అనుమతి అవసరం.
- వ్యవధి మూడు నెలలకు పైగా ఉంటే అడ్మిషన్ కన్ఫర్మేషన్ లెటర్ ఆధారంగా స్టూడెంట్ వీసాకు దరఖాస్తు చేసుకోవాలి.
- ఒకవేళ విజిటర్ వీసాతో గరిష్టంగా మూడు నెలల వ్యవధి ఉన్న కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులు.. ఆ మూడు నెలల సమయంలో ఇతర ఫుల్‌టైం కోర్సుల్లో ప్రవేశం పొంది స్టూడెంట్ వీసాకు దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్ట్ స్టడీ వర్క్.. పీఆర్ వీసా

న్యూజిలాండ్‌లో విదేశీ విద్య పరంగా విద్యార్థులకు పోస్ట్ స్టడీ వర్క్ వీసా అత్యంత ఆకర్షణీయంగా మారింది. నిర్ణీత వ్యవధిలోని కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు మరో ఏడాదిపాటు అక్కడే ఉండి ఉద్యోగాన్వేషణ కొనసాగించొచ్చు. ఆ సమయంలో ఉద్యోగం సొంతం చేసుకుంటే.. ఎంప్లాయర్ స్పాన్సర్‌షిప్ లెటర్ ఆధారంగా వర్క్ పర్మిట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రారంభంలో ఈ వర్క్ పర్మిట్‌ను రెండేళ్ల వ్యవధికి మంజూరు చేస్తారు. అనంతరం స్పాన్సరర్ సిఫార్సు మేరకు పొడిగించుకునే వీలుంది.

ఉద్యోగాన్వేషణలోనూ

కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఏడాది అక్కడే ఉంటూ ఉద్యోగాన్వేషణ సాగించే క్రమంలోనూ న్యూజిలాండ్ ప్రభుత్వం ఊతమిస్తోంది. తమ అధికారిక వెబ్‌సైట్‌లో జాబ్ సెర్చ్ టిప్స్, పోర్టల్స్ సమాచారం అందుబాటులో ఉంచుతోంది.

ఫీజులు తక్కువే

ఇతర దేశాలతో పోల్చితే న్యూజిలాండ్‌లో ఫీజులు తక్కువగా ఉండటం విదేశీ విద్యార్థులకు కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల ఫీజు 18 వేల నుంచి 25 వేల న్యూజిలాండ్ డాలర్లుగా; పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ఫీజు 10 వేల న్యూజిలాండ్ డాలర్ల నుంచి 25 వేల న్యూజిలాండ్ డాలర్ల మధ్యలో ఉంటుంది.

ఉపకార వేతనాలు

న్యూజిలాండ్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులను ఆకట్టుకునేందుకు యూనివర్సిటీల ఫీజుల నుంచి మినహాయింపు లభించేలా ఉపకార పథకాలను అందుబాటులో ఉంచింది. ప్రైవేటు ఎన్‌జీఓలు సైతం విదేశీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఆఫర్ చేస్తుండటం విశేషం. ఇలా ఏటా వందకు పైగా స్కాలర్‌షిప్స్ లభిస్తాయి. అభ్యర్థులు తమ డిపార్ట్‌మెంట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

వ్యక్తిగత వ్యయాలు

విద్యార్థుల వ్యక్తిగత ఖర్చు కూడా న్యూజిలాండ్‌లో తక్కువగానే ఉంటుంది. ఆక్లాండ్ వంటి ప్రధాన నగరాల్లో నెలకు 600 నుంచి 1200 న్యూజిలాండ్ డాలర్ల మధ్యలో నివాస వసతి లభిస్తుంది. హామిల్టన్ వంటిచోట్ల ఈ వ్యయం 500 న్యూజిలాండ్ డాలర్లలోపే ఉంటుంది.

టాప్ యూనివర్సిటీస్- న్యూజిలాండ్

- యూనివర్సిటీ ఆఫ్ ఆక్లాండ్
- యూనివర్సిటీ ఆఫ్ ఒటాగో
- యూనివర్సిటీ ఆఫ్ కాంటెర్‌బరీ
- విక్టోరియా యూనివర్సిటీ ఆఫ్ వెల్లింగ్టన్
- యూనివర్సిటీ ఆఫ్ వైకాటో
- మాస్సే యూనివర్సిటీ
- లింకన్ యూనివర్సిటీ
- ఆక్లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ

(క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ 2018 ర్యాంకింగ్స్ ప్రకారం..)

డిమాండింగ్ జాబ్ ప్రొఫైల్స్

న్యూజిలాండ్ ప్రభుత్వ అధికారిక సమాచారం ప్రకారం– ఇమ్మిడియేట్ స్కిల్ షార్టేజ్ లిస్ట్‌లోని డిమాండింగ్ జాబ్ ప్రొఫైల్స్..

- ఇంజనీరింగ్
- కన్‌స్ట్రక్షన్
- అగ్రికల్చర్
- హెల్త్ అండ్ సోషల్ సర్వీసెస్
- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్
- టూరిజం, హాస్పిటాలిటీ

ఉపయోగపడే వెబ్‌సైట్స్

http://www.immigration.govt.nz-skillshortages.immigration.govt.nz

బులెటిన్ బోర్డ్


ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్-బెంగళూరులో 7 ఖాళీలు



బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)లో 7 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు:** ఇన్‌స్ట్రక్టర్
- **విభాగాలు:** బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, మెటీరియల్స్
- **మొత్తం ఖాళీలు:** 7(జనరల్–2, ఓబీసీ–3, ఎస్సీ–1, ఎస్టీ–1).
- **వేతనం:** రూ.52,000–రూ.77,000.
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి పీహెచ్‌డీ, రెండేళ్ల ఉద్యోగానుభవం.
- **వయోపరిమితి:** 2017 ఆగస్టు 11 నాటికి 35 ఏళ్ల లోపు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/దివ్యాంగ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేర వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** సీవీ, ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో దరఖాస్తు పత్రాన్ని నింపి, దానికి తాజా సీవీ జతచేసి **recruitment@admin.iisc.ernet.in , ugpr@ug.iisc.in** మెయిల్ ఐడీలకు గడువులోగా పంపాలి.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** ఆగస్టు 11, 2017.
- **వెబ్‌సైట్:** **www.iisc.ac.in**

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌లో 20 ట్రేడ్ అప్రెంటీస్ ఖాళీలు



తమిళనాడులోని చెన్నైలో ఉన్న మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్)లో 20 ట్రేడ్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు:** ట్రేడ్ అప్రెంటీస్
- **విభాగాల వారీ ఖాళీలు:** ఫిట్టర్–6, టర్నర్–1, వెల్డర్–1, ఎలక్ట్రీషియన్–4; మెకానిక్(ఇన్‌స్ట్రుమెంట్–4/రిఫ్రిజిరేటర్, ఏసీ–1/మోటార్ వెహికల్–1/డీజిల్–1/డ్రాట్స్‌మ్యాన్–1)–8.
- **శిక్షణ వ్యవధి:** డీజిల్ మెకానిక్‌కు రెండేళ్లు, మిగిలిన ట్రేడ్‌లకు ఏడాది.
- **స్టైపెండ్:** డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666, రెండో ఏడాది రూ.8,630; మిగిలిన పోస్టులకు రూ.8,630.
- **అర్హతలు:** సంబంధిత ట్రేడ్ విభాగాలను అనుసరించి ఐటీఐ. అలాగే **ncvtmis.gov.in** లేదా **apprenticeship.gov.in** ద్వారా అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకొని ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 9, 2017.
- **వెబ్‌సైట్:** **www.madrasfert.nic.in**

నేషనల్ కాయిర్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో 11 ఖాళీలు



కేరళలోని తిరువనంతపురంలో ఉన్న నేషనల్ కాయిర్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌సీఆర్ఎంఐ)లో 11 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు–ఖాళీలు:** రీసెర్చ్ అసోసియేట్–5; రీసెర్చ్ అసిస్టెంట్–5, ఫీల్డ్ అసిస్టెంట్–1.
- **విభాగాలు:** సివిల్, అగ్రి, కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బోటనీ.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి బీఈ/బీటెక్/డిప్లొమా/బీఎస్సీ/ఎంఎస్సీ.
- **వయోపరిమితి:** 35 ఏళ్లు మించకూడదు.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకొని అందులో వివరాలు నింపి, దానికి సంబంధిత ధ్రువపత్రాలు, ఫొటోలు జతచేసి కవరులో ఉంచి ‘ ది డైరెక్టర్, నేషనల్ కాయిర్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌సీఆర్ఎంఐ), కుడప్పనకున్ను, తిరువనంతపురం–695043’ చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** ఆగస్టు 14, 2017.
- **వెబ్‌సైట్:** **www.ncrmi.org**

బీఈసీఐఎల్‌లో 25 ఖాళీలు

BECIL बेसिल

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్)లో 25 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు:** ఆఫీస్ అసిస్టెంట్
- **వేతనం:** రూ.21,000
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ. దీంతోపాటు ఏదైనా ప్రభుత్వ/పీఎస్‌యూ/అటానమస్ సంస్థలో మూడేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. టైపింగ్ పరిజ్ఞానం తప్పనిసరి.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్. రాతపరీక్షలో జనరల్ అవేరనెస్, ఇంగ్లిష్ గ్రామర్, ఇంగ్లిష్ రైటింగ్ అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. స్కిల్ టెస్ట్‌లో కంప్యూటర్ నాలెడ్జ్ (వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్), టైపింగ్ ఉంటుంది. టైపింగ్‌లో నిమిషానికి 35 ఇంగ్లిష్ లేదా 30 హిందీ పదాలు టైప్ చేయగలగాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.300; ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు పత్రం డౌన్‌లోడ్ చేసుకొని అందులో వివరాలు నింపాలి. దానికి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి కవరులో ఉంచి ‘అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్), బీఈసీఐఎల్ కార్పొరేట్ ఆఫీస్, బీఈసీఐఎల్ భవన్, సీ–56/ఏ–17, సెక్టార్–62, నోయిడా–201307, యూపీ’ చిరునామాకు చేరేలా అందించాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 18, 2017.
- **వెబ్‌సైట్:** **www.becil.com**

మన రవి అమెరికాలో మెరిసెను

పుట్టి పెరిగింది గ్రామీణ ప్రాంతం.. వ్యవసాయ నేపథ్యం.. పెద్ద కుటుంబం.. ఉన్నత చదువులకు ఆర్థిక స్థోమత చాలని వైనం..! కానీ అతడు లక్ష్యం నిర్దేశించుకున్నాడు..! దానిని చేరుకునేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాడు..! అవకాశాలు సృష్టించుకుంటూ.. ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకుసాగాడు..! చిరుద్యోగిగా మొదలైన అతడి ప్రస్థానం అగ్రరాజ్యం అమెరికా రాజధానిలోనే సంస్థ నెలకొల్పే వరకు వచ్చింది. అతడే వరంగల్ జిల్లా (పాత) తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన పులి రవి. ‘లక్ష్య సాధనలో ఆటుపోట్లు సహజం. అపజయాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ నిరంతరం లక్ష్యం వైపు సాగితేనే జీవితంలో విజయం లభిస్తుంది’ అంటున్నారాయన. రవి సక్సెస్ అబ్రాడ్ ఆయన మాటల్లోనే..

సక్సెస్ అబ్రాడ్



వరంగల్ జిల్లా (పాత) ఏజెన్సీ ప్రాంతం తాడ్వాయి మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలోని కాటాపూర్ మా గ్రామం. నాన్న రాజయ్య చిన్న రైతు. అమ్మ బుచ్చమ్మ. మేం మొత్తం 13 మంది సంతానం. 9 మంది అమ్మాయిలు. అందరూ చదువుకు దూరంగా ఉన్నారు. పదోవాడినైన నాకు మాత్రం చిన్నప్పటి నుంచి చదువుకోవాలనే ఆసక్తి. ఏడో తరగతి వరకు విద్యాభ్యాసం కాటాపూర్‌లోనే సాగింది. అప్పుడు మా స్కూల్‌లో ఒక్కరే టీచర్. 8, 9 మా ఊరికి 120 కిలోమీటర్ల దూరంలోని హన్మకొండ ప్రభుత్వ పాఠశాలలో, పదో తరగతి ఏటూర్‌నాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశా.

ఇంగ్లిష్‌పై మక్కువ పెరిగిన వేళ..

గోవిందరావుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీలో చేరాక ఇంగ్లిష్ భాష అవసరం, ప్రాధాన్యం ఏమిటో తెలిసొచ్చింది. అప్పటినుంచే ఇంగ్లిష్‌పట్ల ఆసక్తి పెంచుకున్నా. డిగ్రీ (బీఏ) వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చేరా. ఇంగ్లిష్‌ను ఓ పట్టు పట్టాలనుకున్నా. నిత్యం ఇంగ్లిష్ పత్రికలు చదువుతూ అధ్యాపకులతో మాట్లాడుతూ సందేహాలు నివృత్తి చేసుకునేవాడిని. తరగతులు సాయంత్రం సమయంలో ఉండేవి. అప్పటివరకు ట్యూషన్లు చెప్పి.. తర్వాత కళాశాలకు వెళ్లేవాడిని. ట్యూషన్ల డబ్బు కళాశాల ఫీజులు, ఖర్చుల కోసం ఉపయోగపడేది. డిగ్రీ తర్వాత కూడా టీచింగ్ వృత్తిలో కొనసాగా.

హెచ్1తో అమెరికా పయనం..

నాకు ఇష్టమైన ఇంగ్లిష్ పాఠాలను బోధిస్తూ కూడబెట్టుకున్న కొద్దిపాటి డబ్బుతో హైదరాబాద్ వచ్చా. అప్పడప్పుడే సాఫ్ట్‌వేర్ ట్రెండ్ ఊపందుకుంటోంది. హైదరాబాద్‌లో కంప్యూటర్ డిప్లొమా కోర్సు పూర్తి చేసి.. చిన్న ఐటీ ఉద్యోగంలో చేరా. మరోవైపు అమెరికా వెళ్లే ప్రయత్నాలు ప్రారంభించా. అవి ఫలించి ఎట్టకేలకు హెచ్1 వీసా లభించింది. అప్పటికి నా వయసు 27 ఏళ్లే. దేశం కాని దేశం. తెలిసినవారు లేరు. భుజం తట్టేవారు లేరు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలనే పట్టుదల, పేదరికాన్ని జయించాలనే కసి మాత్రం ఉండేది. పట్టుదలగా ముందుకుసాగా. ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ప్రయత్నం చేశా. అమెరికాలోని ఓ ఐటీ సంస్థలో అయిదేళ్లు పనిచేశా. ‘ఏదో ఒకటి సాధించాలి.. సొంతంగానే ఏమైనా చేయాలి..’ అనే తపన కుదురుగా ఉండనిచ్చేది కాదు. కూడబెట్టుకున్న కొంత డబ్బుతో వాషింగ్టన్ (డీసీ)లో ‘ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ గ్రూప్’ అనే ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీ స్థాపించా. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి కూడా సేవలందిస్తోంది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఓ వరం

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం.. పేద విద్యార్థులకు బంగారు అవకాశం. తల్లిదండ్రులకు చదువు గురించి సరైన అవగాహన లేక, ఆర్థిక వెసులుబాటు దొరకక పిల్లలను పనికి పంపిస్తుంటారు. అలాంటి పేద కుటుంబాల వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ చాలా మేలు చేస్తుంది. ఎంతోమంది దీని ద్వారా లబ్ధి పొందుతున్నారు. విద్యార్థులు ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో పాటు స్కిల్స్ పెంచుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది.

నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు..

నాకు చిన్ననాటి నుంచి సరైన మార్గదర్శకం లభించలేదు. ఈ స్థాయికి రావడానికి ఎంతో శ్రమించా. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు వేరు. సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటులోకి వస్తోంది. అవసరమైన సమాచారం చేతి వేళ్ల మీదే ఉంటోంది. మన దగ్గర ప్రతిభావంతమైన మానవ వనరులకు కొదవలేదు. కానీ వారికి గైడెన్స్ లభించడం లేదు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ‘జాబ్ స్కిల్స్’ లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని తరచూ వార్తల్లో చూస్తున్నాం!. వీరికి ఇంగ్లిష్‌తో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పితే మంచి అవకాశాలు సొంతమవుతాయి. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో ఆంగ్ల నైపుణ్యం పెంచేందుకు ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించే పనిలో ఉన్నా. దానిని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేయాలనుకుంటున్నా.

నాలెడ్జ్ ముఖ్యం



అమెరికా అందరిది. ప్రతిభ ఉన్నవారికి ఇక్కడ అవకాశాలు కోకొల్లలు. కష్టపడి పనిచేసేవారికి బంగారు భవిష్యత్తు ఉంటుంది. అమెరికా రావాలనుకునే విద్యార్థులు వీసా నిబంధనల మేరకు నడుచుకోవాలి. సరైన పత్రాలు ఉండేలా జాగ్రత్తపడాలి. వీసా ఇంటర్వ్యూను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి. నాలెడ్జ్ ఉండాలే కానీ.. చదివిన కాలేజీలు, మార్కుల పర్సంటేజీల గురించి పట్టించుకోరు. నా పేరు అమెరికాలో చదివే చాలామంది తెలుగు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సుపరిచితం. అమెరికా రావాలనుకునే విద్యార్థులకు, వచ్చినవారికి నా వంతుగా గైడెన్స్ ఇస్తుంటా. తెలుగు విద్యార్థులకు పార్ట్‌టైం ఉద్యోగాలు కూడా చూపిస్తుంటా. అమెరికా వద్దామనుకునేవారు సందేహాలుంటే rpuli@yahoo.com ద్వారా సంప్రదించవచ్చు.

సాక్షి బిజినెస్
శుక్రవారం 4-8-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
239 ▼	68 ▼
32,238	10,014

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండూ రాత్రి 11.30కి)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	6,344	▽	18
డోజోన్స్	22,019	△	3
ఎఫ్‌టీఎస్ఈ 100	7,475	△	63
డాక్స్	12,155	▽	27
షాంఘై	3,273	▽	12
నికాయ్	20,029	▽	51

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	62.86	64.53
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	82.82	85.66
€	యూరో	ఎస్‌బీఐ	74.17	76.79
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	56.56	58.56
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.66	51.46
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.05	47.62
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.40	18.26
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.76	18.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.69	10.86

బీఎండబ్ల్యూ '320డీ ఎడిషన్ స్పోర్ట్' @ 38.6 లక్షలు

న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ 'బీఎం డబ్ల్యూ' తన '3-సిరీస్' పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించింది. ఇది తాజాగా కొత్త 'బీఎండబ్ల్యూ 320డీ ఎడిషన్ స్పోర్ట్'ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దీని ధర రూ.38.6 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్‌ల) ఉంది. కంపెనీ ఈ కొత్త కారును చెన్నైలోని తన ప్లాంటులో అసెంబుల్ చేస్తోంది. ఇందులో 2.0 లీటర్ ట్విన్‌పవర్ టర్బో డీజిల్ ఇంజిన్‌ను అమర్చినట్లు కంపెనీ తెలిపింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కిలోమీటర్లని, ఇది 0-100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 7.2 సెకన్లలో అందుకుంటుందని పేర్కొంది. బీఎండబ్ల్యూ 320డీ ఎడిషన్ స్పోర్ట్‌లో ఆరు ఎయిర్ బ్యాగ్స్, బ్రేక్ అసిస్ట్‌తో కూడిన యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ (డీఎస్‌సీ), సైడ్ ఇంపాక్ట్ ప్రొటెక్షన్, క్రాష్ సెన్సార్, 8-స్పీడ్ స్టెప్‌ట్రోనిక్ స్పోర్ట్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని కంపెనీ వివరించింది.



డుకాటీ 'స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్' @ 9.32 లక్షలు

న్యూఢిల్లీ: ఇటలీకి చెందిన ప్రముఖ సూపర్ బైక్స్ తయారీ కంపెనీ 'డుకాటీ' తాజాగా 'స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్' మోడల్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దీని ప్రారంభ ధర రూ.9.32 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) ఉంది. యూరో-4 నిబంధనలకు అనువుగా రూపొందిన ఈ బైక్‌లో ట్విన్ సిలిండర్ 803 సీసీ ఇంజిన్, ప్రెజర్ సెన్సార్‌తో కూడిన బాష్ 9.1 ఎంపీ ఏబీఎస్ బ్రెంబో బ్రేకింగ్ సిస్టమ్, రేడియల్-టైప్ ఫ్రంట్ బ్రేక్ పంప్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని కంపెనీ తెలిపింది. దేశంలోని అన్ని డుకాటీ డీలర్‌షిప్స్ వద్ద ఈ సూపర్‌బైక్స్ వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.



ఐఓసీకి ఇన్వెంటరీ నష్టాలు

క్యూ1లో లాభం 45 శాతం క్షీణత ● రూ.4,548 కోట్లు



న్యూఢిల్లీ: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) జూన్ త్రైమాసికంలో లాభం 45 శాతం తగ్గింది. ఇన్వెంటరీ నష్టాలు రిఫైనరీ మార్జిన్లను మింగేయడంతో లాభం 4,548 కోట్లకు పరిమితమైంది. షేరువారీ ఆర్జన రూ.9.60గా ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో వచ్చిన లాభం రూ.8,269 కోట్లు కావడం గమనార్హం. ఆదాయం మాత్రం 1,07,671 కోట్ల నుంచి రూ.1,29,418 కోట్లకు పెరిగింది. లాభంలో ఈ వ్యత్యాసం ఇన్వెంటరీ నష్టాల వల్లనేనని ఐఓసీ చైర్మన్ సంజీవ్‌సింగ్ తెలిపారు. అంతర్జాతీయంగా చమురు ధరలు పతనం కావడంతో, దేశీయంగా చమురు నిల్వలపై రూ.4,042 కోట్లను నష్టపోవాల్సి వచ్చింది. క్రూడ్ ఆయిల్‌పై రూ.2,033 కోట్లు, ఉత్పత్తులపై రూ.2,009 కోట్ల నష్టాలు వచ్చాయి. చమురును కొనుగోలు చేసిన తర్వాత, దాన్ని శుద్ధి చేసి మార్కెటింగ్ చేసే సమయంలో ధర తగ్గితే ఏర్పడే నష్టాలను ఇన్వెంటరీ నష్టాలుగా పేర్కొంటారు. ఒకవేళ కొనుగోలు చేసిన తర్వాత విక్రయించే ధర అధికంగా ఉంటే ఇన్వెంటరీ లాభాలుగా చూపుతారు.

ఇక ఒక్కో బ్యారెల్ చమురు శుద్ధిపై 4.32 డాలర్లను మార్జిన్‌గా పొందింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో మార్జిన్ 9.98 డాలర్లు కావడం గమనార్హం. 20.736 మిలియన్ టన్నుల ఇంధనాన్ని జూన్ క్వార్టర్లో దేశీయ మార్కెట్లో విక్రయించినట్టు సంజీవ్‌సింగ్ తెలిపారు. విదేశీ మార్కెట్లలో 1.772 మిలియన్ టన్నుల విక్రయాలు జరిగినట్టు చెప్పారు. కిరోసిన్‌ను మార్కెట్ ధర కంటే తక్కువకు విక్రయించడం వల్ల ప్రభుత్వం నుంచి రూ.876 కోట్ల సబ్సిడీ భారం పడింది. కంపెనీ రుణభారం జూన్ క్వార్టర్లో రూ.54,820 కోట్ల నుంచి రూ.34,922 కోట్లకు తగ్గడం సానుకూలాంశం.

టాటా వెయిట్‌లాస్ చికిత్స!

గ్రూపులో టెక్నాలజీ కంపెనీలన్నీ టీసీఎస్ కిందకు

- ఇన్‌ఫ్రా కంపెనీలన్నీ మరో కంపెనీగా మార్పు
- గ్రూపు ఆధ్వర్యంలోని కంపెనీల సంఖ్య కుదింపు
- సరిపడని వాటిని విక్రయించడం
- చంద్రశేఖరుడి సారథ్యంలో మొదలైన కసరత్తు



ముంబై: ఉప్పు తయారీ నుంచి సాఫ్ట్‌వేర్ సేవల వరకు ఎన్నో రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాటా గ్రూపులో మేధోమథనం మొదలైంది. 100కు పైగా కంపెనీలు, ఒకే రంగంలో కూడా ఒకటికి మించి కంపెనీలు ఉండడంపై గ్రూప్ పునరాలోచనలో పడింది. ఇలా అయితే పర్యవేక్షణ సరిగా ఉండడం లేదన్న అభిప్రాయం యాజమాన్యంలో మొదలైంది. దీనికి పరిష్కారంగా కంపెనీల సంఖ్యను క్రమబద్ధీకరించే పనిలో పడింది. ముందుగా టెక్నాలజీ కంపెనీలను టీసీఎస్ గొడుకు కిందకు తీసుకురావాలనుకుంటోంది. ఈ దిశగా గ్రూపు పునర్వ్యవస్థీకరణపై కార్యాచరణ మొదలైనట్టు స్వయంగా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ ఇటీవల వెల్లడించారు.

టీసీఎస్ కిందకు పలు కంపెనీలు

టాటా గ్రూపు పునర్వ్యవస్థీకరణ టెక్నాలజీ కంపెనీలతో మొదలు కానుంది. టెక్నాలజీకి సంబంధించి టాటా గ్రూపు ఆధ్వర్యంలో నడుస్తున్న కంపెనీలన్నింటినీ టీసీఎస్ కిందకు తీసుకురావాలనేది ప్రణాళిక. ఒకవేళ టీసీఎస్‌లో ఇమడలేని చిన్న కంపెనీలేవైనా ఉంటే వాటిని విక్రయించే ఆలోచనతో ఉంది. కంపెనీలు ఎక్కువ కావడంతో పర్యవేక్షణ లోపించి పనితీరు మెరుగ్గా ఉండడం లేదన్నది గ్రూపు భావన. అందుకే ఈ దిశగా ఆలోచనలు చేస్తోందన్నది ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాల సమాచారం. అయితే, టీసీఎస్‌లో ఏ కంపెనీలను విలీనం చేయాలన్న దానిపై ఇంకా తుది నిర్ణయం మాత్రం జరగలేదని ఆ వర్గాలు తెలిపాయి. టాటా గ్రూపునకు టీసీఎస్ అక్షయపాత్ర లాంటిది. గ్రూపునకు సమకూరే మొత్తం లాభాల్లో మూడింట రెండు వంతులు ఒక్క టీసీఎస్ నుంచే వస్తున్నాయి. టెక్నాలజీకి సంబంధించి టాటా ఎలెక్సీ అనే మరో కంపెనీ స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయి ఉంది. ఇది టెక్నాలజీ ఉత్పత్తుల ఇంజనీరింగ్ సంస్థ. ఇంకా ఈ రంగానికి సంబంధించి కంప్యూటర్ ఆధారిత లర్నింగ్ ఉత్పత్తులను విక్రయించే టాటా ఇంటరాక్టివ్ సిస్టమ్స్‌తోపాటు టాటా బిజినెస్ సపోర్ట్ సర్వీసెస్ పేరుతో ఇంకో కంపెనీ కూడా గ్రూపు ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

ఆ తర్వాత ఇన్‌ఫ్రా

ఇన్‌ఫ్రా రంగంలోని కంపెనీలను కూడా ఒక్కటిగా చేయాలని టాటా గ్రూపు యోచన. ఏసీలు, ఎయిర్‌కూలర్లను విక్రయించే వోల్టాస్ ఇంజనీరింగ్, నీటిశుద్ధి ప్రాజెక్టుల నిర్మాణంలోనూ సేవలందిస్తోంది. అలాగే, టాటా రియల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కూడా ఉంది. ఇది బ్రిడ్జిలు, ఎయిర్ పోర్టుల రంగంలో ఉంది. ఇక టాటా ప్రాజెక్ట్స్ రోడ్లు, రైల్వేలు, విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ విభాగాల్లో సేవలు అందిస్తోంది.

గ్రూపునకు కొత్త కళ

103 బిలియన్ డాలర్ల టాటా గ్రూపు చైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్ ఈ ఏడాది ఆరంభంలో బాధ్యతలు చేపట్టారు. టీసీఎస్‌ను టాటా గ్రూపునకు కల్పవృక్షంగా మార్చిన వారిలో ఈయన కూడా ఒకరు. అంతకుముందు టాటా- మిస్త్రీల వివాదంతో గ్రూపు సతమతమయింది. దీనివల్ల టాటా గ్రూపు ప్రతిష్ట కూడా కొంచెం ప్రమాదంలో పడింది. దీంతో టీసీఎస్‌కు బాస్‌గా ఉన్న చంద్రశేఖరన్‌ను చైర్మన్ పదవికి తగిన వ్యక్తిగా యాజమాన్యం ఎంచుకుంది. చేపట్టిన బాధ్యతల్లో తనదైన ముద్రవేసే తత్వం చంద్రది. ఈ తరహా వ్యక్తి కావడంతో టాటా గ్రూపు పునర్వ్యవస్థీకరణ అవసరమని భావించారు. రాబడుల నిష్పత్తిని పెంచడం, దేశీయ వినియోగంపై దృష్టి సారించడం, టాటా బ్రాండ్లను బలోపేతం చేయడం, కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని రంగాల్లోనూ దూసుకుపోవడం ద్వారా గ్రూపు విలువను పెంచడంపై దృష్టి నిలిపారు. గ్రూపు కంపెనీల్లో కొన్ని ఒక దానిలో ఒకటి వాటాలు కలిగి ఉండగా (క్రాస్ హోల్డింగ్), ఆ వాటాలను ప్రమోటర్లు కొనుగోలు చేయాలనేది ఓ ప్రణాళిక. తాజాగా కంపెనీల క్రమబద్ధీకరణపైనా కసరత్తు మొదలైంది. చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అయితే, ''వేగంగా పరిగెత్తాలంటే లావుగా ఉంటే కుదరదు. సన్నబడాల్సిందే'' అని చంద్రశేఖరన్ తాజాగా పేర్కొనడం గమనార్హం. నష్టాలతో ఉన్న కంపెనీలతో గ్రూపు విలువను పెంచలేమని కూడా ఆయన ఇటీవల ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ సందర్భంగా స్పష్టం చేశారు.

రక్షణ, ఎలక్ట్రానిక్ రంగాలకు హబ్‌గా హైదరాబాద్

- పెట్టుబడులకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలం
- కల్యాణి రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టం ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సాక్షి, రంగారెడ్డి జిల్లా: రక్షణ, ఎలక్ట్రానిక్ రంగాలక్కూడా హైదరాబాద్‌ను హబ్‌గా మారుస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు చెప్పారు. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఇక్కడి వాతావరణం చాలా అనుకూలం, సురక్షితమన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని రావిర్యాల పరిధిలో ఉన్న హార్డ్‌వేర్ పార్క్‌లో గురువారం కల్యాణి రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్‌ను (క్రాస్) మంత్రి కేటీఆర్ జ్యోతి వెలిగించి ఆరంభించారు. ఇజ్రాయిల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ సంయుక్తంగా క్రాస్‌ను ఏర్పాటు చేశాయి. ఇది దేశంలో తొలిసారిగా ప్రైవేటు రంగంలో మిస్సైల్స్ తయారు చేసే యూనిట్ కావడం విశేషం. రూ.60 కోట్ల పెట్టుబడితో మొదలు పెట్టిన ఈ యూనిట్‌లో యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్స్‌ని తయారు చేస్తారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో నగరం ఇప్పటికే దృఢంగా ఉందని, స్వాతంత్ర్యం తరవాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం నుంచే ఇక్కడ డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్‌లు, పరిశోధన కేంద్రాల స్థాపన మొదలుపెట్టిందని గుర్తుచేశారు. బీడీఎల్, డీఆర్‌డీఎల్, డీఆర్‌డీఓ, ఆర్‌సీఐ తదితర పరిశోధన కేంద్రాల గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం హైదరాబాద్ వేదికగా ఉన్న రక్షణ రంగంలో 30 వేలకుపైగా పరిశోధకులు, శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారని చెప్పారు. వైమానిక రంగంలోనూ పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే మూడు కంపెనీలు విడిభాగాల తయారీ కార్యకలాపాలను సాగిస్తున్నాయని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వినియోగించే హెలికాప్టర్ బాడీ హైదరాబాద్‌లోనే తయారైందని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పటికే ఇజ్రాయిల్ దేశం వ్యవసాయం, ఎలక్ట్రానిక్, నీటి వినియోగం తదితర అంశాల్లో స్ఫూర్తిగా నిలిచిందని, ఆ దేశం నుంచి తాము ఎన్నో నేర్చుకున్నామని తెలిపారు. దేశంలో టీఎస్ ఐపాస్ ఆదర్శంగా నిలిచిందని చెప్పిన ఆయన.. పాలసీ గురించి వివరించారు. ఇజ్రాయిల్ రాయభారి హెచ్‌ఈ డేనియల్ కార్మెన్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా విజన్‌లో తమ దేశం కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. కల్యాణి గ్రూప్ చైర్మన్ బాబా ఎన్.కల్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పది నెలల కాలంలోనే క్రాస్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సంస్థ ద్వారా 300 మందికి ప్రత్యక్షంగా, వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. 90 శాతానికి పైగా స్థానికులకే ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు.



'క్రాస్' మిస్సైల్స్ తయారీ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు, కల్యాణి గ్రూప్ చైర్మన్ బాబా కల్యాణి(కుడి వ్యక్తి) తదితరులు.

త్వరలో సముచిత స్థాయికి వడ్డీ రేట్లు

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ: వడ్డీ రేట్లు నెమ్మదిగా సముచిత స్థాయికి చేరగలవని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. రుణాలపై ఏకంగా 14-15 శాతం వడ్డీ రేట్లు ఉంటే .. ప్రపంచ మార్కెట్‌లో భారత్ పోటీపడలేదని, పరిశ్రమ ఇంత భారీ వడ్డీ రేట్లతో పెట్టుబడులు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ కీలక పాలసీ రేట్లను పావు శాతం మేర తగ్గించి ఆరు శాతానికి చేర్చిన నేపథ్యంలో జైట్లీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బ్యాంకింగ్ నియంత్రణ (సవరణ) బిల్లు 2017పై లోక్‌సభలో చర్చ సందర్భంగా జైట్లీ ఈ విషయాలు తెలిపారు. స్థిర వడ్డీ రేటు ఆఫర్ చేస్తూ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్‌ఐసీ ప్రత్యేక పింఛను పథకం అందుబాటులోకి తెచ్చిందని ఆయన చెప్పారు. పింఛను ఫండ్‌లు సురక్షితమైన పెట్టుబడి సాధనాలని తెలిపారు. బ్యాంకుల కన్నా కేవలం 1-1.5% వడ్డీ అదనంగా ఇచ్చే చిట్ ఫండ్ సంస్థల మోసాల్లో చిక్కుకోకుండా.. ఇన్వెస్టర్లకు స్థిరమైన వడ్డీ రేటు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జైట్లీ తెలిపారు. ఇక ఎస్‌బీఐ రూ. కోటి కన్నా తక్కువ బ్యాలెన్స్ ఉండే పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును తగ్గించడాన్ని ఆయన సమర్థించారు.

బ్యాంకు చర్యలకు ఆ చట్టమే అడ్డంకి: మొండి బాకీల పరిష్కారంపై బ్యాంకుల అధికారులు నిజాయితీగా నిర్ణయాలు తీసుకోవడానికి.. అవినీతి నిరోధక చట్టంలోని నిబంధనలే ప్రతిబంధకాలుగా ఉంటున్నాయని జైట్లీ తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల అధికారులు నిజాయితీగా సమస్యను పరిష్కరించాలనుకుంటున్నా.. తమ నిర్ణయాలపై తర్వాత రోజుల్లో విచారణ సంస్థల నుంచి ఎలాంటి ప్రశ్నలొస్తాయోనన్న ఆందోళన వారిని వెనక్కి లాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పేరుకుపోతున్న మొండిబాకీల సమస్య పరిష్కారానికి రాజకీయపార్టీలన్నీ ఏకం కావాలని జైట్లీ సూచించారు. ఉద్దేశపూర్వక ఎగవేతదారుల విషయంలో బ్యాంకులు కచ్చితంగా, కఠినంగా వ్యవహరిస్తాయని, మరిన్ని డిఫాల్టర్ల కేసులను దివాలా కోర్టుకు పంపాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

కాగ్నిజెంట్‌కు కలిసొచ్చిన జూన్ క్వార్టర్

470 మిలియన్ డాలర్ల లాభం... 86 శాతం వృద్ధి



న్యూఢిల్లీ: ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ జూన్ క్వార్టర్లో మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. లాభం ఏకంగా 86 శాతం పెరిగి 470 మిలియన్ డాలర్లకు చేరింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.252 మిలియన్ డాలర్లుగా ఉంది. ఆదాయం 9 శాతం వృద్ధితో 3.67 బిలియన్ డాలర్లుగా నమోదైంది. పూర్తి ఏడాదికి ఆదాయ వృద్ధి 8-10 శాతంగా ఉంటుందని లోగడ అంచనా వేయగా, తాజాగా 9-10 శాతానికి సవరించింది. ప్రస్తుత క్వార్టర్‌లో ఆదాయాలు 3.73-3.78 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని తెలిపింది. డిజిటైజేషన్ ద్వారా క్లయింట్లకు విలువను సమకూర్చడం వల్లే చక్కని ఫలితాలను నమోదు చేయగలిగినట్టు కంపెనీ సీఈవో ఫ్రాన్సిస్కో డిసౌజ తెలిపారు. ప్రధాన వ్యాపారంపై తమ పెట్టుబడులు కొనసాగుతాయన్నారు.

4,400 మంది అవుట్: ఐటీ రంగంలో ఉద్యోగులపై వేటు ఆందోళనలకు నిదర్శనంగా జూన్ త్రైమాసికంలో కాగ్నిజంట్ 4,400 మంది ఉద్యోగులను తగ్గించుకుంది. పనితీరు బాగాలేని వారు, స్వచ్ఛందంగా విరమించుకున్నవారు వీరిలో ఉన్నట్టు కంపెనీ తెలిపింది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,56,800కు చేరింది. అట్రిషన్ రేటు 23.6 శాతంగా ఉంది.

12 రెట్లు పెరిగిన బీఎస్ఈ లాభం

జూన్ త్రైమాసికంలో రూ.523 కోట్లు



న్యూఢిల్లీ: దేశంలోని రెండు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఒకటైన బీఎస్ఈ లాభం జూన్ క్వార్టర్లో 12 రెట్లు పెరిగింది. రూ.523 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.43.70 కోట్లు. సీడీఎస్ఎల్‌లో వాటాల విక్రయంతో వచ్చిన రూ.461.75 కోట్లు లాభంలో కలిసింది. అందుకే అన్ని రెట్లు పెరిగినట్టు కనిపిస్తోంది. సీడీఎస్ఎల్ వాటాల విక్రయం ద్వారా వచ్చిన రూ.461 కోట్లను మినహాయించి చూస్తే లాభం రూ.62 కోట్లుగా ఉన్నట్టు తెలుస్తోంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.43.70 కోట్లు. ఈ లెక్కన వాస్తవ వృద్ధి 42 శాతంగా కనిపిస్తోంది. మొత్తం ఆదాయం 11 శాతం పెరిగి రూ.142.73 కోట్ల నుంచి రూ.158.38 కోట్లకు చేరింది. ఇటీవల ప్రారంభించిన ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజీ ఆన్వెస్టర్లను ఆకర్షిస్తోందని బీఎస్ఈ ఎండీ ఆశిష్‌కుమార్ అన్నారు. కగా, ఈక్విటీ నగదు విభాగంలో రోజువారీ టర్నోవర్ గతేడాది జూన్ క్వార్టర్‌తో పోలిస్తే 51 శాతం పెరిగి రూ.4,133 కోట్లకు చేరినట్టు బీఎస్ఈ తెలిపింది.

భారతీయులకు బంగారం.. మరీ స్పెషల్!!

- ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గినా మన దగ్గర పెరుగుదల
- ఏప్రిల్ - జూన్ నెలల్లో డిమాండ్‌పై ప్రపంచ పసిడి మండలి నివేదిక
- గ్లోబల్ డిమాండ్ 10 శాతం డౌన్
- దేశంలో 37 శాతం పెరుగుదల



న్యూఢిల్లీ: బంగారంపై భారతీయులకున్న మోజు మరోసారి లెక్కలతో సహా బయటపడింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సంవత్సరం రెండవ త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) పుత్తడికి డిమాండ్ పడిపోతే... ఇక్కడ మాత్రం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఈ కాలంలో డిమాండ్ 10 శాతం పడిపోయి 1,055.6 టన్నుల నుంచి 953 టన్నులకు చేరింది. ఇదే కాలంలో దేశంలో డిమాండ్ భారీగా 37 శాతం పెరిగి 122.1 టన్నుల నుంచి 167.4 టన్నులకు ఎగిసింది. ప్రపంచ పసిడి మండలి (డబ్ల్యూజీసీ) తాజాగా 'గోల్డ్ ట్రెండ్స్'పై తన నివేదికను విడుదల చేసింది. ముఖ్యాంశాలను చూస్తే..

దేశంలో పరిస్థితి ఇదీ...

➤ భారత్‌లో పసిడి డిమాండ్ పెరగడానికి గ్రామీణ ఆర్థిక సెంటిమెంట్ పెరగడం ఒక కారణం.

➤ విలువ రూపంలో చూస్తే డిమాండ్ 32 శాతం ఎగిసి రూ. 33,090 కోట్ల నుంచి రూ. 43,600 కోట్లకు ఎగిసింది.

➤ రెండవ త్రైమాసికంలో పెరిగినా, ఐదేళ్ల సగటు కన్నా తక్కువ కావడం గమనార్హం.

➤ ఇక ఆభరణాలకు డిమాండ్ 41 శాతం పెరుగుదలతో 89.8 టన్నుల నుంచి రూ. 126.7 టన్నులకు చేరింది. విలువ రూపంలో ఆభరణాలకు డిమాండ్ 36 శాతం పెరిగి రూ.24,350 కోట్ల నుంచి రూ.33,000 కోట్లకు ఎగిసింది.

➤ ఇక పెట్టుబడులకు సంబంధించి డిమాండ్ 26 శాతం పెరిగి 32.3 టన్నుల నుంచి రూ.40.7 టన్నులకు చేరింది. విలువ రూపంలో 21 శాతం పెరుగుదలతో రూ. 8,740 కోట్ల నుంచి రూ.10,610 కోట్లకు ఎగిసింది.

➤ ఇక గోల్డ్ రీసైకిల్ భారత్‌లో 23.8 టన్నుల నుంచి 29.6 టన్నులకు ఎగిసింది.

➤ ప్రస్తుత సంవత్సరం మొత్తంగా డిమాండ్ 650 టన్నుల నుంచి 750 టన్నుల మధ్య నమోదవుతుందని వరల్డ్ కౌన్సిల్ భావిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా ఈటీఎఫ్‌ల బలహీనత

ప్రపంచవ్యాప్తంగా రెండవ త్రైమాసికంలో డిమాండ్ పడిపోవడానికి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి నిధుల మందగమనం ప్రధాన కారణం. ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్ 34 శాతం పడిపోయి 450 టన్నుల నుంచి 297 టన్నులకు పడిపోయింది. ఆభరణాలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ మాత్రం 447 టన్నుల నుంచి 481 టన్నులకు చేరింది. సెంట్రల్ బ్యాంకుల డిమాండ్ 20 శాతం పెరిగి 78 టన్నుల నుంచి 94 టన్నులకు చేరింది.

ఫాస్టెస్ట్ 4జీ.. జియో



న్యూఢిల్లీ: రిలయన్స్ జియో మళ్లీ అగ్రస్థానాన్ని కొట్టేసింది. జూన్ నెలలో ఫాస్టెస్ట్ 4జీ సర్వీస్ ప్రొవైడర్‌గా టాప్‌లో నిలిచింది. జియో డౌన్‌లోడ్ స్పీడ్ సగటున 18.65 ఎంబీపీఎస్‌గా నమోదయ్యింది. టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ గణాంకాల ప్రకారం.. భారతీ ఎయిర్‌టెల్‌లో 4జీ డౌన్‌లోడ్ స్పీడ్ సగటున 8.91 ఎంబీపీఎస్. గత 7 నెలలుగా జియోనే టాప్‌లో ఉంటూ వస్తోంది. ఇక వొడాఫోన్‌లో డౌన్‌లోడ్ స్పీడ్ సగటున 11.07 ఎంబీపీఎస్, ఐడియాలో 9.46 ఎంబీపీఎస్ ఉంది. ఇక 3జీలో సగటున 5.16 ఎంబీపీఎస్ డౌన్‌లోడ్ స్పీడ్‌తో వొడాఫోన్ టాప్‌లో ఉంది. తర్వాతి స్థానంలో ఎయిర్‌టెల్ (3.56 ఎంబీపీఎస్), ఐడియా (2.94 ఎంబీపీఎస్), ఉన్నాయి.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- జియోజిత్ తాజా హాట్ స్టాక్స్ ఇవే...
- ఈ షేర్లు కోట్లు కరగదీశాయ్..!
- ఐషర్ మోటార్స్ షేర్ జోరు కొనసాగుతుందా?
- రికార్డు స్థాయికి రిలయన్స్ ఇండస్ట్రీస్
- క్యూ1 ఫలితాలతో లాభాల 'బాటా'

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..
WWW.SAKSHIBUSINESS.COM




నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్,వ్యాపారస్తులు)	మిర్చి (వరంగల్, తేజ)	పసుపు (నిజామాబాద్, కొమ్ము)	ఉల్లి (కర్నూలు)	చక్కెర (చెన్నై)	బియ్యం (కరీంనగర్)	కందిపప్పు (చెన్నై)	సుబాబులు (కృష్ణా)	ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)
రూ.4,600 (కనిష్టం) రూ.4,950 (గరిష్టం)	రూ.2,000 (కనిష్టం) రూ.5,700 (గరిష్టం)	రూ.3,809 (కనిష్టం) రూ.8,484 (గరిష్టం)	రూ.260 (కనిష్టం) రూ.840 (గరిష్టం) (20న ముగింపు)	రూ.4,050	రూ.3,800 (హెచ్ఎంటీ)	రూ.6,000	రూ.4,400 (టన్నుకు) (ప్రభుత్వ మార్కెట్ మద్దతు ధర)	రూ.6,781











సేవల రంగం పేలవం: నికాయ్

జూలైలో అసలు వృద్ధిలేకపోగా క్షీణత

NIKKEI

న్యూఢిల్లీ: సేవల రంగం జూలై నెలలో పేలవ పనితనాన్ని ప్రదర్శించింది. ఈ నెలలో అసలు వృద్ధిలేకపోగా, క్షీణతను నమోదుచేసుకుందని నికాయ్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) పేర్కొంది. దీనిప్రకారం, 45.9గా జూలై సూచీ నమోదయ్యింది. ఇది నాలుగేళ్ల కనిష్టం. 2013 సెప్టెంబర్ తరువాత ఈ స్థాయిలో ఎప్పుడూ సూచీ పతనం కాలేదు. నెల క్రితం అంటే జూన్‌లో ఏకంగా ఎనిమిది నెలల గరిష్టస్థాయి 53.1 స్థాయి నుంచి మరుసటి నెలలోనే నాలుగేళ్ల కనిష్ట స్థాయి 45.9 స్థాయికి సూచీ పడిపోవడం గమనార్హం. వస్తు, సేవల పన్ను అమల్లోకిష్టత, అనిశ్చితి కొత్త బిజినెస్ ఆర్డర్లపై ప్రభావం చూపడమే తాజా భారీ 'సేవల' క్షీణతకు కారణమని నికాయ్ విశ్లేషణ తెలిపింది. నికాయ్ సూచీ 50 పాయింట్ల పైనుంటే వృద్ధి ధోరణిగా ఆ లోపు ఉంటే క్షీణతగా భావించడం జరుగుతుంది.

సేవలు.. తయారీ రెండు కలిపినా నిరాశే

ఇక సేవలు.. తయారీ రెండింటికీ సంబంధించి నికాయ్ ఇండియా కాంపోజిట్ పీఎంఐ అవుట్‌పుట్ ఇండెక్స్– కూడా జూలైలో భారీగా పడిపోయి 46.0 పాయింట్లుగా నమోదయ్యింది. మార్చి 2009 తరువాత ఈ స్థాయి ఇదే తొలిసారి. జూన్‌లో మాత్రం 52.7 పాయింట్లుగా నమోదయ్యింది. ప్రైవేటు రంగం ఉత్పత్తి పడిపోవడం తాజా ఫలితానికి ప్రధాన కారణమని నికాయ్ నివేదిక తెలిపింది.

బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు

సెన్సెక్స్ 239 పాయింట్లు, నిఫ్టీ 68 పాయింట్లు డౌన్

భవిష్యత్తులో రిజర్వుబ్యాంక్ పరపతి విధానం పట్ల సందేహాలు తలెత్తడంతో గురువారం వడ్డీ రేట్ల ఆధారిత బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. దాంతో స్టాక్ సూచీలు వరుసగా రెండోరోజు క్షీణించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 239 పాయింట్లు (0.74 శాతం) పతనమై 32,238 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్‌ఎస్ఈ నిఫ్టీ ఒకదశలో 10,000 పాయింట్ల స్థాయిని సైతం కోల్పోయింది. చివరకు 68 పాయింట్ల (0.67 శాతం) తగ్గుదలతో 10,014 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. స్టాక్ సూచీలు ఇంతగా తగ్గడం రెండు వారాల్లో ఇదే ప్రథమం. ఆర్‌బీఐ పాలసీ సమీక్షలో రెపో రేటును పావు శాతం తగ్గించినప్పటికీ, భవిష్యత్తులో రేట్ల కోత వివిధ ఆర్థిక గణాంకాల ఆధారంగా వుంటాయని సూచనాప్రాయంగా వెల్లడించడంతో ఇన్వెస్టర్లు అసహనానికి గురైనట్లు, దీనితో వడ్డీ రేట్ల ఆధారిత షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ నాయర్ తెలిపారు.



బ్యాంక్ నిఫ్టీ 1.5 శాతం డౌన్...

పలు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు జరగడంతో ప్రధాన సూచీలకంటే బ్యాంక్ నిఫ్టీ అధికంగా క్షీణించింది. 1.5 శాతం పైగా తగ్గిన బ్యాంక్ నిఫ్టీ 24,675 పాయింట్ల వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్ అన్నింటికంటే ఎక్కువగా 5.98 శాతం క్షీణించి రూ. 150లోపున క్లోజయ్యింది. కెనరా బ్యాంక్ 3.27 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 3 శాతం, ఎస్‌బీఐ 2.24 శాతం చొప్పున తగ్గాయి. ప్రైవేటు బ్యాంకింగ్ షేర్లు యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్‌లు 1.5–2.5 శాతం మధ్య తగ్గాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,950
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	27,705
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	11,07,707
ఎఫ్ఐఐ	24
డీఐఐ	-389

రిలయన్స్ ఇండస్ట్రీస్ రికార్డు...

బహుళ వ్యాపారాల దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) 2 శాతం ర్యాలీ జరిపి, రూ. 1,650 వద్ద ముగియడం ద్వారా సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2008 జనవరిలో బీఎస్ఈలో నమోదుచేసిన రూ.1,629 గరిష్టస్థాయిని కొద్దిరోజుల క్రితమే ఆర్ఐఎల్ అధిగమించినప్పటికీ, అప్పట్లో ఎన్ఎస్ఈలో నమోదైన రూ. 1,649 గరిష్టరికార్డును గురువారం దాటి ఇంట్రాడేలో ఆల్‌టైమ్ గరిష్టస్థాయి రూ. 1,665 వద్దకు పెరిగింది. తాజా మార్కెట్ విలువ రూ.5.37 లక్షల కోట్లకు చేరింది. పెరిగిన షేర్లలో భారతి ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, హీరో మోటోకార్ప్, ఏసీసీ, అంబూజా సిమెంట్‌లు వున్నాయి.

ఐఓసీ.. 'ఫ్యూచర్స్' సిగ్నల్స్!



ఈ రోజు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో (ఎఫ్అండ్ ఓ) ఏ షేర్లయితే బెటర్? ఆ 'ఫ్యూచర్ సిగ్నల్స్' 'సాక్షి' పాఠకులకు ప్రత్యేకం...


ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్..

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నికరలాభం 45 శాతం క్షీణించినట్లు ఫలితాలు వెల్లడైనా...ఈ షేరు నిఫ్టీ–50లో అన్నింటికంటే ఎక్కువగా 4.7 శాతం పెరిగి రూ. 387 వద్ద ముగిసింది. కిరోసిన్ సబ్సిడీకి ప్రభుత్వం ఇక స్వస్తిపలకనున్నట్లు వార్తలు వెలువడటంతో ఐఓసీతో పాటు ఇతర పెట్రో మార్కెటింగ్ షేర్లు బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌లు కూడా గురువారం పెరిగాయి. మరోవైపు ఐఓసీ రుణభారం గణనీయంగా తగ్గినట్లు వెల్లడికావడంతో ఈ షేరు మరింత అధికంగా భారీ ట్రేడింగ్ పరిమాణంతో పెరిగింది. ఈ సందర్భంగా ఐఓసీ ఫ్యూచర్ కాంట్రాక్టులో 3.31 లక్షల షేర్లు (1.5 శాతం) యాడ్ అయ్యాయి. దీంతో మొత్తం ఓపెన్ ఇంట్రస్ట్ (ఓఐ) 2.23 కోట్ల షేర్లకు పెరిగింది. అయితే స్పాట్ ధరతో పోలిస్తే క్రితంరోజు ఫ్యూచర్ రూ. 1.60 మేర ప్రీమియంతో ట్రేడ్‌కాగా, తాజాగా రూ. 0.40 డిస్కౌంట్‌తో ఫ్యూచర్ ముగిసింది. షేరు జోరుగా పెరిగినా, ఫ్యూచర్‌లో స్వల్పంగా ఓఐ యాడ్‌కావడం, ఫ్యూచర్ ధర డిస్కౌంట్‌లోకి మళ్లడం లాంగ్ అన్‌వైండింగ్‌ను సూచిస్తోంది. ఆప్షన్ విభాగంలో రూ. 390, రూ.400 స్ట్రయిక్స్ వద్ద భారీ కాల్ రైటింగ్ జరగడంతో 8,53 లక్షలు, 6.94 లక్షల షేర్ల చొప్పున యాడ్ అయ్యాయి. ఈ రెండు స్ట్రయిక్స్ వద్ద 10.50 లక్షల చొప్పున కాల్ బిల్డప్ వుంది. పుట్ ఆప్షన్లలో రూ. 370 స్ట్రయిక్ వద్ద అధికంగా 9.78 లక్షల షేర్ల బిల్డప్ వుండగా, రూ. 380 స్ట్రయిక్ వద్ద 3.85 లక్షల షేర్ల బిల్డప్ వుంది. సమీప భవిష్యత్తులో ఈ షేరును రూ. 390–400 శ్రేణి నిరోధించవచ్చని, క్షీణత సంభవిస్తే రూ. 370 స్థాయి మద్దతునివ్వవచ్చని ఈ ఆప్షన్ డేటా వెల్లడిస్తున్నది.

→ **భారతీ ఎయిర్‌టెల్ ఎఫ్ అండ్ ఓ డేటా ఏం చెబుతోంది?**
ఈ వివరాలు W . లో W C

ఇన్ఫీలో సీనియర్ల వలసలు తక్కువే

సీఈవో విశాల్ సిక్కా



న్యూఢిల్లీ: మిగతా కంపెనీలతో పోలిస్తే తమ కంపెనీలో సీనియర్ స్థాయి ఉద్యోగుల వలసలు (అట్రిషన్) చాలా తక్కువేనని ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా చెప్పారు. సీనియర్లు పెద్ద ఎత్తున కంపెనీని వీడిపోతున్నారన్న వార్తలను కొట్టిపారేశారు. గ్లోబల్ హెడ్ అనిర్బన్ డే, ఇన్ఫోసిస్ ఇన్నోవేషన్ ఫండ్ ఎండీ యూసుఫ్ బషీర్, ఈవీపీ రితికా సూరి తదితర సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఇటీవలి కాలంలో నిష్క్రమించిన నేపథ్యంలో సిక్కా వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీనియర్ల నిష్క్రమణపై స్పందిస్తూ.. ఇదేమీ ఆందోళన కలిగించే అంశం కాదని సిక్కా చెప్పారు.

ఇన్ఫోసిస్ చేతికి బ్రిలియంట్ బేసిక్స్

కాగా ఇన్ఫోసిస్ తాజాగా బ్రిలియంట్ బేసిక్స్ సంస్థను కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించింది. అయితే, ఇందుకోసం ఎంత మొత్తం వెచ్చిస్తున్నామన్నది చెప్పలేదు. లండన్‌కు చెందిన బ్రిలియంట్ బేసిక్స్... ప్రొడక్ట్ డిజైన్ తదితర సేవలు అందిస్తోంది.

మోటరోలా 'మోటోహబ్' స్టోర్స్

ఢిల్లీ, ముంబైలో ప్రారంభం



హైదరాబాద్: చైనాకు చెందిన మోటరోలా కంపెనీ రిటైల్ కార్యకలాపాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా మోటోహబ్ పేరుతో ప్రత్యేక దుకాణాలకు తెరతీసింది. మోటరోలాకు చెందిన అన్ని ఉత్పత్తులు... ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో మోటో బ్రాండ్ కింద విక్రయమవుతున్న అన్ని మోడళ్లు ఈ దుకాణాల్లో అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది. ముందుగా ఢిల్లీ, ముంబై నగరాల్లో ఆరు దుకాణాలను ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 50 దుకాణాలను ప్రారంభించనున్నట్టు తెలిపింది. స్మార్ట్‌ఫోన్లను ప్రత్యక్షంగా పరిశీలించి తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది.

ఇన్ఫీబీమ్‌లో వాటా విక్రయించిన ఎల్‌టీఎస్

న్యూఢిల్లీ: విదేశీ ఇన్వెస్టర్ 'ఎల్‌టీఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్' తాజాగా ఈ–కామర్స్ సంస్థ 'ఇన్ఫీబీమ్ ఇన్‌కార్పొరేషన్'లో 3.63 లక్షల షేర్లను (0.66 శాతం వాటా) విక్రయించింది. ఓపెన్ మార్కెట్‌లో జరిగిన ఈ వాటా విక్రయం విలువ రూ.51 కోట్లుగా ఉంది. ఎన్‌ఎస్ఈలోని సమాచారం ప్రకారం చూస్తే షేర్ల సగటు ధర రూ.1,412.93 వద్ద ఈ బల్క్ డీల్ జరిగింది. కాగా ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన తొలి ఈ–కామర్స్ సంస్థ ఇన్ఫీబీమ్. ఈ డీల్ నేపథ్యంలో ఇన్ఫీబీమ్ షేరు ధర ఎన్‌ఎస్ఈలో క్రితం ముగింపుతో పోలిస్తే 1.48 శాతం పెరుగుదలతో రూ.1,401.95 వద్ద ముగిసింది.

హింద్ కాపర్‌లో 6.83% వాటా విక్రయం

ప్రభుత్వ ఖజానాకు రూ. 400 కోట్లు



న్యూఢిల్లీ: హిందుస్తాన్ కాపర్ (హెచ్‌సీఎల్)లో కేంద్ర ప్రభుత్వం 6.83 శాతం వాటాను విక్రయించింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ. 400 కోట్లు సమకూరాయి. హెచ్‌సీఎల్‌లో 4 శాతం ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో విక్రయానికి జారీ అయిన రెండు రోజుల ఆఫర్ గురువారంతో ముగిసింది. మరో 4 శాతం అదనపు సబ్‌స్క్రిప్షన్‌ను అట్టిపెట్టుకునే ఆప్షన్‌తో ఈ ఆఫర్‌ను ప్రభుత్వం జారీచేసింది. ఆఫర్‌చేసిన 4 శాతానికిగాను (2.96 కోట్ల షేర్లు) సంస్థాగత ఇన్వెస్టర్లు 5.05 కోట్ల షేర్లకు (1.71 శాతం) బిడ్ చేశారు. దాంతో అదనపు 4 శాతాన్ని అట్టిపెట్టుకునే ఆప్షన్లో భాగంగా ప్రభుత్వం మొత్తం 6.83 శాతం వాటా విక్రయాన్ని ఖరారుచేసింది. ఈ వాటాలో భాగంగా రిటైల్ ఇన్వెస్టర్లకు 1.26 కోట్ల షేర్లను ఆఫర్‌చేయగా, పూర్తిగా సబ్‌స్క్రయిబ్ అయినట్లు ఆర్థిక శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. తొలిరోజు బిడ్డింగ్ సంస్థాగత ఇన్వెస్టర్లకు, రెండో రోజు రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించారు. షేరుకు రూ. 64.75 ఆఫర్ ధరగా నిర్ణయించగా, రిటైల్ ఇన్వెస్టర్లకు 5 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. బీఎస్ఈలో ఈ షేరు ధర గురువారం 4 శాతం క్షీణించి రూ. 62.45 వద్ద ముగిసింది.

2017-18 క్యూ1 ఆర్థిక ఫలితాలు

కంపెనీ	నికర లాభం (కోట్లలో) 2017-18	2016-17	వృద్ధి(%)	మొత్తం ఆదాయం (కోట్లలో) 2017-18	2016-17	వృద్ధి(%)
వీఐపీ ఇండస్ట్రీస్	41	31.43	30	407	374	9
తేజాస్ నెట్‌వర్క్స్	20	-2	--	224	150	49
కమ్మిన్స్ ఇండియా	222	181	23	1,388	1,317	5
టైటాన్	238	121	97	4,050	2,841	43
జ్యోతి ల్యాబ్స్	24	45	-46	385	452	-15
బజాజ్ ఎలక్ట్రికల్స్	20.5	22.87	-10	1,029	959	7

నేటి బోర్డు మీటింగ్స్

- ఆంధ్రా బ్యాంక్ ➤ అపోలో టైర్స్
- బెర్జర్ పెయింట్స్ ➤ డాబర్ ఇండియా
- చెన్నై పెట్రోలియం కార్ప్ ➤ అర్వింద్
- దీప్ ఇండస్ట్రీస్ ➤ ఈఐడీ ప్యారీ
- జీఎన్ఎఫ్‌సీ ➤ జీఎస్ఎఫ్‌సీ
- హెచ్‌పీసీఎల్ ➤ ఇండియన్ హోటల్స్
- ఎంఅండ్ఎం ➤ మోన్‌శాంటో ఇండియా
- టీటీకే హెల్త్‌కేర్ ➤ వెల్‌స్పన్ కార్ప్
- అబాన్ ఆఫ్‌షోర్ ➤ మంగళం డ్రగ్స్

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	28,550	▼	30
బంగారం (99.5, 10గ్రా)	28,400	▼	30
వెండి (కిలో)	37,525	▼	385
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	--		
బంగారం (22 క్యారెట్లు)	27,110	▼	160
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,010	▼	240
బంగారం (22 క్యారెట్లు)	27,130	▼	220
వెండి(కిలో)	37,965	▼	490
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,400	▼	150
బంగారం (22 క్యారెట్లు)	27,320	▼	90
వెండి(కిలో)	38,900	▼	500
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	29,020		
బంగారం (22 క్యారెట్లు)	27,120		
వెండి(కిలో)	39,900		
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	29,450	▼	50
బంగారం (22 క్యారెట్లు)	27,500		0
వెండి(కిలో)	39,000	▼	200
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	29,430	▼	40
బంగారం (22 క్యారెట్లు)	27,220	▼	40
వెండి(కిలో)	38,900	▼	300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	49.20 (రాత్రి 11.30కు)	$49.59 (బుధవారం ముగింపు)
బ్రెంట్	52.17 (రాత్రి 11.30కు)	$52.36 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 4-8-2017

విశాఖ	318-00
చిత్తూరు	365-00
వరంగల్	312-00
ముంబై	360-00
చెన్నై	372-00
విజయవాడ	308-00
గోదావరి	308-00
నమక్కల్	360-00
3-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	310-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.70
బెంగళూరు	360-00
ఢిల్లీ	297-00
కోల్‌కతా	338-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1810.6	1772.1
ADANI PORT	407.35	411.25
AMBUJA CEME	272.1	266.6
ASIAN PAINT	1146.1	1144.5
AXIS BANK L	506	516.9
BAJAJ AUTO	2834.25	2802.9
BANK OF BAR	158.2	163.4
BHARTI AIRT	424.2	415.85
BOSCH LIMIT	24849.55	25029.75
BHARAT PETR	490	486.3
CIPLA LTD	557.15	568.55
COAL INDIA	241.75	250.85
EICHER MOTO	30726.05	31153.8
GAIL (INDIA	370.55	369.9
HCL TECHNOL	875.75	882
HDFC LTD	1736.75	1766.4
HDFC BANK L	1779.95	1791.65
HERO MOTOCO	3838.35	3802.6
HINDALCO I	220.95	228.2
HIND.Unilever	1169.9	1168.75
INDIABULLS	1199.75	1195.75
ICICI BANK	295.7	301.85
INDUSIND BA	1645.2	1658.75
BHARTI INFR	403.95	397.85
INFOSYS LIM	984	993.35
INDIAN OIL	387.05	370.1
ITC LTD	281.4	285.45
KOTAK MAHIN	996.4	1010.9
LARSEN & TO	1174.75	1176.8
LUPIN LIMIT	993.4	1034.95
MAHINDRA &	1416.5	1414.6
MARUTI SUZU	7737.4	7795.5
NTPC LTD	172.55	171.85
OIL AND NAT	165.7	165.4
POWER GRID	222.95	221.8
RELIANCE IN	1650.1	1629.2
STATE BANK	300.55	307.7
SUN PHARMAC	515.85	523.55
TATA MOTORS	431.45	440.35
TATA MOTORS	253.6	260.45
TATA POWER	82.65	82.6
TATA STEEL	559.3	569.25
TATA CONSUL	2489.45	2473.8
TECH MAHIND	407.15	402.05
ULTRATECH C	4084.4	4087.45
VEDANTA LIM	279.95	280.95
WIPRO LTD	289.1	293.8
YES BANK LI	1785.45	1829
ZEE ENTERTA	539.95	540.3

నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ

ABB INDIA L	1409.85	1414.65
ASHOK LEYLA	108.9	109.35
BAJAJ FINSE	5115.05	5002.35
BAJAJ FINAN	1701.75	1707.2
BHARAT ELEC	180.6	182.05
BHEL	138.65	141.2
BRITANNIA I	3873.95	3864.1
CADILA HEAL	546.25	540.8
COLGATE PAL	1083.3	1039.25
CONTAINER C	1179.75	1172.5
CUMMINS IND	949.3	992.75
DABUR INDIA	305.1	300.7
DLF LIMITED	190.25	193.1
EMAMI LIMIT	1140.9	1105.05
GLAXOSMITHK	2361.5	2367.65
GLENMARK PH	702.3	703.3
GODREJ CONS	970.15	920.25
GLAXOSMITHK	5417.5	5440.6
HAVELLS IND	486.15	472.8
HIND.Petroleum	396.8	385
HIND.Zinc	282.7	283.8
ICICI PRU L	441.05	443.5
IDEA CELLUL	93.25	92.35
INTERGLOBE	1272.1	1281.4
JSW STEEL L	223.35	219.75
LIC HOUSING	681	693.15
MARICO LIMI	327.8	326.1
UNITED SPIR	2611.7	2598.3
MOTHERSON S	331.05	333.15
NHPC LTD	29.85	30.1
NMDC LTD.	121.3	124.05
ORACLE FIN	3615.75	3639
OIL INDIA L	285.25	282.05
PIRAMAL ENT	2902.1	2912.05
PETRONET LN	208.4	212.95
POWER FIN C	126.3	122.2
P&G HYGIENE	8015.15	8015.1
PIDILITE IN	806.85	800
PUNJAB NATI	149.3	158.95
RURAL ELEC	173.5	172.2
STEEL AUTHO	60.75	63.2
SHREE CEMEN	18134.65	18426.55
SIEMENS LTD	1379.2	1368.45
SHRIRAM TRA	995.9	1018.3
SUN TV NETW	796.5	798.5
TITAN COMPA	558.05	552.8
TORRENT PHA	1254.05	1274.8
UNITED BREW	801.8	809.5
UPL LIMITED	880.75	889

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.96	8.95
Alphageo	871.45	869.9
Alu Flouride	57	58.6
Amar Raja Bat	820.1	840.45
And Bank	55	56.35
And Cemen	9.4	9.8
And Paper	310	315.1
And Petro	25.55	26.05
Anjani Portl	225.1	227
Aries Agro Ltd	145.15	147.2
Aurobindo Ph	741.35	730.85
Avantel Soft	217.9	229.35

A B C D

3M INDIA LI	13342.85	13290.7
63 MOONS TE	61.6	63.05
8K MILES SO	532.85	541.85
AARTI DRUGS	567.4	567.8
AARTI INDUS	914.55	930.65
AARVEE DEN.	60.95	61.6
ABAN OFFSHO	179.75	182.25
ABBOTT INDI	4374.35	4430.4
ACCELYA KAL	1386.8	1413.05
ACCORD SYNE	58	61

BANSWARA SY	160.45	164.25
BASF INDIA	1451.05	1415.05
BATA INDIA	621.5	585
BAYER CROPS	4570.55	4665.7
BEML LIMITE	1687.8	1706.5
BERGER PAIN	247	250.75
BF INVESTME	172.25	175.45
BF UTILITIE	363.15	373
BGR ENERGY	143.65	146.1
BHAGERIA IN	263.7	274.4
BHANSALI EN	74.05	71.55

DHUNSERI PE	78.45	79
DHUNSERI TE	294.3	298.85
DIC INDIA L	521.9	525
DILIP BUILD	528.8	526.3
DISH TV IND	79.15	81.6
DOLLAR INDU	2080.55	2114.05
DOLPHIN OFF	90.15	92.55
DONEAR IND.	63.85	64.3
DR. LAL PAT	826.05	831.75
DWARIKESH S	598.7	563.35
DYNAMATIC T	2369.35	2369.8

E F G H

GUJ. APOLLO	183.15	185.55
GUJARAT ALK	401.05	398.05
GUJARAT AMB	111.05	114.8
GUJARAT FLU	779.2	792.65
GUJARAT GAS	748	756.95
GUJARAT MIN	139.3	140.9
GUJARAT PIP	140.95	144.15
GUJARAT STA	187.7	185
GULF OIL LU	805.35	808.75
GULSHAN POL	94.65	95.35
HARITA SEAT	794.1	798.15

I J K L

JET KNITWEA	70	68
JHS SVEND.	65.35	68.7
JIND POL IN	64.95	65.85
JINDAL DRIL	163.9	165.55
JINDAL PHOT	69.05	70.55
JINDAL POLY	401.2	400.7
JINDAL SAW	94.35	106
JINDAL STAI	86.85	91.95
JINDAL STAI	159.1	162
JINDAL STEE	142.1	158.4
JINDAL WORL	800.45	806.75

M N O P

MANAKSIA LT	78	78
MANAPPURAM	102.7	106.15
MANG.CHEM.F	67.5	67.85
MANGALAM CE	371.35	379.05
MANGALAM DR	162.45	163.6
MANPASAND B	788.3	793
MARATHON NX	311.25	314.2
MASTEK LTD	281.4	291.95
MAWANA SUGA	78.6	78.25
MAX FINANCI	613.65	609.9
MAX INDIA L	148.6	151.3

PATEL INT.	81.4	84
PC JEWELLER	253.95	255.4
PDS MULTINA	250.75	253.45
PEARL GLOBA	157.05	162.35
PENNAR ENG	120.9	121.8
PENNAR INDU	55	55.4
PERSISTENT	634.9	646.35
PFIZER LTD	1780.85	1800.65
PG ELECTROP	334.95	338.3
PHILIPS CAR	634.2	587.4
PHOENIX LAM	219.7	211.35
PI INDUSTRI	729.15	757.4
PINCON SPIR	72.05	72.85

R S T U

SCHNEIDER E	128.9	130.3
SEAMEC LIMI	167.75	171.1
SELAN EXPLO	160.2	164.9
SEQUENT SCI	122.95	127.4
SESHASAYEE	709.7	718.9
SHAKTI PUMP	510.5	514.15
SHANKARA BL	1002.7	1016.75
SHANTHI GEA	136.05	138.5
SHARDA CROP	455.9	460.6
SHARDA MOTO	2725.35	2762.85
SHEELA FOAM	1279.25	1314.6
SHEMAROO EN	356.45	355.6
SHILPA MEDI	650.2	652.95

THE BYKE HO	198.3	202.95
THE GE SHPG	387.95	388.95
THE GROB TE	339.35	327.2
THE HI-TECH	360.65	365.8
THE INDIA C	192.45	200.75
THE INDIAN	126.9	129.3
THE MANDHAN	150.75	153.65
THE P K TEA	145	147.4
THE PHOENIX	484.05	497.5
THE RAMCO C	688.25	699.1
THE RUBY MI	371.25	380.7
THE STATE T	166.55	170.25
THE TINPLAT	127.9	131.95

V W Y Z

[illegible]


ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తున్న వేదపండితులు, అర్చకులు

శాస్త్రోక్తంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

సాక్షి, తిరుమల: తిరుమల ఆలయంలో తెలిసీ తెలియక జరిగే దోషాల పరిహరణార్థం నిర్వహించే పవిత్రోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతా శౌచం (పురిటిమైలు), మృతా శౌచం (మృతితో అంటు) తదితర కారణాల వల్ల ఈ పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. బుధవారం అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సమక్షంలో పట్టుదండలను యాగశాలలో ప్రతిష్టించారు. ఏడు గుండాల్లో హోమాలు, ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఆలయ పురవీధుల్లో ఊరేగించి భక్తులను దర్శన భాగ్యం కల్పించారు. ఇక రెండో రోజు శుక్రవారం పవిత్రాల సమర్పణ, మూడో రోజు పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, జేఈవో కేఎస్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ బియ్యం కేటాయింపు పథకం నిలిపివేత

సాక్షి, అమరావతి: పోషకాహార లోపంతో బాధపడుతున్న యుక్తవయస్సు బాలికలకు కేంద్రప్రభుత్వం రాజీవ్ గాంధీ పథకం పేరిట ఇచ్చే బియ్యాన్ని నిలిపివేసింది. విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా యుక్త వయస్సు బాలికలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారి సాధికారికత కోసం కేంద్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ పేరిట ఒక పథకాన్ని అమలు చేస్తోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబ సభ్యులకు సరఫరా చేసినట్లే ఈ పథకం కింద ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున కిలో రూపాయి ప్రకారం బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో ఆలస్యమైందనే కారణం చూపి రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు బియ్యం ఇవ్వకుండా నిలిపివేసింది. 2016–17 ఆర్థిక సంవత్సరంలో నాలుగో త్రైమాసికం కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకం కింద బియ్యం పంపిణీ చేయడం లేదు.

ఇలాగైతే సరుకులు పంపిణీ చేయలేం

రేషన్ డీలర్ల సంఘం

సాక్షి, అమరావతి: టెక్నాలజీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లీలామాధవరావు గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రేషన్ పంపిణీ చేసే తేదీల్లో ఈ–పాస్ యంత్రాల్లో సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ చేపడుతున్నారని ఇలాగైతే సరుకులు పంపిణీ చేయలేమని పేర్కొన్నారు. ప్రతి నెల 16వ తేదీ నుంచి 31వ వరకు సరుకులు పంపిణీ జరగదని ఆ సమయంలో సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించాలని కోరారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

అవినీతి పాలన సాగిస్తున్న మోదీ



సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

జంగారెడ్డిగూడెం: అవినీతి, కుంభకోణాలకు ఆస్కారం లేని నీతివంతమైన పాలన అందిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ హోల్‌సేల్‌గా అవినీతికి పాల్పడుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన ప్రధాని కార్పొరేట్‌లకు రెడ్‌కార్పెట్ పరుస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. పేదవాడిపై పన్నుల భారం మోపుతూ, బడా పారిశ్రామికవేత్తలకు కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్నారని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ రద్దుచేయడం వంటి చర్యలకు పాల్పడుతూ ఎన్నికల వాగ్దానాలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పంచభూత మాఫియా పాలిస్తోందని అన్నారు. ఇసుక మాఫియా, భూ మాఫియా, మైనింగ్ మాఫియా, గో మాఫియా, డ్రగ్స్ మాఫియాలు ప్రభుత్వ పాలనపై పెత్తనం చేస్తున్నాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వాల పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, ఆర్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీల అమలుతోనే అభివృద్ధి: చలసాని



అల్లిపురం (విశాఖ దక్షిణం): రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విభజన హామీల అమలుతోనే సాధ్యమని ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు విభజన హామీల అమలు కోసం కేంద్రంతో పోరాడాలని సూచించారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విభజన హామీల అమలు కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ప్రతిపక్ష పార్టీ పోరాడాలని, దివంగత ఎన్టీఆర్ చూపించిన పౌరుషంతో అధికార పార్టీ కేంద్రం మెడలు వంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్‌ను 2019 ఎన్నికల ముందు ఇస్తామని చెప్పటం రాజకీయ అవకాశవాదమని విమర్శించారు. కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఆంధ్రుల పౌరుషాన్ని చాటిచెప్పే విధంగా ఉద్యమ గీతాలతో రూపొందించిన సీడీని ఈ నెల 19న అనకాపల్లిలో జరిగే కార్యక్రమంలో ఆవిష్కరించనున్నట్లు చలసాని తెలిపారు. సమావేశంలో ఆచార్య కె.అప్పలనాయుడు, ఆచార్య జార్జి విక్టర్, సురేష్‌బాబు, ప్రత్యేక హోదా సాధన సమితి, జిల్లా కన్వీనర్ ఏజే స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

పిస్టల్ కలిగిన వ్యక్తికి షరతులతో కూడిన బెయిల్

తిరుపతి లీగల్: అలిపిరి టోల్‌గేట్ చెక్ పాయింట్ వద్ద తనిఖీల్లో పిస్టల్‌తో పట్టుబడ్డ వ్యక్తికి తిరుపతి రెండో అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహారాష్ట్ర పుణేలోని పాషన్‌కు చెందిన విజయ్‌ను ఇటీవల తిరుమల టూటౌన్ పోలీసులు మారణాయుధాల చట్టం కింద అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. దీంతో విజయ్‌కు ఈ నెల 16వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో విజయ్ బెయిల్ పిటీషన్‌ను దాఖలు చేశారు. నిందితుడు పుణే మాజీ పోలీసు అసిస్టెంట్ కమిషనర్ కుమారుడని, రక్షణ నిమిత్తం మహారాష్ట్ర ప్రభుత్వంచే లైసెన్స్ పొంది పిస్టల్‌ను తన వద్ద వుంచుకున్నాడని విజయ్ తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. కేసు దర్యాప్తులో ఉందని, నిందితుడు మారణాయుధాల చట్టాన్ని ఉల్లంఘించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి నిందితుడికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ఇద్దరు జామీనుదారులు, రూ. 10 వేల పూచీకత్తుపై విజయ్ గురువారం సాయంత్రం విడుదలయ్యారు.

ఇలాగైతే తీవ్ర పరిణామాలు తప్పవు

రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరాంధ్ర ఇంజనీర్ల హెచ్చరిక

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం పక్కనపెట్టి తమకు కావాల్సిన వారికి పదోన్నతులు కల్పించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఉత్తరాంధ్ర జల వనరుల శాఖ ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రత్యేక ఉత్తరాంధ్ర దిశగా ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.తిరుమలరావు అధ్యక్షతన గురువారం విశాఖలో జరిగిన సమావేశంలో మూడు జిల్లాల పరిధిలోని ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, జేఈలు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జల వనరుల శాఖ ఇంజనీర్ల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుకుంటోందని అసోసియేషన్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులను కాలదన్ని 1975 ముందు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన జోనల్ వ్యవస్థ ఎత్తివేయాలంటే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 372ను పార్లమెంట్ సవరించాల్సి ఉందని, కానీ దానిని పక్కన పెట్టి తమవారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వ ఒత్తిళ్ల మేరకు ఈఎన్‌సీ కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

గ్రానైట్ పరిశ్రమపై నష్టాల బండ

- నాణ్యమైన ముడిరాయి దొరక్క ఇబ్బందులు
- కుంగదీస్తున్న వస్తు, సేవల పన్ను
- పన్ను 2 శాతం నుంచి 28 శాతానికి పెంపు
- విదేశాలకు నిలిచిపోతున్న ఎగుమతులు
- మూతపడుతున్న గ్రానైట్ యూనిట్లు
- 4 లక్షల మంది కార్మికుల ఉపాధిపై దెబ్బ



సాక్షి ప్రతినిధి, తిరుపతి: రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమకు గడ్డుకాలం మొదలైంది. వందలాది చిన్నాచితకా పరిశ్రమలు మూసివేత దిశగా పయనిస్తున్నాయి. ఇప్పటికే నాణ్యమైన ముడిరాయి దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రానైట్ పారిశ్రామికవేత్తలకు వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) మోయలేని భారంగా మారింది. ప్రకాశం, చిత్తూరు, విశాఖ జిల్లాల్లో 200కు పైగా పరిశ్రమలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. జీఎస్టీ వల్ల గ్రానైట్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడుల కోసం విదేశాల వైపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్న పరిశ్రమలను కాపాడుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ప్రకాశం, చిత్తూరు, విశాఖ, గుంటూరు, అనంతపురం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో 3 వేలకు పైగా గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది గ్రానైట్ పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నెలకు 3.25 లక్షల చదరపు అడుగుల గ్రానైట్ విదేశాలకు ఎగుమతి అవుతోంది. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, వియత్నాం, టర్కీ, మలేషియా, చైనా దేశాలు మన గ్రానైట్‌ను విరివిగా కొనుగోలు చేస్తుంటాయి. జీఎస్టీ రాక వల్ల రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమ ఒక్కసారిగా కుప్పకూలిపోయే పరిస్థితి ఏర్పడింది.

దొరకని నాణ్యమైన ముడి రాయి..

రాష్ట్రంలోని 80 శాతం గ్రానైట్ యూనిట్లు చిన్న, మధ్య తరహావే. ఈ పరిశ్రమలకు రాష్ట్రంలో ముడి సరుకు లభించడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న చీమకుర్తి, బల్లికురవ, గురిజేపల్లి, ఐరాల వంటి ప్రాంతాల్లోని క్వారీలన్నీ నాణ్యమైన రాయిని చైనాకు ఎగుమతి చేస్తున్నాయి. నాణ్యత అంతగా లేని రాయిని మాత్రమే స్థానిక యూనిట్లకు విక్రయిస్తున్నాయి. దీనివల్ల చిన్న యూనిట్లు సరైన ఆర్డర్లు లేక దెబ్బతింటున్నాయి. దీనికితోడు మధ్య ఆసియా దేశాల్లో నిర్మాణ రంగం పడిపోయింది. దీంతో రాష్ట్రంలోని పరిశ్రమలకు ఆర్డర్లు తగ్గాయి. మరోవైపు పెరిగిన విద్యుత్ చార్జీలు గ్రానైట్ పరిశ్రమకు భారంగా మారాయి. ఆరేళ్ల క్రితం యూనిట్ రూ.3.75 ఉండే విద్యుత్ ధర ప్రస్తుతం రూ.8కి చేరింది. దీంతో నెలకు రూ.వేలల్లో కరెంటు బిల్లులు కట్టలేక పరిశ్రమలు మూతపడుతున్నాయి. గ్రానైట్ యూనిట్లకు ఇన్‌పుట్ సబ్సిడీలు కూడా అందడం లేదు. దీంతో పెట్టుబడులకు వడ్డీలు పెరిగి పరిశ్రమలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు గ్రానైట్ పరిశ్రమపై జీఎస్టీ బండ పడింది. గతంలో ఫినిష్ గ్రానైట్‌పై 2 శాతం పన్ను చెల్లించిన పారిశ్రామికవర్గాలు జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఏకంగా 28 శాతం చెల్లించాల్సి వస్తోంది. రూ.లక్షకు రూ.28 వేలు పన్ను కింద చెల్లించాల్సి వస్తోందని పరిశ్రమ వర్గాలు గగ్గోలు పెడుతున్నాయి. అనూహ్యంగా పెరిగిన జీఎస్టీని చూసి బయ్యర్లు, ఎగుమతిదారులు కొనుగోళ్లకు ముందుకు రావడం లేదని గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలి

''గ్రానైట్ పరిశ్రమ పరిస్థితి దారుణంగా మారింది. యూనిట్లు మూతపడి, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. జీఎస్టీని కనీసం 5 శాతానికి తగ్గిస్తే పరిశ్రమ మనుగడ సాగిస్తుంది. ముడి సరుకుపై రాయల్టీ రాయితీ ఇవ్వాలి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇచ్చి గ్రానైట్ పరిశ్రమను కాపాడాలి''

– యర్రమనేని కోటేశ్వరరావు, గ్రానైట్ పరిశ్రమల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఒంగోలు

తెలుగుదేశం పాలనలో తెలుగుకు తూట్లు

- మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు సరికాదు
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: తెలుగు భాషకు తెలుగుదేశం ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో గురువారం ఆందోళన నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియం చదువుతున్న విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం మాత్రమే ప్రవేశ పెట్టడం సమంజసం కాదన్నారు. పరాయి భాష మోజులోపడి మాతృభాషను నామరూపం లేకుండా చేయాలనుకున్న తెలుగుదేశం ప్రభుత్వం తీరు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఉందన్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని చూసి సిగ్గు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంగ్లభాష, హిందీ, ఉర్దూ భాషలన్నీ అవసరమని, అయితే తెలుగు భాష మాత్రం ఇష్టమైనా, కష్టమైనా అభ్యసించి తీరాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు భాషను నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి జింకా విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఫిరాయింపుదార్లకు పదవులిస్తారా?

- జ్యోతుల నవీన్‌ను జడ్పీ చైర్మన్‌గా నియమించడంపై ఆగ్రహం
- తూ.గో. జిల్లా కలెక్టరేట్ వద్ద వైఎస్సార్‌సీపీ ధర్నా


తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కాకినాడ: ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించిన జ్యోతుల నవీన్‌ను తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్‌గా నియమించడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం కాకినాడలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నుంచి జెడ్పీటీసీగా ఎన్నికై, పదవుల కోసం పార్టీ ఫిరాయించిన నవీన్‌ను జెడ్పీ చైర్మన్‌గా ఎలా నియమిస్తారని మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు, పెండెం దొరబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చి, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ప్రలోభాలతో లొంగదీసుకుని టీడీపీలోకి చేర్చుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరినందుకు ప్రతిఫలంగా ఆయన తనయుడు నవీన్‌కు జెడ్పీ చైర్మన్ పదవి కట్టబెట్టారని ఆరోపించారు. జగ్గంపేట, రాజమహేంద్రవరం రూరల్, ముమ్మిడివరం నియోజకవర్గాల పార్టీ కో–ఆర్డినేటర్లు ముత్యాల సతీష్, గిరిజాల బాబు, పితాని బాలకృష్ణ మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ నుంచి జెడ్పీటీసీగా ఎన్నికైన జ్యోతుల నవీన్ తక్షణమే రాజీనామా చేసి టీడీపీ తరుపున తిరిగి పోటీ చేసే సత్తా ఉందా? అని నిలదీశారు.

కుమార్తెపై కత్తితో దాడి చేసిన తండ్రి

తాము చూసిన సంబంధం చేసుకోలేదని ఆగ్రహం


గాయపడిన పుష్పాంజలి


(ఫైల్ ఫోటో)

బేతంచెర్ల: తాము చూసిన సంబంధం చేసుకోలేదని ఆగ్రహించిన ఓ తండ్రి ..తన కుమార్తెపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన గురువారం కర్నూలు జిల్లా బేతంచెర్లలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక శేషారెడ్డి నగర్ కాలనీకి చెందిన రామ నరసయ్య, లక్ష్మీదేవి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పుష్పాంజలి ఇంటర్ పూర్తి చేసి ఓపెన్ వర్సిటీ ద్వారా డిగ్రీ చదువుతోంది. ఈమె కొంతకాలం నుంచి వేరే యువకుడితో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తోందని గమనించిన తల్లిదండ్రులు వేరే సంబంధం చూసి పెళ్లి చేయాలని నిర్ణయించారు. అయితే.. తనకు నచ్చిన వాడినే చేసుకుంటానని కుమార్తె చెప్పడంతో ఆగ్రహించిన తండ్రి ఇంట్లో ఉన్న కత్తితో పుష్పాంజలి తల, మెడ, ఎడమ చేయి మీద నరికాడు. చుట్టుపక్కల వారు గమనించి..తీవ్ర గాయాలైన పుష్పాంజలిని చికిత్స నిమిత్తం కర్నూలు పెద్దాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ కంబగిరి రాముడు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన రామనరసయ్య పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు.

టైరు పగిలి చెట్టును ఢీకొట్టిన కారు

నలుగురి దుర్మరణం


ఘటనా స్థలంలోనే మరణించిన రంగమ్మ, మమత, ఆదినారాయణ


ఆసుపత్రిలో మృతి చెందిన సత్యనారాయణ

కణేకల్లు: టైరు పగిలి కారు చెట్టును ఢీకొన్న ఘటనలో అనంతపురం జిల్లా తగ్గుపర్తి గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు దుర్మరణం చెందారు. కణేకల్లు ఎస్ఐ యువరాజు తెలిపిన వివరాల మేరకు.. బెలుగుప్ప మండలంలోని తగ్గుపర్తికి చెందిన శ్రీధర్‌నాయుడు బళ్లారిలోని విద్యానగర్‌లో స్థిరపడ్డారు. కుమారుడు సత్యనారాయణకు ఇటీవల కుడితినికి చెందిన మమతతో వివాహమైంది. శ్రీధర్‌నాయుడు భార్య రంగమ్మ (55) మామ నాగన్న ఐదు నెలల క్రితం స్వగ్రామమైన తగ్గుపర్తిలో చనిపోవడంతో గురువారం సంవత్సరికం నిర్వహించారు. ఇందుకోసం బుధవారం బళ్లారి నుంచి శ్రీధర్‌నాయుడు మినహా కుటుంబమంతా స్వగ్రామానికి బయల్దేరారు. కార్యక్రమం ముగించుకొని గురువారం మధ్యాహ్నం శాంత్రో కారులో రంగమ్మ, కుమారుడు సత్యనారాయణ (26), కోడలు మమత (22), మరిది ఆదినారాయణ (54) బళ్లారికి బయల్దేరారు. కణేకల్లు క్రాస్–బళ్లారి రోడ్డు మార్గమధ్యంలో యర్రగుంట గ్రామశివారులో కారు ముందు భాగంలోని కుడివైపు టైరు పగిలిపోయి చింత చెట్టును బలంగా ఢీకొట్టి పల్టీలు కొట్టింది. దీంతో రంగమ్మ, మమత, ఆదినారాయణలు అక్కడికక్కడే మృతి చెందారు. సత్యనారాయణ తలకు బలమైన గాయాలు కావడంతో పాటు రెండు కాళ్లు విరిగిపోవడంతో, స్థానికులు 108 వాహనంలో రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఆర్సీ, మృతుల ఫోన్ కాల్‌డేటా ఆధారంగా పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. రాయదుర్గం సీఐ చలపతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన శ్రీధర్‌నాయుడు రోధించిన తీరు స్థానికులను కలచివేసింది.

అనుమానాస్పద స్థితిలో ఇద్దరు బాలికల మృతి

తమిళనాడులోని మనప్పారైలో ఉద్రిక్తత

సాక్షి, చెన్నై: తమిళనాడులోని తిరుచ్చి జిల్లా మనప్పారైలో బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లి అదృశ్యమైన ఇద్దరు బాలికలు అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. వీరి మృతదేహాలు గురువారం ఉదయం రైలు పట్టాలపై ప్రత్యక్షమయ్యాయి. వారి బ్యాగ్‌లో ఓ లేఖ లభించినా, దాన్ని పోలీసులు బయట పెట్టకపోవడం ఉద్రిక్తతకు దారితీసింది. తిరుచ్చి జిల్లా మనప్పారై సమీపంలోని వయ్యంపట్టికి చెందిన ఆర్ముగం, కనక వళ్లి దంపతుల కుమార్తె రతీదేవి (15), వెల్లస్వామి, మీనాక్షి దంపతుల కుమార్తె సెల్వి (16) ఆర్ఎస్ వయ్యంపట్టిలోని మహోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన ఇద్దరు తిరిగి రాకపోవడంతో.. కుటుంబీకులు పోలీసుల్ని ఆశ్రయించారు. వారికోసం పోలీసులు గాలింపు చేపట్టగా గురువారం ఉదయం తట్టరం పట్టి సమీపంలోని రైల్వే ట్రాక్‌పై వీరి మృతదేహాలను గుర్తించారు. వారి బ్యాగ్‌లో ఓ లేఖ లభించినా దాన్ని పోలీసులు బయటపెట్టకపోవడంతో జాతీయ రహదారిపై పరిసర గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగారు. వారిని బుజ్జగించిన పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. లేఖ ఆధారంగా పోలీసులు విచారణ ప్రారంభించారు. విచారణలో ఆ ఇద్దరు బుధవారం స్కూలుకు వెళ్లలేదని తేలింది.

కొందరి స్వార్థంతో అందరికీ ఇబ్బంది

వ్యవసాయాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరశర్మ


సమావేశంలో మాట్లాతున్న కమలాకర శర్మ

గుంటూరు వెస్ట్: కొందరు ఉద్యోగుల స్వార్థం వల్ల 150 మంది వ్యవసాయాధికారులు ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కృషి భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. 1959లో తమ సంఘం చట్టబద్ధంగా ఏర్పడిందని, ప్రభుత్వ గుర్తింపు కేవలం తమ సంఘానికే ఉందని చెప్పారు. ఇటీవల తమ ఉద్యోగులపై వచ్చిన కొన్ని వార్తలు తీవ్ర ఆవేదన కలిగించాయన్నారు. వ్యవసాయాధికారులు కొన్నేళ్లుగా ఎలాంటి పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే ఎలాంటి ప్రయోజనాలు పొందకుండా పని చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) అని, నాన్ ఐసీఏఆర్ అనే వ్యత్యాసం తీసుకొచ్చి పదేళ్ల నుంచి పని చేస్తున్న కొందరిని ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. తమ శాఖలో తప్పుడు సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగాలు, పదోన్నతులు పొందితే కఠిన చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి డి.ప్రవీణ్ మాట్లాడుతూ కేవలం కొందరి స్వార్థంతో డిపార్ట్‌మెంట్ పరువు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పరిణామాలపై కమిటీ వేసినట్లు తెలిపారు.

మెరీనా తీరంలో శివాజీ గణేశన్ విగ్రహం తొలగింపు

సాక్షి, చెన్నై: చెన్నై మెరీనా తీరంలో ఉన్న నడిగర్ తిలగం శివాజీ గణేశన్ నిలువెత్తు విగ్రహాన్ని చడీచప్పుడు కాకుండా, రాత్రికి రాత్రే అధికారులు తొలగించడం వివాదానికి దారితీసింది. దీనిపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివాజీ గణేశన్ గౌరవాన్ని చాటే విధంగా 2006లో చెన్నై మెరీనా తీరంలో డీఎంకే ప్రభుత్వం నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 2011లో ఈ విగ్రహానికి వ్యతిరేకంగా గాంధేయ వాది శ్రీనివాసన్ కోర్టును ఆశ్రయించారు. ఈ విగ్రహం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. విగ్రహం తొలగింపునకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే, అడయార్‌లో శివాజీ గణేశన్‌కు స్మారక మండపం నిర్మిస్తున్నామని, అంతవరకు ఆ విగ్రహం తొలగించబోమని దివంగత సీఎం జయలలిత ప్రకటించారు. ప్రస్తుతం ఆ మండపం పనులు ముగింపు దశకు చేరడంతో విగ్రహాన్ని అధికారులు తొలగించారు.

రైతులపై 'ప్రీమియం' బాదుడు!

- ఒకే సర్వే నంబర్‌లోని పంటకు భూ యజమాని, కౌలు రైతు నుంచి వసూలు
- ప్రీమియం కట్టించుకోవడమే గానీ నష్ట పరిహారం ఊసే లేదు
- ప్రహసనంగా మారుతున్న ప్రధాని ఫసల్ బీమా యోజన



సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఒక్క దెబ్బకు రెండు పిట్టల మాదిరిగా ఒక పొలంలో పండిస్తున్న పంటకు ఇద్దరు రైతుల నుంచి బ్యాంకులు ప్రీమియం బాదుతున్నాయి. ఒకే సర్వే నెంబర్ పరిధిలో రెండు ప్రీమియంలు వసూలు చేయటంతో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రహసనంగా మారుతోంది. భూ యజమానుల నుంచి, కౌలు రైతుల నుంచి బీమా ప్రీమియం వసూలు చేయడం వివాదాస్పదంగా మారుతోంది. రాష్ట్రంలో భూములను కౌలుదారులే సాగు చేస్తున్నా అత్యధిక శాతం మంది యజమానులే పంటరుణాలు పొందుతున్నారు. వీరి నుంచి బ్యాంకులు బీమా ప్రీమియం వసూలు చేస్తున్నాయి. మరోవైపు గుర్తింపు కార్డుల కోసం వస్తున్న కౌలు రైతులనూ అధికారులు విడిచిపెట్టటం లేదు. వీరు పంట రుణం తీసుకోకున్నా బీమా అమలు చేస్తామని చెబుతూ కౌలు రైతుల నుంచి కూడా ప్రీమియం వసూలు చేస్తున్నారు. ఇలా ఒకే సర్వే నెంబర్ గల భూమిపై ఒక పంటకు ఇద్దరి నుంచి ప్రీమియం వసూలు చేస్తున్నారు. కౌలు రైతుకే బీమా పరిహారం ఇస్తామని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నా స్పష్టత లేదు. అలాంటప్పుడు ఇద్దరి నుంచి ప్రీమియం వసూలు చేయడం మోసమని రైతులు వాపోతున్నారు.

పశ్చిమ రైతుకు రూపాయి కూడా దక్కలేదు..

పశ్చిమ గోదావరి జిల్లాలో గత సీజన్‌లో రూ. 125 కోట్లు ప్రధానమంత్రి ఫసల్ యోజన కింద వసూలు చేశారు. ఒక్క రూపాయి కూడా రైతులకు పరిహారం రూపంలో ఇవ్వలేదు. గత ఏడాది నందమూరు అక్విడెక్ట్ కింద కొవ్వాడ కాల్వ ముంపుతో రెండు వేల ఎకరాల్లో వరి దెబ్బతింది. అక్కడి రైతులకు ఇప్పటివరకూ బీమా అందలేదు. 2016–17లో ఫసల్ బీమా కింద ప్రైవేటు కంపెనీలు దేశవ్యాప్తంగా రైతుల నుంచి రూ. 21,500 కోట్లు ప్రీమియం కింద వసూలు చేస్తే రూ. 714 కోట్లు మాత్రమే పరిహారం ఇచ్చినట్లు సమాచారం.

నష్టపోతున్న కౌలురైతులు

బీమా ప్రీమియం కట్టించుకున్న తర్వాత బ్యాంకులు, బీమా కంపెనీలు ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. పంటరుణం బ్యాంకు నుంచి తీసుకునే సమయంలో ప్రీమియంను మినహాయించుకుని ఇస్తున్నారు. రైతుల అంగీకారంతో నిమిత్తం లేకుండా ప్రీమియం వసూలు చేస్తున్నారు. మరోవైపు కౌలు రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటరుణం ఇవ్వడం లేదు. రుణ అర్హత కార్డులపై ఎంత భూమి ఉంటే అంత విస్తీర్ణానికి ప్రీమియం వసూలు చేస్తున్నారు. దీనివల్ల కౌలు రైతులు నష్టపోతున్నారు. ఈ పథకం గతంలో ఉన్న పంటల బీమాకు భిన్నంగా లేదన్న వాదన రైతుల నుంచి వ్యక్తం అవుతోంది.


తమిళనాడు సీఎం, మంత్రులకు మధురై హైకోర్టు నోటీసులు

సాక్షి ప్రతినిధి, చెన్నై: బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్న అన్నాడీఎంకే (అమ్మ) తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శశికళ సూచనలు, సలహాల మేరకు ప్రభుత్వాన్ని నడుపుతున్నవారిని అనర్హులుగా ప్రకటించాలంటూ మధురై హైకోర్టులో దాఖలైన పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. ఖైదీ అయిన శశికళ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్న సీఎం ఎడపాడి పళనిస్వామి, మంత్రులు సెంగొట్టయ్యన్, సెల్లూరు రాజా, దిండుగల్లు శ్రీనివాసన్, కామరాజ్‌లను అనర్హులుగా ప్రకటించాలని శ్రీవిల్లిపుత్తూరుకు చెందిన అన్నాడీఎంకే నేత ఆనళగన్ మార్చిలో మధురై హైకోర్టు శాఖలో పిటిషన్ వేశారు. అన్నాడీఎంకే (అమ్మ) అధికార ప్రతినిధి గౌరీ శంకర్ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఇచ్చిన ఇంటర్వ్యూలో శశికళ ఆలోచనల ప్రకారమే ప్రభుత్వం నడుస్తోందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ చర్యలను సీఎం ఎడపాడి ఖండించనందున ఆయనను అనర్హుడిగా ప్రకటించాలన్నారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. వివరణ ఇవ్వాలని సీఎం, నలుగురు మంత్రులకు నోటీసులు పంపించింది.


ఢిల్లీలో నాగాలాండ్ గ్రామపెద్దల ప్రతినిధి బృందం సభ్యునితో మోదీ

ప్రణబ్ దా, మీరు నాకు పితృ సమానులు

- మీ మార్గదర్శకత్వం నాలో స్ఫూర్తి నింపింది
- మీతో కలసి పని చేయడం గొప్ప గౌరవం
- ప్రణబ్‌కు ప్రధాని మోదీ ఉద్వేగభరిత లేఖ
- మోదీ లేఖ హృదయాన్ని తాకింది: ప్రణబ్



న్యూఢిల్లీ: ''ప్రణబ్ దా, మీరు నాకు తండ్రిలాంటి వారు.. గొప్ప మార్గదర్శకులు''అని ప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతిగా పనిచేసిన చివరి రోజున ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు ఉద్వేగభరితమైన లేఖ రాశారు. రెండు విభిన్న రాజకీయ సిద్ధాంతాలను నమ్మిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న బంధాన్ని ఈ లేఖ లోకానికి చాటిచెప్పింది. ప్రణబ్ ఈ లేఖను గురువారం ట్వీటర్‌లో పంచుకున్నారు. ''రాష్ట్రపతిగా చివరి రోజున నేను ప్రధాని మోదీ నుంచి ఒక లేఖను అందుకున్నాను. ఆ లేఖ నా హృదయాన్ని తాకింది. దీనిని మీ అందరితో పంచుకుంటున్నా''అని ప్రణబ్ ట్వీట్ చేశారు. దీనికి మోదీ స్పందిస్తూ.. ''ప్రణబ్ దా, మీతో కలసి పనిచేయడాన్ని ఆస్వాదించా''నని పేర్కొన్నారు. ''మూడేళ్ల క్రితం నేను ఢిల్లీకి ఒక స్థానికేతరునిగా వచ్చాను. అప్పుడు నా ముందు ఉన్న లక్ష్యం చాలా పెద్దది.. సవాల్‌తో కూడుకున్నది. ఇలాంటి సమయంలో మీరు నాకు పితృ సమానులుగా.. మార్గదర్శకునిగా ఉన్నారు. మీ జ్ఞానం, మార్గనిర్దేశనం, వాత్సల్యం నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని, శక్తిని ఇచ్చాయి. మీ మేధాశక్తి నాకు నిరంతరం మేలు చేసింది. మీరు నాపై ఎంతో ప్రేమ, వాత్సల్యం, శ్రద్ధ చూపారు. వరుస సమావేశాలు, పర్యటనలతో గడిపే నాకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని చెపుతూ మీరు చేసిన ఒక ఫోన్ కాల్ నాకు ఎంతో శక్తిని ఇచ్చేది. మన పార్టీలు, ఆదర్శాలు, సిద్ధాంతాలు వేర్వేరు. మన అనుభవాల్లో కూడా ఎంతో వ్యత్యాసం ఉంది. నా పాలనా అనుభవం అంతా నా రాష్ట్రం నుంచి పొందిందే. కానీ మీరు జాతీయ రాజకీయాలు, విధానాల్లో ఎంతో ముందున్నారు. సమాజానికి సేవ చేయాలనే తలంపుకలిగిన తరం నుంచి వచ్చిన నాయకులు మీరు. మీరు దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత. నిస్వార్థ ప్రజాసేవకునిగా, అసాధారణమైన నాయకునిగా మిమ్మల్ని చూసి దేశం ఎప్పుడూ గర్విస్తుంది. మీరు అందించిన స్ఫూర్తి మాకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశనం చేస్తుంది. రాష్ట్రపతి జీ.. ప్రధానమంత్రిగా మీతో కలసి పనిచేయడం నాకు ఎంతో గౌరవం''అని మోదీ ఆ లేఖలో పేర్కొన్నారు. జూలై 24న రాష్ట్రపతి బాధ్యతల నుంచి ప్రణబ్ తప్పుకోవడానికి ముందురోజు ఈ లేఖను మోదీ రాశారు. కాగా, ప్రధాని లేఖ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై చూపించిన గౌరవాన్ని తెలిపిందని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా పేర్కొన్నారు.

'నోటా' పై స్టేకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: ఆగస్టు 8న జరగనున్న గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో 'నోటా' (పై వారెవరూ కాదు) అవకాశాన్ని కల్పిస్తూ ఎన్నికల సంఘం తీసుకొచ్చిన నోటిఫికేషన్‌పై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. అయితే ఈ నోటిఫికేషన్ రాజ్యాంగబద్ధతను పరిశీలించేందుకు జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ రాయ్, జస్టిస్ ఏఎం.ఖాన్విల్కర్‌ల ధర్మాసనం అంగీకరించింది. రాజ్యసభ ఎన్నికలు యథాప్రకారం జరుగుతాయని కోర్టు స్పష్టం చేసింది. నోటా ఆప్షన్ అవినీతి పెరిగేందుకు కారణమవుతుందన్న కాంగ్రెస్ న్యాయవాది కపిల్ సిబల్ వ్యాఖ్యలతో కోర్టు విభేదించింది. రాజ్యసభ ఎన్నికల్లో నోటా ఆప్షన్‌పై ఎన్నికల సంఘం 2014లోనే తొలిసారి నోటిఫికేషన్ జారీచేసిందనీ, అప్పట్నుంచీ దీన్ని ఎందుకు సవాల్ చేయలేదని కోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణను సెప్టెంబరు 18కి వాయిదా వేసింది.

ఎట్టకేలకు రాజ్యసభకు సచిన్



న్యూఢిల్లీ: పార్లమెంటుకు రావడం ఇష్టం లేకపోతే ఎంపీ పదవికి రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ ఎంపీ ఘాటు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఎట్టకేలకు సమావేశాలకు హాజరయ్యారు. ఆయనతోపాటు బాక్సర్ మేరీ కోమ్ కూడా గురువారం సభకు వచ్చారు. నామినేటెడ్ రాజ్యసభ సభ్యుల్లో సచిన్‌తోపాటు బాలీవుడ్ నటి రేఖకు హాజరుశాతం అత్యంత తక్కువగా ఉంది. రెండు రోజుల క్రితం సమాజ్‌వాదీ ఎంపీ నరేశ్ అగర్వాల్ మాట్లాడుతూ 'రేఖ, సచిన్‌లకు సభకు వచ్చేందుకు ఆసక్తి లేకపోతే వారు రాజీనామా చేయాలి' అని అన్నారు. ఆయన వ్యాఖ్యల అనంతరం సచిన్ పార్లమెంటుకు రావడం గమనార్హం.

రహదారులపై 50 కి.మీ.కు ఓ వసతి కేంద్రం

న్యూఢిల్లీ: జాతీయ రహదారులపై ప్రతి 50 కి.మీ.కు ఒక వసతి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రోడ్డు రవాణా, రహదారులు, నౌకాయాన శాఖల మంత్రి నితిన్ గడ్కారీ గురువారం చెప్పారు. ఆ వసతి కేంద్రాల్లో ఆహార శాలలు, విశ్రాంతి గదులు, స్థానిక ఉత్పత్తుల విక్రయాలు తదితర సౌకర్యాలు ఉంటాయని మంత్రి వివరించారు. జాతీయ రహదారుల గుండా వెళ్లే ప్రయాణికులు, డ్రైవర్లు సేద తీరేందుకు వసతికేంద్రాలు ఉపయోగపడటంతోపాటు, స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా ఆయా ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కూడా ఉపకరిస్తాయన్నారు. ప్రైవేటు భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

జాబ్ కోసం విజిటింగ్ వీసాలతో రావొద్దు

దుబాయ్: విజిటింగ్ వీసాలతో ఉద్యోగాల కోసం దుబాయ్‌కు రావొద్దని ఆ దేశంలోని ఇండియన్ కాన్సులేట్ గురువారం స్పష్టం చేసింది. ఈ దేశానికి వచ్చే ముందే ఉద్యోగానికి సంబంధించిన అధికారిక సమాచారం, వీసా అనుమతులను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించింది. దుబాయ్‌లో ఉద్యోగాల కల్పన పేరుతో వీసా మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ముందుస్తు చర్యగా ఇండియన్ కాన్సులేట్ హెచ్చరించింది. దుబాయ్‌లో పనిచేస్తున్న చాలామంది భారతీయులు ఇండియన్ కాన్సులేట్‌కు వచ్చి ఏజెంట్ చేతిలో మోసపోయినట్లు ఫిర్యాదులు చేస్తున్నారని.. ఇటువంటి ఫిర్యాదులు పెరిగిపోతున్నాయని కాన్సులేట్ అధికారులు తెలిపారు. 'విజిటింగ్ వీసాల మీద ఇక్కడ ఉద్యోగాలు చేయడం కోసం, ఉద్యోగాలు వెతుక్కోవడానికి వచ్చి చాలామంది భారతీయులు పలు ఇబ్బందుల్లో పడుతున్నారు. చాలామంది మహిళలు ఏజెంట్లు చేసిన మోసాల వల్ల బలవంతంగా ఇంటి పనివారిగా మారిపోతున్నారు' అని భారత కాన్సులేట్ జనరల్ విపుల్ చెప్పారు.

భావ వ్యక్తీకరణపై ప్రత్యక్ష, పరోక్ష దాడులు



న్యూఢిల్లీ: ప్రస్తుతం దేశంలో ప్రజల నమ్మకాలు, ఆలోచనలు, భావప్రకటన స్వేచ్ఛపై ప్రత్యక్ష, పరోక్ష దాడులు జరుగుతున్నాయని ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ ఆరోపించారు. ఈ మేరకు ఆయన దేశ ప్రజలకు గురువారం లేఖ రాశారు. కుల, మతం, ప్రాంతం అంటూ మన మనసుల్లో విషబీజాలు నాటారని వాటికి అడ్డుకట్ట వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో అసహనం పెరిగిపోయిందని, ప్రజలను కులం, మతం, వర్గం అంటూ మానసికంగా విభజించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

జుట్టు కత్తిరిస్తున్నది దెయ్యమా?

ఫిరోజాబాద్/ఆగ్రా: ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లో మహిళల జుట్టు కత్తిరింపునకు గురౌతున్న వరుస ఘటనల వెనుక దెయ్యం ఉందని ఆగ్రా సమీపంలోని ఓ గ్రామ ప్రజలు భయపడుతున్నారు. కొన్నిరోజుల క్రితం ఆ గ్రామంలో మానసిక స్థితి సరిగాలేని ఓ మహిళను మంత్రగత్తెగా భావించి గ్రామస్తులు కొట్టి చంపారు. ఇప్పుడు ఆమె దెయ్యంగా మారి జుట్టు కత్తిరిస్తోందని ప్రజలు భయపడుతున్నారు. ఫిరోజాబాద్ జిల్లా అమరి గ్రామంలో పింకీ అనే అమ్మాయి, అదే జిల్లా జాస్నారా గ్రామంలో శివాని అనే యువతి జుట్టును బుధవారం రాత్రి ఎవరో కత్తిరించారని వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అలాగే ఆగ్రాలో ఓ పూజారి భార్య జడను, మరో వివాహిత జుట్టును కూడా కత్తిరించారు. జుట్టు కత్తిరింపునకు గురౌతుండటం నిజమేననీ దీని వెనుక ఎవరున్నారో త్వరలోనే కనిపెడతామని పోలీసులు అంటున్నారు.

అబ్బాసీనే పాక్‌కు పూర్తికాల పీఎం!

లాహోర్: పాకిస్తాన్ తాత్కాలిక ప్రధానిగా ఎన్నికైన పీఎంఎల్–ఎన్ సీనియర్ నాయకుడు షాహిద్ ఖకాన్ అబ్బాసీ పూర్తికాలం ఆ పదవిలో కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార పీఎంఎల్–ఎన్‌కు ఇంకా 10 నెలల పదవీకాలం మిగిలి ఉంది. తనపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేసిన తరువాత ప్రధాని పదవిని తన సోదరుడు, పంజాబ్ ముఖ్యమంత్రి షహబాజ్ షరీఫ్‌కు అప్పగించాలని నవాజ్ షరీఫ్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.



గురువారం పాకిస్తాన్ అధికారిక వెబ్‌సైట్ pakistan.gov.pk ను హ్యాక్ చేసి భారత జాతీయజెండాలోని అశోకచక్రాన్ని పోస్ట్‌చేసిన హ్యాకర్లు. 'ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు', జాతీయ గీతం 'జనగణమన..'ను సైతం వెబ్‌సైట్‌లో పెట్టారు.

'డాలర్ డ్రీమ్స్'కు పాయింట్లు

దరఖాస్తు చేయాలంటే కనీస అర్హత 30 పాయింట్లు

అమెరికాలో ఉన్నత విద్యకు, అధిక వేతనానికి ప్రాధాన్యం

ప్రతిపాదిత రైజ్ బిల్లు అమెరికా ఉభయ సభల్లో గట్టెక్కితే... గ్రీన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు, డాలర్స్ డ్రీమ్స్‌తో ఇప్పటికే అమెరికా గడ్డపై ఉన్న తెలుగు టెకీలకు వరం కానుంది. గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 12 ఏళ్లకుపైగా వేచి ఉండాల్సి వస్తోంది. కొత్త విధానంతో భారతీయులకు వీలైనంత త్వరగా గ్రీన్‌కార్డులు జారీ అవుతాయని భావిస్తున్నారు.

ఏం జరిగింది: సీనియారిటీ ఆధారంగా కాకుండా.. ప్రతిభ ఆధారంగా గ్రీన్‌కార్డు మంజూరు చేసే బిల్లును సెనెటర్లు టామ్ కాటన్, డేవిడ్ పెర్‌డ్యూ రూపొందించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మద్దతు పలికారు. ఈ బిల్లు ప్రతినిధుల సభ, సెనేట్‌ల ఆమోదం పొందితే ట్రంప్ సంతకంతో చట్టంగా మారుతుంది. ఆ తర్వాత... తదుపరి ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తుంది.

ప్రతిభ ఆధారితంగా అంటే...

చదువు, వయసు, ఆంగ్ల ప్రావీణ్యం, జీతం ఆధారంగా పాయింట్లను కేటాయిస్తారు. గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే కనీసం 30 పాయింట్లను అర్హతగా నిర్ణయించారు. పాయింట్లు అధికంగా ఉన్నవారికే గ్రీన్‌కార్డులు కేటాయిస్తారు.

బిల్లు ఉద్దేశమేంటి: తక్కువ నైపుణ్యాలు, తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారికి గ్రీన్ కార్డులు లభిస్తే... అమెరికన్ల ఉద్యోగావకాశాలను కొల్లగొడతారు. కాబట్టి దీన్ని నిరోధించాలి. అత్యంత ప్రతిభా వంతులు మాత్రమే అమెరికాకు వలస వస్తే... అది ఆ దేశానికి మేలు. మేధోపరంగా, ఆర్థికంగా అమెరికాకు లాభిస్తుంది. ప్రతి ఏటా 10 లక్షల గ్రీన్‌కార్డుల్ని అమెరికా మంజూరు చేస్తోంది. ఈ సంఖ్యను 2027 కల్లా 5 లక్షలకు కుదించాలి. డిపెండెంట్ గ్రీన్‌కార్డుల వల్ల వలసలు పెరుగుతున్నాయని అమెరికా భావిస్తోంది. అందుకే తల్లిదండ్రులు, తోబుట్టువులు, మేజర్ పిల్లలూ డిపెండెంట్ గ్రీన్‌కార్డులకు అనర్హులుగా చేర్చారు. ఆరోగ్య సమస్యలుంటే తల్లిదండ్రులకు తాత్కాలిక వీసాలు మంజూరు చేస్తారు.



గ్రీన్‌కార్డు వస్తే చాలు: అమెరికాకు హెచ్–1బీ వీసా లేదా మరో ఉద్యోగవీసాపై వెళ్లినవారు... ఆ దేశంలో స్థిరపడాలనుకుంటే మొదట శాశ్వత నివాసితుడి హోదా (గ్రీన్‌కార్డు) పొందాలి. గ్రీన్‌కార్డు వస్తే... ఇక వీసాతో పని ఉండదు. వీసా రెన్యువల్‌తో పనిలేకుండా శాశ్వత నివాసితుడి హోదాలో ఉద్యోగం చేసుకోవచ్చు. గ్రీన్‌కార్డు వచ్చిన ఐదేళ్లకు అమెరికా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రీన్‌కార్డు లేదా పౌరసత్వం ఉన్నవాళ్లు తమ కుటుంబసభ్యులకు గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏటా 4,80,000 మందికి డిపెండెంట్ విభాగంలో గ్రీన్‌కార్డులు ఇస్తారు. అలాగే శాశ్వత ఉద్యోగుల కోటాలో ఏటా 1,40,000 గ్రీన్‌కార్డులు మంజూరు చేస్తారు. వీటికి మనం పనిచేస్తున్న సంస్థ ధ్రువీకరణతో దరఖాస్తు చేయాలి. డిపెండెంట్ గ్రీన్‌కార్డుల్లో ఏ ఒక్క దేశానికైనా మొత్తం కార్డుల సంఖ్యలో ఏడు శాతానికి మించి ఇవ్వడానికి లేదు. అలాగే ఉద్యోగుల కోటా గ్రీన్‌కార్డుల్లో ఏ ఒక్క దేశానికైనా మొత్తం కార్డుల్లో రెండు శాతానికి మించి ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అమెరికాలో భారత టెకీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఏడాదికి ఒక దేశానికి (ఆ దేశ పౌరులకు) జారీచేసే గ్రీన్‌కార్డులపై పరిమితి ఉన్నందున భారతీయుల దరఖాస్తులు భారీగా పోగుపడుతున్నాయి. – సాక్షి నాలెడ్జ్ సెంటర్

పాయింట్ల కేటాయింపు ఇలా..

ఆంగ్ల ప్రావీణ్యం..

ఆంగ్ల భాష ప్రావీణ్యాన్ని ప్రత్యేక టెస్టుల పరీక్షించి వచ్చే పర్సంటేజీని పరిగణలోకి తీసుకుంటారు.

60% కంటే తక్కువ	0
60-80%	6
80-90%	10
90% కంటే ఎక్కువ	11
100%	12

చదువు

అమెరికాలో పీహెచ్‌డీ చేస్తే	13
ఇతర దేశాల్లో పీహెచ్‌డీకి	10
స్టెమ్‌లో పీజీ (అమెరికా)	8
ఇతర దేశాల్లో పీజీ	7
అమెరికాలో డిగ్రీ	6
ఇతర దేశాల్లో డిగ్రీ	5
అమెరికాలో హైస్కూల్ డిప్లొమా	1
ఇతర దేశాల డిప్లొమా	1

(స్టెమ్ కోర్సులు: సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్)

వయసు

18-21 ఏళ్లు	6
22-25 ఏళ్లు	8
26-30 ఏళ్లు	10
31-35 ఏళ్లు	8
36- 40 ఏళ్లు	6
41-45 ఏళ్లు	4
46-50 ఏళ్లు	2
50 ఏళ్లు పైబడితే	0

(50 ఏళ్లు పైబడితే పాయింట్లేమీ రావు.. అయితే వీరు గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు)

వేతనం...

అమెరికాలో గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసిన వ్యక్తికి ఎంత ఎక్కువ వేతనం లభిస్తే... అంత ఎక్కువగా పాయింట్లు కేటాయిస్తారు. ప్రత్యేక నిపుణులకే కంపెనీలు అధిక వేతనాలు ఇస్తాయి కాబట్టి అమెరికన్ల ఉద్యోగాలు ఇతరులు తన్నుకుపోయే అవకాశాన్ని నిరోధించే ఉద్దేశంతో దీన్ని పెట్టారు. అమెరికాలో 2016 లెక్కల ప్రకారం సగటు వార్షిక వేతనం 55,775 డాలర్లు. రాష్ట్రాలను బట్టి ఇది మారుతుంది. ఆయా రాష్ట్రంలోని సగటు వేతనం కంటే ఎంత శాతం అధికంగా సంపాదిస్తే అన్ని ఎక్కువ మార్కులు ఇస్తారు.

300%	13 పాయింట్లు
150%	5

నోబెల్ లేదా తత్సమానమైన పురస్కార గ్రహీతలకు 25 పాయింట్లు, ఒలింపిక్‌లో స్వర్ణ పతకం లేదా అంతర్జాతీయ మీట్‌లలో విజేతలకు 15 పాయింట్లు ఇస్తారు.

సైన్యంపై ఉగ్రదాడి

మేజర్, జవాన్ మృతి.. గాలింపు చర్యలు కొనసాగుతుండగా ఘటన


ఉగ్రవాది సోహైల్ అంత్యక్రియలకు వచ్చిన మరో ఉగ్రవాదిని వేదికపైకి లాగుతున్న వేర్పాటువాదులు

శ్రీనగర్: కశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో భద్రతా దళాల బృందంపై మిలిటెంట్లు కాల్పులు జరపడంతో ఓ మేజర్, జవాన్ చనిపోయారు. మరో జవాన్ గాయపడ్డాడు. మిలిటెంట్ల కదలికపై సమాచారం అందటంతో గురువారం జైనాపురా గ్రామంలో భద్రతా దళాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఈ సమయంలో ఉగ్రవాదులు కాల్పులకు దిగటంతో మేజర్ కమలేశ్ పాండే, జవాన్లు టాంజిన్ చుల్టిమ్, కిర్పాల్ సింగ్ గాయపడ్డారు. వారిని వైద్యం కోసం హుటాహుటిన ఆర్మీ 92 బేస్ ఆసుపత్రికి తరలించగా మేజర్ పాండే, జవాన్ టాంజిన్ మృతి చెందారని ఆర్మీ అధికారులు ప్రకటించారు. దాడి జరిగిన చోట భద్రతా దళాలు గాలింపు చర్యలను కొనసాగించినా మిలిటెంట్లను పట్టుకోలేకపోయాయి. ఉత్తరాఖండ్‌లోని ఆల్మోరా నివాసి అయిన మేజర్ పాండేకు భార్య, రెండేళ్ల కూతురు న్నారు. జవాన్ టాంజిన్(25) స్వరాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ కాగా, ఆయన 2012 సెప్టెంబర్‌లో సైన్యంలో చేరారు. అమర వీరులకు జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ నివాళులర్పించారు.

ఇద్దరు ఉగ్రవాదుల హతం: కశ్మీర్ లోయలో ఉగ్రకార్యకలాపాలు విస్తరిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. కుల్గాం జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సంస్థకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మే నెలలో ఓ బ్యాంకుకు నగదును తీసుకెళ్తున్న వ్యానుపై జరిగిన దాడిలో వీరిలో ఒకరికి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మిలిటెంట్లు ఉన్నారన్న సమాచారం అందిన తరువాత గోపాల్‌పురా గ్రామంలో భద్రతా దళాలు బుధవారం రాత్రి గాలింపు చర్యలు ప్రారంభించాయని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ఆ తరువాత జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు స్థానిక మిలిటెంట్లు హతమయ్యారని తెలిపారు. సంఘటనా స్థలం నుంచి రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మృతులను అకిబ్ హుస్సేన్ ఇటూ, సోహైల్ అహ్మద్ రాథర్‌గా గుర్తించారు.

ఏలియన్స్ నుంచి భూమిని రక్షించే ఉద్యోగం!

వాషింగ్టన్: అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఓ ఉద్యోగ భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఈ ఉద్యోగంలో చేరినవారి పనేంటో తెలుసా? గ్రహాంతర వాసుల నుంచి భూమిని రక్షించడం. అసలు ఇలాంటి ఉద్యోగమంటూ ఒకటుంటుందని మీకు తెలుసా? కానీ 2006 నుంచే నాసాలో కేథరిన్ కోన్లీ అనే మహిళ ఈ ఉద్యోగం చేస్తోంది. ఐరోపా అంతరిక్ష సంస్థలోనూ ఈ తరహా ఉద్యోగం ఉంది. తాజాగా కేథరిన్ బదిలీపై వెళుతుండటంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. తిరిగి భర్తీ చేసేందుకు నాసా ప్రకటన విడుదల చేసింది. ఇంజినీరింగ్, భౌతిక శాస్త్రాల అధునాతన విద్యలో డిగ్రీతోపాటు అనుభవం ఉండి, ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో కనీసం ఏడాదిపాటు విధులు నిర్వర్తించినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వేతనం ఏడాదికి 1.87 లక్షల డాలర్లు.

రెండోరోజూ ఐటీ దాడులు


- కర్ణాటక మంత్రి సన్నిహితుల ఇళ్లల్లో భారీగా ఆస్తులు స్వాధీనం

సాక్షి, బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ సీనియర్ నేత, ఇంధన శాఖ మంత్రి డీ.కే శివకుమార్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మంత్రితో పాటు ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లు, కార్యాలయాలపై గురువారం కూడా ఐటీ దాడులు కొనసాగాయి. శివకుమార్ పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు అందింది. గురువారం సోదాల్లో శివకుమార్‌కు చెందిన ఢిల్లీలోని ఇంటి నుంచి రెండు సూట్‌కేసుల్లో స్థిర, చరాస్తుల పత్రాల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శివకుమార్ సన్నిహితుడైన జ్యోతిష్యుడు ద్వారకనాథ్, ఎమ్మెల్సీ రవి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ రవి నుంచి రూ.22 కోట్ల విలువైన ఆస్తిపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ద్వారకనాథ్ ఇంట్లో నాలుగు పెట్టెలనిండా ఆస్తిపత్రాలు లభ్యమయ్యాయి. మంత్రి బినామీలుగా భావిస్తున్న సచిన్ నారాయణ, బాలాజీ సుభాష్, మామ తిమ్మయ్య ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోనే ఉంటున్న శివకుమార్ సోదరి పద్మ ఇంట్లో పెద్దమొత్తంలో బంగారు, వెండి నగలు దొరికినట్లు సమాచారం. గురువారం రాత్రి పొద్దు పోయేంతవరకు దాదాపు రూ.20 కోట్ల నగదు, బంగారు, వెండి ఆభరణాలు, వందల కోట్ల విలువైన స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఇంటికి వెళ్లిపోతాం: ఐటీ దాడుల నేపథ్యంలో తమను గుజరాత్ పంపాలని బెంగళూరులోని ఈగల్టన్ రిసార్ట్‌లో ఉన్న గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. దీంతో పీసీసీ అధ్యక్షుడు పరమేశ్వర్ హుటాహుటిన రిసార్టుకు వెళ్లి ఎమ్మెల్యేలతో మాట్లాడారు. వారు బెంగళూరులోనే కొనసాగేలా ఒప్పించారు.

పట్టుకున్నారుగా.. శుభాకాంక్షలు!

ఆర్మీ అధికారితో ఉగ్రవాది దుజానా చివరి సంభాషణ



శ్రీనగర్: లష్కరే టాప్ కమాండర్ అబూ దుజానా మంగళవారం కశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమైన విషయం తెలిసిందే. అయితే ఎన్‌కౌంటర్‌కు ముందు ఓ ఆర్మీ అధికారి దుజానాతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. స్థానికులతో దుజానా నక్కిన ఇంటికి ఫోన్ చేయించిన ఆ అధికారి అతనితో జరిపిన సంభాషణ వివరాలివి.

దుజానా: ఎలా ఉన్నారు?

అధికారి: నేనెలా ఉన్నానో వదిలేయ్. నువ్వెందుకు లొంగిపోవడం లేదు?

దుజానా: ఎందుకు లొంగిపోవాలి? ప్రాణాలు అర్పించడానికే ఇంటిని వదిలి వచ్చాను. ఈరోజైనా, రేపైనా నేను చనిపోవాల్సిందే.

అధికారి: తల్లిదండ్రుల గురించి ఆలోచించు.

దుజానా: నేను ఇంటి నుంచి బయటకు వచ్చిన రోజే వాళ్లు చనిపోయారు.

అధికారి: ప్రస్తుతం కశ్మీర్‌లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో నీకు తెలుసు కదా. ఇదంతా ఆటలో భాగంగా జరుగుతోంది.

దుజానా: నాకు వ్యవస్థ గురించి, కశ్మీర్‌లో పరిస్థితుల గురించి పూర్తిగా తెలుసు. ఎవరైనా ఆటలు ఆడాలనుకుంటే నేనేం చేయగలను? ఇంకేంటి విశేషాలు? మీరెలా ఉన్నారు?

అధికారి: దీనికంతటికి ఇది సరైన సమయం కాదు. మేము బాగానే ఉన్నాం.

దుజానా: (నవ్వుతూ..) కొన్నిసార్లు మీరు మా కంటే ముందున్నారు. మరికొన్ని సార్లు మేము ముందున్నాం. ఏదైతేనేం చివరికి మమ్మల్ని పట్టుకున్నారు. మీకు శుభాకాంక్షలు.

అధికారి: మేమెవరిని చంపాలనుకోవట్లేదు.

దుజానా: మీకు సమాచారం ఇచ్చిన వ్యక్తులు నేను చనిపోవాలని కోరుకుంటున్నారు.

అధికారి: ఇది జిహాద్(పవిత్ర యుద్ధం) కాదు. అది మీకు కూడా తెలుసు.

దుజానా: పోనివ్వండి. ఇప్పుడేం చేయలేం.

అధికారి: అయితే లొంగిపోండి. మీరు మాత్రమే ఇతరులకు దిశానిర్దేశం చేయగలరు. కశ్మీర్‌లో రక్తపాతాన్ని ఆపగలరు.

దుజానా: కశ్మీర్‌లో రక్తపాతానికి నేను కారణం కాదు. అది ప్రజలందరికి తెలుసు.

అధికారి: లష్కరేలో నువ్వే ముఖ్యమైన కమాండర్‌వి. ప్రజలకు వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత నీపైన ఉంది.

దుజానా: సరే నేను చూస్తాను... అంటూ కాల్ కట్ చేశాడు.

యుద్ధం పరిష్కారం కాదు!

భారత్ ఓపికగా, నియంత్రణతో ముందుకెళ్తోంది

- చైనాతో ఉద్రిక్తతలపై సుష్మాస్వరాజ్..
- ఉగ్రవాదం వీడితేనే పాక్‌తో చర్చలు

న్యూఢిల్లీ: చైనాతో నెలకొన్న సరిహద్దు సమస్యకు చర్చలే ఏకైక పరిష్కార మార్గమని విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ గురువారం పార్లమెంటులో వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారంలో భారత్ చాలా ఓపికగా వ్యవహరిస్తోందని మంత్రి పేర్కొన్నారు. డోక్లా సరిహద్దు సమస్యతోపాటుగా ఎన్ఎస్‌జీలో భారత సభ్యత్వం, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై ఐరాస ఆంక్షల విషయాల్లోనూ చైనాతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని సుష్మ తెలిపారు. భారత విదేశాంగ విధానం, వ్యూహాత్మక భాగస్వాములతో వ్యవహరిస్తున్న విధానం అనే అంశంపై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా 'ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు ఓపిక, నియంత్రణ కీలకం. అందుకే మనం ఓపికగా ఉంటూ మాటల్లో నియంత్రణ పాటిస్తున్నాం' అని మంత్రి పేర్కొన్నారు. డోక్లాం వివాదంపై నెలరోజులుగా అనుసరించిన తీరును మంత్రి సభకు వివరించారు. 'ప్రతి సమస్యకు యుద్ధమే పరిష్కారం కాదు. అందుకే నేర్పుతో దౌత్యపరంగా సమస్య పరిష్కారం కావాలి' అని సుష్మ వెల్లడించారు.

ఉగ్రవాదం వీడితేనే..

ఉగ్రవాదానికి ముగింపు పలికినపుడే పాకిస్తాన్‌తో చర్చలు ప్రారంభమవుతాయని కూడా సుష్మ స్పష్టం చేశారు. 'ఒక వైపు నుంచే చర్చలు జరగాలని కోరుకోవటం సరికాదు. ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి జరగవు. వారు (పాక్) ఉగ్రవాదానికి సాయం చేయటం ఆపినపుడే.. మనం చర్చలు ప్రారంభిస్తాం' అని స్పష్టం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా సార్క్‌దేశాధినేతలను ఆహ్వానించిన విషయాన్ని సుష్మ గుర్తుచేశారు. పాక్ సహా పొరుగు దేశాలన్నింటితో సత్సంబంధాల కోసమే తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కాగా, చైనాతో సరిహద్దుపై వివాదం జరుగుతుంటే రాహుల్‌గాంధీ చైనా దౌత్యవేత్తతో సమావేశమవటంపై సుష్మ మండిపడ్డారు. 'ముందుగా మీరు (కాంగ్రెస్) మన ప్రభుత్వం నుంచి వివరాలు తీసుకున్నాక చైనా అధికారిని కలవాల్సింది' అని మంత్రి పేర్కొన్నారు. కాగా, ఓబీఓఆర్‌పై కాంగ్రెస్ నేత రాజీవ్ శుక్లా చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమని రాజ్యసభలో విపక్ష నేత గులాంనబీ ఆజాద్ పేర్కొన్నారు.

'చిట్‌ఫండ్'లపై చట్టం సిద్ధమవుతోంది: జైట్లీ

చిట్‌ఫండ్ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతున్న ప్రజలను కాపాడేందుకు తీసుకొస్తున్న చట్టం ముసాయిదా సిద్ధమవుతోందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పష్టం చేశారు. లోక్‌సభలో బ్యాంకింగ్ నియంత్రణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

ప్రమాదపుటంచున 100 వంతెనలు: గడ్కారీ

దేశంలోని వివిధ ప్రాంతాల్లో 100కుపైగా వంతెనలు ప్రమాదపుటంచున ఉన్నాయని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కారీ స్పష్టం చేశారు. వీటిపై అత్యవసరంగా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని లోక్‌సభలో మంత్రి వెల్లడించారు. వీటి భద్రతను పెంచేందుకు అధికారులు కార్యాచరణ ప్రారంభించారన్నారు. 'దేశంలోని మొత్తం లక్షా60వేల వంతెనల భద్రతాప్రమాణాలను అధికారులు తనిఖీ చేశారు. అందులో 100 పైగా వంతెనలు బలహీన స్థితిలో ఉన్నాయి. అవి ఎప్పుడైనా కూలిపోవచ్చు' అని చెప్పారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థలో రూ. 7.5 కోట్ల స్కాంపై విచారణ జరుపుతామన్నారు.

కళ్లజోడుతో విద్యుత్!



ఫొటోలో కనిపిస్తున్న కళ్లజోడును చూశారుగా.. ఇవి సోలార్ గాగుల్స్. సూర్యరశ్మిని విద్యుత్‌గా మారుస్తాయి. ఫ్రేమ్‌లో కన్పిస్తున్న సర్క్యూటరీ ద్వారా బ్యాటరీల్లో నిల్వ చేసుకోవచ్చు. సిలికాన్‌ను ఉపయోగించకుండా.. కేవలం సేంద్రియ పదార్థాలతో తయారైన సోలార్ ప్యానెల్స్‌ను ఇందులో వాడటం విశేషం. జర్మనీకి చెందిన కార్ల్‌ఫ్రూసర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు తయారు చేసిన ఈ పారదర్శక సోలార్ ప్యానెళ్లను కళ్లజోడులో వాడటం పెద్ద విశేషమేమీ కాదుగానీ.. ఈ రకమైన ప్యానెల్స్‌ను భవిష్యత్తులో మన కిటికీల్లో, భవనాల ముందువైపు వాడితే ఎక్కడికక్కడ కాలుష్యం లేని విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇంతకీ ఈ కళ్లజోడులోని సోలార్ ప్యానెల్స్‌తో ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుందో తెలుసా? దాదాపు 200 మిల్లీ వాట్లు. బధిర యంత్రాలు, కొన్ని రకాల ఫిట్‌నెస్ ట్రాకర్లకు ఈ విద్యుత్ సరిపోతుంది!

వాతావరణమార్పులతో ప్రొటీన్లు తగ్గుతాయి!



వాతావరణ మార్పుల ప్రభావంతో రాబోయే కాలంలో ఆహారంలోని ప్రొటీన్ల మోతాదు తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భారత్‌తోపాటు దక్షిణాసియా దేశాల్లో విస్తృతంగా వాడే వరి, గోధుమలపైనా దీని ప్రభావం ఉంటుందని వారు తెలిపారు. వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు మోతాదు పెరిగితే దిగుబడులు తగ్గుతాయని.. తద్వారా పోషకాల మోతాదుల్లోనూ తేడా వస్తుందని ఇప్పటికే అంచనాలు ఉన్నాయి. అయితే ఈ నష్టం ఎంతన్నది తొలిసారి బోస్టన్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. వరి, గోధుమ, బార్లీ, బంగాళాదుంపల్లో వరుసగా 7.6 శాతం, 7.8 శాతం, 14.6 శాతం, 6.4 శాతం మేర ప్రొటీన్ల మోతాదు తగ్గుతుందని సామ్యుల్స్ పేర్కొన్నారు. ఇలా ప్రొటీన్లు తగ్గిపోతే ఒక్క భారతదేశంలోనే దాదాపు 5.3 కోట్ల మందిలో ప్రొటీన్ల లోపం తలెత్తే ప్రమాదముందని సామ్యూల్స్ హెచ్చరించారు. కార్బన్ డయాక్సైడ్ మోతాదులను వీలైనంత వేగంగా, గణనీయంగా తగ్గించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాల్సిన అవసరాన్ని తమ పరిశోధన గుర్తు చేస్తోందని చెప్పారు.

కరెంటు, CO_2తో ప్రొటీన్ పౌడర్



లండన్: సహజంగా మనకు గుడ్లు, ఆకుకూరలు, తృణధాన్యాల నుంచి ప్రోటిన్ లభిస్తుంది. కానీ ఇవేవీ కాకుండా కరెంటు, కార్బన్ డయాక్సైడ్‌ను ఉపయోగించి శాస్త్రవేత్తలు ప్రొటీన్ పౌడర్‌ను తయారుచేశారు. పెరిగిపోతున్న జనాభాకు ఆహార ధాన్యాలు ఎంత పండించినా సరిపోవడం లేదు. దీంతో కృత్రిమ పద్ధతుల్లో ఆహార పదార్థాల తయారీపై పరిశోధకులు దృష్టిసారించారు. వారి పరిశోధనలు ఫలించి ప్రొటిన్ పౌడర్‌ను తయారు చేశారు. ఈ పౌడర్‌ను తయారు చేయడానికి కరెంటు, నీరు, కార్బన్‌డయాక్సైడ్, సూక్ష్మజీవులను వినియోగించా రు. వీటన్నింటిని బయోరియాక్టరులో వేసి ఎలక్ట్రోలైసిస్ ప్రక్రియ ద్వారా ప్రొటీన్ పౌడర్‌ను తయారుచేశారు. దీనిలో సూక్ష్మజీవులు మిశ్రమాన్ని పౌడర్ రూపంలో మార్చడంలో ప్రముఖ పాత్ర పోషించాయని, ఇలా తయారైన పౌడరులో 50 శాతం ప్రొటీన్‌తో పాటు 25 శాతం కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, న్యూక్లిక్ ఆమ్లాలు కూడా ఉన్నాయని తెలిపారు. కిరణజన్య సంయోగక్రియలో ద్వారా వెలువడే శక్తితో పోలిస్తే ఈ పద్ధతిలో 10 రెట్లు ఎక్కువ శక్తి విడుదలైందన్నారు.



వెంకయ్యను కలసిన తెలుగు రాష్ట్రాల ఎంపీలు

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడిని తెలుగు రాష్ట్రాల ఎంపీలు గురువారం ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రులు అశోక్‌గజపతిరాజు, బండారు దత్తాత్రేయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాదరావు, టీడీపీ, టీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు వెంకయ్యను కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి అన్ని రాజకీయ పార్టీలూ తనకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని పార్టీలూ ఒకేతాటిపై నడవడం సంతోషకరమన్నారు. ఇక నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన సమస్యలను తన స్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఏపీలో మహిళల రక్షణకు 'అభయ'

- ప్రాజెక్టును మంజూరు చేసిన కేంద్రం
- తొలి విడతగా రూ.56 కోట్లు కేటాయింపు
- తొలుత విజయవాడ, విశాఖల్లో అమలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని మహిళల రక్షణకు ఉద్దేశించి 'అభయ' పేరుతో ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. ఢిల్లీలో జరిగిన 'నిర్భయ' తరహా కేసులు రాష్ట్రంలో ఎక్కడా చోటు చేసుకోకుండా.. ఏ సమయంలోనైనా మహిళలు స్వేచ్ఛగా ప్రయాణించేలా చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇందుకోసం తొలివిడతగా రాష్ట్రానికి కేంద్రం రూ.56 కోట్లు కేటాయించింది. ఈ నిధుల్ని రాష్ట్ర రవాణాశాఖ ఖాతాకు బదిలీ చేసింది. ఆపదలో ఉండే మహిళల భద్రతకోసం 'అభయ' పేరిట నూతన ప్రాజెక్టు చేపట్టేందుకు సాయం చేయాలంటూ కేంద్రాన్ని కోరిన రాష్ట్ర రవాణా శాఖ.. రూ.వందకోట్లు కేటాయిస్తే రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలు, నగరాల్లో అమలు చేస్తామని విన్నవించింది. ఈ ప్రతిపాదనల్ని నీతిఆయోగ్ పరిశీలనకు కేంద్రం పంపింది. వాటికి నీతి ఆయోగ్ ఆమోదం తెలపడంతో తొలివిడతగా రూ.56 కోట్లు మంజూరయ్యాయి. వీటిని ఖర్చుచేస్తే రెండోవిడత నిధులిస్తామని కేంద్రం తెలిపింది.

ఇదీ ప్రాజెక్టు..



క్యాబ్‌లు, ట్యాక్సీలు, ఆటోల్లో ప్రయాణించే మహిళలకు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) ఆధారంగా పోలీస్, రవాణా శాఖలకు సమాచారం చేరవేసేలా 'అభయ' ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకోసం 'అభయ' మొబైల్ యాప్ రూపకల్పన చేశారు. 'అభయ' ప్రాజెక్టు అమల్లోకి వస్తే క్యాబ్‌లు, ఆటోలకు జీపీఎస్ పరికరాలు అమర్చుకోవాల్సి ఉంటుంది. ఇటీవలికాలంలో రాష్ట్రంలో క్యాబ్‌ల సంఖ్య పెరిగింది. 79 వేల వరకు క్యాబ్‌లు ఉన్నట్టు రవాణా శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఆటోలు 4.50 లక్షల వరకు ఉన్నాయి. ఇవేగాక ప్రయాణికుల్ని చేరవేసే వాహనాలన్నింటిలో జీపీఎస్ పరికరాలు అమర్చాలి. రవాణా, పోలీసుశాఖ సిబ్బంది కాల్‌సెంటర్లు, కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తారు. మహిళలకు తమ ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులెదురైతే మొబైల్ యాప్ నుంచి సంబంధిత వాహనం నంబరు పంపితే వాహనం ఎక్కడుందో జీపీఎస్ ద్వారా తెలుసుకుని పట్టుకునేందుకు వీలుంటుంది. తొలుత ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని విశాఖ, విజయవాడల్లో 'అభయ' ప్రాజెక్టును అమలు చేస్తారు. ఇక్కడ విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు. కాగా, ఈ ప్రాజెక్టుకోసం కేంద్రం కేటాయించిన నిధులకు రాష్ట్రప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలపాల్సి ఉందని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు 'సాక్షి'తో పేర్కొన్నారు.

డ్యామ్‌ల మరమ్మతుకు రూ.400 కోట్లివ్వండి

తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కార్ లేఖ

టీ.నగర్ (చెన్నై): కృష్ణా జలాలను తమిళనాడుకు విడుదల చేసేందుకు పలు డ్యామ్‌లకు మరమ్మతు చేయాల్సి ఉన్నందున రూ.400కోట్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది. కృష్ణా జలాల ఒప్పందం ప్రకారం ఏపీ నుంచి రావాల్సిన నీటిని పొందేందుకు తమిళనాడు అధికారులు లేఖలు రాస్తున్నారు. దీనికి బదులుగా ఏపీ ప్రభుత్వం డ్యామ్‌ల మర్మతులకు నిధులు కోరినట్లు సమాచారం.

రూ.19.35 కోట్ల పెట్టుబడి రాయితీ విడుదల

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గత ఏడాది ఖరీఫ్‌లో కరువువల్ల 33 మండలాల్లో పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పెట్టుబడి రాయితీ విడుదల చేసింది. గతంలో 268 మండలాల్లో పంటలు నష్టపోయిన వారికి పెట్టుబడి రాయితీ విడుదల చేసిన ప్రభుత్వం ఇప్పుడు మిగిలిన 33 మండలాలకు కూడా విడుదల చేసింది. 33 మండలాల్లో 52,067 మంది రైతులకు పెట్టుబడి రాయితీ నిమిత్తం రూ.19.35 కోట్లు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ మన్మోహన్‌సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

వెండివాకిలి వద్ద ఇనుప నిచ్చెనలు

- వేగంగా సాగుతున్న పనులు
- టీటీడీ మరో వివాదాస్పద ప్రయోగం!

సాక్షి, తిరుమల: కాలిబాట దివ్యదర్శనం రద్దు చేసి విమర్శల నేపథ్యంలో తర్వాత టైం స్లాట్‌గా మార్చుకున్న టీటీడీ తాజాగా మరో వివాదానికి తెరతీసింది. వైఖానస ఆగమ విరుద్ధంగా వెండివాకిలి వద్ద ఇనుప నిచ్చెనలు ఏర్పాటు చేసి, దానిపై భక్తులను వెలుపలకు తరలించే పనులకు శ్రీకారం చుట్టింది. తిరుమల ఆలయం మూడు ప్రాకారాల్లో నిర్మితమైంది. ఇందులో మహద్వార గోపురం, వెండివాకిలి గోపురం, ఆనంద నిలయం ఉంది. రెండో ప్రవేశ మార్గమైన వెండివాకిలి ప్రాకారాన్ని 12వ శతాబ్దంలో నిర్మించారు. స్వామివారిని దర్శించుకునేందుకు, తిరిగి వెలుపలకు వచ్చేందుకు ఇదే మార్గం. ఇరుకైన ఈ మార్గం వల్ల భక్తుల మధ్య తోపులాట జరుగుతోంది. టీటీడీ అధికారులు ఇటీవల దీనిపై దృష్టిసారించారు. ఇందులో భాగంగా శ్రీవారిని దర్శించుకుని వెలుపల వచ్చేందుకు వెండివాకిలి ద్వారం పక్కనే ఇనుప నిచ్చెనలు నిర్మించే పనులు ప్రారంభించారు. 3 అడుగుల మందం, 30 అడుగుల ఎత్తులోని ప్రాకారానికి తూర్పు, పడమర దిశగా రెండు నిచ్చెనలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్మాణం పూర్తైతే భక్తులు నిచ్చెన మార్గంలో 30 అడుగులు ఎత్తులో పైకిఎక్కి, తిరిగి మరో 30 అడుగులు దిగాల్సి ఉంటుంది.



వెండివాకిలి వద్ద నిర్మాణదశలో ఇనుప మెట్లు

అపచారం..!: గర్భాలయంలో మూలమూర్తి ఉపధ్యక ఉన్న పుణ్యప్రదేశంలో స్వయంవ్యక్త సాలగ్రామ మూర్తిగా ఆవిర్భవించారు. వైఖానస ఆగమ నిబంధనల ప్రకారం ఆ మూర్తి కంటే ఎత్తులో ఎవరూ నడవటానికి వీల్లేదు. కైంకర్యాలు ఉన్న సందర్భంలో దీక్షా వస్త్రాలు ధరించిన అర్చకులు మాత్రమే స్వామికంటే ఎత్తులోని ప్రాకారాలపై కాలు మోపి పూజలు చేస్తుంటారు. కాగా తాజా వివాదాస్పద నిర్ణయంపై టీటీడీ అధికారులు ఎవరూ మాట్లాడటం లేదు. కనీసం ఆలయ జీయర్లు కూడా దీనిపై స్పందించడం లేదు.



వేళకు రారు.. పాఠాలు చెప్పరు!

- ఇలాంటి టీచర్లు మాకొద్దంటూ స్కూల్‌కు తాళం
- కర్నూలు జిల్లా చింతమానుపల్లెలో ఘటన



పాఠశాలకు తాళం వేస్తున్న చింతమానుపల్లె వాసులు


సి.బెళగల్: 'వేళకు రారు.. పాఠాలు చెప్పరు.. ఇలాంటి టీచర్లు మాకొద్దు' అంటూ కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం చింతమానుపల్లె గ్రామస్తులు గురువారం పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. చింతమానుపల్లె ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వంద మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇక్కడ విద్య బోధిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు విధి నిర్వహణలో పూర్తిగా అలసత్వం వహిస్తున్నారు. ఉదయం పది గంటలైనా స్కూలుకు రావటంలేదు. పైగా మధ్యాహ్నం 2.30 గంటలకే పాఠశాలను వదిలి వెళ్తున్నారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు గురువారం పాఠశాలకు తాళం వేశారు. తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించకుండా సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారని, గంటల తరబడి పిల్లలను బయట వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే టీచర్లు వంతుల వారీగా స్కూల్‌కు వస్తున్నారని ఆరోపించారు. అనంతరం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులతో.. 'మీరు ఇలా ఆలస్యంగా వచ్చి అయిష్టంగా పాఠాలు చెప్పనవసరం లేదు. తిరిగి ఇళ్లకు వెళ్లిపోవాల'ని సూచించారు. ఒకదశలో ఉపాధ్యాయులతో స్థానికులు వాదనకు దిగారు. అనంతరం గ్రామ యువకులు మండల కేంద్రానికి చేరుకుని ఎంపీడీవో సిద్ధాలింగమూర్తికి వినతపత్రం ఇచ్చారు.

ఎనిమిది మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

సాక్షి, అమరావతి: కొందరు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలె క్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. అలాగే పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్న కొందరికి పోస్టింగులు ఇచ్చింది. మొత్తం 8 మందికి బదిలీ, పోస్టింగు ఉత్తర్వులు ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనరేట్ (సీసీఎల్ఏ)లో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న వెంకటరమణా రెడ్డిని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టరు-2గా బదిలీ చేసింది.

నెలాఖరులోగా కొత్త జన్మభూమి కమిటీలు

- సమన్వయ కమిటీ సమావేశంలో నేతలకు చంద్రబాబు ఆదేశం
- రద్దు చేసినట్లే చేసి కొత్త వారితో మళ్లీ కొనసాగించాలని నిర్ణయం
- ఇసుక సరఫరాపై 52 శాతం అసంతృప్తి ఉందన్న సీఎం



సాక్షి, అమరావతి: జన్మభూమి కమిటీలు ఏర్పాటైనప్పటి నుంచి వాటి తీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రక్షాళన పేరుతో కొత్త సభ్యులను నియమించి వాటిని కొనసాగించాలని నిర్ణయించారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో దీనిపై నాయకులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కమిటీలు గ్రామాల్లో సమాంతర పాలన నిర్వహిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిని రద్దు చేస్తానని కొద్దిరోజుల నుంచి చంద్రబాబు చెబుతున్నారు. కానీ సమన్వయ కమిటీ సమావేశంలో వాటిని రద్దు చేసినట్లు ప్రకటించి నెలాఖరులోగా మళ్లీ నచ్చిన వారితో కొత్త కమిటీలు వేయాలని నాయకులను ఆదేశించారు. ఇలా చేయడం ద్వారా జన్మభూమి కమిటీలను ప్రక్షాళన చేశామని ప్రచారం చేస్తూ గతంలో మాదిరిగానే అన్ని పనులను వాటితోనే చేయించాలని సూచించారు. నంద్యాల ఉప ఎన్నిక వ్యవహారం సమావేశంలో చర్చకు రాగా అందరూ అక్కడికెళ్లి ఆయా వర్గాల వారిని ఆకర్షించాలని సూచించారు. శిల్పా చక్రపాణిరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంపైనా చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కాల్‌సెంటర్ ద్వారా నిర్వహించిన సర్వే వివరాలను చంద్రబాబు నాయకులకు వివరించారు. బెల్ట్ దుకాణాల రద్దుపై 95 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఇసుక సరఫరాపై ప్రజల్లో ఇంకా అసంతృప్తి ఉందని, 52 శాతం మంది వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. ఇసుక సరఫరా విధానంలో ఇంకా మార్పులు చేయాల్సి ఉందని ప్రతి జిల్లాకు నలుగురితో కమిటీ వేసి వారిచ్చే నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

టీఐఎస్ఎస్‌లో ఏపీ విద్యార్థులకు సీట్లు

సాక్షి, అమరావతి: సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి రంగాల్లో పరిశోధనలు చేస్తున్న టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)లో రాష్ట్రానికి 6 సీట్లు లభించనున్నాయి. ఏపీ ప్రభుత్వం స్పాన్సర్ చేసే ఈ బీఏ కోర్సు సీట్లకు విధివిధానాలు ఖరారు చేసి ఈ ఏడాది నుంచే కేటాయించనున్నారు. ప్రస్తుతం 60 సీట్లతో నడుస్తున్న హైదరాబాద్ క్యాంపస్‌లో మరో 6 సూపర్ న్యూమరరీ సీట్లను ఏపీకి కేటాయించనున్నారు. ఈమేరకు టిస్ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకొన్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో టిస్ డైరెక్టర్ ఎస్.పరశురామ్.. ఏపీ సాంకేతిక, కళాశాల విద్యా కమిషనర్ పండా దాస్ గురువారం ఎంవోయూపై సంతకాలు చేశారు. 1936లో ప్రారంభమైన టిస్ దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థల్లో ఒకటిగా పేరు పొందింది.



Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.



మనింట్లోనే ఉంది మహాలక్ష్మి!
ముస్తాబైతే
అచ్చం వరమహాలక్ష్మియే!
పూజించనక్కర్లేదు.
నైవేద్యం పెట్టనక్కర్లేదు.
మనింటి అమ్మాయి
వరాలు ఇస్తూనే ఉంటుంది.
ఇవాళ వరలక్ష్మీ వ్రతం
మన ఇంటి వరలక్ష్ములకు
అందమైన అలంకరణలు పట్టుచీరలు.

సిరి వరాలు

నీలం, బంగారు రంగు కలిసిపోతే వచ్చే మెరుపు ఈ చీర సొంతం. గులాబీ రంగు అంచు మీద అచ్చమైన జరీ జిలుగులు పండగ శోభను పెంచుతున్నాయి. దీనికి డిజైనర్ బ్లౌజ్‌ను జత చేయడంతో నవతరాన్ని 'పట్టు' అమితంగా ఆకట్టుకుంటుంది.

పట్టు చీరకు నిలువెల్లా అల్లుకున్న జరీ పువ్వుల సొగసు చూపుతిప్పుకోనివ్వడం లేదు. అదే రంగులో ఆకట్టుకునే అంచు లక్ష్మీ పూజలో వేయి దీపాల వెలుగులు విరబూయడానికి సిద్ధం అంటుంది.

ఈ తరం వరమహాలక్ష్మి మేనికి లైట్‌వెయిట్ పట్టుచీర కొంగొత్త కలలకు ఆహ్వానం పలకడానికి సిద్ధం అంటోంది. సంప్రదాయంలోనూ ఆధునికత తోడైతే అలంకరణ కొత్త రెక్కలు కట్టుకుంటుంది.

అమ్మ పట్టుచీర కొత్తగా రూపుకట్టాలంటే దానికి కొత్త హంగులు జతచేర్చాలి. అందుకు అచ్చమైన పట్టుచీరనే ఓ ఉదాహరణ. ముదురు పసుపు ప్లెయిన్ పట్టుచీరకు కళ తెచ్చే అంచు, చీరను మరింత హైలైట్ చేసే డిజైనర్ జాకెట్టు వేడుకకు వెయ్యింతల వెలుగులు తెస్తుంది.

పండగకళ రావాలంటే ఆకుపచ్చ రంగు ఇంటికి తోరణమవ్వాల్సిందే! శ్రావణలక్ష్మిని ఆహ్వానించాలంటే పచ్చరంగు పట్టుచీర జిలుగులు నలువైపులా పరుచుకోవాల్సిందే! చిన్న చిన్న జరీ బుటీతో సెల్ఫ్ బార్డర్‌తో ఆకట్టుకునే ఇలాంటి డిజైన్లు ఎన్నో మనసును కట్టడి చేస్తూనే ఉంటాయి.

నీలాకాశం ఇలకు దిగితే.. ఆ చుక్కలు నట్టింట్లో నడయాడితే.. ఆ అందాన్ని, ఆనందాన్ని వర్ణించడం తరమా! మన ఇంటి వరమహాలక్ష్మి పట్టుచీరలో ఇలా కనువిందు చేస్తే కళ్లూ, మనసూ నిండి... ఆ ఇంట సిరిసంపదలు కొల్లలుగా జల్లులై కురవాల్సిందే!

కంజీవరం పట్టుచీరలో ఆకుపచ్చ, బంగారు రంగులు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. వీటికి ఆభరణాల జిలుగులు, పువ్వుల కళలు తోడై సంప్రదాయ వెలుగులు విరజిమ్ముతున్నాయి. శ్రావణలక్ష్మికి స్వాగతం పలుకుతున్నాయి.

పసుపు, కుంకుమ, పచ్చదనం.. ఈ మూడింటి రూపం శ్రీమహాలక్ష్మి. ఆ కళ కనుల నిండుగా మెరవాలంటే పట్టుచీరతో ముస్తాబు అవ్వాల్సిందే. చీర జరీ జిలుగులు మోములో పువ్వులై విరియాల్సిందే! మేని వెలుగులు ముచ్చటగొలపాలంటే ఆభరణాల కాంతులు అణకువగా ఉండాల్సిందే!

ఆత్మీయం

శుభాలకు స్వాగతం...



లోకమంతా డబ్బు చుట్టూతానే తిరుగుతూ ఉంటుందని ధనమూలం ఇదం జగత్ అనే లోకోక్తి చెబుతోంది. అది నిజం. నిత్యం లేచింది మొదలు, నిద్రించేదాకా ప్రతి ఒక్క దానికీ డబ్బు అవసరమే. అందుకే అందరికీ డబ్బు మీద ప్రేమ. డబ్బులిచ్చే దేవతల మీద అధిక భక్తి. అందులోనూ వరాలనిచ్చే వరలక్ష్మీదేవత అంటే ఇంకా ఎక్కువ భక్తి. ఈ రోజు ఆమె అనుగ్రహం పొందడం కోసం శాయశక్తులా పూజలు, వ్రతాలు చేస్తుంటారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటారు. ఒంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటారు. అయితే, మనసును మాత్రం పట్టించుకోరు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారు మన ఇంట కాలు పెట్టాలని వాకిళ్లను ఏ విధంగా అయితే బార్లా తెరుచుకుని ఉంటామో, మనసులోకి సానుకూల భావనలు రావాలని, ధనాత్మకమైన ఆలోచనలు కలగాలని మనసును కూడా అదేవిధంగా తెరిచి ఉంచుకోవాలి. మురికి పట్టిన భావాలను, ఆలోచనలను శుభ్రం చేసుకోవాలి. కుళ్లుబుద్ధిని కడిగేయాలి. పిరికి మాటలను, పిరికి భావాలను తరిమి కొట్టాలి. ధైర్యసాహసే లక్ష్మీ అన్నారు కాబట్టి, మనసులో ధైర్యాన్ని నింపుకోవాలి. కుటుంబ సభ్యుల పట్ల, తోటివారి పట్ల ప్రేమను నింపుకోవాలి. పదిమందికీ సాయం చేయాలన్న భావనను కలిగి ఉండాలి. ఐశ్వర్యమంటే కేవలం డబ్బు ఒక్కటే కాదు, ఆయుష్షు, ఆరోగ్యం, ధన, కనక వస్తు, వాహనాలు, దాసదాసీ జనం, యశస్సంపదలు, నిన్ను ప్రేమించే వారు కూడా అని తెలుసుకోవాలి. ఈ వరలక్ష్మీ వ్రతం రోజున సానుకూల భావనలతో మనసును నింపుకుందాం. అందుకు సిద్ధమేనా మరి!

గుడ్ ఫుడ్

పొట్లతో హెల్త్‌కు మెట్లు




జ్వరం తగ్గాక ఆరోగ్యకరమైన ఆహారం అవసరమంటూ కొద్దిరోజుల పాటు పథ్యంగా ఇచ్చే కూరల్లో పొట్లకాయ ఒకటి. దాని విశిష్టత ఏమిటన్నది ఈ ఉదాహరణతోనే తెలుస్తోంది.

- పొట్లకాయ డయాబెటిస్‌ను నివారిస్తుంది. అంతే కాదు... చైనీస్ మెడిసిన్లో పొట్లకాయను డయాబెటిస్ చికిత్స కోసం వినియోగిస్తుంటారు. ఇక ఇందులో క్యాలరీలు చాలా తక్కువ కాబట్టి డయాబెటిస్ రోగులు దీన్ని నిరభ్యంతరంగా ఉపయోగించవచ్చు.
- గుండెదడ (పాల్పిటేషన్) వంటి గుండెజబ్బులను పొట్లకాయ సమర్థంగా నిరోధిస్తుంది. గుండెపై ఒత్తిడిని తొలగించి, రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూసే గుణం పొట్లకాయలో ఉంది.
- కామెర్ల వంటి వ్యాధులు వచ్చి కోలుకుంటున్నవారు పొట్లకాయను తినడం వల్ల కాలేయం మీద ఒత్తిడి బాగా తగ్గుతుంది. ఇలా కాలేయం త్వరగా కోలుకునేలా పొట్లకాయ తోడ్పడుతుంది.
- పొట్లకాయలో పీచుపదార్థాలు ఎక్కువ. అందుకే జీర్ణకోశ వ్యాధుల నివారణకు, ఆహారం బాగా జీర్ణం కావడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి పొట్లకాయ ఉపకరిస్తుంది.
- పొట్లకాయ చుండ్రును కూడా అరికడుతుంది. మళ్లీ రాకుండా నివారిస్తుంది.
- పొట్లకాయలో అన్ని రకాల ఖనిజలవణాలు ఉన్నాయి. ఎన్నో సూక్ష్మపోషకాలను (మైక్రోన్యూట్రియెంట్స్‌ను) సమకూర్చే అద్భుత ఆహారం ఇది.

బ్యూటిప్స్

పట్టు చీర... పసిబిడ్డతో సమానం

- పట్టు చీరను కొనడం ఒక ఎత్తయితే, దానిని మెయిన్‌టెయిన్ చేయడం మరొక ఎత్తు. పట్టు చీరలను ఇంట్లో వాష్ చేయవచ్చా? తరతరాలుగా వేధిస్తున్న ప్రశ్న. పట్టు చీరను ఇంట్లోనే వాష్ చేయవచ్చు...
- మొదటి మూడు ఉతుకులకూ ఎటువంటి సబ్బులు వాడరాదు. చీరను చన్నీటిలో ముంచి తీసి ఆరవేయాలి. ఆ తర్వాత ఉతుకుల్లో కూడా గాఢతతో కూడిన రసాయనాల సబ్బులను వాడరాదు. మైల్డ్ డిటర్జెంట్స్ లేదా ప్రొటీన్ షాంపూలనే వాడాలి.



- చీర మెయిన్ కలర్, అంచు, పల్లు కాంట్రాస్ట్ కలర్స్ అయితే ఉతికేటప్పుడు చీరంతటినీ ఒకేసారి నీటిలో ముంచరాదు. అంచుల వరకు నీటిలో ముంచి ఆరేయాలి. తర్వాత పల్లును నీటిలో ముంచి ఆరేయాలి. ఆ తర్వాత అంచులను, పల్లును కట్టేసి, చీర బాడీని నీటిలో ముంచి ఆరవేయాలి. ఆరవేసేటప్పుడు నీరు పొడి ప్రదేశంలోకి జారకూడదు. అలా జారితే ఆ రంగు మరో రంగు మీద పడుతుంది.
- పట్టుచీరలను నేరుగా ఎండ తగిలేటట్లు ఆరవేయకూడదు. సూర్యరశ్మి వేడి తగులుతూ నేరుగా సూర్యకిరణాలు సోకని ప్రదేశాల్లో (వరండాల వంటి చోట) ఆరవేయాలి.
- పట్టు వస్త్రాలను బ్రష్‌తో రుద్దకూడదు. గట్టిగా పిండకూడదు, నీరుకారిపోవడానికి మెలితిప్పకూడదు. మెల్లగా చేత్తో నొక్కుతూ నీటిని పిండాలి.

ఒక్కమాటలో చెప్పాలంటే పట్టు చీరను హ్యాండిల్ చేయడం, పసిబిడ్డను హ్యాండిల్ చేయడం ఒక్కటే.

తెర పై

2017 తొలి సగం బాలీవుడ్‌కు మంచి రస్సా ఇచ్చింది. బాహుబలి 2 హిందీ డబ్బింగ్ వెర్షన్ రికార్డ్ కలెక్షన్లు సాధించి దానికి దక్షిణాది సత్తా చూపించింది. 2017 జూన్ వరకు జరిగిన బాలీవుడ్ రిలీజుల్లో షారూక్ ఖాన్ 'రయీస్', సల్మాన్ ఖాన్ 'ట్యూబ్‌లైట్' సినిమాలు ఉన్నా 'బాహుబలి' హిందీ డబ్బింగే తన వసూళ్లతో మొదటి వరుసలో నిలిచింది. ఈ సీజన్‌లో విజయం సాధించిన సినిమాల్లో హృతిక్ రోషన్ 'కాబిల్', అక్షయ్ కుమార్ 'జాలీ ఎల్ఎల్‌బి-2' ఉండగా చిన్న బడ్జెట్‌తో రిలీజయ్యి మంచి కలెక్షన్లు సాధించిన సినిమాగా ఇర్ఫాన్ ఖాన్ 'హిందీ మీడియం' నిలిచింది. అయితే 2017 మొదటి ఆరు నెలల్లో విడుదలైన సినిమాల కంటే నేటి నుంచి రాబోయే రోజుల్లో విడుదల కానున్న సినిమాలే ఎక్కువ ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా ప్రేక్షకులను ఊరిస్తూ ఉన్నాయి. వాటి వివరాలు చూద్దాం.



రాబోయే ఆరు నెలల్లో బాలీవుడ్‌లో రిలీజ్ కానున్న సినిమాలపై ఏక్ నజర్.

జబ్ హ్యారీ మెట్ సెజల్

దర్శకుడు ఇంతియాజ్ అలీ తన మొదటి సినిమా 'జబ్ వియ్ మెట్'తోనే ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. షాహిద్ కపూర్, కరీనా కపూర్ నటించిన ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. దాని తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ 'జబ్ హ్యారీ మెట్ సెజల్' సినిమాతో అదే మేజిక్‌ను ఇంతియాజ్ చేయాలనుకుంటున్నాడు. 'రబ్ నే బనాదీ జోడీ'లో జంటగా నటించిన షారూక్, అనుష్క శర్మలు ఈ సినిమాలో ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. సెజల్ అనేది సినిమాలో అనుష్క పేరు. ఆ మాటకు 'కెరటం' అని అర్థం అట. 'హ్యారీ' అనేది హరిందర్ సింగ్‌కు హ్రస్వనామం. ఇది షారుక్ ఖాన్ పేరు. సినిమాలో షారుక్ టూరిస్ట్ గైడ్‌గా నటిస్తున్నాడు. యూరప్ చూడటానికి వచ్చిన హీరోయిన్ తన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను పోగొట్టుకుంటుంది. దాని కోసం తన ట్రిప్‌ను కేన్సిల్ చేసుకుని వెతికే క్రమంలో షారుక్‌తో ఎలా ప్రేమలో పడిందనేది కథ. ఆగస్టు 4న విడుదల.

టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ



నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక 'స్వచ్ఛభారత్' క్యాంపెయిన్‌ని స్వీకరించారు. సినిమా వాళ్లు ఈ క్యాంపెయిన్‌ను అందిపుచ్చుకుని తయారు చేసిన సినిమాయే 'టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ'. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాలో భూమి పెడ్నేకర్ అనే కొత్త మ్మాయి హీరోయిన్‌గా నటించింది. ఒక పల్లెటూరికి కొత్త కోడలిగా వచ్చిన హీరోయిన్ తన అత్తగారింట్లో టాయిలెట్ లేదని, మల విసర్జనకు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోందని కాపురం నిరాకరిస్తుంది. భర్త మీద ప్రేమ ఉన్నా ఆమె అక్కడి నుంచి బయటకు వచ్చేస్తుంది. భర్త ఇంట్లో టాయిలెట్ కట్టించాలనుకుంటే నువ్వొక్కడివే కట్టిస్తే మిగిలిన ఊళ్లో అందరూ కట్టించాల్సి వస్తుంది అని ఊరు ఎదురు తిరుగుతుంది. ఈ పంతాలు పౌరుషాలలో వారి మధ్య ఏం జరిగిందనేది కథ.
ఆగస్టు 11 విడుదల.

హసీనా పార్కర్



హసీనా పార్కర్: దావుద్ ఇబ్రహీం అందరికీ తెలుసు. కాని అతడి చెల్లెలు హసీనా ముంబైలో దాదాపు అంతే హవా చలాయించింది. ఆమె మీద తీసిన సినిమాయే 'హసీనా పార్కర్'. ముంబై పేలుళ్ల వరకూ నేర ప్రపంచంతో సంబంధం లేని హసీనా ముంబై పేలుళ్ల ప్రధాన నిందితుడు దావుద్ కావడంతో అతడి చెల్లెలైన కారణాన విచారణను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముంబైలోని ముఠాల మధ్య కొట్లాటలు కూడా అనివార్యంగా ఆమెను లేడీ డాన్‌గా మారుస్తాయి. దావుద్ 'భాయ్' అయితే హసీనా 'ఆపా'. శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహించాడు.
ఆగస్టు 18 విడుదల.

పార్టిషన్ 1947



లార్డ్ మౌంట్ బాటెన్ చివరి వైస్రాయ్‌గా భారత విభజనలో కీలకపాత్ర పోషించాడనేది చరిత్ర. దీనిపై భారతీయులు, పాకిస్తానీయులు తమదైన దృష్టికోణం కలిగి ఉన్నా అసలు లార్డ్ మౌంట్ బాటన్ దృష్టికోణం నుంచి ఈ విభజనను ఎలా అర్థం చేసుకోవాలనేది ఈ సినిమా చెబుతుంది. బ్రిటిష్–ఇండియన్ చిత్రంగా దర్శకురాలు గురిందర్ చద్దా దర్శకత్వంలో రూపొందించబడిన ఈ సినిమా దేశ విభజన లోతుపాతులపై కొత్త వెలుతురు వేసే అవకాశం ఉంది. గాంధీ, జిన్నా, నెహ్రూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వంటి చారిత్రక పాత్రలతో నిండిన ఈ సినిమా దేశ చరిత్రపై కుతూహలం ఉన్న ప్రతి ఒక్కరు తప్పక చూడవలసిన సినిమా. ఇంగ్లిష్‌లో తీసిన ఈ సినిమా భారతీయుల కోసం హిందీలో డబ్ చేశారు.
ఆగస్టు 18 విడుదల.



లవ్ డాక్టర్ — నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నా!! నేను నా ఇంటర్ క్లాస్ మేట్‌ని లవ్ చేశాను. అప్పటికే తను వేరే వ్యక్తితో రిలేషన్‌లో ఉంది. దాంతో అప్పుడు తనకేం చెప్పలేదు. అయితే మొన్న రీసెంట్‌గా 'మాకు బ్రేకప్ అయిపోయింది' అని చెప్పింది. నాకు క్లోజ్ అవ్వడం స్టార్ట్ చేసింది. కొన్ని రోజులు బాగానే ఉంది కానీ, ఏమైందో తెలీదు. ఉన్నట్టుండి నాకు నీతో మాట్లాడాలని లేదు అని చెప్పింది. ఎంత రిక్వెస్ట్ చేసినా నా మాట వినలేదు. చాలా సార్లు నా ఇగో పక్కన పెట్టి ప్రాధేయపడ్డాను. ఇప్పుడు నేనేం చెయ్యాలి సార్. మార్చిపోవాలా, వెయిట్ చెయ్యాలా?
– సాయి కుమార్



'సార్.. దీంతో మీరు బోర్డ్ తిప్పేయడం ఖాయం!' అని నవ్వింది నీలాంబరి.

ఎందుకో?!.. నువ్వంత ష్యూర్‌గా ఎలా చెప్పగలుగుతున్నావు?

'అమ్మాయిని ఏమయినా అంటే మీ సిస్టర్స్ అంతా మీకు ఎదురు తిరుగుతారు.. సార్! అమ్మాయిని ఏమీ అనకపోతే.. హా.. ఈయన ఇంతే... అంత సిన్సియర్‌గా లవ్ చేస్తున్న వాడికి కూడా క్లాస్ పీకుతున్నాడు, ఈయన సిస్టర్ పక్షపాతే కాదు.. మగ ద్వేషి కూడా అని అందరూ తెలుసుకుంటారు. మీ కొంప ఐ మీన్.. మీ ప్రాక్టీస్ మునగడం ఖాయం సార్!!' అని తెగ ఆనంద పడిపోతుంది నీలాంబరి.

అమ్మాయికి ఏమయింది? పాపం కన్‌ఫ్యూజన్‌లో ఉంది! ఇప్పుడే ఒక రిలేషన్‌షిప్‌లో టెన్షన్ పడి బయటికి వచ్చింది. సాయి కుమార్ గుడ్ బాయ్ అనుకుంది. ఈ డిఫికల్ట్ టైమ్‌లో ఫ్రెండ్‌లా ఉంటాడని కొంచెం బెండ్ అయ్యింది. విషయం మిస్ అండర్‌స్టాండ్ చేసుకుని.. సాయి కుమార్ ఫుల్‌గా ఇన్వాల్వ్ అవుతున్నాడని తెలుసుకుని, కొంచెం స్పీడ్ తగ్గిస్తే బెటర్ అని, ఒక స్పీడ్ బేకర్ తగిలించింది. ఒక రిలేషన్ నుంచి ఇంకో దాంట్లోకి జంప్ కొట్టే ముందు... ఆలోచించకపోతే.. ఒక అరటిపండు తిన్నాకా జిలేబీ తిన్నట్టు ఉండదూ!?! ట్రై టు అండర్‌స్టాండ్ నీలూ...!

'అంటే సాయి కుమార్ నూనె కారుతున్న జిలేబీలా ఉంటాడని మీ కామెంటా సార్?'

కాదు, స్వీట్ బాయ్ అని నా అర్థం! కొంచెం టైమ్ తీసుకుంటే ఇద్దరికీ మంచిది అని చెబుతున్నా!

'మళ్లీ సేఫ్‌గా బయటపడ్డారు సార్.. ఇందా జిలేబీ..' అని నవ్వింది నీలాంబరి!!



ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

2		4		1				
		1		7	6			4
7	6	8		3	4			
4	2			8		9		
5			3		9			8
		9		4			1	3
			1	2		6	7	9
3			6	5		8		
				9		2		5

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

5	7	1	4	9	2	3	6	8
2	8	3	1	6	5	9	7	4
9	4	6	8	7	3	1	5	2
4	2	7	9	5	1	6	8	3
3	6	9	7	4	8	5	2	1
8	1	5	2	3	6	7	4	9
7	9	2	5	1	4	8	3	6
6	5	4	3	8	9	2	1	7
1	3	8	6	2	7	4	9	5

తల్లి ప్రేమ... తండ్రి కోపం..

తల్లి : కాలేజికి వెళ్లకుండా సినిమాకు వెళ్లావట.

సందీప్: 'అమ్మ ప్రేమ' అనే సినిమాకు వెళ్లానమ్మా.

తల్లి: అయితే లోపలికెళ్లు 'నాన్న కోపం' అనే సినిమా చూద్దువుగాని!

సెల్ఫ్ చెక్
మీరు ఇతరులపై ఆధారపడతారా?



''అమ్మో ఒంటరిగా వెళ్లాలంటే నాకు భయం! ప్లీజ్... తోడు రాకూడదూ!'' అని ఎవరో ఒకరిని తోడు తీసుకువెళ్లే సందర్భాలు మీ జీవితంలో ఉన్నాయా? మొహమాటంతోనో, బిడియంతోనో ఒంటరిగా ఏ పనీ చేయలేక ఇతరులపై ఆధారపడుతున్నారా? ఆధారపడే మనస్తత్వం మీలో ఎంత?

1. మార్కెట్‌కి వెళ్లేటప్పుడు కచ్చితంగా ఎవరో ఒకర్ని తీసుకెళ్తారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
2. ఎంతమంది మధ్య ఉన్నా వారిలో మీకు పరిచితులు ఒక్కరూ లేకుంటే అసౌకర్యంగా ఫీలవుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
3. క్లిష్టమైన పరిస్థితుల్లో ఆప్తుల సలహా తీసుకోనిదే నిర్ణయం తీసుకోరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
4. ఒక అంశం మీద వాగ్వివాదం జరుగుతున్నప్పుడు అందులో మీ తప్పు లేకపోయినప్పటికీ మీకు సపోర్ట్ చేసేవాళ్లు లేకపోతే మౌనంగా ఉంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
5. ఇంటికి అతిథులు వచ్చినప్పుడు వారిని పలకరించడానికి జంకుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
6. షాపింగ్‌కి వెళ్లినప్పుడు మీకు రెండు, మూడు డ్రెస్‌లు నచ్చుతాయి. వాటిలో దేనిని తీసుకోవాలో తేల్చుకోలేక మీఫ్రెండ్ చెప్పిన డ్రెస్‌నే కొంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
7. ఏదైనా కొత్త విషయాన్ని తెలుసుకోవాలన్నా, కొత్త పని చేయాలన్నా జంకుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
8. ఫంక్షన్స్‌లో అతిథులతో కలివిడిగా ఉండరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
9. బయటకి వెళ్లినప్పుడు కంటికి ఇంపుగా ఏదైనా కనిపించి తేవాలనిపించినా, ఇంట్లోవాళ్లని సంప్రదించనిదే తీసుకోలేరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
10. ఏటిఎమ్‌లో డబ్బు డ్రా చెయ్యవలసినప్పుడు జీవితభాగస్వామిని సంప్రదించనిదే డ్రా చేయరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐

'ఏ'లు ఏడు దాటితే... మీరు ఎప్పుడూ ఎవరో ఒకరి మీద ఆధారపడుతూనే ఉంటారు. మీకంటూ భావాలున్నా వాటిని పక్కన పెట్టి, పక్కవాళ్ల మీదే నిరంతరం ఆధారపడుతుంటారు. ఇలా ప్రతిదానికీ ఇతరుల పై ఆధారపడటం వల్ల జీవితంలో మీరు కనీస ప్రత్యేకతను కూడా కోల్పోతారు. ఈ ధోరణిని మీరు ఎంత త్వరగా మార్చుకుంటే అంత బెటర్. 'బి' లు ఏడు దాటితే మీకు నచ్చిన రీతిలో మీరుంటారు. ఎప్పుడో అత్యవసర పరిస్థితుల్లో తప్పితే పక్కవారి మీద పెద్దగా ఆధారపడరు. మీ సొంత భావాలకు విలువనిచ్చి మీకంటూ ఒక ప్రత్యేకతని సంతరించుకుంటారు. అంతే కాకుండా మీ ప్రెజెన్స్‌ని ఇతరులు కోరుకునేలా ఉంటారు.

రానాకి యాక్టింగ్ వస్తుందా.. రాదా? అనే భయం ఉండేది

– నిర్మాత డి. సురేశ్‌బాబు



● సురేశ్‌బాబు, అనూప్ రూబెన్స్, పరుచూరి వెంకటేశ్వరరావు, తేజ, కాజల్, రానా, కేథరిన్, భరత్ చౌదరి, నవదీప్, అభిరామ్

''మా వాడు(రానా) హీరో అయ్యాక తనతో నేను తీస్తున్న తొలి చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి'. మామూలుగా కథలంటే నాకు చాలా భయం. కథ సెలక్ట్ చేయడం కష్టం. నా కొడుకు సినిమాకి కథ అంటే ఇంకా కష్టం'' అని నిర్మాత డి.సురేశ్‌బాబు అన్నారు. రానా, కాజల్, కేథరిన్, నవదీప్ ముఖ్య పాత్రల్లో తేజ దర్శకత్వంలో డి.రామానాయుడు సమర్పణలో సురేశ్‌బాబు, ఎం.వి. కిరణ్ రెడ్డి, భరత్ చౌదరి నిర్మించిన 'నేనే రాజు నేనే మంత్రి' ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులో రానా చేసిన జోగేంద్ర పాత్ర పేరుతో 'జోగేంద్ర యువగర్జన' అనే కార్యక్రమం నిర్వహించారు. సురేశ్‌బాబు మాట్లాడుతూ– ''తేజ చెప్పిన కథ బాగుందనిపించి వినమని రానాకు చెప్పా. రానాకూ నచ్చింది. నేను తండ్రిని కాబట్టి.. వీడికి యాక్టింగ్ వస్తుందా? రాదా? అనే భయం ఉండేది. తొలి షెడ్యూల్ ఫస్ట్ కాపీ చూసిన కిరణ్‌రెడ్డి 'అదిరిపోయింది సార్' అనడంతో ధైర్యం వచ్చింది'' అన్నారు. రానా మాట్లాడుతూ– ''వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నేనెప్పుడూ దేవుడిగా చూసే వ్యక్తి ఎన్టీఆర్‌గారు. ఈ చిత్రంలోని నా పాత్రలో (జోగేంద్ర) ఎన్టీఆర్‌గారి, ఎం.జీ.ఆర్.గారి ఫిలాసఫీ ఉంటాయి. అందుకే 'నేనే రాజు నేనే మంత్రి' సినిమా చేశా. ఈ చిత్రం మా తాత (రామానాయుడు) చూడలేకపోయారనే లోటు ఉంది. ఈ రోజు ఇక్కడ నిలుచున్నానంటే ఆయనవల్లే. ఆయనతో ఒక్క సినిమా కూడా చేయలేదనే బాధ కూడా ఉంది. మా నాన్న చాలా మంచి నిర్మాత. తేజగారి వద్ద చాలా చాలా నేర్చుకున్నా. మంచి సినిమాలు చేద్దామనే నటుణ్ణి అయ్యా. వెంకటేశ్‌గారి ఫ్యాన్స్ అండగా ఉన్నారనే ధైర్యంతో ముందుకెళుతున్నా. మీ సపోర్ట్ ఇలాగే ఉంటే ఇతర భాషల సినిమాలతో పాటు హాలీవుడ్ సినిమా అయినా చేస్తా'' అన్నారు. ''కథ రాయగానే రానాకి కరెక్ట్‌గా సరిపోతుందనుకున్నా. కథ వినగానే రానా, కాజల్ ఓకే అన్నారు'' అని తేజ చెప్పారు. భరత్ చౌదరి, కిరణ్ రెడ్డి, మాటల రచయితలు పరుచూరి వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, లక్ష్మీ భూపాల్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు అభిరామ్ దగ్గుబాటి, వివేక్ కూచిభొట్ల తదితరులు పాల్గొన్నారు.

సంతోషంలో ఓ స్పెషాల్టీ ఉంటుంది

– సురేశ్ కొండేటి



● సురేశ్ కొండేటి, ఆది, హెబ్బా పటేల్, రెజీనా

'సంతోషం' సౌత్ ఇండియన్ ఫిల్మ్ 16వ వార్షికోత్సవ అవార్డుల వేడుక ఈ నెల 12న హైదరాబాద్‌లో జరుగనుంది. ఈ అవార్డులకు సంబంధించిన లోగోను 'మా' అధ్యక్షుడు శివాజీ రాజా, హీరోయిన్ రెజీనా లాంచ్ చేశారు. తొలి ఆహ్వాన పత్రికను శివాజీరాజా రెజీనాకు అందించారు. శివాజీరాజా మాట్లాడుతూ – ''సంతోషం అవార్డ్స్ వేడుక 16వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉంది. 'మా' అసోసియేషన్‌లోని పేద కళాకారులందరికీ ఆర్థికంగా ఆయన సహాయం చేస్తున్నందుకు థ్యాంక్స్'' అన్నారు. ''ఎప్పటిలానే సంతోషం వేడుకల్లో ఓ స్పెషాలిటీ ప్లాన్ చేశాం'' అన్నారు 'సంతోషం' అధినేత సురేశ్ కొండేటి. ''సంతోషం అవార్డు తీసుకోవాలన్న నా కల 'ప్రేమ కావాలి'తో తీరింది'' అన్నారు హీరో ఆది. సురేశ్ కొండేటికి రెజీనా, హెబ్బా పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నందమూరి బాల...
పూరి జగన్నాథ్ ద...
వారం గుమ్మడికా...
చిత్రానికి బాలకృష్ణ...
త్వంలో సి.కె.ఎంట...
బాద్‌లో ప్రారంభ...
స్విచాన్ చేయగా, ...
తొలి సన్నివేశానికి ...
– ''18ఏళ్ల తర్వాత...
రితో సినిమా చేసే...
రింది. సి.కల్యాణ్...
చిత్రం కచ్చితంగా...



● స...


రెండే రెండు నెలలు.. చైతూ (నాగచైతన్య), సమంత భార్యాభర్తలు కావడానికి రెండే నెలలు. అందుకే ఇటు చైతూ అటు సమంత కుటుంబ సభ్యులు పెళ్లి పనులు మొదలుపెట్టారట. ఫిల్మ్‌నగర్ టాక్ ప్రకారం పెళ్లిలో చైతూ అమ్మమ్మ (డా.డి.రామానాయుడు సతీమణి డి. రాజేశ్వరి) చీరను సమంత కట్టుకుంటారని సమాచారం. ముంబై డిజైనర్ క్రేషా బజాజ్‌ను పెళ్లి దుస్తులు డిజైన్ చేయడానికి నియమించుకున్నారని టాక్. రాజేశ్వరి చీరను ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టుగా డిజైన్ చేయిస్తున్నారట. ఈ చీరను ధరించడం ద్వారా అక్కినేని, దగ్గుబాటి కుటుంబాల పట్ల... కున్న గౌరవాన్ని ప్రదర్శించినట్లవుతుందని సమంత తన సన్నిహి... అక్టోబర్ 6 నుంచి 9 వరకూ గోవాలో వివాహ వేడుకలు జరుగుతా... సమాచారం. క్రిస్టియన్, హిందూ పద్ధతుల్లో పెళ్లి వేడుకలు జరుగుత... క్రేషా బజాజ్ మూడు అవుట్‌ఫిట్స్ తయారు చేస్తున్నారట. క్రేషా భర్త... లరీ డిజైనర్. పెళ్లికి సమంత పెట్టుకోబోతున్న నగలను కూడా ఈ దం... గోల్డ్, డైమండ్స్ కాంబినేషన్‌లో నగలు తయారు చేస్తున్నారట. అన్న... సమంత కట్టుకున్న చీరను డిజైన్ చేసింది క్రేషానే. తమ లవ్‌స్టోరీలో తీపి... నవాటిని బొమ్మల రూపంలో చీర అంచుకి డిజైన్ చేయించుకున్నారు... వివాహ వేడుకల్లో ధరించబోయే దుస్తులు కూడా ప్రత్యేకంగా ఉండాలని...

తడాఖా దేఖో



బరేలీ కి బర్ఫీ


'దంగల్' సినిమాకు దర్శకత్వం వహించిన నితిష్ తివారీ కథ అందించిగా అతని భార్య అశ్విని అయ్యర్ తివారి దర్శకత్వం వహించిన సినిమా. ఉత్తర ప్రదేశ్ బరేలీకి చెందిన ఒక అమ్మాయి వెంట ఇద్దరు కుర్రవాళ్లు పడగా వారిలో ఎవరో ఆ అమ్మాయిని గెలుచుకున్నారనేది కథ. ఇది పైకి కనిపించే కథే అయినా ఉత్తర ప్రదేశ్ టౌన్ కల్చర్ చూపించడం అసలు ఉద్దేశ్యం. రాజ్ కుమార్ రావు, ఆయుష్మాన్ ఖురానా, క్రితి సనన్ ముఖ్య పాత్రలు పోషించారు.
ఆగస్టు 18 విడుదల.



...బూమోషాయ్ ...దూక్‌బాజ్

...ర ప్రదేశ్‌లో డబ్బులకు ...్యలకు చేసే ఒక షార్ప్ ...ర్‌గా నవాజుద్దీన్ సిద్దిఖీ ...చిన సినిమా ఇది. ఉత్తర ...్ యాసను, కొందరి ...ు జీవనాన్ని ఈ సిని...లో చూడవచ్చు. ఈ సిని...లో శృతి మించిన శృంగార ...వేశాలు ఉన్నాయంటూ ...ంగ్ మధ్యలోనే నటి ...ంగదా సింగ్ తప్పుకో... వివాదాస్పదం ...్యంది. అయితే ఈ సిని... సెన్సార్ బోర్డు దాదాపు ...ట్స్ చెప్పడంతో ఇందులో ...చిన హీరోయిన్ బిదిత ... భారతీయులు ముద్దు ...కోరా?' అని మండి...ది.
...్టు 18 విడుదల.

డాడీ



ముంబై అండర్ వరల్డ్ డాన్ అరుణ్ గావ్లీని అందరూ ముద్దుగా 'డాడీ' అని పిలుస్తారు. అతడి జీవిత చరిత్ర ఆధారంగా నటుడు అర్జున్ రాంపాల్ నటించి, నిర్మించిన సినిమా 'డాడీ'. శివసేన అధినేత బాల్ థాకరే ఆశీస్సులతో డాన్‌గా ఎదిగి ఆ తర్వాత రాజకీయాలలో వచ్చి బాల్‌థాకరేతోనే విభేదించి సొంత పార్టీ పెట్టి ఎం.ఎల్.ఏ అయిన అరుణ్ గావ్లీ ఒక దశలో ముంబై పోలీసులను గడగడలాడించాడని చెప్పాలి. బట్టల మిల్లులో కూలివాడిగా పని చేసే స్థాయి నుంచి నేర సామ్రాజ్య అధిపతిగా ఎదిగే గావ్లీ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూడవచ్చు. సెప్టెంబర్ 8 విడుదల.

ఇవి కాకుండా జైలు నేపథ్యంలో రెండు సినిమాలు వస్తున్నాయి. ఒకటి 'ఖైదీ బ్యాండ్', రెండు 'లక్నో సెంట్రల్'. రెంటిలోనూ ఖైదీలు మ్యూజిక్ బ్యాండ్‌ను ఏర్పాటు చేసుకోవడం ముఖ్యాంశం. కెరీర్‌లో కొంత వెనుక బడి ఉన్న సైఫ్ అలీ ఖాన్ సినిమాలు కూడా రెండు విడుదల అవుతున్నాయి. 'కాలాకాండీ', 'షెఫ్' ఆ సినిమాల పేర్లు. 'క్వీన్'తో సంచలనం సృష్టించిన కంగనా మళ్లీ 'సిమ్రన్' పేరుతో హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆమిర్ ఖాన్ ముఖ్య పాత్ర పోషించిన 'సీక్రెట్ సూపర్‌స్టార్' అక్టోబర్ 13న విడుదల కానుంది. పోఖ్రాన్ అణుపరీక్షల ఆధారంగా తీసిన చిత్రం 'పరమాణు' డిసెంబర్‌లో వస్తుండగా అదే నెలలో సల్మాన్ ఖాన్ 'టైగర్ జిందా హై' కూడా విడుదల కానుంది.



సంక్రాంతికి 102

...కృష్ణ జోరు పెంచారు. సినిమా సినిమాకీ గ్యాప్ తీసుకోవడంలేదు. ...ర్శకత్వంలో బాలకృష్ణ నటించిన 'పైసా వసూల్' చిత్రానికి బుధ...య కొట్టారు. ఒక్కరోజు కూడా విరామం తీసుకోకుండా తన 102వ ...్ర గురువారం కొబ్బరికాయ కొట్టారు. కేయస్ రవికుమార్ దర్శక...ంర్‌టైన్మెంట్స్ పతాకంపై సి.కల్యాణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరా...మైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ కెమెరా ...మరో దర్శకుడు బోయపాటి శ్రీను క్లాప్ ఇచ్చారు. దర్శకుడు క్రిష్ ...గౌరవ దర్శకత్వం వహించారు. కేయస్ రవికుమార్ మాట్లాడుతూ ...త తెలుగులో నేను దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇది. బాలకృష్ణగా...ందుకు రెండు, మూడు సార్లు ప్రయత్నించినప్పటికీ ఇప్పటికి కుది... ఆయన తమ్ముడు వెంకటేశ్వరరావు ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ ...హిట్టవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు. ''రవికుమార్‌గారికి ...సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. గుర్తుండిపోయే సినిమా ...తీయాలనే పట్టుదలతో ఉన్నారు. రచయిత రత్నం 15 నిమిషాల్లో చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమా చేస్తున్నాం. ఈరోజు నుంచి ఏకధాటిగా షూటింగ్ చేసి 2018 సంక్రాంతికి సినిమా విడుదల చేస్తాం. నయనతార ఓ హీరోయిన్. మరో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారు'' అన్నారు సి. కల్యాణ్. మురళీమోహన్, బ్రహ్మానందం, ప్రకాశ్‌రాజ్, అశుతోష్ రాణా, ప్రభాకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్‌భట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సి.వరుణ్, సి.తేజ, సహ నిర్మాత: సి.వి.రావు.



● సి. కల్యాణ్, బాలకృష్ణ, కేయస్ రవికుమార్


ఇరగదీసావ్ రా అని ఫ్రెండ్స్ అంటున్నారు

- గోపీచంద్



''ఒక మంచి కథతో 'గౌతమ్ నంద' సినిమా చేశా. చాలా రోజుల తర్వాత నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేశాను. నేను చేసిన అన్ని సినిమాల్లో కంటే ఈ సినిమాకి అధిక వసూళ్లు వచ్చాయి. ఫ్రెండ్స్ అందరూ ఇరగదీసావ్ రా అని మెచ్చుకుంటున్నారు'' అన్నారు గోపీచంద్. సంపత్ నంది దర్శకత్వంలో గోపీచంద్, హన్సిక, కేథరిన్ హీరో హీరోయిన్లుగా జె.భగవాన్, జె.పుల్లారావు నిర్మించిన 'గౌతమ్‌నంద' సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. నిర్మాతలు మాట్లాడుతూ– ''గౌతమ్‌నంద' 6 రోజులకి రూ. 22,25,47,433 వసూలు చేసింది. మంచి కలెక్షన్స్ సాధిస్తూ సినిమా కొన్నవారందరికీ లాభాలను తెస్తోంది'' అన్నారు. ''ఇంతకు ముందు నేను చేసిన అన్ని సినిమాల్లో కంటే కథ పరంగా సంతృప్తి ఇచ్చిన సినిమా ఇది. కథ పాతదే అయినా కొత్తగా చెప్పాలని ట్రై చేశా. ఎమోషనల్ సీన్స్, ట్విస్ట్‌లు మనసుకి హత్తుకునేలా ఉన్నాయని చెప్తున్నారు. 'నువ్వు చేసిన అన్ని సినిమాల్లో కంటే నాకు బాగా నచ్చిన సినిమా ఇది' అని మా నాన్న ఫోన్ చేసి చెప్పారు. బెస్ట్ మూవీ అని నా ఫ్రెండ్ ఫాదర్ సాంబశివరావుగారు చెప్పారు. ఇవి రెండు నా లైఫ్‌లో బెస్ట్ కాంప్లిమెంట్స్. సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్'' అన్నారు.

● సంపత్ నంది, గోపీచంద్, కేథరిన్, పుల్లారావు, భగవాన్



...మంత

చైతూ అమ్మమ్మ చీరలో సమంత?

... తన ...తుల దగ్గర పేర్కొన్నారట. ...యని విశ్వసనీయ వర్గాల ...ాయి. చై-సమంత కోసం ...వనరాజ్ జవేరీ జ్యూయె...పతులే డిజైన్ చేస్తారట. ...ట్లు.. నిశ్చితార్థం నాడు ...ు గుర్తుగా నిలిచిపోయి...ు సమంత. ఇప్పుడు ...క్రేషాకి చెప్పారట.

లవ్ ఈజ్ బ్యాక్



● రఫీ, కోటేంద్ర

'రైల్వేట్రాక్' టెలీ ఫిల్మ్‌తో తొలి చిత్ర ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు సొంతం చేసుకున్న కోటేంద్ర దుద్యాల దర్శకత్వంలో చల్లా క్రియేషన్స్ సమర్పణలో కె.ఎం.డి. రఫీ నిర్మిస్తోన్న చిత్రం 'బంగారి బాలరాజు'(లవ్ ఈజ్ బ్యాక్' అన్నది ట్యాగ్ లైన్). తొలి సన్నివేశానికి హీరో నాగ అన్వేష్ కెమెరా స్విచాన్ చేయగా, దర్శక-నిర్మాత సాగర్ క్లాప్ ఇచ్చారు. 'సింధూర పువ్వు' కృష్ణారెడ్డి స్క్రిప్ట్‌ను దర్శక-నిర్మాతలకు అందించారు. ' 'రోమియో-జూలియట్, సలీం-అనార్కలి, దేవదాసు-పార్వతి, లైలా-మజ్ను ప్రేమను త్యాగం చేసి చరిత్రలో నిలిచారు. మరి బంగారి-బాలరాజు తమ ప్రేమను త్యాగం చేసి చరిత్రలో నిలిచిపోతారా? లేక ప్రేమను గెలిపించుకుని చరిత్ర సృష్టిస్తారా? అన్నదే చిత్ర కథ'' అన్నారు దర్శకుడు.

దేశానికి మనమేమిచ్చాం!

దేశం మనకేమిచ్చిందన్నది కాదు. దేశానికి మనమేమిచ్చాం అన్నది ముఖ్యం. అయినా మనలోని దేశభక్తి ఒకడు చెప్తే గుర్తుకు రాకూడదు. దేశభక్తి అనేది కిరీటం కాదు.. కృతజ్ఞత. ఇలా ఆలోచించే ఓ కుర్రాడు తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు జవాన్‌లా మారి శత్రువులపై యుద్ధం చేస్తాడు. జవాన్ దేశభక్తి, దేశం కోసం అతనేం చేశాడు? అనేది సెప్టెంబర్ 1న విడుదల కానున్న 'జవాన్'ని చూస్తే తెలుస్తుంది. సాయిధరమ్ తేజ్, మెహరీన్ జంటగా బీవీయస్ రవి దర్శకత్వంలో 'దిల్' రాజు సమర్పణలో కృష్ణ నిర్మించిన చిత్రం 'జవాన్'. ''ప్రతి ఇంటికీ మా హీరోలా ఒకరు ఉండాలని చెప్పే ప్రయత్నమే ఈ సినిమా. ఎమోషన్స్‌తో కూడిన చిత్రం. తేజ్ యాక్టింగ్ సూపర్బ్. తమన్ సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. వచ్చే నెలలో సినిమాను రిలీజ్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు దర్శకుడు రవి.



● సాయిధరమ్ తేజ్, మెహరీన్

సాక్షి స్పోర్ట్స్
శుక్రవారం 4-8-2017



యూకీ బాంబ్రీ సంచలనం

ఏటీపీ సిటీ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత ఆటగాడు యూకీ బాంబ్రీ సంచలనం సృష్టించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగి ప్రపంచ 22వ ర్యాంకర్ గేయల్ మోన్‌ఫిల్స్‌ను మట్టికరిపించాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్‌లో ఈ ఢిల్లీ కుర్రాడు 6-3, 4-6, 7-5తో ఆరో సీడ్ మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)పై గెలుపొంది ప్రిక్వార్టర్స్‌కు చేరుకున్నాడు. గంటా 51 నిమిషాల పాటు ఈ మ్యాచ్ సాగింది. బాంబ్రీ కెరీర్‌లో ఇది రెండో అతిపెద్ద సింగిల్స్ విజయం. 2014 చెన్నై ఓపెన్‌లో ప్రపంచ 16వ ర్యాంకర్ ఫాబియో ఫొగిని ఫిట్‌నెస్ సమస్యతో మ్యాచ్ మధ్యలో వైదొలగడంతో బాంబ్రీ గెలుపొందాడు. ప్రిక్వార్టర్స్‌లో బాంబ్రీ అర్జెంటీనాకు చెందిన గైడో పెల్లాతో తలపడతాడు.

‘ఖేల్‌రత్న’మైన పారా అథ్లెట్

ఎట్టకేలకు ఓ పారా అథ్లెట్ అత్యున్నత క్రీడాపురస్కారానికి నామినేట్ అయ్యాడు. పాతికేళ్ల చరిత్ర వున్న ‘రాజీవ్ ఖేల్ రత్న’ అవార్డుకు పారాలింపిక్స్ చాంపియన్, జావెలిన్ త్రోయర్ దేవేంద్ర జఝరియా అర్హత సంపాదించాడు. 13 ఏళ్ల క్రితమే ఏథెన్స్ ఒలింపిక్స్‌లో... గతేడాది రియోలో అతను భారత్‌కు పసిడి కాంతులు తెచ్చాడు. దశాబ్ద కాలానికిపైగా భారత హాకీకి సేవలందిస్తున్న సర్దార్ సింగ్ కూడా ‘ఖేల్‌రత్న’కు ఎంపికయ్యాడు.

అర్జున అవార్డు నామినీల జాబితా


హర్మన్

జ్యోతి సురేఖ (ఆర్చరీ), సాకేత్ మైనేని (టెన్నిస్), ఖుష్బీర్ కౌర్, అరోకిన్ రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్ బాల్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), పుజారా, హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్), ఓయినమ్ బెంబెం దేవి (ఫుట్‌బాల్), చౌరాసియా (గోల్ఫ్), ఎస్వీ సునీల్ (హాకీ), జస్వీర్‌సింగ్ (కబడ్డీ), ప్రకాశ్ (షూటింగ్), అమల్‌రాజ్ (టేబుల్ టెన్నిస్), మరియప్పన్ తంగవేలు, వరుణ్ భటి (పారా అథ్లెటిక్స్), సత్యవర్త్ కడియన్ (రెజ్లింగ్).

జఝరియాకు అత్యున్నత క్రీడాపురస్కారం

సురేఖ, సాకేత్‌లకు ‘అర్జున’ ● జాబితాలో పుజారా, హర్మన్‌ప్రీత్ ● సిఫార్సు చేసిన అవార్డు కమిటీ

న్యూఢిల్లీ: భారత పారా అథ్లెట్ దేవేంద్ర జఝరియా భారత అత్యున్నత క్రీడాపురస్కారం ‘రాజీవ్ ఖేల్‌రత్న’ అందుకోనున్నాడు. ఈ అవార్డు చరిత్రలో ఓ పారాలింపియన్ ఎంపికవడం ఇదే తొలిసారి. అవార్డుల కమిటీ ఇతనితో పాటు భారత హాకీ మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్‌ను ఖేల్‌రత్న కోసం సిఫార్సు చేసింది. దేవేంద్ర జఝరియా పారాలింపిక్స్ క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు గెలుపొందాడు. దీంతో రిటైర్డ్ జస్టిస్ సీకే ఠక్కర్ నేతృత్వంలోని అవార్డుల కమిటీ జావెలిన్ త్రోయర్ జఝరియాకు ఖేల్‌రత్నలో తొలి ప్రాధాన్యమిచ్చింది. మరో 17 మందిని ‘అర్జున’ అవార్డుకు నామినేట్ చేసింది. తెలుగు క్రీడాకారులు సాకేత్ మైనేని, వెన్నం జ్యోతి సురేఖ ఈ జాబితాలో ఉన్నారు. మహిళ వన్డే ప్రపంచకప్‌లో చెలరేగిన హర్మన్‌ప్రీత్ కౌర్, టెస్టు క్రికెటర్ చతేశ్వర్ పుజారాలు ‘అర్జున’కు నామినేట్ అయ్యారు. త్వరలోనే కేంద్ర క్రీడాశాఖ ఈ జాబితాకు ఆమోదం తెలపగానే జాతీయ క్రీడా దినోత్సవమైన మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి (ఆగస్టు 29) రోజు అవార్డులను ప్రదానం చేస్తారు. 36 ఏళ్ల దేవేంద్ర జఝరియా ఏథెన్స్ (2004), రియో (2016) పారాలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం చేజిక్కించుకున్నాడు. ఈ రెండు సార్లు అతను కొత్త రికార్డులు నెలకొల్పడం మరో విశేషం. ఇన్నేళ్ల తర్వాతైన తను పడిన కష్టానికి తగిన మూల్యం దక్కుతున్నందుకు అతను హర్షం వ్యక్తం చేశాడు. క్రీడల్లో తనది సుదీర్ఘ ప్రయాణమని, ఇలాంటి పురస్కారంతో ప్రభుత్వం గుర్తించడం చాలా గర్వంగా ఉందన్నాడు. 31 ఏళ్ల స్టార్ మిడ్‌ఫీల్డర్ సర్దార్ సింగ్ ఓ ఆటగాడిగా, మాజీ సారథిగా భారత హాకీకి విశేష సేవలందించాడు. ఆసియా గేమ్స్‌లో జట్టుకు రెండు పతకాలు సాధించిపెట్టాడు. 2010 గ్వాంగ్‌జౌలో కాంస్యం, 2014 ఇంచియాన్‌లో భారత్ స్వర్ణం గెలిచింది. కామన్వెల్త్ గేమ్స్‌లో రెండు రజతాలు గెలిచిన భారత జట్టు సభ్యుడు కూడా. దీంతో 2015లో అతనికి ‘పద్మశ్రీ’ పౌర పురస్కారం లభించింది. సర్దార్ సింగ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల అరోపణలను అవార్డు కమిటీ చర్చించింది. అయితే సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో ఘనవిజయాలు అందించిన అతన్ని ఈ ఒక్క కారణంతో అవార్డుకు దూరం పెట్టలేమని భావించింది. అర్జునకు నామినేట్ అయిన 29 ఏళ్ల పుజారా టెస్టుల్లో ‘ది వాల్’ ద్రవిడ్ స్థానాన్ని భర్తీ చేశాడు. ప్రస్తుతం లంకలో 50వ టెస్టు ఆడుతున్న ఈ స్టార్ క్రికెటర్ గత సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టెస్టు బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. కొంత కాలంగా భారత మహిళల క్రికెట్ సంచలన విజయాల్లో కీలక పాత్ర పోషించిన హర్మన్, ఇటీవల ప్రపంచకప్‌లో కూడా సత్తా చాటింది. మరో ఇద్దరు పారా అథ్లెట్లు మరియప్పన్ తంగవేలు (హైజంప్), వరుణ్ భటి (హైజంప్) అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. ఆశ్చర్యకరంగా సత్యవర్త్ కడియన్‌ను అర్జున కోసం నామినేట్ చేయడం క్రీడావర్గాలను విస్మయపరిచింది. ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మలిక్ భర్త అయిన సత్యవర్త్ కెరీర్‌లో 2014 కామన్వెల్త్ క్రీడల్లో రజతం మినహా చెప్పుకోదగ్గ ఘనతలేవీ లేవు.



‘నిజానికి నేను ఈ అవార్డును 12 ఏళ్ల క్రితం అందుకోవాల్సింది. ఏథెన్స్‌లో స్వర్ణం గెలిచిన నాకు ఈ అవార్డు అప్పుడే ఎందుకు రాలేదో ఇప్పటికీ అర్థం కాలేదు. ఏదేమైనా మొత్తానికి నా కష్టాన్ని గుర్తించారు. అత్యున్నత క్రీడాపురస్కారం కోసం నన్ను ఎంపిక చేసిన కమిటీకి, క్రీడాశాఖకు థ్యాంక్స్’ – దేవేంద్ర జఝరియా



‘గత 15–20 ఏళ్లుగా హాకీనే ప్రాణంగా కష్టపడుతున్న నాకు ఇన్నాళ్లకు అత్యున్నత పురస్కారం దక్కనుండటం చాలా ఆనందంగా ఉంది. నా జట్టు సహచరుల వల్లే నాకు ఈ గౌరవం దక్కింది. ఈ క్రెడిట్ అంతా వాళ్లదే. వాళ్లే లేకుంటే నేనింతగా ఎదిగే వాణ్నే కాదు’ – సర్దార్ సింగ్



టెన్నిస్‌లో నిలకడగా రాణిస్తున్న సాకేత్ 2014 ఆసియా క్రీడల్లో స్వర్ణ, రజత పతకాలు గెలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియాతో కలిసి బంగారు పతకం, పురుషుల డబుల్స్‌లో సనమ్ సింగ్‌తో కలిసి రన్నరప్‌గా నిలిచి రజతం నెగ్గాడు. భారత డేవిస్ కప్ జట్టుకు రెగ్యులర్ ఆటగాడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.



జ్యోతి సురేఖ అంతర్జాతీయ ఆర్చరీ పోటీల్లో అద్భుతంగా రాణిస్తోంది. గతేడాది ఆసియా కప్ స్టేజ్–2 (తైపీ) టోర్నీలో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, రజతం గెలిచింది. స్వదేశంలో జరిగిన దక్షిణాసియా క్రీడల్లో వ్యక్తిగత రజతం, టీమ్ ఈవెంట్‌లో పసిడి పతకం నెగ్గింది. గత నెల ప్రపంచకప్ స్టేజ్–1 (చైనా), స్టేజ్–2 (అంటాల్యా)లో నాలుగో స్థానంలో నిలిచింది.

‘నయా వాల్’ మరోసారి...

పుజారా అజేయ సెంచరీ ● రహానే శతకం
భారత్ తొలి ఇన్నింగ్స్ 344/3 ● శ్రీలంకతో రెండో టెస్టు

టెస్టు మారింది.. వేదిక మారింది.. అంతే తప్ప భారత క్రికెటర్ల జోరులో మాత్రం తేడా ఏం రాలేదు. గాలే టెస్టు మాదిరిగానే తొలి రోజు నుంచే కోహ్లి సేన తమ భీకర ఆటను ప్రదర్శిస్తోంది. భారత జట్టు ‘నయా వాల్’.. సూపర్ ఫామ్‌లో ఉన్న చతేశ్వర్ పుజారా తన కెరీర్‌లో 50వ టెస్టును అజేయ శతకంతో చిరస్మరణీయం చేసుకోగా.. అజింక్యా రహానే కూడా అదే స్థాయి ఆటతో తనకు తోడుగా నిలిచాడు. పస లేని బౌలింగ్‌కు తోడు పిచ్ నుంచి అందివచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ భారత ఆటగాళ్లు దూసుకెళ్లారు.

కొలంబో: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులోనూ భారత్ చెలరేగుతోంది. చతేశ్వర్ పుజారా (225 బంతుల్లో 128 బ్యాటింగ్; 10 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి తన క్లాస్ ఆటతో అభిమానులను సమ్మోహనపరుస్తూ వరుసగా రెండో సెంచరీతో సత్తాను చాటుకున్నాడు. అతనికి తోడు అజింక్యా రహానే (168 బంతుల్లో 103 బ్యాటింగ్; 12 ఫోర్లు) కూడా ఈ ఫార్మాట్‌లో తన లయను అందుకున్నాడు. ఆరంభంలో కాస్త ఇబ్బందిపెట్టిన లంక బౌలర్లను ఈ జోడి అద్భుత నైపుణ్యంతో ఎదుర్కొన్న తీరు అమోఘం. వీరిద్దరి అజేయ శతకాలతో జట్టు తొలి రోజే పటిష్ట స్థితిలో నిలిచింది. దీంతో గురువారం తొలి రోజు ఆట ముగిసేసరికి భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో మూడు వికెట్లకు 344 పరుగులు చేసింది. పుజారా, రహానే మధ్య ఇప్పటికే నాలుగో వికెట్‌కు అజేయంగా 211 పరుగుల భారీ భాగస్వామ్యం ఏర్పడింది. సిరీస్‌లో తొలి టెస్టు ఆడుతున్న ఓపెనర్ కేఎల్ రాహుల్ (82 బంతుల్లో 57; 7 ఫోర్లు) అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఓపెనర్ ధావన్ (37 బంతుల్లో 35; 5 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ కోహ్లి (29 బంతుల్లో 13; 2 ఫోర్లు) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. హెరాత్, పెరీరాలకు చెరో వికెట్ దక్కింది.

తొలి సెషన్ ధావన్ వేగం

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఈసారి శుభారంభం దక్కలేదు. అయితే ధావన్ ప్రారంభం నుంచే దూకుడు కనబరిచాడు. రెండో ఓవర్‌లోనే సిక్సర్ బాదిన తను దాదాపుగా బంతికో పరుగు చొప్పున వేగంగా ఆడడంతో జట్టు 52 బంతుల్లోనే 50 పరుగులు చేసింది. అయితే పెరీరా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడేందుకు ప్రయత్నించిన ధావన్ ఎల్బీగా వెనుదిరగడంతో తొలి వికెట్‌కు 56 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత పుజారా, రాహుల్ ఆచితూచి ఆడడంతో స్కోరు నెమ్మదించింది. 72 బంతుల్లో ఓ ఫోర్‌తో రాహుల్ అర్ధ సెంచరీ సాధించాడు. మరో వికెట్ పడకుండా జట్టు లంచ్ విరామానికి వెళ్లింది.

ఓవర్లు: 28, పరుగులు: 101, వికెట్లు: 1

రెండో సెషన్ పుజారా క్లాస్

బ్రేక్ తర్వాత మూడో ఓవర్‌లోనే జోరు మీదున్న రాహుల్ దురదృష్టవశాత్తు రనౌట్ అయ్యాడు. 31వ ఓవర్‌లో రాహుల్ కవర్‌లో షాట్ ఆడగా పరుగు కోసం పిలిచిన పుజారా అంతలోనే వెనక్కి వెళ్లాడు. అప్పటికి కాస్త ముందుకు వచ్చిన రాహుల్ తిరిగి వెనక్కి వెళ్లినా కీపర్ డిక్‌వెల్లా వికెట్లను పడగొట్టాడు. దీంతో రెండో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత కెప్టెన్ కోహ్లి.. హెరాత్ బౌలింగ్‌లో వైడ్ బంతిని ఆడబోయి క్యాచ్ అవుటయ్యాడు. ఈదశలో పుజారాకు రహానే జత కలవడంతో లంకకు కష్టాలు ప్రారంభమయ్యాయి. 35 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పుజారా టెస్టుల్లో 4 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 104 బంతుల్లోనే వంద పరుగుల భాగస్వామ్యాన్ని ఏర్పరిచిన అనంతరం ఈ జోడి టీ విరామానికి వెళ్లింది.

ఓవర్లు: 30, పరుగులు: 137, వికెట్లు: 2

చివరి సెషన్ పుజారా, రహానే శతకాలు

టీ విరామం అనంతరం పుజారా జోరును ప్రదర్శించాడు. చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ 164 బంతుల్లో కెరీర్‌లో 13వ శతకాన్ని అందుకున్నాడు. అయితే 112 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన పుజారా ఆ తర్వాత 50 పరుగులను కేవలం 52 బంతుల్లోనే సాధించడం తన వేగాన్ని సూచిస్తోంది. ఇక 80 పరుగుల వద్ద క్యాచ్ అవుట్ నుంచి తప్పించుకున్న రహానే 151 బంతుల్లో కెరీర్‌లో తొమ్మిదో సెంచరీ సాధించాడు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడిన ఈ జోడి తొలి రోజును విజయవంతంగా ముగించింది. డీఆర్‌ఎస్ ద్వారా రహానే రెండుసార్లు ఎల్బీ నుంచి లబ్ధి పొందడం విశేషం.

ఓవర్లు: 32, పరుగులు: 106, వికెట్లు: 0

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: ధావన్ ఎల్బీడబ్ల్యు (బి) పెరీరా 35; రాహుల్ (రనౌట్) 57; పుజారా బ్యాటింగ్ 128; కోహ్లి (సి) మాథ్యూస్ (బి) హెరాత్ 13; రహానే బ్యాటింగ్ 103; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (90 ఓవర్లలో మూడు వికెట్లకు) 344.**

వికెట్ల పతనం: 1–56, 2–109, 3–133.

బౌలింగ్: ఫెర్నాండో 17.4–2–63–0; హెరాత్ 24–3–83–1; కరుణరత్నే 3–0–10–0; పెరీరా 18–2–68–1; పుష్పకుమార 19.2–0–82–0; డి సిల్వ 8–0–31–0.

వైద్య పరీక్షల కోసం స్వదేశానికి రోహిత్

గత నవంబర్‌లో శస్త్రచికిత్స చేయించుకున్న బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ రొటీన్ వైద్య పరీక్షల నిమిత్తం గురువారం భారత్‌కు చేరుకున్నాడు.


రహానే


పుజారా

3 సెహ్వాగ్ (79), గావస్కర్ (81) తర్వాత వేగంగా (84 ఇన్నింగ్స్) 4 వేల పరుగులు పూర్తి చేసిన మూడో భారత బ్యాట్స్‌మన్ పుజారా.

6 రాహుల్ వరుసగా చేసిన అర్ధ సెంచరీల సంఖ్య. గతంలో గుండప్ప విశ్వనాథ్, ద్రవిడ్ ఇలాగే వరుసగా ఆరు హాఫ్ సెంచరీలు సాధించారు.

వరుసగా ఐదో ఓటమి

పట్నా పైరేట్స్ చేతిలో టైటాన్స్ చిత్తు ● ప్రొ కబడ్డీ లీగ్



సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో సొంత వేదికపై జరిగిన చివరి మ్యాచ్‌లోనూ తెలుగు టైటాన్స్ ఆటతీరు మారలేదు. గురువారం డిఫెండింగ్ చాంపియన్ పట్నా పైరేట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36–43 తేడాతో టైటాన్స్ ఘోరంగా ఓడింది. ఇది ఈ జట్టుకు వరుసగా ఐదో పరాజయం కావడం గమనార్హం. ఇక్కడ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ మినహా అన్నింట్లోనూ ఓడి అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. రాహుల్ చౌదరి 10 రైడ్ పాయింట్లు సాధించగా, పట్నా నుంచి పర్దీప్ నర్వాల్ 12 పాయింట్లతో చెలరేగాడు. నేటి (శుక్రవారం) నుంచి 10 వరకు నాగ్‌పూర్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి.

క్వార్టర్స్‌లో ప్రణయ్, సౌరభ్

ఆక్లాండ్: న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్‌ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ క్రీడాకారులు హెచ్‌ఎస్ ప్రణయ్, సౌరభ్ వర్మ క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లారు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో నాలుగో సీడ్ ప్రణయ్ 21–18, 21–19తో వీయ్ నాన్ (హాంకాంగ్)పై 46 నిమిషాల్లో గెలిచాడు. మరో మ్యాచ్‌లో ఏడో సీడ్ సౌరభ్ వర్మ 21–18, 13–21, 21–16 భారత్‌కే చెందిన పారుపల్లి కశ్యప్‌ను ఓడించాడు. హైదరాబాద్‌కే చెందిన మరో క్రీడాకారుడు సిరిల్ వర్మకు నిరాశ ఎదురైంది. సిరిల్ వర్మ 13–21, 14–21తో చై హుంగ్ లు (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పాలయ్యాడు.

ఆనంద్ గేమ్ డ్రా

సెయింట్ లూయిస్ (అమెరికా): గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరుగుతున్న సింక్వీఫీల్డ్ కప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఆట ‘డ్రా’తో మొదలైంది. హికరు నకముర (అమెరికా)తో జరిగిన తొలి రౌండ్ గేమ్‌ను అతను 30 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు.

ఆరు పతకాలు ఖాయం

న్యూఢిల్లీ: ఆసియా జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఆరుగురు భారత బాక్సర్లు సెమీస్ చేరారు. ఫిలిప్పీన్స్‌లోని ప్యూర్టో ప్రిన్సిసాలో జరుగుతున్న ఈ పోటీల్లో భవేశ్ కట్టిమణి, అమన్ షెరావత్, వినీత్ దహియా, అక్షయ్ సివచ్, సిద్ధార్థ్ మాలిక్, సతేందర్ రావత్‌లు క్వార్టర్ ఫైనల్ బౌట్లలో గెలుపొందారు. వీళ్లంతా ఒక వేళ సెమీస్‌లో ఓడినా... కాంస్య పతకాలైనా దక్కుతాయి.


భారత్ ఆశాకిరణం నీరజ్

నేటి నుంచి ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్



లండన్: అంతర్జాతీయస్థాయిలో మరో క్రీడా పండగకు రంగం సిద్ధమైంది. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈనెల 13 వరకు జరిగే ఈ పోటీలకు ఒలింపిక్ స్టేడియం వేదికగా నిలువనుంది. భారత్ తరపున 25 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. 34 ఏళ్ల ఈ పోటీల చరిత్రలో భారత్‌కు ఒక్కటంటే ఒక్కటే పతకం వచ్చింది. అదీ కాంస్యమే. 2003 పారిస్ ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల లాంగ్‌జంప్ విభాగంలో అంజూ బాబీ జార్జ్ మూడో స్థానంలో నిలిచి భారత్‌కు ఏకైక కాంస్య పతకాన్ని అందించింది. ఆ తర్వాత పలుమార్లు భారత అథ్లెట్లు రిక్త హస్తాలతో తిరిగొచ్చారు. పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో నీరజ్ చోప్రాపై భారత్‌కు ఆశలున్నాయి. గతేడాది ప్రపంచ అండర్–20 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో నీరజ్ 86.48 మీటర్లతో ఈ విభాగంలో ప్రపంచ రికార్డు నెలకొల్పడంతోపాటు స్వర్ణ పతకాన్ని గెలిచాడు. ఇటీవలే భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లోనూ నీరజ్ పసిడి పతకాన్ని సాధించాడు. దాంతో నీరజ్ చోప్రాపై అంచనాలు పెరిగాయి. పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఆగస్టు 10న క్వాలిఫయింగ్... 12న ఫైనల్ జరుగుతాయి. మొత్తం 33 మంది బరిలో ఉండగా... 12 మంది ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.

ప్రపంచం దృష్టి బోల్ట్‌పైనే..



లండన్‌లోని ఒలింపిక్ స్టేడియంలో శుక్రవారం మొదలయ్యే ఈ పోటీల్లోనే బోల్ట్ తన అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నాడు. ఈసారి బోల్ట్ రెండు ఈవెంట్స్‌లలో (100 మీటర్లు, 4X100 మీటర్ల రిలే) బరిలోకి దిగనున్నాడు. ఆగస్టు 5న 100 మీటర్ల ఫైనల్... ఆగస్టు 12న 4X100 మీటర్ల రిలే ఫైనల్ జరగనున్నాయి. రెండింటిలోనూ స్వర్ణ పతకాలు సాధించి కెరీర్‌కు అద్భుతమైన ముగింపు ఇవ్వాలని బోల్ట్ పట్టుదలతో ఉన్నాడు.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శుక్రవారం
4-8-2017

తెర పై తడాఖా దేఖో

2017 తొలి సగం బాలీవుడ్‌కు మంచి రస్సా ఇచ్చింది. బాహుబలి 2 హిందీ డబ్బింగ్ వెర్షన్ రికార్డ్ కలెక్షన్లు సాధించి దానికి దక్షిణాది సత్తా చూపించింది. 2017 జూన్ వరకు జరిగిన బాలీవుడ్ రిలీజుల్లో షారూక్ ఖాన్ 'రయీస్', సల్మాన్ ఖాన్ 'ట్యూబ్‌లైట్' సినిమాలు ఉన్నా 'బాహుబలి' హిందీ డబ్బింగే తన వసూళ్లతో మొదటి వరుసలో నిలిచింది. ఈ సీజన్‌లో విజయం సాధించిన సినిమాల్లో హృతిక్ రోషన్ 'కాబిల్', అక్షయ్ కుమార్ 'జాలీ ఎల్‌ఎల్‌బి-2' ఉండగా చిన్న బడ్జెట్‌తో రిలీజయ్యి మంచి కలెక్షన్లు సాధించిన సినిమాగా ఇర్ఫాన్ ఖాన్ 'హిందీ మీడియం' నిలిచింది. అయితే 2017 మొదటి ఆరు నెలల్లో విడుదలైన సినిమాల కంటే నేటి నుంచి రాబోయే రోజుల్లో విడుదల కానున్న సినిమాలే ఎక్కువ ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా ప్రేక్షకులను ఊరిస్తూ ఉన్నాయి. వాటి వివరాలు చూద్దాం.




రాబోయే ఆరు నెలల్లో బాలీవుడ్‌లో రిలీజ్ కానున్న సినిమాలపై ఏక్ నజర్.

జబ్ హ్యారీ మెట్ సెజల్


దర్శకుడు ఇంతియాజ్ అలీ తన మొదటి సినిమా 'జబ్ వియ్ మెట్'తోనే ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. షాహిద్ కపూర్, కరీనా కపూర్ నటించిన ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. దాని తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ 'జబ్ హ్యారీ మెట్ సెజల్' సినిమాతో అదే మేజిక్‌ను ఇంతియాజ్ చేయాలనుకుంటున్నాడు. 'రబ్ నే బనాదీ జోడీ'లో జంటగా నటించిన షారూక్, అనుష్క శర్మలు ఈ సినిమాలో ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. సెజల్ అనేది సినిమాలో అనుష్క పేరు. ఆ మాటకు 'కెరటం' అని అర్థం అట. 'హ్యారీ' అనేది హరిందర్ సింగ్‌కు హ్రస్వనామం. ఇది షారుక్ ఖాన్ పేరు. సినిమాలో షారుక్ టూరిస్ట్ గైడ్‌గా నటిస్తున్నాడు. యూరప్ చూడటానికి వచ్చిన హీరోయిన్ తన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను పోగొట్టుకుంటుంది. దాని కోసం తన ట్రిప్‌ను కేన్సిల్ చేసుకుని వెతికే క్రమంలో షారుక్‌తో ఎలా ప్రేమలో పడిందనేది కథ. ఆగస్టు 4న విడుదల.

టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ



నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక 'స్వచ్ఛభారత్' క్యాంపెయిన్‌ని స్వీకరించారు. సినిమా వాళ్లు ఈ క్యాంపెయిన్‌ను అందిపుచ్చుకుని తయారు చేసిన సినిమాయే 'టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ'. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాలో భూమి పెడ్నేకర్ అనే కొత్తమ్మాయి హీరోయిన్‌గా నటించింది. ఒక పల్లెటూరికి కొత్త కోడలిగా వచ్చిన హీరోయిన్ తన అత్తగారింట్లో టాయిలెట్ లేదని, మల విసర్జనకు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోందని కాపురం నిరాకరిస్తుంది. భర్త మీద ప్రేమ ఉన్నా ఆమె అక్కడి నుంచి బయటకు వచ్చేస్తుంది. భర్త ఇంట్లో టాయిలెట్ కట్టించాలనుకుంటే నువ్వొక్కడివే కట్టిస్తే మిగిలిన ఊళ్లో అందరూ కట్టించాల్సి వస్తుంది అని ఊరు ఎదురు తిరుగుతుంది. ఈ పంతాలు పౌరుషాలలో వారి మధ్య ఏం జరిగిందనేది కథ.
ఆగస్టు 11 విడుదల.

బరేలీ కీ బర్ఫీ



'దం లగా' సినిమాకు దర్శకత్వం వహించిన నితిష్ తివారీ కథ అందించగా అతని భార్య అశ్విని అయ్యర్ తివారీ దర్శకత్వం వహించిన సినిమా. ఉత్తర ప్రదేశ్ బరేలీకి చెందిన ఒక అమ్మాయి వెంట ఇద్దరు కుర్రవాళ్లు పడగా వారిలో ఎవరో ఆ అమ్మాయిని గెలుచుకున్నారనేది కథ. ఇది పైకి కనిపించే కథే అయినా ఉత్తర ప్రదేశ్ టౌన్ కల్చర్ చూపించడం అసలు ఉద్దేశ్యం. రాజ్ కుమార్ రావు, ఆయుష్మాన్ ఖురానా, క్రితి సనన్ ముఖ్య పాత్రలు పోషించారు.
ఆగస్టు 18 విడుదల.

హసీనా పార్కర్



హసీనా పార్కర్: దావుద్ ఇబ్రహీం అందరికీ తెలుసు. కాని అతడి చెల్లెలు హసీనా ముంబైలో దాదాపు అంతే హవా చలాయించింది. ఆమె మీద తీసిన సినిమాయే 'హసీనా పార్కర్'. ముంబై పేలుళ్ల వరకూ నేర ప్రపంచంతో సంబంధం లేని హసీనా ముంబై పేలుళ్ల ప్రధాన నిందితుడు దావుద్ కావడంతో అతడి చెల్లెలైన కారణాన విచారణను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముంబైలోని ముఠాల మధ్య కొట్లాటలు కూడా అనివార్యంగా ఆమెను లేడీ డాన్‌గా మారుస్తాయి. దావుద్ 'భాయ్' అయితే హసీనా 'ఆపా'. శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహించాడు.
ఆగస్టు 18 విడుదల.

పార్టిషన్ 1947




లార్డ్ మౌంట్ బాటెన్ చివరి వైస్రాయ్‌గా భారత విభజనలో కీలకపాత్ర పోషించాడనేది చరిత్ర. దీనిపై భారతీయులు, పాకిస్తానీయులు తమదైన దృష్టికోణం కలిగి ఉన్నా అసలు లార్డ్ మౌంట్ బాటన్ దృష్టికోణం నుంచి ఈ విభజనను ఎలా అర్థం చేసుకోవాలనేది ఈ సినిమా చెబుతుంది. బ్రిటిష్–ఇండియన్ చిత్రంగా దర్శకురాలు గురిందర్ చద్దా దర్శకత్వంలో రూపొందించబడిన ఈ సినిమా దేశ విభజన లోతుపాతులపై కొత్త వెలుతురు వేసే అవకాశం ఉంది. గాంధీ, జిన్నా, నెహ్రూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వంటి చారిత్రక పాత్రలతో నిండిన ఈ సినిమా దేశ చరిత్రపై కుతూహలం ఉన్న ప్రతి ఒక్కరు తప్పక చూడవలసిన సినిమా. ఇంగ్లిష్‌లో తీసిన ఈ సినిమా భారతీయుల కోసం హిందీలో డబ్ చేశారు.
ఆగస్టు 18 విడుదల.

బాబూమోషాయ్ బందూక్‌బాజ్




ఉత్తర ప్రదేశ్‌లో డబ్బులకు హత్యలకు చేసే ఒక షార్ప్ షూటర్‌గా నవాజుద్దీన్ సిద్దిఖీ నటించిన సినిమా ఇది. ఉత్తర ప్రదేశ్ యాసను, కొందరి మోటు జీవనాన్ని ఈ సినిమాలో చూడవచ్చు. ఈ సినిమాలో శృతి మించిన శృంగార సన్నివేశాలు ఉన్నాయంటూ షూటింగ్ మధ్యలోనే నటి చిత్రాంగదా సింగ్ తప్పుకోవడం వివాదాస్పదం అయ్యింది. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు దాదాపు 38 కట్స్ చెప్పడంతో ఇందులో నటించిన హీరోయిన్ బిదిత 'ఏం... భారతీయులు ముద్దు పెట్టుకోరా?' అని మండిపడింది.
ఆగస్టు 18 విడుదల.

డాడీ




ముంబై అండర్ వరల్డ్ డాన్ అరుణ్ గావ్లీని అందరూ ముద్దుగా 'డాడీ' అని పిలుస్తారు. అతడి జీవిత చరిత్ర ఆధారంగా నటుడు అర్జున్ రాంపాల్ నటించి, నిర్మించిన సినిమా 'డాడీ'. శివసేన అధినేత బాల్ థాకరే ఆశీస్సులతో డాన్‌గా ఎదిగి ఆ తర్వాత రాజకీయాలలో వచ్చి బాల్‌థాకరేతోనే విభేదించి సొంత పార్టీ పెట్టి ఎం.ఎల్.ఏ అయిన అరుణ్ గావ్లీ ఒక దశలో ముంబై పోలీసులను గడగడలాడించాడని చెప్పాలి. బట్టల మిల్లులో కూలివాడిగా పని చేసే స్థాయి నుంచి నేర సామ్రాజ్య అధిపతిగా ఎదిగే గావ్లీ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూడవచ్చు. సెప్టెంబర్ 8 విడుదల.

ఇవి కాకుండా జైలు నేపథ్యంలో రెండు సినిమాలు వస్తున్నాయి. ఒకటి 'ఖైదీ బ్యాండ్', రెండు 'లక్నో సెంట్రల్'. రెంటిలోనూ ఖైదీలు మ్యూజిక్ బ్యాండ్‌ను ఏర్పాటు చేసుకోవడం ముఖ్యాంశం. కెరీర్‌లో కొంత వెనుక బడి ఉన్న సైఫ్ అలీ ఖాన్ సినిమాలు కూడా రెండు విడుదల అవుతున్నాయి. 'కాలాకాండీ', 'షెఫ్' ఆ సినిమాల పేర్లు. 'క్వీన్'తో సంచలనం సృష్టించిన కంగనా మళ్లీ 'సిమ్రన్' పేరుతో హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆమిర్ ఖాన్ ముఖ్య పాత్ర పోషించిన 'సీక్రెట్ సూపర్‌స్టార్' అక్టోబర్ 13న విడుదల కానుంది. పోఖ్రాన్ అణుపరీక్షల ఆధారంగా తీసిన చిత్రం 'పరమాణు' డిసెంబర్‌లో వస్తుండగా అదే నెలలో సల్మాన్ ఖాన్ 'టైగర్ జిందా హై' కూడా విడుదల కానుంది.



లవ్ డాక్టర్ — నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నా!! నేను నా ఇంటర్ క్లాస్ మేట్‌ని లవ్ చేశాను. అప్పటికే తను వేరే వ్యక్తితో రిలేషన్‌లో ఉంది. దాంతో అప్పుడు తనకేం చెప్పలేదు. అయితే మొన్న రీసెంట్‌గా 'మాకు బ్రేకప్ అయిపోయింది' అని చెప్పింది. నాకు క్లోజ్ అవ్వడం స్టార్ట్ చేసింది. కొన్ని రోజులు బాగానే ఉంది కానీ, ఏమైందో తెలీదు. ఉన్నట్టుంది నాకు నీతో మాట్లాడాలని లేదు అని చెప్పింది. ఎంత రిక్వెస్ట్ చేసినా నా మాట వినలేదు. చాలా సార్లు నా ఇగో పక్కన పెట్టి ప్రాధేయపడ్డాను. ఇప్పుడు నేనేం చెయ్యాలి సార్. మార్చిపోవాలా, వెయిట్ చెయ్యాలా?
– సాయి కుమార్

'సార్.. దీంతో మీరు బోర్డ్ తిప్పేయడం ఖాయం!' అని నవ్వింది నీలాంబరి.
ఎందుకో?!.. నువ్వంత ష్యూర్‌గా ఎలా చెప్పగలుగుతున్నావు?
'అమ్మాయిని ఏమన్నా అంటే మీ సిస్టర్స్ అంతా మీకు ఎదురు తిరుగుతారు.. సార్! అమ్మాయిని ఏమీ అనకపోతే.. హా.. ఈయన ఇంతే... అంత సిన్సియర్‌గా లవ్ చేస్తున్న వాడికి కూడా క్లాస్ పీకుతున్నాడు, ఈయన సిస్టర్ పక్షపాతే కాదు.. మగ ద్వేషి కూడా అని అందరూ తెలుసుకుంటారు. మీ కొంప ఐ మీన్.. మీ ప్రాక్టీస్ మునగడం ఖాయం సార్!!' అని తెగ ఆనంద పడిపోతుంది నీలాంబరి.

అమ్మాయికి ఏమయింది? పాపం కన్‌ఫ్యూజన్‌లో ఉంది! ఇప్పుడే ఒక రిలేషన్‌షిప్‌లో టెన్షన్ పడి బయటికి వచ్చింది. సాయి కుమార్ గుడ్ బాయ్ అనుకుంది. ఈ డిఫికల్ట్ టైమ్‌లో ఫ్రెండ్‌లా ఉంటాడని కొంచెం బెండ్ అయ్యింది. విషయం మిస్ అండర్‌స్టాండ్ చేసుకుని.. సాయి కుమార్ ఫుల్‌గా ఇన్వాల్వ్ అవుతున్నాడని తెలుసుకుని, కొంచెం స్పీడ్ తగ్గిస్తే బెటర్ అని, ఒక స్పీడ్ బ్రేకర్ తగిలించింది. ఒక రిలేషన్ నుంచి ఇంకో దాంట్లోకి జంప్ కొట్టే ముందు... ఆలోచించకపోతే.. ఒక అరటిపండు తిన్నాకా జిలేబీ తిన్నట్టు ఉండదూ!?! ట్రై టు అండర్‌స్టాండ్ నీలూ...!
'అంటే సాయి కుమార్ నూనె కారుతున్న జిలేబీలా ఉంటాడని మీ కామెంటా సార్?'
కాదు, స్వీట్ బాయ్ అని నా అర్థం! కొంచెం టైమ్ తీసుకుంటే ఇద్దరికీ మంచిది అని చెబుతున్నా!
'మళ్లీ సేఫ్‌గా బయటపడ్డారు సార్.. ఇందా జిలేబీ..' అని నవ్వింది నీలాంబరి!!

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

2		4		1				
		1		7	6			4
7	6	8		3	4			
4	2			8		9		
5			3		9			8
		9		4			1	3
			1	2		6	7	9
3			6	5		8		
				9		2		5

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

[illegible]	7	1	4	8	[illegible]	3	6	[illegible]
2	[illegible]	[illegible]	[illegible]	6	5	[illegible]	7	[illegible]
[illegible]	4	6	[illegible]	7	3	[illegible]	[illegible]	2
4	2	7	[illegible]	5	1	6	[illegible]	[illegible]
3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	1
[illegible]	[illegible]	5	2	3	[illegible]	7	4	9
7	[illegible]	[illegible]	9	1	[illegible]	8	5	[illegible]
[illegible]	6	[illegible]	3	8	[illegible]	[illegible]	[illegible]	7
[illegible]	3	8	[illegible]	2	7	4	9	[illegible]

తల్లి ప్రేమ... తండ్రి కోపం..

తల్లి : కాలేజికి వెళ్లకుండా సినిమాకు వెళ్లావట.
సందీప్: 'అమ్మ ప్రేమ' అనే సినిమాకు వెళ్లానమ్మా.
తల్లి: అయితే లోపలికెళ్లు 'నాన్న కోపం' అనే సినిమా చూద్దువుగాని!

సెల్ఫ్ చెక్
మీరు ఇతరులపై ఆధారపడతారా?



''అమ్మో ఒంటరిగా వెళ్లాలంటే నాకు భయం! ప్లీజ్... తోడు రాకూడదూ!'' అని ఎవరో ఒకరిని తోడు తీసుకువెళ్లే సందర్భాలు మీ జీవితంలో ఉన్నాయా? మొహమాటంతోనో, బిడియంతోనో ఒంటరిగా ఏ పనీ చేయలేక ఇతరులపై ఆధారపడుతున్నారా? ఆధారపడే మనస్తత్వం మీలో ఎంత?

1. మార్కెట్‌కి వెళ్లేటప్పుడు కచ్చితంగా ఎవరో ఒకర్ని తీసుకెళ్తారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
2. ఎంతమంది మధ్య ఉన్నా వారిలో మీకు పరిచితులు ఒక్కరూ లేకుంటే అసౌకర్యంగా ఫీలవుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
3. క్లిష్టమైన పరిస్థితుల్లో ఆప్తుల సలహా తీసుకోనిదే నిర్ణయం తీసుకోరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
4. ఒక అంశం మీద వాగ్వివాదం జరుగుతున్నప్పుడు అందులో మీ తప్పు లేకపోయినప్పటికీ మీకు సపోర్ట్ చేసేవాళ్లు లేకపోతే మౌనంగా ఉంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
5. ఇంటికి అతిథులు వచ్చినప్పుడు వారిని పలకరించడానికి జంకుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
6. షాపింగ్‌కి వెళ్లినప్పుడు మీకు రెండు, మూడు డ్రెస్‌లు నచ్చుతాయి. వాటిలో దేనిని తీసుకోవాలో తేల్చుకోలేక మీ ఫ్రెండ్ చెప్పిన డ్రెస్‌నే కొంటారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
7. ఏదైనా కొత్త విషయాన్ని తెలుసుకోవాలన్నా, కొత్త పని చేయాలన్నా జంకుతారు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
8. ఫంక్షన్స్‌లో అతిథులతో కలివిడిగా ఉండరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
9. బయటకి వెళ్లినప్పుడు కంటికి ఇంపుగా ఏదైనా కనిపించి తేవాలనిపించినా, ఇంట్లోవాళ్లని సంప్రదించనిదే తీసుకోలేరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐
10. ఏటిఎమ్‌లో డబ్బు డ్రా చెయ్యవలసినప్పుడు జీవితభాగస్వామిని సంప్రదించనిదే డ్రా చేయరు.
ఎ. అవును ☐ బి. కాదు ☐

'ఏ'లు ఏడు దాటితే... మీరు ఎప్పుడూ ఎవరో ఒకరి మీద ఆధారపడుతూనే ఉంటారు. మీకంటూ భావాలున్నా వాటిని పక్కన పెట్టి, పక్కవాళ్ల మీదే నిరంతరం ఆధారపడుతుంటారు. ఇలా ప్రతిదానికీ ఇతరుల పై ఆధారపడటం వల్ల జీవితంలో మీరు కనీస ప్రత్యేకతను కూడా కోల్పోతారు. ఈ ధోరణిని మీరు ఎంత త్వరగా మార్చుకుంటే అంత బెటర్. 'బి' లు ఏడు దాటితే మీకు నచ్చిన రీతిలో మీరుంటారు. ఎప్పుడో అత్యవసర పరిస్థితుల్లో తప్పితే పక్కవారి మీద పెద్దగా ఆధారపడరు. మీ సొంత భావాలకు విలువనిచ్చి మీకంటూ ఒక ప్రత్యేకతని సంతరించుకుంటారు. అంతే కాకుండా మీ ప్రెజెన్స్‌ని ఇతరులు కోరుకునేలా ఉంటారు.

రానాకి యాక్టింగ్ వస్తుందా.. రాదా? అనే భయం ఉండేది

– నిర్మాత డి. సురేశ్‌బాబు


సురేశ్‌బాబు, అనూప్ రూబెన్స్, పరుచూరి వెంకటేశ్వరరావు, తేజ, కాజల్, రానా, కేథరిన్, భరత్ చౌదరి, నవదీప్, అభిరామ్

''మా వాడు(రానా) హీరో అయ్యాక తనతో నేను తీస్తున్న తొలి చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి'. మామూలుగా కథలంటే నాకు చాలా భయం. కథ సెలక్ట్ చేయడం కష్టం. నా కొడుకు సినిమాకి కథ అంటే ఇంకా కష్టం'' అని నిర్మాత డి.సురేశ్‌బాబు అన్నారు. రానా, కాజల్, కేథరిన్, నవదీప్ ముఖ్య పాత్రల్లో తేజ దర్శకత్వంలో డి.రామానాయుడు సమర్పణలో సురేశ్‌బాబు, ఎం.వి. కిరణ్ రెడ్డి, భరత్ చౌదరి నిర్మించిన 'నేనే రాజు నేనే మంత్రి' ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులో రానా చేసిన జోగేంద్ర పాత్ర పేరుతో 'జోగేంద్ర యువగర్జన' అనే కార్యక్రమం నిర్వహించారు. సురేశ్‌బాబు మాట్లాడుతూ– ''తేజ చెప్పిన కథ బాగుందనిపించి వినమని రానాకు చెప్పా. రానాకూ నచ్చింది. నేను తండ్రిని కాబట్టి.. వీడికి యాక్టింగ్ వస్తుందా? రాదా? అనే భయం ఉండేది. తొలి షెడ్యూల్ ఫస్ట్ కాపీ చూసిన కిరణ్‌రెడ్డి 'అదిరిపోయింది సార్' అనడంతో ధైర్యం వచ్చింది'' అన్నారు. రానా మాట్లాడుతూ– ''వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నేనెప్పుడూ దేవుడిగా చూసే వ్యక్తి ఎన్టీఆర్‌గారు. ఈ చిత్రంలోని నా పాత్రలో (జోగేంద్ర) ఎన్టీఆర్‌గారి, ఎం.జీ.ఆర్.గారి ఫిలాసఫీ ఉంటాయి. అందుకే 'నేనే రాజు నేనే మంత్రి' సినిమా చేశా. ఈ చిత్రం మా తాత (రామానాయుడు) చూడలేకపోయారనే లోటు ఉంది. ఈ రోజు ఇక్కడ నిలుచున్నానంటే ఆయనవల్లే. ఆయనతో ఒక్క సినిమా కూడా చేయలేదనే బాధ కూడా ఉంది. మా నాన్న చాలా మంచి నిర్మాత. తేజగారి వద్ద చాలా చాలా నేర్చుకున్నా. మంచి సినిమాలు చేద్దామనే నటుణ్ణి అయ్యా. వెంకటేశ్‌గారి ఫ్యాన్స్ అండగా ఉన్నారనే ధైర్యంతో ముందుకెళుతున్నా. మీ సపోర్ట్ ఇలాగే ఉంటే ఇతర భాషల సినిమాలతో పాటు హాలీవుడ్ సినిమా అయినా చేస్తా'' అన్నారు. ''కథ రాయగానే రానాకి కరెక్ట్‌గా సరిపోతుందనుకున్నా. కథ వినగానే రానా, కాజల్ ఓకే అన్నారు'' అని తేజ చెప్పారు. భరత్ చౌదరి, కిరణ్ రెడ్డి, మాటల రచయితలు పరుచూరి వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, లక్ష్మీ భూపాల్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు అభిరామ్ దగ్గుబాటి, వివేక్ కూచిభొట్ల తదితరులు పాల్గొన్నారు.

సంతోషంలో ఓ స్పెషాల్టీ ఉంటుంది

– సురేశ్ కొండేటి


సురేశ్ కొండేటి, ఆది, హెబ్బా పటేల్, రెజీనా

'సంతోషం' సౌత్ ఇండియన్ ఫిల్మ్ 16వ వార్షికోత్సవ అవార్డుల వేడుక ఈ నెల 12న హైదరాబాద్‌లో జరుగనుంది. ఈ అవార్డులకు సంబంధించిన లోగోను 'మా' అధ్యక్షుడు శివాజీ రాజా, హీరోయిన్ రెజీనా లాంచ్ చేశారు. తొలి ఆహ్వాన పత్రికను శివాజీరాజా రెజీనాకు అందించారు. శివాజీరాజా మాట్లాడుతూ – ''సంతోషం అవార్డ్స్ వేడుక 16వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉంది. 'మా' అసోసియేషన్‌లోని పేద కళాకారులందరికీ ఆర్థికంగా ఆయన సహాయం చేస్తున్నందుకు థ్యాంక్స్'' అన్నారు. ''ఎప్పటిలానే సంతోషం వేడుకల్లో ఓ స్పెషాలిటీ ప్లాన్ చేశాం'' అన్నారు 'సంతోషం' అధినేత సురేశ్ కొండేటి. ''సంతోషం అవార్డు తీసుకోవాలన్న నా కల 'ప్రేమ కావాలి'తో తీరింది'' అన్నారు హీరో ఆది. సురేశ్ కొండేటికి రెజీనా, హెబ్బా పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు.


సమంత

చైతూ అమ్మమ్మ చీరలో సమంత?

రెండే రెండు నెలలు.. చైతూ (నాగచైతన్య), సమంత భార్యాభర్తలు కావడానికి రెండే నెలలు. అందుకే ఇటు చైతూ అటు సమంత కుటుంబ సభ్యులు పెళ్లి పనులు మొదలుపెట్టారట. ఫిల్మ్‌నగర్ టాక్ ప్రకారం పెళ్లిలో చైతూ అమ్మమ్మ (డా.డి.రామానాయుడు సతీమణి డి. రాజేశ్వరి) చీరను సమంత కట్టుకుంటారని సమాచారం. ముంబై డిజైనర్ క్రేషా బజాజ్‌ను పెళ్లి దుస్తులు డిజైన్ చేయడానికి నియమించుకున్నారని టాక్. రాజేశ్వరి చీరను ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టుగా డిజైన్ చేయిస్తున్నారట. ఈ చీరను ధరించడం ద్వారా అక్కినేని, దగ్గుబాటి కుటుంబాల పట్ల తనకున్న గౌరవాన్ని ప్రదర్శించినట్లవుతుందని సమంత తన సన్నిహితుల దగ్గర పేర్కొన్నారట. అక్టోబర్ 6 నుంచి 9 వరకూ గోవాలో వివాహ వేడుకలు జరుగుతాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. క్రిస్టియన్, హిందూ పద్ధతుల్లో పెళ్లి వేడుకలు జరుగుతాయి. చై–సమంత కోసం క్రేషా బజాజ్ మూడు అవుట్‌ఫిట్స్ తయారు చేస్తున్నారట. క్రేషా భర్త వనరాజ్ జవేరీ జ్యూయలరీ డిజైనర్. పెళ్లికి సమంత పెట్టుకోబోతున్న నగలను కూడా ఈ దంపతులే డిజైన్ చేస్తారట. గోల్డ్, డైమండ్స్ కాంబినేషన్‌లో నగలు తయారు చేస్తున్నారట. అన్నట్లు.. నిశ్చితార్థం నాడు సమంత కట్టుకున్న చీరను డిజైన్ చేసింది క్రేషానే. తమ లవ్‌స్టోరీలో తీపి గుర్తుగా నిలిచిపోయి నవాటిని బొమ్మల రూపంలో చీర అంచుకి డిజైన్ చేయించుకున్నారు సమంత. ఇప్పుడు వివాహ వేడుకల్లో ధరించబోయే దుస్తులు కూడా ప్రత్యేకంగా ఉండాలని క్రేషాకి చెప్పారట.

సంక్రాంతికి 102


సి. కల్యాణ్, బాలకృష్ణ, కేయస్ రవికుమార్

నందమూరి బాలకృష్ణ జోరు పెంచారు. సినిమా సినిమాకీ గ్యాప్ తీసుకోవడంలేదు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన 'పైసా వసూల్' చిత్రానికి బుధవారం గుమ్మడికాయ కొట్టారు. ఒక్కరోజు కూడా విరామం తీసుకోకుండా తన 102వ చిత్రానికి బాలకృష్ణ గురువారం కొబ్బరికాయ కొట్టారు. కేయస్ రవికుమార్ దర్శకత్వంలో సి.కె.ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై సి.కల్యాణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ కెమెరా స్విచాన్ చేయగా, మరో దర్శకుడు బోయపాటి శ్రీను క్లాప్ ఇచ్చారు. దర్శకుడు క్రిష్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. కేయస్ రవికుమార్ మాట్లాడుతూ – ''18ఏళ్ల తర్వాత తెలుగులో నేను దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇది. బాలకృష్ణగారితో సినిమా చేసేందుకు రెండు, మూడు సార్లు ప్రయత్నించినప్పటికీ ఇప్పటికి కుదిరింది. సి.కల్యాణ్ ఆయన తమ్ముడు వెంకటేశ్వరరావు ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కచ్చితంగా హిట్టవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు. ''రవికుమార్‌గారికి సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. గుర్తుండిపోయే సినిమా తీయాలనే పట్టుదలతో ఉన్నారు. రచయిత రత్నం 15 నిమిషాల్లో చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమా చేస్తున్నాం. ఈరోజు నుంచి ఏకధాటిగా షూటింగ్ చేసి 2018 సంక్రాంతికి సినిమా విడుదల చేస్తాం. నయనతార ఓ హీరోయిన్. మరో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారు'' అన్నారు సి. కల్యాణ్. మురళీమోహన్, బ్రహ్మానందం, ప్రకాశ్‌రాజ్, అశుతోష్ రాణా, ప్రభాకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్‌భట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సి.వరుణ్, సి.తేజ, సహ నిర్మాత: సి.వి.రావు.

ఇరగదీసావ్ రా అని ఫ్రెండ్స్ అంటున్నారు

– గోపీచంద్


సంపత్ నంది, గోపీచంద్, కేథరిన్, పుల్లారావు, భగవాన్

''ఒక మంచి కథతో 'గౌతమ్ నంద' సినిమా చేశా. చాలా రోజుల తర్వాత నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేశాను. నేను చేసిన అన్ని సినిమాల్లో కంటే ఈ సినిమాకి అధిక వసూళ్లు వచ్చాయి. ఫ్రెండ్స్ అందరూ ఇరగదీసావ్ రా అని మెచ్చుకుంటున్నారు'' అన్నారు గోపీచంద్. సంపత్ నంది దర్శకత్వంలో గోపీచంద్, హన్సిక, కేథరిన్ హీరో హీరోయిన్లుగా జె.భగవాన్, జె.పుల్లారావు నిర్మించిన 'గౌతమ్‌నంద' సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. నిర్మాతలు మాట్లాడుతూ– ''గౌతమ్‌నంద' 6 రోజులకి రూ. 22,25,47,433 వసూలు చేసింది. మంచి కలెక్షన్స్ సాధిస్తూ సినిమా కొన్నవారందరికీ లాభాలను తెస్తోంది'' అన్నారు. ''ఇంతకు ముందు నేను చేసిన అన్ని సినిమాల్లో కంటే కథ పరంగా సంతృప్తి ఇచ్చిన సినిమా ఇది. కథ పాతదే అయినా కొత్తగా చెప్పాలని ట్రై చేశా. ఎమోషనల్ సీన్స్, ట్విస్ట్‌లు మనసుకి హత్తుకునేలా ఉన్నాయని చెప్తున్నారు. 'నువ్వు చేసిన అన్ని సినిమాల్లో కంటే నాకు బాగా నచ్చిన సినిమా ఇది' అని మా నాన్న ఫోన్ చేసి చెప్పారు. బెస్ట్ మూవీ అని నా ఫ్రెండ్ ఫాదర్ సాంబశివరావుగారు చెప్పారు. ఇవి రెండు నా లైఫ్‌లో బెస్ట్ కాంప్లిమెంట్స్. సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్'' అన్నారు.

లవ్ ఈజ్ బ్యాక్


రఫీ, కోటేంద్ర

'బ్లేడ్‌ట్రాక్' టెలీ ఫిల్మ్‌తో తొలి చిత్ర ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు సొంతం చేసుకున్న కోటేంద్ర దుద్యాల దర్శకత్వంలో చల్లా క్రియేషన్స్ సమర్పణలో కె.ఎం.డి. రఫీ నిర్మిస్తోన్న చిత్రం 'బంగారి బాలరాజు'(లవ్ ఈజ్ బ్యాక్' అన్నది ట్యాగ్ లైన్). తొలి సన్నివేశానికి హీరో నాగ అన్వేష్ కెమెరా స్విచాన్ చేయగా, దర్శక–నిర్మాత సాగర్ క్లాప్ ఇచ్చారు. 'సింధూర పువ్వు' కృష్ణారెడ్డి స్క్రిప్ట్‌ను దర్శక–నిర్మాతలకు అందించారు. ''రోమియో–జూలియట్, సలీం–అనార్కలి, దేవదాసు–పార్వతి, లైలా–మజ్ను ప్రేమను త్యాగం చేసి చరిత్రలో నిలిచారు. మరి బంగారి–బాలరాజు తమ ప్రేమను త్యాగం చేసి చరిత్రలో నిలిచిపోతారా? లేక ప్రేమను గెలిపించుకుని చరిత్ర సృష్టిస్తారా? అన్నదే చిత్ర కథ'' అన్నారు దర్శకుడు.

దేశానికి మనమేమిచ్చాం!

దేశం మనకేమిచ్చిందన్నది కాదు. దేశానికి మనమేమిచ్చాం అన్నది ముఖ్యం. అయినా మనలోని దేశభక్తి ఒకడు చెప్తే గుర్తుకు రాకూడదు. దేశభక్తి అనేది కిరీటం కాదు.. కృతజ్ఞత. ఇలా ఆలోచించే ఓ కుర్రాడు తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు జవాన్‌లా మారి శత్రువులపై యుద్ధం చేస్తాడు. జవాన్ దేశభక్తి, దేశం కోసం అతనేం చేశాడు? అనేది సెప్టెంబర్ 1న విడుదల కానున్న 'జవాన్'ని చూస్తే తెలుస్తుంది. సాయిధరమ్ తేజ్, మెహరీన్ జంటగా బీవీయస్ రవి దర్శకత్వంలో 'దిల్' రాజు సమర్పణలో కృష్ణ నిర్మించిన చిత్రం 'జవాన్'. ''ప్రతి ఇంటికీ మా హీరోలా ఒకరు ఉండాలని చెప్పే ప్రయత్నమే ఈ సినిమా. ఎమోషన్స్‌తో కూడిన చిత్రం. తేజ్ యాక్టింగ్ సూపర్బ్. తమన్ సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. వచ్చే నెలలో సినిమాను రిలీజ్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు దర్శకుడు రవి.


సాయిధరమ్ తేజ్, మెహరీన్